

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM , VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM

24-7-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 174, పేజీలు : 10+6 వెల : 6.50


మణిపూర్ ఘటనలో ఆరో నిందితుని అరెస్టు 5లో

కొండచరియలు విరిగిపడి 27 మంది మృతి

# ఇక భారీగా సోలార్ విద్యుత్ ప్లాంట్లు



## ● సౌర విద్యుత్ కేంద్రాలలో పెట్టుబడులకు ముందుకు వస్తున్న జాతీయ, అంతర్జాతీయ సంస్థలు ● పవన విద్యుత్‌కు కూడా ప్రోత్సాహం : సిఎం జగన్

**విజయవాడ, జులై, 23,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయరంగానికి అవసరమైన విద్యుత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఏపీలో భారీ సూర్యరశ్మి ఆధారిత సోలార్ ఎనర్జీ ఉత్పాదక ప్లాంట్లును ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది.ఇందులో భాగంగా 10వేల మెగావాట్ల సోలార్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లు ఏర్పాటు చేస్తుంది.అంతేకాకుండా జాతీయ,అంతర్జాతీయ స్థాయి ఉత్పాదక పరిశ్రమలకు రాష్ట్రంలో పెట్టుబడులకు అవకాశం కల్పిస్తుంది. ఆ దిశలో ముందుకు వస్తున్న పలు కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంది.దీంతో పాటు గాలి ఆధారిత విద్యుత్తు ఉత్పాదక ప్రాజెక్టుల ఏర్పాటుకు అవకాశం కల్పిస్తుంది. ప్రభుత్వం వ్యవసాయరంగానికి తొమ్మిదిగంటల పాటు ఉచిత విద్యుత్తును నిరాటంకంగా అందజేస్తోంది.

ఈ క్రమంలో విద్యుత్తు ఉత్పతికి అవసరమైన చర్యలు తీసుకుంటామని సిఎం జగన్ ప్రకటించారు. ఇదే సందర్భంలో డోమెస్టిక్ అవసరాలకు విద్యుత్తు అందించడానికి ప్రత్యామ్నయ మార్గాలను వినియోగించుకుంటామని తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయాన్ని బలమైన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతామని, ఇందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి స్పష్టం చేసారు. విద్యుత్తు సరఫరాతో పాటుగా వ్యవసాయరంగానికి పలు సదుపాయాలు, రైతులకు అవసరతలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతు భరోసా కేంద్రాలతో పాటుగా వారికి మార్కెటింగ్,యాంత్రీకరణంశాల్లో ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. రైతులందరికి పగటి పూట వ్యవసాయ అవసరాల కోసం తొమ్మిదిగంటల పాటు నిరాటంకంగా విద్యుత్తును సరఫరా చేస్తుందన్నారు. ఉచిత విద్యుత్తు, మోటార్లు బిగింపు, రైతులకు అవగాహన తదితరంశాలపై సిఎం జగన్ అధికారులకు కీలక ఆదేశాలను జారీ చేసారు.క్షేత్ర స్థాయిలో గ్రామసచివాలయాల ఉద్యోగులు,గ్రామ వాలంటీర్లు ఉచిత విద్యుత్తు మోటారుల గురించి రైతులకు నేరుగా వివరించాలన్నారు.

వ్యవసాయ మోటార్లు అమర్చినంత మాత్రం చేత రైతులకు అదనంగా ఒక్క రుపాయి కూడా పడదన్నారు. మీటర్లు ఏర్పాటు చేయడం వలన ప్రతి 15 నిమిషాలకు ఒక పర్యాయం విద్యుత్తు సరఫరాను గురించి తెలుసుకునే వీలు కలుగుతుందన్నారు.దీని వల్ల ఎటువంటి అంతరాయం కలుగకుండా తొమ్మిది గంటల పాటు విద్యుత్తు సరఫరా చేయవచ్చునన్నారు. విద్యుత్తు బిల్లుల మొత్తాన్ని ప్రభుత్వం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేస్తుందన్నారు, ఆతరువాత రైతులు అదేనగదును విద్యుత్తు బిల్లు కింద డిస్కములకు చెల్లిస్తారన్నారు.ఈ మొత్తం ప్రక్రియలో రైతులకు ఏ మాత్రం భారం పడదన్నారు. ఈ విషయమై రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఆ మేరకు అన్ని గ్రామ సచివాలయాల్లో పోస్టర్లు తప్పని సరిగా ప్రదర్శించాలన్నారు. నాణ్యమైన విద్యుత్తునుపగటిపూట తొమ్మిది గంటల పాటు సరఫరా చేయడానికే మీటర్లు వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు అధికారులు రైతులకు అర్థమయ్యే విధంగా చెప్పాలన్నారు. ఆ ప్రక్రియలో భాగంగా గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రజలకు ముఖ్యంగా రైతులకు మెసెజ్ క్లియరుగాఉండాలన్నారు.ఎక్కడా అపోహలకుఅవకాశం ఇవ్వకూడదన్నారు. ట్రాన్స్ ≫2



కృష్ణానదికి వచ్చి చేరుతున్న వరద నీరు

# కృష్ణకు భారీగా వరద

## ప్రకాశం బ్యారేజి 17 గేట్లు కొంత మేర ఎత్తివేత

## పంటకాల్వలకు నీరు విడుదల

**విజయవాడ, జులై23,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణానదికి వరద నీరు భారీగా వచ్చి చేరుతుంది. ఆంధ్రా, తెలంగాణా ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు ఎగువ నుంచి వరద నీరు భారీగా దిగువకు తరలివస్తుంది.దాంతో కృష్ణానది పరవళ్లు తొక్కుతుంది.విజయవాడ ప్రకాశం బ్యారేజీ వద్దకు వరద నీటి ప్రవాహం క్రమంగా వచ్చి చేరుతుంది.వరద ఉధృతి అధికంగా లేనప్పటికి ఆనకట్ట గేట్లు కొంత మేరకు ఎత్తి దిగువకు వదులుతున్నారు.దిగువకు నీరు వదులుతున్న నదిలో అంత ఉధృతి కన్పించడంలేదు. బ్యారేజీకి ఎగువన వానలకు పొంగుతున్న వాగులు,వంకలు, కట్టలేరు, మున్నేరు. పాలేరు, వైరా ఉపనదుల నుంచి వచ్చి కలుస్తున్న వరద నీటితో నది ఉప్పొంగుతుంది.ఇదే సందర్భంలో ప్రకాశం బ్యారేజీకి ≫2



# అవసరమైతే స్వతంత్రంగా పోటీ

## -సుభాష్ చంద్రబోస్

**రామచంద్రాపురం,జులై 23, ప్రభాతవార్త :** గత ముప్పైఏళ్లుగా తన విజయంలో భాగం పంచుకుంటూ, తన వెంట ఉండే పార్టీ నాయకులను, కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తే సహించనని, వైఎస్సార్సీ అధిష్ఠానం సహకరించకపోతే రామచంద్రాపురం నియోజకవర్గంలో స్వతంత్రంగానే పోటీ చేసేందుకు వెనుకాడనని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ తేల్చిచెప్పారు. వైఎస్సార్సీ ఆవిర్భావం నుండి తన వెంట ఉన్న పార్టీ కేడర్‌ను మంత్రి వేణుగోపాలకృష్ణ నాలుగేళ్లుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని బోస్ ఆగ్రహం వ్యక్తం చేసారు.మంత్రి వేణు,రాజ్యసభ సభ్యుడు బోస్‌ల మధ్య సఖ్యత కుదిర్చేందుకు సిఎం జగన్మోహన్‌రెడ్డి చేసిన ప్రయత్నాలకు సహకరించనని చెప్పానన్నారు. పార్టీ శ్రేణులతో మంత్రి వేణు ఎన్ని రోజులు ≫2

# హీరో బ్యానర్ కడుతూ విద్యుద్ఘాతానికి ఇద్దరు యువకులు మృతి

## పల్నాడు జిల్లాలో విషాదం

**నరసరావుపేట (పల్నాడుజిల్లా), జూలై 23 ప్రభాతవార్త :** మండలంలోని కోటప్పకొండ వద్ద ఉన్న యక్కలవారిపాలెం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. సినీహీరో సూర్య పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు చెబుతూ బ్యానర్ కడుతున్న ముగ్గురు యువకులు విద్యుద్ఘాతానికి గురయ్యారు. వీరిలో ఇరువురు మృతిచెందగా ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. కట్టుబడివారిపాలెం గ్రామానికి చెందిన నక్కా వెంకటేష్ (19), జె.పంగులూరు గ్రామానికి చెందిన పాలూరి సాయి (20) మృతిచెందారు. మృతిచెందిన విద్యార్థులు డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. కాగా జె.పంగులూరు గ్రామానికి చెందిన సాయి ఒక్కడే కుమారుడు కావడం, తండ్రి సైతం లేకపోవడంతో విద్యార్థి తల్లితోపాటు వారి కుటుంబసభ్యులు విషాదంలో ఉన్నారు. తమ కుమారుడు చదువుకొని తమను బాగా చూసుకుంటాడని ఆశించామని తల్లి వాపోయింది. అదే విధంగా నక్కా వెంకటేష్ కళాశాలలో ఉత్సాహంగా ఉండేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే ఈ వ్యవహారానికి సంబంధించి కొందరు ప్రజా సంఘాల నాయకులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కళాశాలల యాజమాన్యాలు న్యాయం చేయాలంటూ కార్యక్రమంలో నాయకులు డిమాండ్ చేశారు. జరిగిన సంఘటనపై ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి స్పందించారు. మృతి చెందిన కుటుంబాల వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. విద్యార్థుల మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.



కృష్ణాయపాలెం, వెంకటపాలెంలో సిఎం పర్యటన ఏర్పాట్లను ఆదివారం పరిశీలించిన మంత్రులు ఆదిమూలపు సురేష్, రజని,జోగి రమేష్, చిత్రంలో కలెక్టర్ ఎం. వేణుగోపాలరెడ్డి ఉన్నారు

# సిఆర్‌డిఎ పరిధిలో పేదలకు ఇళ్ల నిర్మాణం

## నేడు సిఎం శంకుస్థాపన

## కృష్ణాయపాలెం, వెంకటపాలెం గ్రామాల్లో ఏర్పాట్లు పూర్తి: మంత్రి ఆదిమూలపు

**అమరావతి,జూలై 23, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఆర్డిఎ పరిధిలో పేదలందరికీ ఇళ్ల పథకం లేఅవుట్లలో సిఎం జగన్‌మోహన్ రెడ్డి ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన, బహిరంగ సభ కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లను ఆదివారం మంత్రులు ఆదిమూలపు సురేష్, విడదల రజనీ, జోగి రమేష్, బాపట్ల ఎంపి నందిగం సురేష్, సిఆర్డిఎ కమిషనర్ వివేక్ యాదవ్, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ తలశిల రఘురామ్, రాష్ట్ర గృహనిర్మాణ మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మీషా, తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మ పరిశీలించారు. తుళ్లూరు మండలం వెంకటపాలెంలో సిఎం బహిరంగ సభావేదిక, గ్యాలరీల నిర్మాణాలను పరిశీలించి, ఇతర ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు.. మంగళగిరి మండలంలోని కృష్ణాయపాలెం లేఅవుట్ 3లోఇళ్ల శంకుస్థాపనకు సంబంధించి సిఎం ఆవిష్కరించనున్న పైలాన్, లేఅవుట్‌లో ≫2

# సంక్షేమం, అభివృద్ధి ప్రధాన లక్ష్యం



## ప్రత్యేక హోదా విషయంలో బిజెపి స్పష్టమైన వైఖరితో ఉంది

## రాయలసీమ డిక్లరేషన్‌కు కట్టుబడి ఉన్నాం

## పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి

**ప్రొద్దుటూరు జులై 23, ప్రభాతవార్త:** దేశంలో, రాష్ట్రంలో అందరికీ సంక్షేమం... అభివృద్ధే భారతీయ జనతాపార్టీ ప్రధాన లక్ష్యమని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. ఆదివారం రాయలసీమ పరిధిలోని ఏడు జిల్లాల ప్రతినిధులతో ప్రొద్దుటూరులో ఏర్పాటు చేసిన బిజెపి జోనల్ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెకు బిజెపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. సమావేశంలో ఆమె మాట్లాడుతూ తన తండ్రి నందమూరి తారక రామారావు రాయలసీమ ప్రాంతం నుండే ఎన్నికల శంఖారావం పూరించిన సంగతి గుర్తు చేశారు. రాయలసీమ ప్రాంతం ఎంతో వెనుకబడి ఉందనీ, కర్మభూమిగా భావిస్తున్నానని అన్నారు.

కేంద్రప్రభుత్వం ఇస్తున్న సంక్షేమం, సహకారం రాష్ట్రంలో అన్ని వర్గాలకు చేరుతుందా లేదా అన్న దానిపై బిజెపి శ్రేణులు దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. దేశంలో 4 కోట్ల మందికి ఇళ్లలు మంజూరుచేస్తే ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే 22లక్షల మందికి మంజూరు చేశామని చెప్పారు. ప్రతి ఇంటి నిర్మాణానికి లక్షా 80వేలు కేంద్రం అందిస్తుందనీ, ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఇళ్లలు నిర్మించిందని ప్రశ్నించారు. రాష్ట్రంలో మద్య నిషేధం దశలవారీగా చేస్తానన్ని ముఖ్యమంత్రి అదే మద్యాన్ని తమ జేబులు నింపుకునేందుకు మాధ్యమంగా వాడుకోవడం శోచనీయమని చెప్పారు. రాష్ట్రంలోని మైనింగ్ యజమానులను రకరకాల కేసులతో వేధిస్తూ వారికి అనుకూలమైన వారికి మైనింగ్‌లను కేటాయిస్తూ ఆదాయ వనరుగా మార్చుకోవడం ఆమోద యోగ్యం కాదని తెలిపారు. 14, 15వ ఆర్థిక సంఘం ద్వారా పంచాయతీ సర్పంచులకు నిధులను మంజూరు చేస్తే వాటిని కూడా రాష్ట్ర ప్రభుత్వం పక్కదోవ పట్టించడం సరికాదన్నారు. దీని వల్ల సర్పంచులు ఎలాంటి అభివృద్ధి చేయలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారంటే రాష్ట్రంలో ఎలాంటి పరిస్థితి నెలకొందో అర్థమవుతుందని తెలిపారు.

పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటరీలోని తూములను వెడల్పు చేయడం, గాలేరు నగరి హంద్రీనీవా వెలుగొండ ప్రాజెక్టుల మరమ్మతులు చేయడం, గుండ్రేవుల ప్రాజెక్టు, సిద్ధేశ్వరం అలుగు, వేదవతి బ్యారేజీ రాయలసీమ ప్రాంత ప్రజల చిరకాల కల అని వీటిని కూడా నిర్వర్తించే పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం లేకపోవడం బాధాకరమనిచెప్పారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం కింద నిధులు మంజూరుచేసినా అక్కడ పనులు 18శాతం జరగడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉక్కు ఫ్యాక్టరీని నిర్మిస్తామని చెబితే లేదు రాష్ట్ర ప్రభుత్వమే నిర్మిస్తుందని ప్రగల్భాలు పలికి యువతకు ఉద్యోగ ఉపాధి ≫2

# కొత్తగా 'బిసివైపి' ఆవిర్భావం

## రాష్ట్రానికి పట్టిన గ్రహణాన్ని వదిలించడానికే కొత్తపార్టీ

## ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదుట ప్రజా సింహగర్జన

## భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తరలివచ్చిన లక్షలాది మంది జనం

## -బోడే రామచంద్రయాదవ్



పార్టీ ఆవిర్భావ సభలో ప్రసంగిస్తున్న పార్టీ అధ్యక్షుడు బోడే రామచంద్రయాదవ్

**మంగళగిరి, జులై 23, ప్రభాతవార్త :** రాష్ట్రంలో దశాబ్దాలుగా పట్టిన పీడ వదిలించేందుకు జూలై 23వ తేది రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని రామచంద్రయాదవ్ అన్నారు.ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదుట ఆదివారం సాయంత్రం ప్రజా సింహగర్జన బహిరంగ సభ నిర్వహించారు.పారిశ్రామికవేత్త పుంగనూరుకు చెందిన బోడే రామచంద్రయాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భారత చైతన్య యువజన పార్టీగా నామకరణం చేసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం రామచంద్రయాదవ్ మాట్లాడుతూ ఘనచరిత్ర ఉన్న ఆంధ్రరాష్ట్రం ఏస్థితిలో ఉంది. రాష్ట్రంలో రైతులు, యువకులు, మహిళల పరిస్థితి ఎలా ఉంది.ఎలా ఇబ్బందులు పడుతున్నారు.రైతుల వలసలు పెరిగి ఆత్మహత్యలు పెరిగాయి.పార్టీలు వస్తున్నాయి,నాయకులు వస్తున్నారు కానీ రైతుల వలసలు ఆపే పరిస్థితులు పాలకులు లేరని ఆవేదన వ్యక్తంచేశారు.రైతులు నీటి ప్రాజెక్టు పేర్లు వేలకోట్ల దోపిడి చేస్తున్నారని ఆరోపించారు.ఎర్రచందనం దోపిడి జరుగుతుందన్నారు.దీర ్ఘకాలం రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్,టిడిపి పార్టీలు రాష్ట్రానికి చేసింది కానీ శూన్యం అన్నారు.విజయవాడ,గుంటూరు నగరాల మధ్య రాజధాని అభివృద్ధిచేసే అవకాశం ఉన్న టిడిపి తన సొంత సామాజిక వర్గ అభివృద్ధి కోసం టిడిపి పనిచేసిందని ఆరోపించారు. వైఎస్సార్సీ ≫2

# మరోసారి ఢిల్లీకి 'యమున' ముప్పు 5లో



# ఇక తిరుమలలో ప్రీపెయిడ్ ట్యాక్సీలు!

## బ్రహ్మోత్సవాలకు ముందే భక్తులకు ఊరట

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమలకొండపై భక్తులు ట్యాక్సీడ్రైవర్ల చేతిలో నిలువుదోపిడీకి గురికాకుండా చర్యలు తీసుకునేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుపతి జిల్లా పోలీసు యంత్రాంగం చర్యలు చేపడుతోంది. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి తిరుమల యాత్ర చేస్తున్న భక్తులు తిరుమలకు చేరుకోవడానికి, తిరుమలలో పలుప్రాంతాల సందర్శనకు ప్రైవేట్ ట్యాక్సీడ్రైవర్ల చేతిలో దగాపడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తమ చేతిలోని డబ్బులు ట్యాక్సీలకు ఖర్చయితే తిరుగుప్రయాణం ఎలా అనే ఆవేదన కూడా అధికశాతం మంది భక్తులు వ్యక్తం చేస్తున్నారు. దేశవిదేశాలనుంచి తిరుమలకు వస్తున్న భక్తులు ఎక్కువ శాతం మంది తిరుపతిలో ప్రైవేట్ ట్యాక్సీలను ఆశ్రయిస్తుంటారు. ఇంకా 20శాతంమంది వరకు భక్తులు దేశంనలుమూలల నుండి తిరుమలకు తమ తమ సొంత వాహనాల్లో వస్తున్నట్లు తెలుస్తోంది. మరో 10శాతంమంది భక్తులు రైళ్లు, బస్సుల్లో తిరుపతికి చేరుకున్న తరువాత వారివారి స్థోమత, వీలునుబట్టి ప్రైవేట్ ట్యాక్సీలపై ఆధారపడుతున్నారు. దాదాపు 40శాతంమంది యాత్రికులు తిరుపతి-తిరుమల,తిరుమల-తిరుపతి మధ్య ఆర్టీసి బస్సుల్లోనే ప్రయాణిస్తున్నట్లు అంచనా. ఈ లెక్కన బస్సుల్లో తిరుమలకు చేరుకున్న భక్తులు బాలాజీ ప్రధాన ఆర్టీసి బస్టాండ్, ఆలయం సమీపంలోని రాంభగీచా బస్టాండ్‌ల నుంచి అద్దె గదుల కోసం సిఆర్ఒ, పద్మావతి విచారణ కార్యాలయం, ఎంబిసి విచారణ కార్యాలయాలకు చేరుకోవాలంటే ఉచిత బస్సులు నడుస్తున్నా ప్రైవేట్ ట్యాక్సీలను వినియోగిస్తుంటారు. ఇక బసచేసిన కాటేజీ ప్రాంతాల నుంచి ఇష్టదైవమ్ గోవిందుని దర్శనానికి వైకుంఠమ్ 1క్యూకాంప్లెక్స్, ఏటిసి క్యూలైన్, ఏటిజిహెచ్ క్యూలైన్, వైకుంఠమ్ 2 క్యూలైన్‌ల వద్దకు చేరుకోవడానికి ట్యాక్సీలే శరణ్యం.

ఈ నేపథ్యంలో తిరుమలలో ఏకంగా ఒక భక్తునికి 50రూపాయలు లెక్కన జీపు,కార్లు,ఇతరత్రా వాహనాల్లో 200 రూపాయల నుండి 500 రూపాయల వరకు డిమాండ్ చేస్తున్నారనేది భక్తుల ఫిర్యాదులు. ఉచిత బస్సులు (ధర్మరథాలు) తిరుగుతున్నా చాలా వరకు భక్తులకు అందుబాటులో ఉండవనేది ఆరోపణలు. ఇక తిరుమల నుంచి తిరుపతికి ఆర్టీసి బస్సుల్లో 90 రూపాయలు టిక్కెట్ వసూలుచేస్తున్నారు. విద్యుత్ ఆర్టీసి బస్సుల్లో 100 రూపాయలు టిక్కెట్ ధరగా నిర్ణయించారు. బస్టాండుల్లో దిగితే భక్తులు తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి ట్యాక్సీలపైనే ఆధారపడాల్సి వస్తుంది.

**ధరల నియంత్రణకే ప్రీపెయిడ్‌ట్యాక్సీలు!:** తిరుమల కొండపై భక్తులు గదులు పొందడానికి విచారణ కార్యాలయాల వద్దకు వెళ్ళాలన్నా, దర్శనానికి చేరుకోవాలన్నా ప్రైవేట్ ట్యాక్సీలే .భక్తులకు సేవల పేరుతో,బయటి ప్రాంతాలనుంచి వస్తున్న యాత్రికులపై ఆధారపడి దాదాపుగా 4వేల వరకు ట్యాక్సీలు ఉన్నాయి. తిరుమలలోనే 1,500వరకు ట్యాక్సీలు స్థానికంగా తిరుగుతుంటాయి. ఇక తిరుమలలో స్థానిక ఆలయాలు పాపవినాశనం, జాపాలి, ఆకాశగంగ, వేణుగోపాలస్వామి ఆలయం, శిలాతోరణం,శ్రీవారిపాదాలు ఇలా భక్తులు సందర్శించడానికి సుముఖత చూపుతు ≫2



ఆదివారం బాలగంగాధర తిలక్ జయంతి సందర్భంగా పార్లమెంట్ హౌస్‌లోని ఆయన చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా తదితరులు

## కొత్తగా 'బిసివైపి' ఆవిర్భావం

అవిర్భావమే దౌర్భగ్యం కాగా, 2019లో రాక్షస పరిపాలనకు ప్రజలు మద్దతు ఇవ్వడం బాధాకరం అన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వ పాలనలో రాక్షస పాలనను ప్రజలు అనుభవిస్తున్నారు. దుర్మార్గపు దోపిడి, దౌర్జన్యపు ప్రభుత్వం అని తీవ్రంగా దుయ్యబట్టారు. హత్యలు, మానభంగాలు, పెరిగిపోగా ప్రభుత్వ భూములు దోచుకుంటున్నారు.

**లిక్కర్ స్కామ్ ప్రభుత్వం:**

ఇసుక, లిక్కర్ పేరు చెప్పి దోచుకుంటున్నారు. రాష్ట్రంలో ఇసుక తర్వాత లిక్కర్ స్కామ్ ప్రధాన మైందన్నారు. లిక్కర్ స్కామ్ నగదు తాడేపల్లి లోని సిఎం నివాసానికి వెళ్తుందని ఆరోపించారు. సినిమా రిలీజ్‌కు 20శాతం కమీషన్ కప్పం కట్టాల్సిన దారుణమైన పరిస్థితులు నెలకొనా న్నయని ఆరోపించారు. బిసి ఎస్సీ, ఎస్టీ మైనార్టీల అభివృద్ధి జరగాలంటే దోపిడి కుటుంబ, హత్య, వెన్నుపోటు రాజకీయ పార్టీలకు చరమగీతం పాడాల్సిన అవసరం ఉందన్నారు. జూలై 23వ తేది రాష్ట్ర చరిత్రలో నిలిచి పోతుందన్నారు.

పార్టీ జెండా ఆవిష్కరణ అనంతరం రామచంద్ర యాదవ్ మాట్లాడతూ పార్టీ ద్వారా చేపట్టే కార్యాచరణ, మ్యానిఫెస్టోను తెలియజేశారు. రాష్ట్ర ప్రజలకు, ఆరోగ్యవైద్య పరీక్షలు నిర్వహించడం, యువతకు ఉచిత విద్య, ఉపాధి కల్పించేందుకు బిసివైవి పనిచేస్తుందన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా ప్రైవేటు వైద్య ఆరోగ్య రంగాలను ఒకత్రాటి కిందకు తీసుకొచ్చి ఉచిత వైద్యం అందించేందుకు పార్టీ తీసుకుంటుందన్నారు. యువతకు ఉద్యోగం వచ్చే వరకు నిరుద్యోగభృతి రూ.2500లు ఇస్తామని ప్రకటించారు. త్వరలో విజయవాడ ప్రాంతంలో 500కంపెనీలతో 50వేల మంది యువతకు ఉపాధికి మెగా జాబ్ మేళా నిర్వహిస్తామని ప్రకటించారు. ఉచిత వైద్యం, విద్యా, రైతులకు రుణమాఫీ, కౌలు రైతులకు మేలు చేసేలా కొన్ని పథకాలను ప్రకటించారు. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసి, యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించ డమే లక్ష్యంగా తమపార్టీ పని చేస్తుందని చెప్పారు.

## ప్రధాన లక్ష్యం

అవకాశాలు కోల్పయేలా యువతను మోసం చేశారని విమర్శించారు. రాష్ట్రంలో బిజెపి బలోపేతానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారన్న ప్రశ్నకు ఆమె సమాధానం దాటవేశారు. బిజెపి కార్యకర్తలను ఏకం చేసి కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్రణాళిక రూపొందించి రాబోయే ఎన్నికలోల నిర్ణయాత్మక శక్తిగా ఎదుగుతామని ఆమె తెలిపారు. దేశంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదినారాయణరెడ్డి, ఎంపీ సిఎం రమేష్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్రా శివ నారాయణ, రాష్ట్ర నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు కర్ణాటక ఎల్లారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గొర్రెశ్రీనివాసులుతదితరులు పాల్గొన్నారు.

## భారీగా వరద

వరదనీరు క్రమంగా పెరుగుతుంది. ప్రకాశం బ్యారేజీ రిజర్వాయర్ దగ్గరకు కీసర మున్నేటి నుంచి 18,939 క్యూసెక్కుల నీరు తరలివస్తుంది. బ్యారేజీకి నీటి ప్రవాహం పెరిగే అవకాశాలుండటంతో నేటి తెల్లవారు జాము సమయానికి 17గేట్లును ఇరిగేషన్ అదికారులు కొంత మేరకు పైకి ఎత్తారు. దిగువకు బ్యారేజీ నుంచి 11,760 క్యూసెక్కుల నీటిని విదుదల చేయడంతో పాటుగా కృష్ణా డెల్టా పరిధిలోని పంట కాల్వలకు 5510 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మరో వైపు పులిచింతల రిజర్వాయర్‌లో నీటిని నిల్వలు పెంచేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కృష్ణా నదికి వరద నీరు చేరుతుండటంతో ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. వారిని అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేస్తున్నారు. ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తున్నారు. ఇప్పటికి దిగువ ప్రాంతాలపై వరద ఉధృతి ప్రభావం పెద్దగా లేదు, ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా పేర్రీ, విజయవాడ వద్ద ఘాట్‌ల వద్దకు జనాన్ని అనుమతించడం లేదు. భవానీ ద్వీపానికి బోట్లు నిలిపివేసారు. కృష్ణానదిలోకి రామన్నపేట, కాసరబాదా ప్రాంతాల్లో వరద బాగా ఉండటంతో తీరంలో ఉండే జాలర్లను అధికారులు సురక్షిత ప్రాంతాలకు పంపించారు. చేపలు పట్టేందుకు మత్స్యకారులను వేటకు వెళ్లేందుకు అధికారులు అనుమతించడం లేదు.

## స్వతంత్రంగా పోటీ

నటిస్తారని బోస్ ప్రశ్నించారు. రామచంద్రాపురంలో ఛాంబర్ ఆప్ కామర్స్ సమావేశానికి తనను, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులను పిలవొద్దని మంత్రి వేణు చెప్పిన నాడే, వచ్చే ఎన్నికల్లో రామచంద్రాపురంలో మంత్రి వేణు వైఎస్సార్సీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తే అతనిపై తాను గాని, తన కుమారుడుగాని స్వతంత్రంగానే పోటీ చేయాలని నిర్ణయించుకున్నానని బోస్ తెలిపారు. మంత్రి వేణు వ్యవహార శైలిపై సుభాష్ చంద్రబోస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. తనవెంటే పార్టీ కార్యకర్తలను, నాయకులను మంత్రి వేణు సమక్షంలోనే దాడి చేయడం సబబుగా లేదని, ఇలాంటి పనులు చూస్తూ ఊరుకోవాలా అని ప్రశ్నించారు. పార్టీ కార్యకర్తల శ్రేయస్సే తనకు ముఖ్యమని, అవసరమైతే రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తానని సుభాష్ చంద్రబోస్ తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డితో పాటు, ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తనను ఆదరించారని బోస్ తెలిపారు.

### SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:23/07/23

DAY - SINGAM SERIES Dr No:196
1st Prize Rs.100000/- 152185
2nd Prize Rs.7000/- 54590
3rd Prize Rs.3500/-
05264 10414 11824 26631 33247
35842 39613 46047 54891 81113
4th Prize Rs.200/-
0223 0225 1178 1454 1467 3107 4498
7805 8128 8296
5th Prize Rs.100/-
0566 1861 2209 2667 3822 3851 4408
4954 7900 8088
6th Prize Rs.50/-
0057 1571 2905 4345 5812 7497 9151
0187 1617 2949 4396 5897 7507 9245
0214 1679 2976 4634 6003 7548 9341
0366 1735 2995 4915 6094 7631 9380
0393 1829 3130 4953 6122 7788 9565
0400 1834 3144 4958 6423 7918 9706
0457 1945 3263 4995 6536 8025 9728
0473 1953 3270 5040 6603 8276 9883
0519 2181 3492 5180 6841 8478 9914
0523 2268 3638 5191 7073 8497 9970
0548 2314 3818 5268 7110 8608
1228 2520 4161 5306 7169 8739
1474 2557 4171 5562 7261 8768
1516 2675 4183 5633 7263 8857
1535 2682 4299 5739 7419 9069

DAY - KUIL SERIES Dr No:196
1st Prize Rs.100000/- 631504
2nd Prize Rs.7000/- 97236
3rd Prize Rs.3500/-
04852 10494 11966 13031 22765
33950 36501 43766 70990 99172
4th Prize Rs.200/-
0584 3016 3396 5202 5421 6274 7775
8390 8493 8688
5th Prize Rs.100/-
0012 0041 0677 1284 1631 1696 3658
7391 8429 8439
6th Prize Rs.50/-
0219 1724 3602 4644 6198 7631 9331
0239 2000 3810 4711 6212 7697 9434
0325 2149 4054 4733 6226 7716 9503
0525 2200 4070 4737 6242 7718 9563
0585 2299 4137 4785 6335 7872 9735
0846 2324 4169 4819 6475 8074 9769
0873 2431 4181 5298 6587 8254 9789
0935 2474 4273 5377 6750 8373 9804
0944 2665 4329 5552 6785 8392 9828
0965 2682 4417 5621 6934 8427 9957
1113 2898 4459 5633 7013 8702
1399 3070 4472 5671 7307 8876
1441 3300 4490 6047 7495 8889
1619 3319 4525 6096 7519 8935
1707 3588 4604 6167 7617 9032

### ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:23/07/23

DAY - ROSA SERIES Dr No:196
1st Prize Rs.100000/- 873926
2nd Prize Rs.7000/- 06914
3rd Prize Rs.3500/-
14251 18846 24900 28171 57660
64521 71093 82992 83557 84542
4th Prize Rs.200/-
1532 2014 3629 3748 6455 6981 8214
9198 9600 9937
5th Prize Rs.100/-
0978 1810 3811 4022 4544 4599 5347
6827 8387 9395
6th Prize Rs.50/-
0284 2487 3193 5459 6415 7970 9007
0450 2512 3459 5487 6492 8109 9061
0465 2603 3460 5507 6592 8290 9098
0588 2651 3495 5770 6718 8313 9387
0950 2698 3543 5772 6861 8426 9663
1143 2762 3553 5827 6957 8431 9723
1232 2776 4143 5881 7135 8519 9750
1259 2810 4210 5883 7199 8771 9774
1555 2818 4235 5898 7238 8815 9802
1571 2833 4359 5997 7383 8853 9818
1863 2836 4509 6088 7599 8879
2196 2857 4580 6091 7762 8920
2261 2867 5148 6229 7767 8925
2290 3031 5293 6254 7799 8982
2466 3038 5363 6406 7831 8994

DAY - DEAR SERIES Dr No:196
1st Prize Rs.100000/- 326679
2nd Prize Rs.7000/- 49910
3rd Prize Rs.3500/-
05856 22499 41677 44637 55126
56117 66247 78132 83664 92499
4th Prize Rs.200/-
1009 1892 2096 4616 5153 5616 7069
8850 9084 9412
5th Prize Rs.100/-
0377 0814 1615 3505 3797 3952 4872
5333 6171 6654
6th Prize Rs.50/-
0308 2230 3654 5188 6974 7902 9294
0352 2314 3674 5289 7134 7921 9309
0378 2322 3733 5403 7148 8306 9344
0466 2431 3815 5430 7237 8309 9495
0720 2614 4025 5800 7266 8338 9560
0868 2615 4038 5815 7352 8400 9589
0994 2733 4149 5834 7450 8584 9662
1059 2813 4234 6137 7538 8643 9727
1065 3044 4263 6185 7554 8765 9809
1257 3057 4552 6337 7592 8813 9828
1351 3104 4633 6476 7741 8820
1632 3131 4652 6772 7753 9053
1693 3412 4657 6833 7775 9065
2006 3422 4954 6896 7792 9119
2012 3509 5041 6897 7849 9277

### THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:23/07/23

DAY - THANGAM SERIES Dr No:196
1st Prize Rs.100000/- 795438
2nd Prize Rs.7000/- 39968
3rd Prize Rs.3500/-
05370 15799 34143 40839 50304
61794 63747 71049 73194 79492
4th Prize Rs.200/-
1482 3118 3729 3825 5290 7003 7594
8460 8794 9075
5th Prize Rs.100/-
1852 2409 2745 4207 6782 6849 7488
8421 8726 8745
6th Prize Rs.50/-
0149 1594 3139 4644 6163 7496 8659
0175 1604 3222 4804 6216 7589 9101
0222 1728 3354 4910 6309 7726 9150
0230 1827 3365 5045 6346 7747 9199
0240 2201 3418 5080 6378 7772 9223
0390 2390 3441 5276 6382 7783 9289
0459 2474 3534 5307 6401 7836 9304
0485 2496 3614 5338 6466 7992 9666
0537 2525 3651 5365 6503 7994 9690
0864 2709 3718 5452 6580 8287 9947
0946 2786 3958 5558 6650 8304
0960 2837 4058 5637 6812 8361
1058 2844 4220 5661 6892 8465
1132 2874 4361 5873 6934 8513
1221 2952 4394 5979 7462 8653

DAY - VAIRAM SERIES Dr No:55
1st Prize Rs.50000/- 922821
2nd Prize Rs.7000/- 24367
3rd Prize Rs.3500/-
13713 21717 26343 34793 42439
60943 78042 79968 81648 85639
4th Prize Rs.200/-
1441 1866 1980 3432 3705 4607 7192
8152 8629 9913
5th Prize Rs.100/-
1387 2532 2674 2797 5892 6405 6824
8019 9105 9487
6th Prize Rs.50/-
0094 1419 2995 5353 6559 7603 8801
0120 1446 3094 5451 6630 7662 8850
0250 1598 3231 5458 6640 7755 9017
0288 1823 3433 5605 6758 7763 9106
0514 1875 3589 5679 6759 7806 9162
0651 1930 3644 5699 6842 7981 9246
0803 1945 3736 5746 6931 8057 9275
0865 2003 3798 5899 6952 8156 9564
1000 2074 4179 5984 6953 8197 9591
1009 2189 4230 6117 6998 8221 9905
1047 2191 4283 6148 7167 8340
1076 2352 4666 6153 7358 8415
1116 2459 4955 6417 7380 8499
1349 2515 5176 6449 7484 8637
1396 2524 5224 6546 7507 8732

### NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:23/07/23

DAY - NALLANERAM SERIES Dr No:196
1st Prize Rs.50000/- 136478
2nd Prize Rs.7000/- 32219
3rd Prize Rs.3500/-
12335 19641 23285 23562 29751
47414 48326 74453 79204 80437
4th Prize Rs.200/-
0299 1653 1914 3363 4645 6561 7955
8032 8176 8605
5th Prize Rs.100/-
0078 0100 0801 0918 1510 2244 2643
2775 3269 7529
6th Prize Rs.50/-
0025 1542 2934 4400 6118 7593 8866
0077 1573 2986 4432 6207 7595 8868
0344 1734 3071 4637 6331 7660 8883
0482 1740 3305 4654 6433 7735 9016
0500 1763 3459 4725 6494 7902 9290
0544 1844 3461 4846 6618 7974 9436
0583 1911 3610 4952 6639 8069 9505
0723 2119 3619 4967 6843 8143 9507
0833 2189 3680 4968 7048 8239 9545
0916 2382 3898 5051 7180 8332 9572
1058 2541 3935 5281 7226 8346
1091 2675 3943 5332 7270 8362
1234 2800 3945 5399 7343 8510
1336 2846 3988 5408 7438 8717
1373 2870 4045 6074 7444 8784

DAY - MANI SERIES Dr No:55
1st Prize Rs.50000/- 941629
2nd Prize Rs.7000/- 77150
3rd Prize Rs.3500/-
05477 14305 14368 30451 35807
49202 50972 62701 68774 86951
4th Prize Rs.200/-
0441 1112 3202 3758 4010 4411 4554
5934 6026 6483
5th Prize Rs.100/-
1236 1621 1951 2130 4502 4706 7132
7313 7979 9496
6th Prize Rs.50/-
0081 1152 2659 4249 5195 7544 9076
0146 1194 2673 4251 5212 7729 9100
0209 1739 2767 4280 5301 7743 9240
0419 1761 2882 4310 5608 7874 9277
0463 1793 3078 4540 5654 7881 9412
0488 1822 3120 4559 5772 7990 9528
0510 1970 3205 4622 6149 8037 9565
0570 1994 3247 4628 6157 8176 9630
0654 2165 3281 4659 6425 8286 9952
0666 2251 3339 4715 6452 8311 9992
0706 2363 3392 4731 6516 8605
0762 2496 3637 4803 6536 8649
0872 2641 3838 5139 6726 8871
1070 2643 3917 5150 6981 8967
1137 2647 4195 5180 7353 9050

### KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:23/07/23

DAY - KUMARAN SERIES Dr No:196
1st Prize Rs.50000/- 232232
2nd Prize Rs.7000/- 37768
3rd Prize Rs.3500/-
16090 28695 39185 49747 51895
52747 53216 63340 68214 89321
4th Prize Rs.200/-
1576 4101 4712 5185 5550 5575 6830
8342 9243 9547
5th Prize Rs.100/-
0527 0637 2380 4655 5128 6048 8677
8845 9561 9913
6th Prize Rs.50/-
0057 1973 3462 5368 7181 7921 9048
0081 2052 3771 5369 7276 8017 9078
0134 2134 3777 5634 7283 8038 9103
0470 2188 4141 5869 7311 8064 9384
0473 2233 4204 6115 7327 8192 9617
0474 2357 4248 6132 7423 8259 9665
1060 2613 4262 6169 7448 8472 9700
1090 2724 4319 6214 7451 8506 9741
1126 2729 4734 6244 7457 8525 9763
1161 2781 4859 6767 7530 8586 9873
1186 2807 4878 6922 7547 8599
1208 3162 4926 6954 7569 8753
1237 3319 4971 7017 7761 8784
1262 3360 5002 7034 7767 8929
1685 3429 5220 7085 7816 9032

DAY - VISHNU SERIES Dr No:196
1st Prize Rs.50000/- 153709
2nd Prize Rs.7000/- 64522
3rd Prize Rs.3500/-
03194 08686 13082 16039 28037
44277 44298 71385 83712 92832
4th Prize Rs.200/-
0342 2477 2840 3328 3976 4014 4457
6525 8814 9380
5th Prize Rs.100/-
0845 1120 3550 4331 4373 4432 5341
7412 8049 8329
6th Prize Rs.50/-
0127 1569 3071 4301 6155 7174 8624
0181 1803 3108 4411 6156 7175 8797
0305 1817 3152 4544 6229 7219 8845
0577 1896 3213 4869 6239 7297 8909
0620 1956 3281 4936 6251 7370 9158
0658 1980 3309 4988 6260 7389 9590
0677 2046 3375 5172 6280 7638 9707
0727 2104 3582 5187 6373 7641 9762
0767 2222 3593 5499 6383 7954 9799
0829 2223 3653 5653 6394 8004 9948
0866 2413 3666 5727 6542 8186
0879 2821 3944 5820 6666 8292
0944 2833 3997 5832 6682 8344
1160 3015 4071 5950 7095 8519
1344 3065 4169 6124 7169 8568

### SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:23/07/23

SWARNALAXMI SERIES Dr No:196
1st Prize Rs.50000/- 241518
2nd Prize Rs.7000/- 52987
3rd Prize Rs.3500/-
17325 28525 39747 41930 52440
63600 74131 85742 96230 96410
4th Prize Rs.200/-
1352 1545 1834 1872 2394 3844 5097
6285 7074 8079
5th Prize Rs.100/-
0590 3469 5396 5749 7112 7160 7273
7365 7476 9745
6th Prize Rs.50/-
0131 1126 2501 4372 6100 7528 9171
0209 1146 2621 4564 6113 7560 9342
0251 1181 2651 4570 6298 7620 9379
0273 1232 2835 4888 6351 7763 9420
0292 1256 3019 5092 6376 8036 9442
0296 1469 3461 5126 6385 8154 9467
0333 1900 3466 5135 6527 8169 9835
0337 1966 3472 5360 6604 8415 9842
0363 2000 3517 5545 6692 8520 9887
0500 2132 3527 5546 6728 8645 9960
0701 2134 4056 5641 6790 8768
0838 2248 4219 5812 6872 8884
0911 2412 4312 5905 7038 8912
1030 2469 4319 5990 7098 8943
1110 2473 4346 6083 7249 9078

DAY - LION SERIES Dr No:55
1st Prize Rs.50000/- 638985
2nd Prize Rs.7000/- 62108
3rd Prize Rs.3500/-
16881 27434 38324 49835 51397
62680 73597 84391 84875 95424
4th Prize Rs.200/-
0037 0556 2018 2938 3350 5319 6007
6690 8554 9867
5th Prize Rs.100/-
1730 6580 6920 6923 7532 7656 7898
8518 9228 9410
6th Prize Rs.50/-
0063 1545 2755 4812 6183 7803 9185
0101 1644 2885 4906 6465 7808 9194
0416 1676 2889 4909 6534 7948 9239
0425 1702 3577 4910 6620 8132 9305
0478 1714 3689 4938 6663 8496 9336
0531 1716 3824 5041 6797 8502 9398
0574 1719 3875 5128 6842 8520 9405
0775 2176 3983 5191 6859 8789 9492
0795 2293 4392 5334 7304 8794 9820
0936 2307 4434 5363 7345 8841 9887
1046 2445 4442 5484 7456 8857
1097 2546 4505 5712 7511 8933
1203 2550 4527 5835 7624 8945
1235 2578 4537 5969 7786 9016
1258 2700 4797 6083 7800 9025





శ్రీరాముని ఆలయం భూమిపూజలో పాల్గొన్న మంత్రాలయ పీఠాధిపతిసుబుధేంద్రతీర్థ స్వామి, టిజి వెంకటేష్ తదితరులు. 108 అడుగుల శ్రీరాముని విగ్రహం నమూనా

## మంత్రాలయంలో భారీగా శ్రీరాముని విగ్రహం

### వర్చువల్‌గా భూమిపూజ చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**మంత్రాలయం,జులై 23, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో మరో కలికితురాయి వచ్చిచేరింది. ప్రపంచంలోనే అతి ఎత్తయిన 108 అడుగుల శ్రీ రాముని పంచలోహ విగ్రహ నిర్మాణానికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఆదివారం వర్చువల్‌గా ప్రారంభించారు. సుమారు రూ.300 కోట్లతో ఈ పంచలోహ శ్రీరాముని విగ్రహాన్ని నిర్మించనున్నారు. రెండేళ్ళ కాలంలో ఈ విగ్రహ నిర్మాణం పూర్తి చేస్తారు. అనంతరం ఈ విగ్రహాన్ని ప్రతిష్టాపన చేస్తారు. ఈ విగ్రహానికి ముందు భాగంలో రామాలయం నిర్మిస్తారు. మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠానికి కిలోమీటర్ దూరంలో సుమారు పది ఎకరముల విస్తీర్ణంలో ఈ ఆలయాన్ని నిర్మిస్తారు. భక్తుల కొంగుబంగారంగా విరజిల్లుతున్న శ్రీ రాఘవేంద్రస్వామి ఆరాధ్యదైవం శ్రీ రాముడు అయినందున శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్రతీర్థులు శ్రీ రాముని విగ్రహ నిర్మాణానికి పది ఎకరముల స్థలాన్ని కేటాయించారు.

జైశ్రీరామ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రాము, శ్రీధర్‌ల ఆధ్వర్యంలో ఈ శ్రీరాముని విగ్రహాన్ని నిర్మించనున్నారు. అంతకుముందు శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విగ్రహ నిర్మాణానికి పునాదిరాయి వేసి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖమంత్రి గుమ్మనూరు జయరాం, మాజీ రాజ్యసభ సభ్యులు టిజి వెంకటేష్, టిడిపి జిల్లా అధ్యక్షులు బిటి నాయుడు, వైసిపి యువజన నాయకులు ప్రదీప్‌రెడ్డి, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇక భారీగా సోలార్ విద్యుత్ ప్లాంట్లు

ఫార్మర్లు, మీటర్లు ఏర్పాటులో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. మనం ఒక పని చేసామంటే అది కచ్చితంగా అమలు కావాలన్నారు. మన కార్యక్రమంలో నాణ్యాత ప్రమాణాలతో కూడిన ప్రయోజనం అత్యవసరమన్నారు. మీటర్లు, ట్రాన్స్‌పోర్టుల ఏర్పాటుల్లో నాణ్యత విషయంలో రాజీపడకూడదన్నారు. అవసరమైతే కేంద్రప్రభుత్వ ఎజెన్సీ (ఇఇఎస్ఎల్)తో మాట్లాడాలన్నారు. రైతులు ఐఎస్ఐ ప్రమాణాలు కలిగిన మోటార్లు వినియోగించే విధంగా అవగాహన కలి ్పంచాలన్నారు. అదే విధంగా కెపాసిటర్లు కుడా ఐఎస్ఐ ప్రమాణాలతో ఉండాలన్నారు. రైతులకు గత ప్రభుత ్వం విద్యుత్తు రాయితీని భారీ మొత్తంలో పెండింగ్ పెట్టిందన్నారు. తమ ప్రభుత్వం రూ.8655కోట్లు విద్యుత్తు రాయితీలను రైతులకు చెల్లించిందన్నారు. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్తు విషయంలో మరో మూడు, నాలుగ దశాబ్దాలు పాటు ఇబ్బందులు లేకుండా మనం చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయంగాన్ని అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలపై అధికారులకు ఎప్పటికప్పుడు మార్గదర్శకాలు జారీ చేస్తున్నారు. వ్యవసాయ రంగానికి అపరిమితంగా నిధులు కేటాయించే దిశలో ప్రభుత్వం కీలక కార్యచరణ చేపట్టింది. పంటల సాగుకు పెట్టుబడిని పెట్టడంతో పాటు, వ్యవసాయ ఉత్పత్తులకు ప్రభుత్వమే గిట్టుబాటు ధరను కల్పిస్తోంది. ఆ దిశలో రైతు భరోసా పథకం ద్వారా పెట్టుబడిని మూడు విడుతల అందిస్తు ప్రభుత్వం ఆర్బీకేల ద్వారా పలు సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వచ్చింది. ఈ క్రమంలో ఆయన ఎప్పటికప్పుడు కీలకా సూచనలను చేస్తూ రైతులకు వ్యవసాయ అవసరాల కోసం తొమ్మిదగంటల పాటు పగటి సమయాల్లో ఉచిత విద్యుత్తును అందిస్తామన్న వాగ్దానాన్ని మనం కచ్చితంగా అమలు చేస్తున్నామన్నారు. చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.

## పేదలకు ఇళ్ల నిర్మాణం

నిర్మించనున్న సామాజిక మౌలిక సౌకార్యాల భవనాల శంకుస్థాపన శిలాఫలకం, మోడల్ హౌస్, ఇంటి నిర్మాణాలకు భూమి పూజ చేసే ప్లాట్, మొక్కలు నాటే కార్యక్రమానికి సంబంధించి ట్యాంక్‌బండ్, హెలిప్యాడ్ వద్ద ఏర్పాటు పనులను పరిశీలించి అధికారులతో చర్చించి సూచనలు అందించారు.. ఈసందర్భంగా మంత్రి ఆదిమూలపు సురేష్ మీడియాతో మాట్లాడారు. సిఎం జగన్ సిఆర్డీఏ పరిధిలో పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా 25 లేఅవుట్‌లలో గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన దాదాపు 50వేల మందికి ఇళ్లపట్టాలు పంపిణీ చేసిన సమయంలో లబ్దిదారులకు మాట ఇచ్చిన ప్రకారం సోమవారం ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. కృష్ణాయపాలెం లేఅవుట్‌లో సిఎం జగన్ ఇళ్ల నిర్మాణాలకు భూమిపూజతోపాటు, సామాజిక మౌలిక వసతులకు సంబంధించి అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల, డిజిటల్ లైబ్రరీ, ఈహెల్త్ సెంటర్ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. గ్రీన్ సోషల్ ఫారెస్ట్‌లో భాగంగా లేఅవుట్‌లో అభివృద్ధి చేసిన చెరువు వద్ద, ఇతర ప్రాంతాల్లో 30 వేల మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించటం జరుగుతుందన్నారు. సిఆర్డీఏ పరిధిలోని 25 లేఅవుట్‌లలో ఇళ్ల నిర్మాణాలను అతిత్వరలోనే పూర్తిచేసేందుకు అత్యంత నాణ్యత ప్రమాణాలతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానమైన షేర్‌వాల్ టెక్నాలజీతో ఇళ్లను శరవేగంగా నిర్మించేందుక ప్రణాళికలు రూపొందించటం జరిగిందన్నారు. సిఆర్డీఏ పరిధిలోని దాదాపు 35వేల వరకు ఇళ్ల షేర్ వాల్ టెక్నాలజీతోనే నిర్మించటం జరుగుతుందన్నారు. ప్రతి ఇంటికీ నీరు, విద్యుత్ సౌకర్యంతోపాటు పూర్తిస్థాయిలో రహదారులు, డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటుచేసిన గేటెడ్ కమ్యూనిటీలుగా లేఅవుట్‌లను ఆరునెలల్లో తీర్చిదిద్దటం జరుగుతుందన్నారు. సీఆర్డీఏ పరిధిలో పేదలు నివసించటానికి వీలులేదని ఎందరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా బలమైన సంకల్పంతో పనిచేస్తున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజలకు మంచి చేయాలన్న ఆశయం తప్పక విజయం సాధిస్తుందని అన్నారు. కార్యక్రమంలో సిఆర్డీఏ అడిషినల్ కమిషనర్ అలీంబాషా, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, డిఆర్డీఏ పీడీ హరిహరనాథ్, డ్వామా పిడి యుగంధర్ కుమార్, హౌసింగ్ పిడి వేణుగోపాల్, ఎంటిఎంసి కమిషనర్ శారద పాల్గొన్నారు.

## ధవళేశ్వరం బ్యారేజీ వద్ద నిలకడగా గోదావరి వరద

**ధవళేశ్వరం,జులై 23, (ప్రభాతవార్త):** అఖండ గోదావరి నది ఉధృతి ధవళేశ్వరం బ్యారేజీ వద్ద నిలకడగా 10.10 అడుగుల వద్ద స్థిరంగా కొనసాగుతోంది. నిన్న శనివారం సాయంత్రం నుంచి ఆదివారం సాయంత్రం 6గంటల వరకు కూడా ఇదేవిధంగా నీటి ఉధృతి కొనసాగుతూ వస్తుంది. నది ఎగువ ప్రాంతాలైన కాళేశ్వరం, పేరూరు, దుమ్ముగూడెంలలో, గత 24 గంటలు ఒక అర మీటరు వరకు నెమ్మది, నెమ్మదిగా పెరుగుతూ వచ్చిన వరద ఆదివారం మద్యాహ్నం నుంచి తగ్గుతూ వస్తుంది. భద్రాచలం వద్ద శనివారం ఉదయం నుంచి కాస్తంత నెమ్మదిగా పెరుగుతూ ఆదివారం ఉదయం నాలుగు గంటల సమయానికి మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి 43 అడుగులకు పెరిగింది. అనంతరం ఆదివారం ఉదయం 10గంటల నుంచి తగ్గుతూ వస్తో ంది. సాయంత్రం 6గంటలకు 40 అడుగులకు చేరుకుంది. ఎనిమిది లక్షల ఏడువేల. 047 క్యూసెక్కులు వరద నేరుగా సముద్రంలోకి ప్రవహిస్తోంది. ఆదివారం సాయంత్రం తగ్గుతూ వచ్చింది. గోదావరి నది ఎగువ ప్రాంతాలైన శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో గరిష్ట నీటిమట్టం 10.90 అడుగులు కాగా ప్రస్తుతం 8.20 అడుగులుగా ఉంది. అలాగే నిజాంసాగర్‌లో పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 17.80 టిఎంసిలు కాగా 11 టిఎంసిలే ఉంది. ఇదేకాకుండా ఎల్లంపల్లి, సింగూరు, ప్రాజెక్టులకు వరద వచ్చి చేరుతోంది. ఈ ప్రాజెక్టులు ఇంకా పూర్తిగా నిండక పోవడంతో చాలా వరకు వరద ఈ ప్రాజెక్టులలోకి వెళ్తుంది. గోదావరి ఉపనదులు ప్రాణహిత, ఇంద్రావతి, శబరి, మంజీరా వార్ధా ఉపనదులకు వరద తగ్గిపోవడంతో అఖండ గోదావరి నదిలోకి ఉపనదుల ప్రవాహం తగ్గిపోయింది. గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో కూడా ఉపరితల ఆవర్తనం ప్రభావం లేకపోవడంతో వర్షాభావ పరిస్థితుల వల్ల గోదావరికి ఎగువ ప్రాంతాల్లో కనిపించిన స్వల్ప వరద ఉధృతి దిగువ బ్యారేజ్ వద్ద కనిపించడం లేదు.

## తిరుమలలో ప్రీపెయిడ్ ట్యాక్సీలు!

న్నారు. ఆర్టీసి బస్సుల్లో ఈ ప్యాకేజీ 120 రూపాయలుగా నిర్ణయించారు. ట్యాక్సీ డ్రైవర్లు వాహనాలను బట్టి భక్తులకు సౌకర్యంగా ఒక్కొక్కరికి 150 రూపాయలు వసూలు చేస్తుంటారు. పదిమంది వరకు భక్తులు ఉంటే ప్యాకేజీగా 1,500నుండి 2వేల రూపాయల వరకు అద్దె వసూలుచేస్తుంటారు. ఇక తిరుమల నుండి తిరుపతికి ఒక్కో భక్తునికి 110 రూపాయలు ఛార్జీలెక్కన ఐదుమంది, ఆరుమంది, పదిమంది వరకు ప్రయాణించే వారికి ట్యాక్సీల ధరలు వసూలుచేస్తున్నారు. ఇవన్నీ కూడా భక్తులకు భారంగానే మారిందనే ఫిర్యాదులు టిటిడి కాల్‌సెంటర్‌కు, తిరుపతి జిల్లా పోలీసు అధికారులకు అందాయి. దీనిపై రెండు విభాగాలు కూలంకుషంగా చర్చించి త్వరలోనే భక్తులకు ఇతోధికంగా సేవలందించేందుకు తిరుమలకొండపై "ప్రీపెయిడ్ ట్యాక్సీ"లు నడిపే దిశగా ఆలోచన చేశారు. ఇందుకు త్వరలోనే టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి చొరవతో టిటిడి విజిలెన్స్, తిరుమల ట్రాఫిక్, రవాణా విభాగం అధికారులు ట్యాక్సీ యజమానులు, డ్రైవర్ల సంఘం నాయకులతో సమావేశమై ధరలు నిర్ణయించనున్నారు. ఇప్పటికే తిరుపతి నగరంలో తిరుపతి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ వద్ద 'ప్రీపెయిడ్ ట్యాక్సీ' స్టాండ్‌లు విజయవంతంగా నిర్వహిస్తున్న విషయం విదితమే. ఇదే తరహాలో రానున్న బ్రహ్మోత్సవాలలోపు కొండపై ప్రీపెయిడ్ ట్యాక్సీలు అందుబాటులోకి తీసుకువచ్చే దిశగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు.

## పొంగిపొర్లుతున్న పెన్‌గంగ

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :** నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పెన్‌గంగా ఉగ్రరూపం దాల్చింది. జైనథ్ మండలం డోలారా వద్ద రహదారిని ఉంచెత్తింది. తెలంగాణ నుంచి మహారాష్ట్రకి రాకపోకలు స్థంభించాయి. పెన్‌గంగా వరదనీరు 50 అడుగులు ఎత్తున ఉన్న వంతెనను తాకి ప్రవహిస్తోంది.

దీంతో 44వ నెంబర్ జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు నిలిచి పోయాయి. వరద ఉధృతి తగ్గిన తర్వాత మహా రాష్ట్ర తెలంగాణ రాష్ట్రాలమద్య రాకపోకలు పున రుద్దరిస్తామని అధికారులు తెలిపారు. పెన్‌గంగా ఉధృతికి భీంపూర్, జైనథ్, బేలమండలానికి చెందిన 10 గ్రామాలు జలదిగ్బం ధంలో చిక్కుకున్నాయి. వేల ఎకరాల్లో పంటలు నీటమునిగాయి. రాకపో కలు నిలిపి వేయడంతో అంతరాష్ట్ర టోల్‌ఫ్లాజా పిప్పర్‌వాడ వద్ద దాదాపు 20 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఈ టోల్‌ప్లాజా ఊరికి దూరంగా ఉండడం, రాకపోకలు స్థంభించడంతో ప్రయాణీకులు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారు. భోజనం చేద్దామన్న సరైన హోటళ్లు అందుబాటులో లేవు.

### వారం - వర్జ్యం

24-7-2023 సోమవారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తి పుష్యమి
షష్ఠి ఉ.08-52; హస్త సా.06-32
వర్జ్యం రా.02-59 ల 04-40
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

### వార్తాఫలం

**మేషం:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తికరం. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**వృషభం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. సంయమనంతో ఉండండి.

**మిథునం:** గౌరవ మర్యాదలు లభిస్తాయి. ఉద్యోగులకు పదోన్నతి.

**కర్కాటకం:** పనుల్లో వ్యతిరేకతలుంటాయి. అకారణంగా ఆందోళన చెందుతారు.

**సింహం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. సంతానాభివృద్ధి తృప్తికరం.

**కన్య:** దేశాంతర ప్రయాణం చేస్తారు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**తుల:** విద్యార్థులకు అధిక శ్రమ. ఆరోగ్య సమస్యలు తీరి ఊరట లభిస్తుంది.

**వృశ్చికం:** కుటుంబ గౌరవం పెరుగుతుంది. ప్రముఖులను సందర్శిస్తారు.

**ధనుస్సు:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆర్థికంగా బాగుంటుంది.

**మకరం:** ఉద్యోగం లభిస్తుంది. వాహన యోగం. మానసిక వత్తిడికి లోనవుతారు.

**కుంభం:** ఉత్సాహంగా గడుస్తుంది. సంతానాభివృద్ధి గురించి ఆలోచిస్తారు.

**మీనం:** ఆకస్మిక సంఘటనలు జరిగినా ధైర్యంగా ఎదుర్కొంటారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# పూజలు, పొంగళ్లను అడ్డుకున్న సెక్యూరిటి, ఆగ్రహించిన చైర్మన్



లోబావిలో సంప్రదాయబద్ధంగా పొంగళ్లు నిర్వహిస్తున్న దృశ్యం (ఫైల్ ఫోటో)

## జంతుబలులకు కూడా అనుమతి కోసం కమిషనర్‌కు అభ్యర్థన

**శ్రీకాళహస్తి,జూలై 23 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా యుగాలనుంచి నిర్వహిస్తున్న లోబావిలో నిర్వహిస్తున్న కుల దేవతల పూజలు, పొంగళ్లకు ఇటీవల ఆలయ సెక్యూరిటి అభ్యంతరాలు విధిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం పట్టణానికి చెందిన కుటుంబాల వారు కులదేవతలకు పొంగళ్లు పెట్టుటకు వెళ్లగా మార్గ మధ్యంలో ఆలయసెక్యూరిటి అభ్యంతరం చెప్పటం లోపలకు వెళ్లటాన్ని అడ్డుకోవటంతో మరో సారి వివాదం చోటు చేసుకుంది. ఇక్కడ కొన్ని దశాబ్దాలుగా కాటేరి,మునీశ్వరుడు, గుర్రప్ప దేవుళ్లకు పొంగళ్లు నిర్వహిస్తున్నారు. నాలుగుసంవత్సరాల క్రితం వరకు ఇక్కడ కాటేరి, మునీశ్వరులకు జంతు బలులు ఇచ్చేవారు. గుర్రప్ప స్వామికి మాత్రం పాలపొంగళ్లు నిర్వహించే వారు. అయితే ఈ ప్రాంతం పవిత్రమైనదని ఇక్కడ జంతు బలులు ఇవ్వరాదని ఓ ఇఒ అభ్యంతరం చెప్పారు. దాంతో ఇక్కడ కేవలం పూజలు మాత్రమే జరిపించే వారు.

**ఇటీవల సెక్యూరిటి రాజ్యం:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన సెక్యూరిటి సిబ్బంది ఇటీవల పేట్రేగి పోతున్నారు. 15రోజుల క్రితం ఇలాంటి అభ్యంతరమే చెప్పారు. వారికి ఎంఎల్ఏ పిఏ ఫోన్ చేసినా, చైర్మన్ ఆదేశించినా సెక్యూరిటి సిబ్బంది లెక్క చేయక ఇఒ సిసి అనుమతిస్తేనే తప్ప తాము అనుమతించమని స్పష్టం చేయటంతో తగాదా ఏర్పడింది. ఆదివారం మళ్లీ సెక్యూరిటి సిబ్బంది అడ్డుకున్నారు. దాంతో చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, హిందూ ధార్మిక మండలి సభ్యులు గరికపాటి రమేష్ బాబులు కలుగజేసుకున్నారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటి తీరును అధికారుల దృష్టికి తెచ్చారు. పురాతన కాలం నాటి సంప్రదాయాలను, ఆచార వ్యవహాల పట్ల దేవస్థానం జోక్యం, సెక్యూరిటి దురుసు ప్రవర్తనపై చైర్మెన్ అసహనం వ్యక్తం చేసారు.

**ఆచార వ్యవహారాలకు విఘాతం కల్గనివ్వం: చైర్మన్**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న లోబావిలో కులదేవతల పూజలపై చోటు చేసుకున్న వివాదాలకు సంబంధించి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ ఆచార వ్యవహారాలకు సంప్రదాయాలకుఎలాంటి విఘాతం కల్గనివ్వమని స్పష్టం చేసారు. తాను పురాతన కాలం నాటి సంప్రదాయాలను పెద్దలద్వారా తెలుసుకున్నా మన్నారు. పానగల్‌లో నివాసముండేవారికి ఎపి సీడ్స్ ఆవరణలో, పట్టణంలోని వారికి భరద్వాజ తీర్థంలో తమ ఇంటి దైవాలు, కులదైవాలకు పుట్టు వెంట్రుకలు సమర్పించటం, వివాహాది శుభకార్యాల యాల సందర్భంగా కులదేవతలకు పొంగళ్ళు పెట్టుకోవటం జంతు బలి ఇవ్వటం జరుగుతుందని చైర్మెన్ వివరించారు. అటువంటి వాటికి ఎవ్వరు ఎక్కడ అభ్యంతరం చెప్పరాదన్నారు. అయితే కుల దేవతలకు జంతు బలులుఇచ్చే ఆచారం ఉండటంతో ధార్మికమండలి అయిన ఇక్కడ అనుమతిని గతంలో నిరాకరించారన్నారు. పొంగళ్లు పెట్టుకొనుటకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు.


**జంతు బలులకు అనుమతి కోరుతున్నాము:**

శ్రీకాళహస్తిలో తర తరాల నుంచి వస్తున్న ఆచార వ్యవహారాలపై గతంలో ఇక్కడ పని చేసిన ఓ ఇఒ వివాదం లేవనెత్తి వెళ్ళారని ఈ అంశానికి సంబంధించి తాము ఇక్కడి ఆచార వ్యవహారాలకు సంబంధించి వివరిస్తూ దేవాదాయశాఖ అనుమతిని కోరామన్నారు. హిందూ ధార్మిక మండలి నిబంధనల ప్రకారం పూజా కార్యక్రమాలను ప్రోత్సహించాలి తప్ప అభ్యంతరం చెప్పరాదని అభిప్రాయపడ్డారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన సెక్యూరిటి ఓవర్‌యాక్షన్ చేస్తే చర్యలు తప్పవన్నారు. స్థానికుల మనోభావాలకు అనుగుణంగా వారి ఆచారవ్యవహారాలకు అనుగుణంగా లోబావిలో కులదేవతలు పూజలకుఎలాంటి ఆక్షేపణలు లేదని స్పష్టం చేసారు.



# తిరుపతి గంగమ్మకు కేంద్రమంత్రి పాటిల్ సారె

**తిరుపతి,జులై 23ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర పంచాయతిరాజ్‌శాఖ సహాయ మంత్రి కపిల్ మౌరేశ్వర పాటిల్ ఆదివారం ఉదయం తిరుపతి నగర గ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మకు సారె సమర్పించారు. తిరుపతి పర్యటనలో ఉన్న కేంద్ర మంత్రి పాటిల్ ఆదివారం ఉదయం తిరుపతిజిల్లా బిజెపి నాయకులు సామంచి శ్రీనివాస్, గుండాల గోపీనాథరెడ్డి, సుబ్రమణ్యంయాదవ్, న్యాయవాది రాజశేఖర్, కవిత, చంగారెడ్డి, మస్తాన్‌తో కలసి పట్టు వస్త్రాలు, పండ్లు, పూలతో సారెను తలపై పెట్టుకుని భక్తితో గంగమ్మ ఆలయం వద్దకు చేరుకున్నారు. ఇక్కడ ఆలయ చైర్మన్ గోపీయాదవ్, ఆలయ ఇఒ మునికృష్ణయ్య, అర్చకులు స్వాగతం పలికి సారెను గంగమ్మకు సమర్పించారు. అనంతరం గంగమ్మకు కుంకుమ అర్చన చేయించి దర్శనం చేసుకున్నారు. అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. వెయ్యి సంవత్సరాల క్రిందటనుంచే గంగమ్మ మహిమాన్వితమైన దేవత అని, అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులందుకోవడం మనసు సంతోషంగా ఉందని మంత్రి తెలిపారు.



# మన పిఎస్‌ఎల్‌వి ద్వారా మరోసారి సింగపూర్ ఉపగ్రహ ప్రయోగం

**శ్రీహరికోట (తడ), జులై 23 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ కమర్షియల్ లాభాల కోసం విదేశీ ఉపగ్రహాలను శ్రీహరికోట నుంచే ప్రయోగిస్తున్నారు. ఈనెల 30న పిఎస్‌ఎల్‌వి సి-56 రాకెట్ ద్వారా ప్రయోగిస్తున్న ఏడు ఉపగ్రహాలు కూడా విదేశాలకు చెందినవే. అయితే ఇందులో సింగపూర్ దేశానికి చెందిన ఉపగ్రహాలను ఇటీవల ఇస్రో ఎక్కువగా ప్రయోగిస్తోంది. ఆ దేశ ప్రయోజనాల కోసం మనం ప్రయోగిస్తున్న ఉపగ్రహాలు కొన్ని చిన్నవి, మరికొన్ని పెద్దవి ఉంటున్నాయి. ప్రస్తుతంప్రయోగిస్తున్న ఏడింటిలో డిఎస్-ఎస్ఎఆర్ ఉపగ్రహం ఒక ప్రత్యేకత గలది. అంతరిక్షంలోని లోఎర్త్ ఆర్బిట్‌లో చేరి ఈ ఉపగ్రహం తన సామర్థ్యాన్ని నిరూపించుకుంటుంది. ఈ ఉపగ్రహంలోని సోలార్ ప్యానళ్లు విచ్చుకున్న తర్వాత అంతరిక్షంలో పరిభ్రమణం చెందే దృశ్యాలను సింగపూర్ వారు డిజిటల్ టెక్నాలజీతో ఇప్పటికే విడుదల చేశారు. గొడుగు లాంటి ఆకారంలో ఉన్న ఈ ఉపగ్రహం పరిభ్రమణం కూడా అత్యంత ఆసక్తిగా ఉంటుందని ఈ ఛాయాచిత్రాల ద్వారా తెలుస్తుంది.

# శ్రీవారి ఆశీస్సులు అందరిపై కలగాలి

## హైకోర్టు తాత్కాలిక సిజె జస్టిస్ దుర్గాప్రసాదరావు

**తిరుమల, జులై 23ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు అందరిపై కలగాలని ప్రార్థించినట్లు రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యు.దుర్గాప్రసాదరావు తెలిపారు. ఆదివారం ఉదయం తిరుమలకు చేరుకున్న ఆయన ఉదయం ఆలయం వద్దకు విచ్చేయడంతో టిటిడి అధికారులు ఆలయ సాంప్రదాయంతో స్వాగతం పలికారు. తొలుత ధ్వజస్తంభానికి మొక్కి అనంతరం వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు.

# రాష్ట్రంలో మెడికల్, డెంటల్ పీజీ కోర్సుల్లో కన్వీనరు కోటా సీట్లలో ప్రవేశానికి ఆహ్వానం

**విజయవాడ,జూలై23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు మెడికల్,డెంటల్ కాలేజీల్లో 2023-24 విద్యా సంవత్సరానికి కన్వీనరు కోటా కింద అందుబాటులో ఉన్న మెడికల్‌లో ఎండి/ఎంఎస్ పీజీ కోర్సులకు,డెంటల్‌లో సీట్లుకు ప్రవేశానికి నోటిఫికేషన్‌ను విడుదల చేసారు. నీట్‌లో పీజీలో అర్హత సాధించిన అభ్యర్థులు ఈ నెల 31వ తేది సాయంత్రం 6గంటల్లోగా దరఖాస్తు చేసుకోవాలని విజయవాడలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ రాధికా రెడ్డి మీడియాకు విడుదల చేసిన సమాచారంలో తెలిపారు. జనరల్ కేటగిరి అభ్యర్థులకు 291 కటాఫ్ మార్కులు, ఎస్సీ,ఎస్టీ,బీసీ కేటగిరి అభ్యర్థులకు 257ఆన్‌రిజర్వుడు కేటగిరిలో 274 కటాఫ్ మార్కులుగా నిర్ణయించారు.

ఈ పరిధిలో ఉన్న వారు పీజీ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ఇందుకు సంబంధించిన ఏమైనా సందేహాలుంటే వారు 89787 80501, 79977 10168కు ఫోన్ చేసి తెలుసుకోవడానికి వీలు కల్పించారు. టెక్నికల్ అంశాలకు సంబంధించి 74165 63063, 74162 53073 నెంబర్లుకు ఫోన్ చేయవచ్చును. ఫీజు చెల్లింపుకు సంబంధించి సమస్యలుంటే 83338 83934 నంబరుకు ఫోన్ చేయ వచ్చు. నీట్, ప్రభుత్వ నిబంధనలను అనుసరించే అడ్మిషన్లు ఉంటాయని రిజిస్ట్రార్ డాక్టర్ రాధికారెడ్డి స్పష్టం చేసారు.

# ఒకేరోజు రెండు రాజకీయ ప్రారంభోత్సవాలు

## ఉమ్మడి చిత్తూరు, నెల్లూరు జిల్లాలలో బడుగు, బలహీన వర్గాల కోసం పాదయాత్రలు, పార్టీలు

**తడ, జులై 23 ప్రభాతవార్త:** ఒకేరోజు రెండుచోట్ల బడుగు, బలహీన వర్గాల కోసం రాష్ట్రంలో రాజకీయ ప్రారంభోత్సవాలు జరిగాయి. ఇవి రెండు ఉమ్మడి చిత్తూరు జిల్లా, ఉమ్మడి నెల్లూరు జిల్లాల వారు ఏర్పాటు చేయడం విశేషం. చిత్తూరు జిల్లా పుంగనూరుకు చెందిన రామచంద్ర యాదవ్ ప్రజా సింహగర్జన పేరుతో నూతన రాజకీయ పార్టీని స్థాపించారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని సమీపంలో గుంటూరు వద్ద పార్టీ ఆవిర్భావ సభను ఆదివారం సాయంత్రం నిర్వహించారు. ఇదిలావుంటే రిటైర్డ్ ఐఎఎస్ అధికారి, ఉమ్మడి నెల్లూరు జిల్లాలో అందరికీ తెలిసిన విజయకుమార్ ప్రస్తుతం తిరుపతి జిల్లా తడలో బడుగు, బలహీన వర్గాల బాగు కోసమంటూ పాదయాత్ర మొదలుపెట్టారు. ఈ రెండు కార్యక్రమాలు ఒకేరోజు ప్రారంభంకావడం, దాదాపు లక్ష్యం కూడా ఒకటే కావడం విశేషం. ఇందులో తడలో జరిగిన కార్యక్రమాన్ని ఐక్యతా విజయపథంగా పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో 30 సంవత్సరాలకు పైగా డిప్యూటీ కలెక్టర్, ప్రాజెక్టు డైరెక్టర్, జిల్లా కలెక్టర్, రాష్ట్రస్థాయి కమిషనర్, మేనేజింగ్ డైరెక్టర్, ప్రభుత్వ కార్యదర్శిగా పనిచేసిన ఉన్నత అధికారి విజయకుమార్ తడ టు తునిల మధ్య పాదయాత్ర ప్రారంభించారు. ఐక్యత ద్వారా బలం వస్తుంది, బలం ద్వారా బేరమాడే శక్తి వస్తుంది, బేరమాడే శక్తి ద్వారా అధికారం వస్తుంది.. అంటూ పేదలు, నిరుపేదలు, యువత, మహిళలు, విద్యావంతులు, రైతులను కలుపుకొని పోతామని ఈ విజయపథంలో పలువురు పేర్కొన్నారు.

బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఐక్యత విజయరథం పేరుతో ఆంధ్రప్రదేశ్‌లో పాదయాత్ర చేపట్టినట్లు రిటైర్డ్ ఐఎఎస్ అధికారి జిఎస్ఆర్‌కెఆర్ విజయకుమార్ పేర్కొన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ప్రాజెక్టు డైరెక్టర్‌గా, కలెక్టర్‌గా గతంలో పనిచేసిన విజయకుమార్ తడ నుంచి తుని వరకు ఆదివారం పాదయాత్రను ప్రారంభించారు. ఐక్యత విజయరథం ఆవిష్కార సభ పేరుతో తడ ప్రభుత్వ ఐటిఐ ప్రాంగణంలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలో డ్వాక్రా మహిళలు పాల్గొన్న ఈ సభలో విజయకుమార్ ప్రసంగించారు. తాను ప్రభుత్వ ఉన్నతాధికారిగా ఉన్నప్పుడు చేసిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ముఖ్యంగా మహిళాభివృద్ధికి ఎన్నో వినూత్న కార్యక్రమాలు తీసుకొచ్చానని, మహిళలకు ఆసరాకల్పించి వారి అభివృద్ధికి సహాయపడినట్లు చెప్పారు. బ్యాంకుల నుంచి తక్కువ వడ్డీతో రుణాలు ఇప్పించి తడ వంటి మారుమూల ప్రాంతాలలోనూ సంక్షేమ కార్యక్రమాలను విరివిగా అమలు చేసినట్లు చెప్పారు. ఈ కారణంగానే తడ నుంచి తాను పాదయాత్ర ప్రారంభించినట్లు విజయకుమార్ పేర్కొన్నారు. విద్య, ఆరోగ్యాలతో పేదరికం నిర్మూలన అవుతుందని, వీటిని పూర్తిగా ఉచితంగా అందుకున్నప్పుడే పేద బడుగు, బలహీన వర్గాల వారు అభివృద్ధి సాధిస్తారని చెప్పారు. మద్యం తాగడం వంటి మానసిక వ్యసనాల నుంచి బయటపడి తాము బాగుపడే విధానాలను బడుగు, బలహీన వర్గాల వారు ఆచరించాలన్నారు. బానిసత్వం నుంచి బయటపడి తనతో కలిసి వస్తే అభివృద్ధి అంటే ఏమిటో మరోసారి చూపిస్తానని విజయకుమార్ చెప్పారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా జైభీమ్ నినాదాలతో తన యాత్ర కొనసాగుతుందని చెప్పారు. ఐక్యత విజయపథం కార్యక్రమాన్ని ఆర్గనైజింగ్ చేసిన విజయశ్రీ, కర్నూలు జిల్లాకు చెందిన డాక్టర్ గోపీనాథ్, అంబేద్కర్ సేవాసమితికి చెందిన త్యాగరాజ్, జగద్ ప్రకాష్, కడియం సాంబశివుడు, శంకర్‌రావు, రాఘవ తదితరులు పాల్గొని ప్రసంగించారు. బహిరంగ సభ అనంతరం జాతీయ రహదారిపై వీరి పాదయాత్ర కొనసాగింది.




ఆదివారం తడలో జరిగిన ఐక్యతా విజయపథం ఆవిష్కార సభలో మాట్లాడుతున్న విజయకుమార్

# పుణ్యక్షేత్రం భక్తుల శివనామస్మరణతో పునీతం

## సామాన్యభక్తులకు దర్శనం ప్రశ్నార్థకం



శ్రీకాళహస్తీశ్వరాలయంలో దర్శనానికి నిరీక్షిస్తున్న భక్తులు

**శ్రీకాళహస్తి, జులై 23 ప్రభాతవార్త :** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చే భక్తులు స్వామి అమ్మవార్ల సుదర్శనం కోసం తహ తహ లాడుతారు. కానీ ఇక్కడకు వచ్చే విఐపిలకు అధికారులు, పాలకులు, సిబ్బంది ఇచ్చే ప్రాధాన్యత సామాన్య భక్తులకు ఇవ్వటం లేదనే విమర్శలు చోటు చేసుకున్నాయి. దాంతో ఎంతో భక్తి భావంతో వచ్చే వారు నిరాశతో తిరుగుపయనమౌతున్నారు. ఇక్కడ పలుకుబడికే ప్రాధాన్యతఇస్తున్నారు. దేవాదాయశాఖ స్పష్టంగా విఐపిలకు ప్రత్యేకంగా దర్శనం టైమింగ్స్ కేటాయించాలని ఆదేశించారు. ధర్మకర్తల మండలి తీర్మానాలు, ఉన్నతాధికారుల ఆదేశాలు ఇక్కడ దిగదుడుపుగా మారింది. దాంతో పలుకుబడి, దళారులకు ఉన్నంత ప్రాధాన్యం సామాన్య భక్తులకు, ఆలయానికి విరాళాలు అందించే భక్తులకు లభించటం లేదు.

**వారాంతపు రద్దీ:వేల సంఖ్యలో పూజలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయం వారాంతపు రద్దీ చోటు చేసుకుంటుంది. ఆదివారం అధికారికంగా అందించిన సమాచారం మేరకు సాయంత్రానికి 26 వేల మంది భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. దీంతో ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో మార్మోగింది. ఉదయం నుంచి సన్నిధి వీధిలోని మూడవ, నాల్గవ గేట్‌వద్ద తీవ్ర రద్దీ ఏర్పడింది. రాహుకేతుదోష నివారణ పూజలకుసంబందించి భక్తులు తీవ్ర నిరీక్షణ చేయాల్సి వచ్చింది. ఆలయంలో అంతరాలయ దర్శనాలను అనుమతించవద్దని కమిషనర్ కార్యాలయం నుంచి ఆదేశాలందాయి. అడ్డదారి దర్శనాలకు బ్రేక్ వేయాలని ఆదేశాలందాయి. అయితే దళారులుఅడ్డదారుల్లో తీసుకెళ్లె వారికి ఎలాంటి ఆంక్షలు వర్తించవు అన్నట్లు మారింది. రూ.200దర్శన టిక్కెట్లు 1583 రూ.50ల టిక్కెట్లు 749 విక్రయించినట్లు సమాచారం గతంలో ఈ ఆదాయం కూడా దళారుల జేబుల్లో పోయేది. చైర్మెన్ అంజూరు తారక శ్రీవాసులు దీనిని కట్టడి చేసారు. విఐపిల పేరుతో దళారుల దోపిడికి చెక్ పెట్టారు. దాంతో దళారులు కూడా టిక్కెట్లు కొనుగోలు చేసి వెళ్లటం వల్ల ఆలయ ఆదాయం పెరుగుతుంది. ఉదయం నుంచి ఆయన కంచుగడప వద్ద తిష్ట వేసి పర్యవేక్షించారు.


**గణనీయంగా రాహుకేతుదోష నివారణ పూజలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలకు గణనీయంగా ఉంది. ఆదివారం మధ్యాహ్నం వరకు అందిన సమాచారం మేరకు రూ.500ల టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్న వారి సంఖ్య 2847 మంది. రూ 750ల టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్న భక్తులు 1203, రూ.1500ల టిక్కెట్లుతో 321మంది., రూ.2500ల టిక్కెట్లు 271, రూ.5వేల టిక్కెట్లు కొనుగోలు చేసి వారు 71 మంది పూజలుజరిపించుకున్నట్లు ఆలయాధికారులు జారి చేసిన సమాచారం మేరకు తెలిసింది. ఇక అభిషేకాలు కూడా గణనీయంగా జరిగాయి. అభిషేకాలు 84 మహాన్యాసపూర్వక ఏకాదశరుద్రాభిషేకం 21. రికార్డుస్థాయిలోనిర్వహించారు. ఆలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలు సుమారు 5వేలు జరిగాయి. ఓ వైపు పూజలు జరుపుకునే భక్తులు మరో వైపు సామాన్య భక్తులు, ఇంకొక వైపు విఐపిల తాకిడితో కిట కిట లాడింది.

# బైజూస్ కంటెంట్‌కు ఎవరు డబ్బు కడతారు?: పవన్

**విజయవాడ, జులై23, ప్రభాతవార్తప్రతినిధి:** జెఎస్పీ అధినేత పవన్‌కల్యాణ్ తన ట్విటరు ఖాతా వేదికగా ఏపీ ప్రభుత్వంపై పలు విమర్శలు సంధిస్తున్నారు. తాజాగా ఆదివారం ఆయన విద్యాంశాలకు సంబంధించి ఆరోపణలు చేసారు. ఏపీ ప్రభుత్వం విద్యారంగంలో సంస్కరణలు తెచ్చినట్లు చెప్పుకుంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బైజూస్ కంటెంట్ లోడ్ చేసిన ట్యాబ్‌ల కోసం దాదాపు రూ.580 కోట్లు ఖర్చు చేస్తోంది. బహిరంగ మార్కెట్లో ఒక్కో ట్యాబ్ విలువ రూ.18 వేల నుంచి రూ.20వేల వరకు ఉంటుంది. బైజూస్ సీఇవో రవీంద్రన్ కంపెనీ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్ఆర్)లో భాగంగా 8వ తరగతి విద్యార్థులకు ఉచితంగా కంటెంట్ లోడ్ చేసి ఇస్తామని అంగీకరించారు. వచ్చే ఏడాది మళ్లీ ప్రభుత్వం రూ.580కోట్లు ఖర్చు చేసి ట్యాబులు కొననుందా ? అని ట్విటరులో పవన్ కల్యాణ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

బైజూస్ కంటెంట్ కోసం వచ్చే ఏడాది నుంచి ఖర్చు ఎవరు భరిస్తారు?, కంపెనీ వారు ప్రతి ఏడాది ఉచితంగా ఇస్తారా?, ఈ విషయంలో క్లారిటీ లోపించింది. 8వ తరగతి విద్యార్థులకు ప్రతీ సంవత్సరం బైజూస్ కంటెంట్ లోడ్ చేసి ట్యాబ్‌లు ఉచితంగా ఇస్తారని ప్రభుత్వం చెప్పింది, అయితే బైజూస్ సంస్థ మాత్రం ఎక్కడా ఇప్పటి నుంచి ఏటా ఉచితంగా కంటెంట్ ఇస్తామని చెప్పలేదు, ఒకవేళ కంపెనీ ఈఖర్చు భరించలేక పోతే ఆఖర్చు ఎవరు భరిస్తారు, ప్రభు త్వమా?, విద్యార్థులా! అని పవన్ అడిగారు. 8వ తరగతి విద్యార్థులు 9వ తరగతికి వస్తే వారి పరిసివితి ఏమిటన్నారు. ఆ తరగతి కంటెంట్ ఖర్చు ఎవరు భరిస్తారు. బైజూస్ సంస్థ ఏ మాధ్యమంలో, ఎలా సీలబస్ అందజేస్తారన్నారు. ఏ ప్రామాణికం తీసుకుంటారన్నారు.



## రాష్ట్ర ప్రణాళిక సోసైటీ సిఇఒగా గిరిజా శంకర్‌కు

# అదనపు బాధ్యతలు అప్పగింత

**విజయవాడ,జూలై23,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రణాళిక సోసైటీ ముఖ్య కార్యనిర్వహక అధికారి(సీఈవో)గా రాష్ట్ర పన్నుల శాఖ ప్రధాన కార్యదర్శి గిరిజాశంకర్ అదనపు బాధ్యతలపై నియమితులయ్యారు., ఆ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేసారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రణాళిక సోసైటి సీఈవో విజయకుమార్ విశ్రాంత ఐఏఎస్ వ్యవహరించారు. ఇటీవల విజయకుమార సామాజిక చైతన్య ఉద్యమాల దిశలో పని చేసేందుకు, ఆయా వర్గాలను జాగృతం చేసేందుకు నిర్ణయించుకున్నారు. దాంతో ఆయన పదవికి రాజీనామా చేసారు. ఈ రాజీనామాను ప్రభుత్వం ఆమోదించింది. ఆయన స్థానంలో అదనపు బాధ్యతలపై గిరిజా శంకర్ నియమితులయ్యారు. రాష్ట్ర ప్రణాళిక సోసైటీ ముఖ్య కార్యనిర్వహక అధికారి(సీఈవో)గా పని చేసిన విజయకుమార్ సీఎం జగన్‌కు అత్యంత సన్నిహితు ఐఏఎస్ అధికారుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. అందుకే ఆయన రిటర్ అయినప్పటికి కీలక బాధ్యతలు అప్పగించారు. ఆ బాధ్యతల నుంచి తప్పుకున్న విజయకుమార్ సామాజిక సేవారంగాల్లో పాల్గొనేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఈ అంశాలపైనే ఆయన తుని నుంచి పాదయాత్ర చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం!

# సీమలో ముగిసిన రైల్వే విద్యుదీకరణ తనిఖీలు

## 25న గుంతకల్లు-మల్లప్పగేట్-మద్దికెర డబ్లింగ్ మార్గంలో రైల్వే భద్రతా కమిషనర్ తనిఖీలు..



**గుంతకల్లు రైల్వే, జులై 23 ప్రభాతవార్త :** సీమాంధ్రలో, దక్షిణ మధ్యరైల్వే జోన్ పరిధిలోని గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో అంతర్భాగమైన డోన్-గుతకల్లు-డోన్ సెక్షన్‌లోని గుంతకల్లు-మల్లప్పగేట్-మద్దికెరల మధ్య విద్యుదీకరణ పనులు పూర్తి కావడంతో రైళ్ల నిర్వహణ చేపట్టేందుకుగాను ఆదివారం సంబంధిత ఉన్నతాధికారులు విస్తృతంగా ఎలక్ట్రికల్ ఇన్స్‌సెక్షన్ ఆఫ్ జనరల్ (ఇఐజి) తనిఖీలను నిర్వహజంచారు. గుంతకల్లు-మల్లప్పగేట్‌ల మధ్య కొత్తగా నిర్మించిన 4.5 కిలోమీటర్ల ద్వియాంశిక (బై డైరెక్షన్) రైలు మార్గంతోపాటు, మల్లప్పగేట్-మద్దికెరల మధ్య నూతనంగా నిర్మించిన 7.2 కిలోమీటర్ల డబ్లింగ్ రైలు మార్గంపై వెరసి మొత్తం 11.7 కిలోమీటర్ల మేర నిర్మించిన విద్యుత్ రైలు మార్గాన్ని జోనల్ ప్రిన్సిపాల్ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ పిడి మిశ్రా, సిఇడిఇ ఇహెచ్ సంజయ్‌రెడ్డి, సిఇఎల్ఇ దౌర్యా, సిఎంపిఇ డీజిల్ ధర్మేంద్రకుమార్, సిఇఇ గోపాల్, గుంతకల్లు అదనపు డిఆర్ఎం సుధాకర్ తదితరులు ప్రత్యేక వాహనాల్లో పూర్తి అయిన విద్యుదీకరణ పనులో లోటుపాట్లను పరిశీలించడంతోపాటు, వేగ నిర్ధారణ పరీక్షలను సైతం నిర్వహించారు. ఈ తనిఖీలు కార్యక్రమంలో సీనియర్ డిఇలు సుదర్శన్ రెడ్డి, వీరయ్య, గంగరాజు సీనియర్ డిఎంఇ డీజిల్ మంగాచార్యులు, సీనియర్ సబార్డినెట్లు తదితరులు పాల్గొనానరు.

**25న, రైల్వే భద్రతా కమిషనర్ తనిఖీలు :**

కేంద్ర పౌర విమానయాన శాఖ సికింద్రాబాద్ సర్కిల్‌కు చెందిన రైల్వే భద్రతా కమిషనర్ రంజీవ్ సక్సెనా ఈ నెల 25న, గుంతకల్లు రైల్వే డివిజన్‌లో పర్యటించనున్నారు.

గుంటూరు- గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో అంతర్భాగమైన డోన్-గుంతకల్లు-డోన్ సెక్షన్‌లో తాజాగా పూర్తి అయిన గుంతకల్లు- మల్లప్పగేట్-మద్దికెరల మధ్య పూర్తి అయిన డబ్లింగ్, విద్యుదీకరణ రైలు మార్గాలను ఈ సందర్భంగా ఆయన విస్తృతంగా తనిఖీలు నిర్వహించనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

# తెలుగు రాష్ట్రాల్లో అభివృద్ధి పనులు

## నేటి నుంచి పలు రైళ్ల రద్దు, మరికొన్ని పాక్షిక రద్దు

**గుంతకల్లు రైల్వే, జులై 23 ప్రభాతవార్త:** .తెలుగు రాష్ట్రాల్లోని, దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు, హైదరాబాద్, సికింద్రాబాద్ డివిజన్‌ల పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధజంచిన పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నందున, ఈ డివిజన్లలో తిరిగే రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో రైల్వే శాఖ పలు రైళ్లను రద్దు చేయడంతోపాటు, మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**రద్దు చేసిన రైళ్లు :**

కాచిగూడ-నిజామాబాద్-యారిగూడల మధ్య తిరిగే నెంబర్ 07596, 09759, 07854 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లతోపాటు, తిరుపతి- విల్లుపురం-తిరుపతి మధ్య తిరిగే నెంబర్ 07581, 07660 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను నేటి నుంచి (ఈ నెల 24 సోమవారం) నుంచి ఈ నెల 30 వరకు, అలాగే నిజామాబాద్ నుంచి నాందేడ్ వెళ్లే నెంబర్ 07853 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 25 నుంచి 31 వరకు రద్దు చేశారు.

**పాక్షికంగా రద్దు చేసిన రైళ్లు :**

డోను నుంచి నిజామాబాద్ వెళ్లే నెంబర్ 11409 ఎక్స్‌ప్రెస్‌ను నేటి నుంచి ఈ నెల 30 వరకు, నిజామాబాద్ నుంచి పంఢార్‌పూర్ వెళ్లే నెంబర్ 01413 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 25 నుంచి 31 వరకు ముద్ఖేడ్-నిజామాబాద్-ముద్దేడ్‌ల మధ్య పాక్షికంగా రద్దు చేశారు.

విల్లుపురం- తిరుపతి- విల్లుపురంల మధ్య తిరిగే నెంబర్ 06854/53 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను నేటి నుంచి ఈ నెల 30 వరకు కాట్పాడి-తిరుపతి-కాట్పాడిల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. ఈ నెల 26, 27, 30 తేదీల్లో గుంతకల్లు నుంచి బోధన్ వెళ్లే నెంబర్ 07671 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ నిర్ణీత సమయం కంటే రెండు గంటల ఆలస్యంగాను, ఈ నెల 25న కర్నూలు నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 17024 తుంగభద్ర ఎక్స్‌ప్రెస్ రైలు నిర్ణీత సమయం కంటే గంటన్నర ఆలస్యంగా బయల్దేరుతాయని దక్షిణ మధ్య రైల్వే తెలిపింది.

వార్త

కాగితం మీద రాసింది చెరపగలం కాని, మాటలను వెనక్కు తీసుకోలేము.

-హర్ష్

# దశాబ్దాల పోరాటంతో 'స్వయంప్రతిపత్తి'

శ్రీలంకలోని తమిళులకు అధికారంలో భాగస్వాములయ్యే అవకాశం, స్వేచ్ఛగా జీవించే హక్కులు వంటి వాటిని కల్పించడంతోపాటు అధికార వికేంద్రీకరణకు తావిచ్చే 13వ రాజ్యాంగ అధికరణం అమలుకావాలని బలంగా విశ్వసిస్తున్నారు. సుమారు మూడున్నరదశాబ్దాలుగా ఈ ప్రత్యేక ప్రతిపత్తి అధికరణాన్ని అమలుచేస్తామని చెపుతున్న శ్రీలంక ప్రభుత్వాలు ఇప్పటికీ అక్కడి తమిళులకు స్వేచ్ఛ ప్రసాదించలేదు. తమిళులకు మరింతగా అధికారాలు సంక్రమింప చేయడంలో రాజపక్ష కుటుంబమే జాప్యం చేసిందని చెప్పాలి. సైనిక చర్యలకు పాల్పడి ఆనాటి రక్షణమంత్రి గోటబయ రాజపక్ష నేతృత్వంలోనే భారీ ఎత్తున అణిచివేతకు పాల్పడ్డారు. 2009 నాటి నరమేధంలో సుమారు లక్షమందికిపైగా అక్కడి తమిళులు చనిపోయారు. ఆనాటి భయంకర దృశ్యాలు, అరాచకం, శ్రీలంక సైనికుల హింస వంటివి ఇప్పటికీ వారు మరిచిపోలేదు. తమిళులకు ప్రత్యేకప్రతిపత్తిని కల్పించే పోరాటంపై ఉక్కుపాదంమోపారు. అంతర్జాతీయంగా ఉన్న శ్రీలంక తమిళుల వారసులు సైతం గొంతెత్తి నినదించారు. అయినా కూడా ఐక్యరాజ్యసమితి మార్గనిర్దేశనం మేరకు ఆనాడు శ్రీలంకలోకి భారతశాంతి పరిరక్షకదళం కూడా వెళ్లింది. ఏదిఏమైనా ఆనాటి ఊచకోత గుర్తులు మరిచిపోయేందుకు వీలుగా తమిళులకు అధికారంలో భాగస్వామ్యం కల్పిస్తామంటూ నాటి పాలకులు చెప్పుకొచ్చారు. 1987లో ఈ ఒప్పందం జరిగింది. 36 ఏళ్ల నుంచి ఈ ఒప్పందం అమలు కావడంలేదనే చెప్పాలి. రాజకీయంగా తమిళుల డిమాండ్లను పరిష్కరించడం, ద్వీపకల్ప దేశంలోని తమిళులు ఎక్కువ ఉన్న ప్రాంతాల్లో అధికార వికేంద్రీకరణ వంటివి ఈ అధికరణంలో పొందుపరిచారు. ఇందుకోసం శ్రీలంక రాజ్యాంగానికి 13వ సవరణను కూడా తెచ్చారు. అయినా ఇప్పటికీ ఈ ఒప్పందం అమలుకాలేదు. సరికదా మొత్తం రద్దుచేయాలని ఒకపక్క లంకేయులు పట్టుబడుతుండటం గమనార్హం. తమను ద్వితీయశ్రేణిపౌరులుగా పరిగణించడం, హింసావాదంతో అణిచివేతకు గురవుతున్నట్లు ఇప్పటికీ శ్రీలంక తమిళులు పేర్కొంటున్నారు. దశాబ్దాలుగా లక్షలమంది ఈ స్వయంప్రతిపత్తికోసం ప్రాణత్యాగం చేసినా ఇప్పటికీ అమలుకు రాకపోవడంపై సింహళ తమిళులు ఆక్రోశంతో ఉన్నారు. భారత్ శ్రీలంక ఒప్పందాన్ని అమలుచేస్తామని పాలకులు ప్రకటనలు చేస్తున్నా ఇప్పటికీ జాప్యం జరుగుతూనే ఉంది. సరికదా పూర్తిస్థాయిలో ఇప్పటికీ అమలుకు రాలేదు. ఆనాటిప్రధాని రాజీవ్‌గాంధీ, అప్పటి శ్రీలంక అధ్యక్షుడు జెఆర్ జయవర్ధనేలు ఈ ఒప్పందంపై సంతకాలు చేసారు. భారత్‌తోపాటే బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నుంచి స్వాతంత్ర్యం పొందిన శ్రీలంకలోకూడా 200 ఏళ్లనుంచి తమిళులు నివసిస్తున్నారు. దేశంలోని ఉత్తర, తూర్పు ప్రాంతాల్లో రాజకీయ స్వయంప్రతిపత్తి ఉండాలని వారు డిమాండ్ చేస్తున్నారు. 13వ సవరణద్వారా ప్రాదేశిక మండళ్ల వ్యవస్థ వస్తుంది. వివిధ మతాలకు అనుగుణంగా అధికారాలు బదలాయింపు జరుగుతుంది. పోలీస్, విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, హౌసింగ్, ఫైనాన్స్ రంగాల్లో మొత్తం ఈతొమ్మిది ప్రాదేశిక మండళ్లకు ప్రత్యేక ప్రతిపత్తి లభిస్తుంది. కేవలం తమిళులేకాదు సింహాళీయులు మెజార్టీ ఉన్న ప్రాంతాల్లో కూడా జరుగుతుంది. తమిళభాషను అధికారభాషగాను, ఆంగ్లభాషను లింక్ భాషగాను చేర్చాలని కూడా ఈ అధికరణం చెపుతోంది. ఉత్తర, తూర్పు మండళ్ల విలీనమై ఈశాన్య ప్రాదేశిక మండలిగా వచ్చింది. అయితే సుప్రీంతీర్పుతో వీటిని మళ్లీ వేరుచేసారు. ఈ 13వ అధికరణాన్ని మెజార్టీ సింహాళీయులు, ఆపార్టీల నేతలు తీవ్రంగా వ్యతిరేకించారు. శ్రీలంక సార్వభౌమత్వాన్ని ఈ అధికరణం దెబ్బతీస్తుందని చెప్పారు. పోలీస్ అధికారాలు లేకుండా ఇతరత్రా ఇచ్చేందుకు ముందుకువస్తే తమిళులు వ్యతిరేకించారు. సింహాళ పార్టీలు ఈఅధికరణాన్ని రద్దుచేయాలని ఇప్పటికీ డిమాండ్ చేస్తున్నాయి. శ్రీలంకలోని శతాబ్దాలుగా ఉంటున్న తమిళులు తమకు న్యాయం, సమానత్వం, సుస్థిరశాంతి, వ్యక్తిగత హుందాతనంతో జీవించాలని కోరుతున్నారు. ఇందుకు 13వ అధికరణమే మేలని చెపుతోంది. గత మూడేళ్లుగా భారత్‌కూడా శ్రీలంకను 13వ అధికరణం అమలు చేయాలని కోరుతోంది. ఇపుడు శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింఘేను కూడా భారత ప్రధాని మోడీ ఈ అధికరణం అమలుచేసి తమిళులకు స్వయంప్రతిపత్తిని కల్పించాలని కోరారు. శ్రీలంక సంక్షోభంలో వెన్నంటి భారత్ నడిచిన సంగతి తెలిసిందే. ఆర్థికసాయం, రుణాలపై కొనుగోళ్లకు గ్యారంటీ వంటివాటిని ఇవ్వడంతో శ్రీలంక సంక్షోభం నుంచి కోలుకోగలిగింది. మరోవైపు ఐఎంఎఫ్ బెయిలౌట్ ప్యాకేజితో ఇపుడు ఆర్థిక పునర్‌వ్యవస్థీకరణతో శ్రీలంక ముందుకువెళుతోంది. వీటన్నింటికీ మూలస్తంభంగా భారత్ నిలిచిందని సింహాళీయులు ఒప్పుకుని తీరాల్సిందే. వాస్తవానికి ఇపుడు శ్రీలంక రుణభారంలో సగానికిపైగా చైనాకే చెల్లింపులు చేయాల్సివస్తోంది. హంబన్‌తొట్టయి ఓడరేవును ఆధునీకరణ పేరుతో లీజుకిచ్చి చైనాకు రెడ్‌కార్పెట్ వేసింది. ఇపుడు ఆనాటి పాలకుల లోపభూయిష్ట నిర్ణయాలకే ప్రజలు మూల్యం చెల్లించారు. వీటినుంచి బయటపడేందుకు ప్రస్తుత అధ్యక్షుడు సుదీర్ఘ అనుభవంఉన్న రణిల్ విక్రమ్ సింఘే భారత్‌తో సత్సంబంధాలను మరింత పెంచుకోవాలని చూస్తున్నారు. అందువల్లనే 13వ అధికరణాన్ని యధావిధిగా అమలు చేసేందుకు సైతం వెనుకాడటం లేదు. అయితే సింహాళీయుల నుంచి వస్తున్న వ్యతిరేకతను సర్దుబాటు చేసుకోవడంలోనే ఇపుడు రణిల్ సామర్థ్యం వెల్లడవుతుంది. మొత్తం మీద భారత్ జోక్యంతో ఇపుడు శ్రీలంకలోని తమిళులకు ప్రత్యేకప్రతిపత్తి ఏర్పడుతున్నదనడంలో ఎలాంటి సందేహంలేదు.

మాటలతో నీ శక్తిని వ్యర్థం చేయక, కార్యరూపంలో సాధించి చూపెట్టు.



స్వామి వివేకానంద

మాట్లాడటం కంటే అధికంగా వినాలని, అధికంగా చూడాలని భగవంతుడు మనకు రెండు కళ్లు, రెండు చెవులు ఇచ్చి నోరు మాత్రం ఒక్కటే ఇచ్చాడు.



సోక్రటీస్

## ప్రజావాక్కు



### కనీస సౌకర్యాలు కల్పించాలి!

ప్రతి శుక్రవారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుంచి ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్ వెళ్లే సుబేదారు గంజు ఎక్స్‌ప్రెస్‌రైలులో కనీస సౌకర్యాలు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సుమారు ముప్పయి అయిదు గంటలపాటు సాగే ఈప్రయాణంలో రైల్‌లో కిచెన్ సెంటర్ లేకపోవడంతో టీ,కాఫీ, టిఫిన్, భోజనం లేకుండా ప్రయాణికులు వెళ్లే పరిస్థితి ఉంది. మంచినీటి బాటిళ్లు కూడా దొరకని పరిస్థితి. అదే విధంగా స్పెషల్ ట్రైన్ అయిన ఈ రైలుఖచ్చితంగా సమయపాలన పాటించకుండా ఆలస్యంగా బయలుదేరడమే గాక ఆగిన చోట గంటలపాటు నిలిపివేరే రైళ్లను పంపడం ప్రయాణికులు నానా యాతన పడుతూ ఎందుకు ఎక్కాము బాబోయ్ అనే ఫీలింగ్ కలుగుతుంది. రైల్వే అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆలస్యంగా రైళ్లు నడపడంవల్ల శారీరకంగా,మానసికంగా కృంగిపోతున్నారు. ఇకనైనా ట్రైన్‌లో అన్ని వసతులు కల్పించాలి.

-కె. సతీష్,రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### అన్ని విపత్తులకు మానవుడే కారణం!

భూమ్మీద మనిషితో సహజీవనం చేసే జీవులు శరవేగంతో అంతరిస్తున్నాయి.గత 50ఏళ్ల నుంచి వెన్నెముక గల ప్రాణులు సగటున 68 శాతం మేరకు తగ్గిపోయాయి. ప్రస్తుతం 35వేల జాతులు అంతరించేదశలో ఉన్నాయి.ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ చెబుతున్న మాట ఇది. పారిశ్రామిక విప్లవం ఆరంభమైనప్పటి నుంచే ఇది మొదలైంది. గ్రీన్‌హౌస్ వాయువుల ఉద్గారాలు,ఓజోన్‌పొర తగ్గటం దగ్గర్నుంచి అడవులనరికివేత, ప్లాస్టిక్‌వ్యర్థాలు, జంతువుల అక్రమ వ్యాపారంవరకూ అన్నీ పర్యావరణానికి హానిచేస్తూనే వస్తున్నాయి.జీవులను ప్రమాదకర పరిస్థితుల్లోకి నెట్టేస్తూనే ఉన్నాయి.

-పి. బాలాజీరావు, హనుమకొండ

### ఆన్‌లైన్ మోసాలను అరికట్టాలి

దేశవ్యాప్తంగా ప్రతీరోజు ఎవరో ఒకరు, ఎక్కడో ఒక దగ్గర ఆన్‌లైన్ మోసానికి బలవుతున్నారు. మోసగాళ్లు ముఖ్యంగా ఇటువంటి మోసాలకు వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాలను ఎంచుకుంటున్నారు.తక్కువ పెట్టుబడితో ఎక్కువ సొమ్ము సంపాదించవచ్చని, ఇంటి వద్ద నుండే పని చేసుకుంటూ జీతం తీసుకోండంటూ లింక్ పంపిస్తారు. అది క్లిక్ చేయగానే మనఅకౌంట్ వివరాలన్నీ తెలుసుకొని అకౌంట్‌లో డబ్బులని కొల్లగొడుతున్నారు. అజ్ఞాత వ్యక్తులు పంపించిన లింకులు తెరవరాదని ప్రజలందరినీ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉండేవారికి అవగాహన కల్పించాలి.

-కె.రామరావు, నల్గొండజిల్లా

### నాణ్యమైన సేవలు అందించాలి

కొన్ని పెట్రోలు బంకులు వాహన వినియోగదారులను వివిధ రకాలుగా మోసంచేస్తున్నాయి. పెట్రోల్‌లోనాప్తా అనే రసాయన మిశ్రమం కలపడం ద్వారా కల్తీకి పాల్పడుతున్నారు. అలాగే ఇంధనం సాంద్రతను చూపకపోవడం, వాస్తవం కంటే ఎక్కువ రీడింగ్‌చూపించేటట్లుగా మీటర్‌లను అమర్చడం,పొడవైన పైపుల ద్వారా వాహనాలలోనికి ఇంధనాన్ని నింపడం ద్వారాను, ఇంధనం కొలత సరిచూడటానికి తగినకొలత పాత్రలను అందుబాటులో ఉంచకపోవడం, ఇంధనం నింపేటప్పుడు మీటర్‌ను జీరో చేయకపోవడం వంటి చర్యలతో వినియోగదారులను మోసం చేస్తున్నారు. ఇలా చేయడం వలన వాహనాల ఇంజన్ దెబ్బతినడమేకాక వాహనదారుల జేబులు ఖాళీ అవుతున్నాయి. ఫిర్యాదు పుస్తకాన్ని ఇవ్వడానికి కూడా బంకు యజమాన్యాలు నిరాకరిస్తున్నారు. ఇటువంటి వారిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించే విధంగా చూడాలి.

-డి. మోహన్, శ్రీకాకుళంజిల్లా

### బకాయిలు చెల్లించేదెప్పుడు?

నిత్యవసర, విద్యుత్, రవాణా, గ్యాస్ వంటి మానవ వినియోగ వస్తువులధరలు గతరెండేళ్లలో విపరీతంగా పెరిగాయి. ప్రభుత్వ ఉద్యోగ, పింఛన్‌దారులకు చెల్లించవలసిన కరవు భత్యం (డిఏ) చెల్లించుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుంది. వేతన సవరణ బకాయిలు, సరెండర్ లీవ్, జిపిఎఫ్, ఎపిజిఎల్ఐ రుణాలు,రవాణా ఛార్జీలు, అలాగే మరణించిన ఉద్యోగులకు చెల్లించవలసిన రాయితీలుగత మూడేళ్లుగా చెల్లించకపోవడంతో తీసుకునే వేతనానికి ఖర్చులకు పొంతన లేక దర్జాగా బతికిన ఉద్యోగులు అప్పులపాలై అవహేళనకు గురై మానసిక వేదనను అనుభవిస్తున్నారు.

-ఎం. ధర్మరాజు, ధవళేశ్వరం

### నీటి కాలుష్యాన్ని నివారించాలి

దేశంలో చాలా ప్రాంతాల్లో మానవ వ్యర్థాలను మురుగు కాలువల్లోకివదులుతున్నారు.దానివల్ల అనేకప్రాణాంతక వ్యాధులు ప్రబలుతున్నాయి. ఇప్పుడు అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతికతతో వ్యర్థాల తొలగింపునకు మెరుగైన యంత్రాలను వాడేలా ప్రణాళికలను సిద్ధం చేయాలి. మురుగునీరు, ఇతర వ్యర్థాలు ఉత్పత్తి అయ్యే ప్రదేశంలోనే వాటిని సురక్షితంగా భూమిలోకి పంపించే పద్ధతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. అందుకోసం ప్రత్యేక గుంతలు, మురుగునీటి శుద్ధి వ్యవస్థలను ఏర్పాటు చేసుకునేలా చూడాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి!

**రాజకీయ ఎత్తులు జిత్తులతో విలువైన ప్రజాకాలాన్ని వృధా చేయరాదు. ప్రజాసమస్యలను పరిష్కరించాలి. అలా ప్రజాప్రయోజనాల చట్టాలు రావాలి. చర్చలు జరగాలి. పాలకులు తమకు నచ్చిన విధంగానో, తోచినట్లుగానో పాలించడం కాదు. ఈ దేశం భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించేలా సాంఘిక, ఆర్థిక, రాజకీయ, లింగపరంగా వివక్ష లేకుండా సమానత్వాన్ని సాధించడం కోసం చట్టాలు రావాలి. దేశ సంపద ఏమైపోతుంది? కొంతమంది ఆస్తులు కొండలుగా పెరిగిపోవడం, మెజార్టీ ప్రజావర్గాలు దరిద్రంలో కొట్టుమిట్టాడడం,అవినీతి, అప్పులభారం, నిరుద్యోగం, ఉపాధి లేమి, రైతుల ఆత్మహత్యలు లాంటి ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన వ్యవస్థీకృత లోపాలు ప్రజల పాలిట శాపాలుగా మారినాయి. పార్టీలు మారుతున్నాయి.**



మేకిరి దామోదర్

ప్రజారంజక పాలన అనేది ఒక గొప్ప బాధ్యతతో కూడిన నైపుణ్యం. అందులో ఆరితేరితేనే ప్రజలు ఇచ్చిన అధికార పీఠానికి సార్థకత చేకూర్చిన వారవుతారు. పాలకుడిగా ప్రజలు మోస్తున్నా.. ప్రజలందరినీ తాను మోయాలి. లేకుంటే అధికార పీఠం నుండి పడదోయడం తప్పదు. పాలితుల రక్షణ బాధ్యతలకై కష్టనష్టాల్లో కన్నతండ్రి ఎలా తోడుగా ఉంటాడో, బిడ్డ ఏడ్పు విని తల్లి ఎలా పరుగెడుతుందో ప్రజలు ఆపదల్లో ఉన్నప్పుడు పాలకులు అలా పరుగెత్తాలి. వారే నిజమైన ప్రజాసేవకులు. ప్రజా పాలకులకు మంచి పేరు ప్రతిష్టలు రావాలన్నా, అప్రతిష్ట రావాలన్నా? వారి చేతుల్లోనే ఉంది. నిజాయితీపరులను గౌరవిస్తూ అవినీతిపరులను శిక్షిస్తూ ప్రజలను రక్షిస్తూ ప్రజారంజక పాలన అందిస్తూ శ్రేయో రాజ్యాన్ని నిర్మించాల్సి ఉంటుంది. కానీ నేడిప్పుడు పాలకులు గిట్టనివారైన, మాట వినని వారైనా ప్రశ్నించే వారిపై కఠిన చట్టాలతో శిక్షలు వేస్తూ, దండిస్తూ చెడ్డ పేరు తెచ్చుకుంటున్నారు.తమకు ఇష్టమైన వాళ్లు ఎన్ని తప్పులు, ఎంత అవినీతి చేసినా క్షమించి వదిలేయడం, వారిని చూసి చూడనట్లు ఉండడం జరుగుతుంది. గిట్టనివారు చిన్నతప్పు చేసినా పెద్దపెద్ద శిక్షలు విధించడం లాంటి చర్యల వల్ల మంచి పాలకులు కాలేరు.దీనికితోడు అపకీర్తిని తెచ్చిపెడుతుంది. ప్రజాపాలన అంటే కల్లబొల్లి మాటలు,ఆచరణకాని హామీలు, అరచేతిలో స్వర్గం చూపడం కానేకాదు. పారదర్శకమైన ఆచరణ. అవినీతి, బంధుప్రీతి లేని సచ్చీల పాలకులనే ప్రజలు రక్షిస్తారు. లేకుంటే ఎంతటి సమర్థుడైన పాలకుడైనా ప్రజావ్యతిరేక హోరులో కొట్టుకపోక తప్పదు. మనదేశంలో సార్వత్రిక ఎన్నికలు చేరువవుతున్న వేళ దేశంలోని రాజకీయ పార్టీలు రెండు కూటములుగా ఏర్పడ్డాయి. ఎన్డీయే కూటమిలో 38 పార్టీలు, ఇండియా కూటమిలో 26 పార్టీలు చేరాయి. మన దేశంలో బహుళ పార్టీ పాలన విధానంలో రాజకీయ పార్టీలు వస్తూంటాయి, పోతుంటాయి. కానీ ఈ దేశంలోని ప్రజల కోసం ప్రజాస్వామ్యయుతంగా, రాజ్యాంగ బద్ధంగా పాలన అందిస్తూ ప్రజాసంక్షేమానికి రక్షకులుగా, కాపలాగా పాలకులు నిలబడాల్సి ఉంది. రాజ్యాంగబద్ధమైన స్వయం ప్రతిపత్తి గల సంస్థలు, వ్యవస్థలను స్వేచ్ఛగా స్వతంత్రంగా పనిచేయనివ్వాలి. వారి స్వేచ్ఛకు ఆటంకం కల్పించరాదు. చట్టసభల్లో చేసే చట్టాలపై ప్రజాస్వామ్యబద్ధంగా చర్చజరగాలి. ఏకపక్ష నిర్ణయాలు, మందబలంతో చట్టాలను ఆమోదించుకోవడం ఎంత మాత్రం ప్రజాస్వామ్యం అనిపించుకోదు. భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ఏర్పడిన 'ఇండియా కూటమి' ఆ లక్ష్యానికి చేరుకుంటుందా! అని విశ్లేషకులు ప్రజలు ఆసక్తిగా చూస్తున్నారు. స్వార్థపూరిత అస్థిర కూటమిలతో ఈ దేశానికి అవస్తే అంటున్న ఎన్డీయేను చూస్తున్నారు. నూతన పార్లమెంట్ భవనంలో కొలువు తీరుతున్న వేళ ఇరుకూటముల ప్రవర్తన,



పనితీరును ప్రజలు ఆసక్తిగా వింటుంటారు. రాజకీయ విశ్లేషకులు విశ్లేషిస్తుంటారనే విజ్ఞతతో మెలగండి. జులై 20 నుంచి మొదలై ఆగస్టు 11 వరకు జరిగే వర్షాకాల పార్లమెంటు సమావేశాలు 17 రోజుల పనిదినాల కార్యకలాపాలు జరగనున్నాయి. ఇందులో ఆరు పాత బిల్లులతోపాటు 31బిల్లుల జాబితాలను కేంద్ర ప్రభుత్వం సిద్ధంచేసినట్లు తెలుస్తుంది. ఈ బిల్లులతోపాటు అనేక ప్రజాసమస్యలపై ఎన్డీయే, ఇండియా కూటములు అస్త్రశస్త్రాలతో పార్లమెంటులో ఒకరినొకరు నిలదీసుకోవడానికి సిద్ధమవుతున్నారు. ఈ రెండు కూటములు ప్రజామన్ననను పొందడం కోసం రాబోవు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఒకరిపై ఒకరు పరస్పరం దూషించుకుంటూ ఇరకాటంలో పెట్టేలా వ్యూహ ప్రతివ్యూహాలు, పథక రచనలతో తలమునకలై ఉన్నారు. ప్రధానంగా మణిపూర్ మారణకాండ, ఢిల్లీ ఆర్డినెన్స్, ఉమ్మడి పౌరస్మృతి (యూసిసి), ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణం, మహిళా రిజర్వేషన్ల బిల్లు, దర్యాప్తు సంస్థల దుర్వినియోగం, రైల్వే భద్రత, అతివృష్టి, అనావృష్టులు, సరిహద్దుల్లోని పరిస్థితుల వంటి అనేక ఇతర అంశాలను చర్చకు వచ్చేలా చూడాలని 'ఇండియా' కూటమి భావిస్తుంది. వీటిని అన్నింటిని తిప్పికొడుతూ అధికార దర్పంతో ఇండియా కూటమిని ఇరకాటంలో పెట్టడానికి పాలకపక్షం సిద్ధమవుతుంది. అంతేకాకుండా గతంలో రాజకీయ కూటముల విఫల చరిత్రను ఏకరువు పెడుతూ, తామే ఈ దేశానికి సమర్థవంతమైన పాలన అందించగలమని,ఈ పార్లమెంటు సమావేశాలను వేదికగా అధికార ఎన్డీయే కూటమి శతవిధాలా ప్రయత్నిస్తుంది. రాజకీయ ఎత్తులు జిత్తులతో విలువైన ప్రజాకాలాన్ని వృధా చేయరాదు. ప్రజాసమస్యలను పరిష్కరించాలి. అలా ప్రజాప్రయోజనాల చట్టాలు రావాలి. చర్చలు జరగాలి. పాలకులు తమకు నచ్చిన విధంగానో, తోచినట్లుగానో పాలించడం కాదు. ఈ దేశం భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించేలా సాంఘిక, ఆర్థిక, రాజకీయ, లింగపరంగా వివక్ష లేకుండా సమానత్వాన్ని సాధించడం కోసం చట్టాలు రావాలి. దేశ సంపద ఏమైపోతుంది? కొంతమంది ఆస్తులు కొండలుగా పెరిగిపోవడం, మెజార్టీ ప్రజావర్గాలు దరిద్రంలో కొట్టుమిట్టాడడం,అవినీతి, అప్పులభారం, నిరుద్యోగం, ఉపాధి లేమి, రైతుల ఆత్మహత్యలు లాంటి ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన వ్యవస్థీకృత లోపాలు ప్రజల పాలిట శాపాలుగా మారినాయి. పార్టీలు మారుతున్నాయి. మొన్ననే 75 ఏళ్ల స్వాతంత్ర్య అమృతోత్సవాలు జరుపుకున్నాం. కానీ ఈ దేశంలో సమస్త అవ్యవస్థలను ఎవరు బాగుచేయలేకపోతున్నారు. ప్రపంచం లో ఏ రంగాన్ని చూసినా అన్నింటా అధమస్థానంలోనే ఉంటున్న ది మనదేశం. నిజం కాదా! అంతేకాదు మన పొరుగు దేశాలైన మనకన్న చిన్నదేశాల కంటే మనం సమానత్వం, ప్రజాస్వామ్యం, మహిళా స్వేచ్ఛ, ఆర్థికంగా, మత సామరస్యతలోనూ ఇలా ఏ రంగంలోనైనా, ఏ వ్యవస్థలోనైనా స్వేచ్ఛ, సమానత్వంలో మన దేశం దిగజారిపోవడంపై ఈ పార్లమెంటు సమావేశాలలో రెండు కూటములు, ఎన్డీయే, ఇండియాలు ప్రజాసమస్యలపై చర్చ జర పాలి. రాజకీయాలకతీతంగా ప్రజాసమస్యలే అజెండాగా చర్చ జరిగి ప్రజారంజక చట్టాలు రావాలి.అవి క్షేత్రస్థాయిలో రాజకీయాలకు అతీతంగా అమలుజరిగి సమ్మిళిత అభివృద్ధి సాధించబడాలి. కులాలు, మతాలు, ప్రాంతాలు లింగపరంగా వివక్ష చూపుతూ భావోద్వేగాలు, ఆత్మగౌరవాల్ని రెచ్చగొట్టే ఓటు బ్యాంకు రాజకీయాలు ఎంతమాత్రం ఏ కూటమికైనా మంచిదికాదు. ఆనాటి స్వాతంత్ర్య సమరయోధుల ధన,మాన, ప్రాణ త్యాగాలకు ఇచ్చే గౌరవం ఇదేనా! ఆనాటి సమర యోధుల త్యాగాల స్ఫూర్తితో నేటి ఈ సమాజం గుణపాఠం ఎంతో నేర్చుకోవాల్సిందే. ఒక్కసారి ఆలోచించండి నేటి ప్రజాప్రతినిధుల్లారా. ●

# నాణ్యమైన న్యాయానికి మరోమెట్టు!



తడకమళ్ల మురళీధర్

న్యాయసేవల చట్టం 1987 నవంబర్ 9,1995 నుండి అమల్లోకి తీసుకురాబడింది. ఈ చట్టానికి అనుగుణంగా జాతీయస్థాయిలో నేషనల్ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ, రాష్ట్ర స్థాయిలో స్టేట్‌లీగల్ సర్వీసెస్ ఆథారిటీ ఏర్పడ్డాయి. అదే విధంగా జిల్లా, మండల/తాలూకా స్థాయిల్లో న్యాయసేవల ఆథారిటీలు పనిచేస్తున్నాయి. సుప్రీంకోర్టులోని అత్యంత సీనియర్ జడ్జి జాతీయస్థాయిలో ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా, రాష్ట్ర హైకోర్టులోని అత్యంత సీనియర్ జడ్జి రాష్ట్రస్థాయి ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా, ప్రధాన జిల్లా జడ్జి జిల్లాస్థాయి ఛైర్మన్‌గా, ఆయా మండల/తాలూకాల్లోని సీనియర్ జడ్జి మండలస్థాయి ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. ఈ చట్టం ముఖ్యఉద్దేశ్యం అందులో నిర్వచించబడిన అర్హతగల అభ్యర్థులకు ఉచిత న్యాయసేవలను అందించడం ప్రజలకు న్యాయవిజ్ఞాన సదస్సుల ద్వారా చట్టాలపై అవగాహన కల్పించడం, కేసుల సత్వర పరిష్కారం కోసం లోక్ అదాలత్‌లను నిర్వహించి న్యాయవ్యవస్థపై భారాన్ని తగ్గించడం. కేసుల సత్వర పరిష్కారం కోసం, అర్హతగల కక్షిదారులకు ఉచిత, నాణ్యమైన సహాయం అందించే దిశగా నేషనల్ లీగల్‌సర్వీసెస్ ఆథారిటీ ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలతో ప్రయోగాలు చేపడుతుంది. ఇంతకుముందు న్యాయవాదిని నియమించుకోవడానికి ఆర్థిక స్తోమతలేని నిందితుడికి క్రిమినల్‌కేసుల్లో ప్యానెల్ న్యాయవాదిని నియమించేవారు. ఆ విధంగా పార్ట్‌టైమ్‌గా నియమింపబడ్డ ప్యానెల్ న్యాయవాది తన ఇతర కేసుల మూలంగా ఏకాగ్రత చూపించకపోవడం, సాక్షుల విచారణ సందర్భంలో కోర్టు ముందు అందుబాటులో ఉండకపోవడం, తద్వారా నిందితుడు సత్వర న్యాయమే కాకుండా, నాణ్యమైన న్యాయం అందుకోలేక ఇబ్బంది పడేపరిస్థితి ఉండేది. ఈ సమస్యలను అధిగమించడానికి నేషనల్ లీగల్ సర్వీసెస్ ఆథారిటీకొన్ని సంస్కరణలు ప్రవేశపెట్టింది. జిల్లా కేంద్రంలోని పార్ట్‌టైమ్ ప్యానెల్ న్యాయవాదుల స్థానంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్



న్యాయవాది, డిప్యూటీ చీఫ్‌లీగల్ ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాది, సహాయ లీగల్ ఎయిడ్‌డిఫెన్స్ న్యాయవాది అనేపేర్లతో కాంట్రాక్టు పద్ధతిని పూర్తిస్థాయిలో నియమించారు. సెషన్స్‌కోర్టు,అసిస్టెంట్ సెషన్స్‌కోర్టు, మేజిస్ట్రేట్ కోర్టుల్లో న్యాయవాదిని నియమించుకునే ఆర్థిక స్తోమత లేని నిందితులు కోరినట్లయితే క్రిమినల్ కేసుల్లో డిఫెన్స్ న్యాయవాదిగా వీరిని నియామకం చేస్తారు. ఇందుకు అర్హతలు వరుసగా పది సంవత్సరాలు, ఏడు సంవత్సరాలు, మూడు సంవత్సరాలపాటు క్రిమినల్ కేసులు చేసిన న్యాయవాదిగా అనుభవం ఉండాలి. ప్రధాన జిల్లా జడ్జితో కూడిన న్యాయమూర్తుల కమిటీ అర్హులైన న్యాయవాదుల నుండి దరఖాస్తులు స్వీకరించి మొదటగా రెండు సంవత్సరాలు పాటు కాంట్రాక్టు నియామకాలు చేస్తుంది.ఉద్యోగంలో వారి కొనసాగింపు పనితనం మీద ఆధారపడి ఉంటుంది. ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈపద్ధతి మొదటగా జిల్లా కేంద్రానికి మాత్రమే పరిమితం చేశారు. నియామకం ఉన్నన్ని రోజులువారు ప్రైవేటుగా సివిల్ లేదా క్రిమినల్ కేసులు చేయడానికి అనర్హులు. వీరు అరెస్ట్, రిమాండ్, బెయిల్, సాక్షుల విచారణ, తీర్పు, అప్పీలు, నకళ్లు తీసుకోవడం లాంటి అన్ని పనుల్లో నిందితుడికి తోడ్పడాలి. న్యాయసేవల కార్యదర్శి ఆదేశాల ననుసరించి కారాగారాన్ని సందర్శించి న్యాయవాదులను నియమించుకోలేని నిందితులకు తగిన విధంగా సహకరించాలి. చీఫ్ లీగల్‌ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాది, డిప్యూటీ చీఫ్‌లీగల్ ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాది సంవత్సరంలో 15రోజులు, అసిస్టెంట్ లీగల్‌ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాది 12రోజులు మించి సెలవు తీసుకునే అవకాశం లేదు. జిల్లాకోర్టులో వీరికి సరైన ఆఫీసు రూములు ఇవ్వాలి. కంప్యూటర్లు, ప్రింటర్లు, ఇంటర్నెట్, టెలిఫోన్,స్టేషనరీ, ఆఫీసు అసిస్టెంట్, ఆఫీసు సబార్డినేటు సౌకర్యంకల్పించాలి. కేసు విషయంలో క్లయింట్లతో సంప్రదింపుల కొరకు అవసరమైన క్యాబిన్ ఏర్పరచాలి. వీరి వేతనం జిల్లా కేంద్రం జనాభా ఆధారంగా ఏ,బి,సి అనే మూడు తరగతులుగా విభజించి గరిష్టంగా లక్ష రూపాయలు, కనీసంగా ఇరవైవేల రూపాయలుగా నేషనల్ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ వారు నిర్ణయించారు.సంబంధిత జిల్లాజడ్జి పరిశీలనలో డిఫెన్స్ న్యాయ వాది పనితనం ఉంటుంది.అది జవాబుదారీ తనాన్నిపెంచుతుంది. డిఫెన్స్ న్యాయవాది నిందితుడికి, కోర్టుకు అందుబాటులో ఉంటే, కేసుల విచారణలో వేగం పెరుగుతుంది. ప్రైవేట్ కేసుల భారం లేనందున కోర్టుముందున్న క్రిమినల్ కేసుల్లోనే ఏకాగ్రత ఉంటుంది. మరోవంక ఈ స్కీం కింద నియమించబడ్డ పేద న్యాయవాదులకు ఆర్థిక ప్రోత్సాహం, భద్రత భరోసా మాత్రమే కాకుండా క్రిమినల్ కేసుల్లో అనుభవం, విజ్ఞానం పెరుగుతుంది. ●

(రచయిత: జిల్లా జడ్జి (రిటైర్డ్))

# పవన్‌కు బిజెపి తత్వం బోధపడేనా?

కైలసాని శివప్రసాద్

ఈ నెల 18వ తేదీ ఢిల్లీలో భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఎన్డీయే సమావేశానికి అందరూ ఊహించినట్లుగానే జనసేనాని పవన్ కళ్యాణ్‌కు ఆహ్వానం అందింది.జనసేన తన మిత్రపక్షమే అని రాష్ట్ర,జాతీయ కమలదళం నేతలు పలు పర్యాయాలు బహిరంగంగా చెపుతున్నా జనసేనాని మాత్రం ఈ విషయంలో ఇప్పటివరకు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తూ వస్తున్నారు. అదే విధంగా రాష్ట్ర, జాతీయ కమల దళం నొచ్చుకునే విధంగా పవన్ కళ్యాణ్ గతంలో అనేక పర్యాయాలు తనమాటలు, తన కార్యాచరణతో ప్రవర్తించారు. తెలంగాణా రాష్ట్రంలో జరిగిన శాసనమండలి ఎన్నికల్లో ఏకంగా బిజెపి అభ్యర్థిని కాదని టిఆర్‌యస్‌అభ్యర్థిని గెలిపించమని జనసేనాని పిలుపు ఇవ్వడం అప్పట్లో పెద్ద దుమారమే రేగింది. అయినా బిజెపి రాష్ట్ర, జాతీయ నాయకత్వాలు పవన్ కళ్యాణ్ విషయంలో నిగ్రహంతో, అపారమైన పరిణితితో వ్యవహరించాయి. చిత్ర పరిశ్రమలలో పవన్ కళ్యాణ్‌కు అపారమైన అభిమానుల దండు ఉందనేది జగమెరిగిన సత్యం. అదేసమయంలో సినీ పరిశ్రమలో పవన్‌కు ఉన్న చరిష్మా ఎలాగైనా పార్టీకి ఉపయోగించుకోవాలనే బిజెపి నాయకత్వం జనసేనాని విషయంలో ఓర్పుతో వ్యవహరిస్తుంది అనిఎవరైనా అనుకుంటే అదివారి పొరపాటే. నరేంద్రమోడీ, అమిత్‌షాల నాయకత్వంలోని ప్రస్తుత బిజెపిమాట వినని ఉద్ధవ్ థాకరే, శరద్‌పవార్ లాంటి మహామహుల రాజకీయ భవిష్యత్తు ఏవిధంగా పతనమవుతుందో దేశ రాజకీయాలు స్పష్టం చేస్తున్నాయి. ఇప్పటివరకు పూర్తిస్థాయిలో రాజకీయ నాయకునిగా పరిణితి చెందకపోవడం వలనే రాష్ట్ర, జాతీయ బిజెపి నాయకత్వాలు పవన్ కళ్యాణ్ విషయంలో ఉదాసీనంగా ఉన్నాయనేది నిర్వివాదాంశం. తాను ముఖ్యమంత్రి అవ్వకపోయినా పర్వాలేదు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిపై వై.యస్. జగన్ మోహన్‌రెడ్డిని మాత్రం 2024లో జరగబోయే సాధారణ ఎన్నికల్లో ఎలాగైనా ఓడించాలని జనసేనాని వ్యక్తిగతంగా తీవ్రమైన పట్టుదలతో ఉన్నారనేది బహిరంగ రహస్యం. అదే సమయంలో రాష్ట్రంలో కేవలం జనసేన, బిజెపి రెండు పార్టీల బలం జగన్‌ను ఓడించడానికి సరిపోవని, పవన్ కళ్యాణ్‌గట్టిగా నమ్ముతున్నారు. అందులో భాగంగానే తెలుగుదేశం పార్టీని మళ్లీ బిజెపికి దగ్గర చేసి తెలుగుదేశం, జనసేన, బిజెపి మూడు పార్టీలు కలిసి 2024 ఎన్నికల్లో పోటీ చేసేటట్లు బిజెపి అగ్రనాయకత్వాన్ని ఒప్పించాలని పవన్ కళ్యాణ్ సర్వశక్తులు ఒడ్డడం గమనార్హం. ఈ విషయం పలుసభలలో పవన్ కళ్యాణ్ బహిరంగంగా చెప్పడం జగద్విదితం. ఈ విషయాన్ని బిజెపి జాతీయ అగ్రనాయకత్వానికి కూడా జనసేనాని స్వయంగా తేటతెల్లంచేసినట్లు స్పష్టంగా అర్థమవుతుంది. అశేషమైన అభిమానుల బలం కలిగిన ఒక రాష్ట్రపార్టీ అధ్యక్షుని స్థాయిలో ఉన్నవ్యక్తి తననుతాను తక్కువ చేసుకుంటూ తెలుగుదేశం పార్టీ పంచన చేరుదామ్ మీరు రండి అని పిలవడం పవన్ కళ్యాణ్ పరిణితి లేని రాజకీయ పరిజ్ఞానం బిజెపి జాతీయ నాయకత్వానికి తేటతెల్లం అయింది. ఎన్నికల్లో తాము గద్దెనెక్కేందుకు పక్కపార్టీలను ఓడించాలనుకోవడం రాజకీయ పార్టీల సహజ లక్షణం. అందుకు పూర్తి వైవిధంగా జగన్ మోహన్‌రెడ్డిని ఓడించి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి పీటంపై కూర్చోపెట్టేందుకు బిజెపి అగ్రనాయకత్వం ఒప్పుకుంటుందని జనసేనాని భావించడం ఖచ్చితంగా అది భ్రమే! చంద్రబాబునాయుడును బిజెపికి దగ్గర చేసేందుకు పవన్ కళ్యాణ్ తోపాటు అనేక మంది ప్రస్తుత, తాజా, మాజీ ప్రజాప్రతినిధులు ఢిల్లీలో సర్వశక్తులు ఒడ్డుతున్నారనేది నిర్వివాదాంశం. అందులో భాగంగానే ఇటీవల అమిత్‌షా, జెపి నడ్డాలతో చంద్రబాబునాయుడు కలయిక ఏర్పాటుజరిగిందనడంలో ఎటువంటి సందేహంలేదు. జగన్‌మోహన్ రెడ్డి ఎన్డీయే కూటమిలో లేకున్నా ప్రధాని నరేంద్ర మోడీతోపాటూ బిజెపి అగ్ర నాయకత్వానికి మిక్కిలి ప్రీతిపాత్రుడు అని నొక్కివక్కాణించవచ్చు. కేంద్ర ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయానికి జగన్‌మోహన్ రెడ్డి పార్టీ నాయకత్వంలోని వై.యస్.ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఎగువ, దిగువ సభలలో తన సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఉంది. ఆ సమయంలో కేంద్రం తీసుకునే నిర్ణయాల వలన రాష్ట్రంలో తమపార్టీకి జరిగే చెడును కూడా జగన్‌లెక్కచేయడం లేదు. కనుక ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిని దూరం చేసుకుని చంద్రబాబు నాయుడుని అందలమెక్కిస్తే బిజెపికి వచ్చే లాభం ఏమీ ఉండదు అని బిజెపి అగ్రనాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుత జగన్ ప్రభుత్వంలో బిజెపి జనసేనలు తమ కార్యక్రమాలు స్వేచ్ఛగా చేసుకుంటూ ఉన్నాయి. గత చంద్రబాబు ప్రభుత్వంలో బిజెపి,జనసేన పార్టీలు మరింత దిగజారాయి. పొత్తుల వలన తమ పార్టీకి జరుగుతున్న నష్టాన్ని గుర్తించిన బిజెపి జాతీయ నాయకత్వం రాష్ట్రంలో బిజెపి సొంతంగా బలపడేందుకే పెద్దపీటవేస్తున్నట్లు తమ కార్యాచరణ ద్వారా ఇటీవల తేటతెల్లం చేసింది. అందులో భాగంగానే విభజన చట్టం ప్రకారం రాష్ట్రానికి రావలసిన రెవెన్యూలోటు నిధులు, పోలవరం ప్రాజెక్టుకు నిధులతో పాటూ రాష్ట్రానికి ఆర్థికంగా అనేక విధాలుగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం చేయూతనిస్తుంది అనేది నిర్వివాదాంశం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలలో ప్రత్యేక హోదా విషయంలో బిజెపి జాతీయనాయకత్వం తీవ్రమైన అపకీర్తి మూటగట్టుకుంది. అందువలన ప్రత్యేకహోదా స్థానంలో ఇస్తామని చెప్పిన ప్రత్యేక ప్యాకేజీకి సంబంధించిన నిధులు కూడా త్వరలో కేంద్రప్రభుత్వం విడుదల చేయనున్నట్లు ఇప్పటికే వార్తలు షికారు చేస్తున్నాయి. ప్రత్యేకహోదా విషయంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో జరిగిన వాస్తవ పరిస్థితితో పాటు తాము రాష్ట్రానికి ఇప్పటివరకు చేసిన, భవిష్యత్తులో చేయబోయే మేలును ప్రజలలోకి బలంగా పంపేందుకు వ్యక్తిగత చరిష్మా కలిగి సమర్థవంతమైన నాయకురాలిగా పేరుగడించిన దగ్గుబాటి పురందేశ్వరిని రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలిగా జాతీయ నాయకత్వం నియమించారనడంలో ఎటువంటి సందేహం లేదు. దేశంలోని వివిధ రాష్ట్రాలతోపాటు మహారాష్ట్రలో జరిగిన రాజకీయ పరిణామాలే దీనికి నిదర్శనం. 12 సంవత్సరాలుగా ప్రత్యక్ష రాజకీయాలలో ఉన్న పవన్ కళ్యాణ్ ఈ విషయాలు గ్రహించలేకపోవడం ఆశ్చర్యకరం. చిత్రపరిశ్రమలలో తనకు ఉన్న అశేషమైన అభిమానుల బలాన్నిరాజకీయాల్లో తమపార్టీకిఅనుకూల ఓటు బ్యాంక్‌గా మలచుకోవడంలో పవన్ కళ్యాణ్ ఇప్పటివరకు వైఫల్యం చెందారు. అదే విధంగా పార్టీ సంస్థాగత నిర్మాణంలోనూ జనసేనాని సఫలీకృతులు కాలేకపోయారు. పవన్‌కళ్యాణ్‌కు బిజెపి అత్యధిక ప్రాముఖ్యత ఇవ్వడం గమనార్హం. బిజెపి తనకుఇస్తున్న గౌరవం నిలబెట్టుకోవాలంటే అది ఖచ్చితంగా జనసేనాని చేతిలోనే ఉంది. కనుక ఇప్పటికైనా బిజెపి జాతీయ నాయకత్వం మనసెరిగి రాష్ట్రంలోని వాస్తవ రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా స్థిరమైన నిర్ణయాలు తీసుకుంటూ దీర్ఘకాలిక రాజకీయాలు చేస్తేనే పవన్ కళ్యాణ్‌కు రాష్ట్రంలో మంచి రాజకీయ భవిష్యత్తు ఉంటుంది.●

# మణిపూర్ ఇద్దరు మహిళల కేసులో ఆరోనిందితుడి అరెస్టు

**ఇంఫాల్, జులై 23:** మణిపూర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనకు సంబంధించి మణిపూర్‌పోలీసులు ఆరో నిందితుడిని అరెస్టు చేశారు. శనివారం మరో నిందితుడు అరెస్టు అయ్యాడు. ఐదుగురుప్రధాన నిందితుడు ఒక బాల నేరస్తుడితోపాటు మొత్తం ఆరుగురిని అరెస్టుచేసినట్లు మణిపూర్ పోలీసులు ట్వీట్ చేసారు. ఎలాంటి ఉద్రిక్తతలు చెలరేగకుండా మణిపూర్‌పోలీసులు కేంద్ర బలగాలతో రాష్ట్రవ్యాప్తంగా భద్రతను కట్టుదిట్టంచేసారు. పలు అనుమానిత స్థావరాలపై దాడులు నిర్వహించి నిందితులను పట్టుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. మే 4న ముగ్గురు మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడిన గుంపునకు చెందిన అరెస్టు అయిన నలుగురు నిందితులను 11 రోజుల పోలీస్ కస్టడీకి ఇచ్చారు. పెద్ద ఎత్తున తరలివెళ్లిన మహిళలు ఈకేసులో ప్రధాన నిందితుడి ఇంటిని తగలబెట్టినట్లు మీడియా సంస్థలు వెల్లడించాయి. రాష్ట్రంలో శాంతిని పునరుద్ధరించడం మహిళలన్ని నగ్నంగా ఊరేగించిన నిందితులను పట్టుకుని కఠినంగా శిక్షించడం తమ ముందున్న కర్తవ్యమని ప్రభుత్వం ప్రకటించింది. దోషులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలేదిలేదని మణిపూర్ సీఎం ప్రకటించారు.



## ప్రధాని విదేశ పర్యటనలకు 1.79 కోట్ల వ్యయం

**న్యూఢిల్లీ,జులై 23:** ప్రధాన మంత్రి నరేంద్రమోడీ గడచిన రెండునెలల్లో నిర్వహించిన విదేశీ పర్యటనలకు గాను కేంద్రం 1.79 కోట్లరూపాయలు వ్యయంచేసినట్లు స్పష్టం చేసింది. మే, జులై నెలల్లో ప్రధాన మంత్రి ఏడు దేశాల్లో పర్యటించారు. వీటిలో అమెరికా, ఫ్రాన్స్ వంటి అగ్రరాజ్యాలుకూడా ఉన్నాయి. విదేశాంగశాఖ వివరాలప్రకారం మే 19వ తేదీనుంచి జులై 15 తేదీలమధ్య మోడీ జపాన్, పపువా న్యూగునియా, ఆస్ట్రేలియా, యుఎస్, ఈజిప్టు, ఫ్రాన్స్, యుఎఇ దేశాల్లో పర్యటించారు. ఈ పర్యటనలకుగాను 1,79,389,717 రూపాయలు వ్యయం చేసినట్లు విదేశాంగశాఖ ప్రకటించింది. ప్రధాని విదేశీపర్యటనలకు ఖర్చులన్నీ కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని, కేబినెట్‌మంత్రుల పర్యటనలకు మాత్రం ఆయాశాఖ మంత్రిత్వ శాఖలనుంచి వ్యయంచేస్తారనితెలిపింది. వివిధ ప్రపంచదేశాలతో మరింత సన్నిహిత సంబంధాలు పెంపొందించుకునేందుకుగాను ప్రధానిస్థాయిలో పర్యటనలు జరుగుతాయి, ద్వైపాక్షిక, ప్రాంతీయ,అంతర్జాతీయ స్థాయిల్లోకూడా ఈ పర్యటనలు, భేటీలు జరుగుతాయి. ఈ పర్యటనలతో భారత్ విదేశీ పాలసీ లక్ష్యాలను అవగాహన చేసుకోవడంతోపాటు భారత విదేశాంగ విధానాన్ని ఇతర దేశాలకు స్పష్టం చేసినట్లవుతుందని విదేశాంగ ప్రతినిధులు చెపుతున్నారు. ఉన్నతస్థాయిలో భారత విదేశాంగ విధానం, వాణిజ్య, దౌత్యసంబంధాలు పెంపొందించుకునేందుకే ఈ పర్యటనలు దోహదం చేస్తాయని విదేశాంగశాఖ ప్రకటించింది.

## చేతులు జోడించి విజ్ఞప్తి చేస్తున్నా, పార్లమెంటులో చర్చకు రండి : కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్



**న్యూఢిల్లీ, జులై 23:** మణిపూర్‌లో చోటుచేసుకున్న సంఘటనలకు సంబంధించి అనేక దారుణాలు బయటకు వస్తూనే ఉన్నాయి. ఈ విషయంపై పార్లమెంటులో తక్షణమే చర్చ జరపాలని విపక్ష పార్టీలు పట్టుబడుతుండటంతో సమావేశాలపై ప్రతిష్టంభన కొనసాగుతోంది. ఈ క్రమంలో మణిపుర్ అంశంపై జరిగే చర్చలో పాల్గొనాలని చేతులు జోడించి విజ్ఞప్తి చేస్తున్నా అని కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ పేర్కొన్నారు. మణిపూర్‌లో మహిళలపై జరుగుతోన్న దాడుల అంశాన్ని రాజకీయ చేయవద్దని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రం ఏదైనా మహిళలపై దాడులు జరగడం ఎంతో బాధాకరం. ఇటువంటి సంఘటనలను కట్టడి చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది. మణిపుర్, పశ్చిమ బెంగాల్, బీహార్, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో మహిళలపై జరుగుతోన్న అఘాయిత్యాలపై చర్చించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రాజకీయ పార్టీలన్ని పాల్గొని ఈ అంశంపై మంచి చర్చ జరపాలని ఆశిస్తున్నాం. విపక్ష పార్టీలకు చేతులెత్తి విజ్ఞప్తి చేస్తున్నా చర్చ నుంచి ఎవరు కూడా పారిపోవద్దు. దయచేసి పార్లమెంటులో జరిగే చర్చలో పాల్గొనండి అని కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ పేర్కొన్నారు. ఇప్పటివరకు ఈ అంశంపై చర్చ జరపాలని ఎన్నో ప్రయత్నాలు చేసిన విపక్షాలు చర్చలో మాత్రం పాల్గొనేందుకు వెనకాడుతున్నాయని విమర్శించారు. మణిపుర్ అంశంపై పార్లమెంటులో సోమవారం సంయుక్తంగా నిర సన చేపట్టాలని విపక్ష పార్టీలు ప్రణాళిక సిద్ధం చేసుకున్నాయి. ఈ విషయంపై చర్చ జరగడం కంటే ముందు ప్రధానమంత్రి నరేంద్రమోడీ దీనిపై పార్లమెంటులో ఓ ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. అయితే దీనిపైహోంశాఖ మంత్రి అమిత్ షా మాత్రమే మాట్లాడుతారని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది.



## కొండచరియలు విరిగిపడిన ఘటనలో 27కి పెరిగిన మృతులు

**ముంబయి, జులై 23:** మహారాష్ట్రలో కొండచరియలు విరిగిపడిన విషాద ఘటనలో మృతుల సంఖ్య 27కి చేరింది. రాయ్‌గఢ్‌జిల్లాలో కొండప్రాంతమైన ఇర్షల్ వాడిలో కొండచరియలు విరిగిపడి పెనువిషాదం సంభవించింది. ఈ ఘటనలో ప్రాణనష్టంకూడా భారీగానే ఉంది. 81 మంది ఏమయ్యారోకూడా ఆచూకీ తెలియడంలేదు. గల్లంతైన వారికోసం నాలుగోరోజూ ఎన్డీఆర్ఎఫ్ ఇతర సహాయక బృందాలు ముమ్మరంగా గాలిస్తున్నాయి. నిన్నరాత్రి సరిగా వెలుతురు లేకపోవడం వాతావరణ ప్రతికూలతల నేపథ్యంలో సహాయక చర్యలు నిలిపివేసిన అధికారులు ఆదివారం మళ్లీ ముమ్మరం చేసారు. ఇప్పటివరకూ ఎవరినీ గుర్తించలేదని తెలిసింది.కొండ చరియల కారణంగా కూలిన ఇళ్ల శిథిలాల కింద ఎవరైనా చిక్కుకుని ఉంటే వారు బతికే అవకాశం తక్కువేనని అధికారులు పేర్కొంటున్నారు. ఈఘటనలో మృతులసంఖ్య 27గా ఉంటే గల్లంతయిన వారి సంఖ్య 81గా ఉందని ఎన్డీఆర్ఫ్ అధికారులు చెప్పారు. ముంబయికి 80 కిలోమీటర్లదూరంలో ఖాలాపూర్ తహసీల్‌పరిధిలోని గిరిజన గ్రామం అయిన ఇర్షల్‌వాడిలో కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ సమయంలోనే 17 మంది మృతిచెందగా 48 ఇళ్లు ధ్వంసం అయ్యాయి. మృతుల్లో నలుగురుచిన్నారులతోపాటు 12 మంది మహిళలు 10 మందిపురుషులు ఉన్నట్లు తెలిపారు. మరో వ్యక్తి మృతదేహాన్ని గుర్తించాల్సి ఉందని తెలిపారు. ఈ దుర్ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తెలిపారు. ఇర్షల్‌వాడి గ్రామస్థులను శివసేన చీఫ్ మాజీ సిఎం ఉద్ధవ్‌ఠాక్రే శనివారం పరామర్శించారు. మహారాష్ట్రలో కొండ చరియలు విరిగిపడే అవకాశం ఉన్న ప్రాంతాల్లో నివసించే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. కేవలం ఇర్షల్‌వాడిమాత్రమేకాకుండా ఇలాంటి అన్ని ప్రాంతాల్లోని ప్రజలను సమీప గ్రామాలు లేదా ప్రాంతాల్లో పునరావాసం కల్పించాలని కోరారు.

# మరోసారి ఢిల్లీకి యమున వరదముప్పు



### ప్రమాదకర స్థాయికి హత్నికుండ్ బ్యారేజ్

### ఏడు రాష్ట్రాలకు వాతావరణశాఖ భారీ వర్షాల హెచ్చరిక

**న్యూఢిల్లీ, జులై 23:** దేశవ్యాప్తంగా ఎగువరాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. ఈ క్రమంలో దేశరాజధాని ఢిల్లీలో యమునా నదిప్రవాహం ఆదివారం మరోసారి ప్రమాదకరస్థాయిని దాటింది. 205.33 మీటర్లకు చేరింది. మరోసారి ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో వరదలు తలెత్తె ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా హత్నికుండ్ బ్యారేజినుంచి నదిలోకి నీటిని విడుదలచేసారు. దీనితోయమునా నదిలో నీటిమట్టం ప్రమాదకరస్థాయికి చేరింది. ఢిల్లీలోని వరద ప్రభావితప్రాంతాల్లో చేపడుతున్న సహాయక పునరావాస కార్యక్రమాలపై ఇది ప్రభావంచూపించే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. హత్నికుండ్ బ్యారేజినుంచి రెండు లక్షల క్యూసెక్కుల నీటిని విడుదలచేయడం వల్ల ఢిల్లీలోని కొన్ని ప్రాంతాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉంది. ఇప్పటివరకూ లోతట్టుప్రాంతాల్లో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాం. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ఢిల్లీ ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని ఢిల్లీమంత్రి అతిషీ వెల్లడించారు. గడచిన కొన్నిరోజులుగా నీటిమట్టం 205.02 మీటర్లుగా ఉంది. ఇపుడు హ్నికుండ్ బ్యారేజినుంచి నీటిని విడుదల చేయడంతో ఆదివారం ఉదయం 206.07మీటర్లకు చేరింది. మరోవైపు జులై 25వరకూ ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్‌లలో భారీనుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని కేంద్ర వాతావరణశాఖ అంచనా వేసింది. హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్; హరియాణా సహా యమునా ఎగువ పరీవాహక ప్రాంతాల్లోకురిసిన భారీ వర్షాల కారణంగా వరదలు తలెత్తాయి. వరదలకారణంగా 27 వేలమందికి పైగా ప్రజలు తమ ఇళ్లను ఖాళీచేసారని సహాయకఅధికారులు తెలిపారు. ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీ ప్రాంతంలో భారీ స్థాయిలో నష్టం వాటిల్లింది. గుజరాత్‌లోని దక్షిణగుజరాత్; సౌరాష్ట్ర ప్రాంతాలు, జునాగఢ్ ప్రాంతాలు పూర్తిగా వరద ముంగిట ఉన్నాయి. పట్టణప్రాంతాలు గ్రామాలతో సంబంధాలు తెగిపోయాయి. గుజరాత్‌కు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. భారీ నుంచి అతిభారీ వర్షాలు ఉంటాయని హెచ్చరించింది. అలాగే పంజాబ్‌లోని 1485 గ్రామాల్లో భారీ వర్షాల ముప్పు ఇప్పటికీ కొనసాగుతోంది. వాగులు వంకలు పొంగి పొర్లుతుండటంతో అన్ని నీటమునిగాయి. తక్షణమే సహాయక చర్యలు జరుగుతున్నాయని పంజాబ్‌ప్రభుత్వం ప్రకటించింది. హోంమంత్రి అమిత్‌షా గుజరాత్ సిఎం, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్లతో వరదల పరిస్థితిపై ఫోన్‌లో సమీక్షించారు. వాతావరణ శాఖ రానున్న 48 గంటలోఏడు రాష్ట్రాలకు భారీ నుంచి అతి భారీ వర్షాలు ఉన్నాయని ప్రకటించింది. ఢిల్లీ, హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, హిమా చల్‌ప్రదేశ్ గుజరాత్ రాష్ట్రాలకు వర్షసూచనలున్నాయని హెచ్చరించింది. ఉత్తరప్రదేశ్‌లోకూడా హిండోన్ నదికి వరదలు వచ్చాయి. యమునానది ఉపనది అయిన హిండోన్‌నది ప్రామదకరస్థాయికి చేరింది. ఒడిశాలో కూడా మల్కాన్ గిరి, కోరాపుట్, రాయగడ, గజపతి, గంజామ్, కంధమాల్, బౌధ్, బోలంగిర్, సోనేపూర్, బార్గర్, సంబల్‌పూర్ జిల్లాలకు భారీ వర్షసూచనలున్నట్లు ప్రకటించింది.

# లోక్‌సభ,అసెంబ్లీ ఎన్నికలకు బిజెపితోనే వెళతాం

### ఎల్జేపీ అధ్యక్షుడు చిరాగ్‌పాశ్వాన్



**పాట్నా,జులై 23:** బీహార్ ఎంపి చిరాగ్‌పాశ్వాన్ తమ పార్టీ లోక్‌జనశక్తిపార్టీ వచ్చే లోక్‌సభ ఎన్నికలకుగాను ఎన్‌డియేతో భాగస్వామ్యం కావడమేకాకుండా బిజెపితో ఒప్పందం కూడా చేసుకుందని, లోక్‌సభ ఎన్నికలతోపాటు 2025 బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లోకూడా బిజెపితో కలిసి నడుస్తామని ప్రకటించారు. తన బాబాయి పశుపతికుమార్ పరాస్ కూడా ఢిల్లీలోఎన్డీయే పెద్దలను కలిసి ఆశీస్సులు తీసుకుని ధీమా ప్రకటించడంతో పాశ్వాన్ సైతం తనదైన శైలిలో వ్యూహం నడిపాడు. తమపార్టీతో బిజెపి నిరంతరం టచ్‌లోనే ఉందని హోంశాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ తమను అనేకసార్లు కలిసారని అన్నారు. మా ఆందోళనలను ఆయన గౌరవించారని, ఆ తర్వాతనే హోంమంత్రి అమిత్‌షాను కలిసామని, బిజెపి చీఫ్ జెపినడ్డాతో కూడా చర్చలుజరిపామన్నారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకుగాను తమ అజెండాను ముందే సిద్ధంచేసామని ఆయన ప్రకటించారు. ఎన్డీయేనుంచి వేరుపడినా కూడా తమ పార్టీ ఇతర ఏపార్టీలతోను కూటమిలోకి వెళ్లదని ఆయన స్పష్టంచేసారు. ఎన్డీయే ఈసారి 40సీట్లకుగాను 39 స్థానాలు గెలుస్తుందని ఆయన ధీమా ప్రకటించారు. ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌పట్ల రాష్ట్రంలో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. హాజీపూర్ లోక్‌సభ స్థానంపై చిరాగ్ పాశ్వాన్ ఆయన బాబయి పశుపతి పరాస్‌తో నెలకొన్న వివాదం పరిష్కరించుకునేందుకు ఢిల్లీకి సైతం వెళ్లారు. హాజీపూర్‌నుంచి ఎల్జేఈ వ్యవస్థాపకుడు రామ్‌విలాస్ పాశ్వాన్ పోటీ చేసారు. ఈసారి జాముయి స్థానం నుంచి కాకుండా హాజీపుర్‌నుంచే తాను పోటీకి దిగుతానని చిరాగ్ తెలిపారు. పరాస్‌కు మొత్తం ఆరుగురు ఎంపిల్లో ఐదుగురి మద్దతు ఉన్నప్పటికీ చిరాగ్ పాశ్వాన్ ఇటీవల నిర్వహించిన రాష్ట్ర వ్యాప్త యాత్ర దళితులఓటు బ్యాంకును ప్రభావితంచేసిందని బిజెపి విశ్వసిస్తోంది. ఇద్దరూ ఒక్కటవుతారా అన్న ప్రశ్నపై చిరాగ్ మాట్లాడుతూ మా కుటుంబంలో పెద్దలే నిరంతరం నిర్ణయాలు తీసుకుంటారని, ఇది కేవలం రాజకీయ అంశం కాదని, కుటుంబ సమస్య అనికూడా చెప్పారు. మా తండ్రి చనిపోయిన తర్వాత పారస్ వేరుచేసారని ఇపుడు ఆయనపైనే నిర్ణయం ఆధారపడిఉందని కుటుంబం ఒక్కటవడంపై పశుపతిపరాస్ మాత్రమే చెప్పాలన్నారు. చిరాగ్‌పాశ్వాన్ తన బాబాయి పాదాలను తాకి ఎన్డీయే సమావేశంలో ఆశీస్సులుపొందారు. వెనువెంటనే పశుపతికూడాచిరాగ్‌ను హత్తుకున్నారు.




## జునాగఢ్‌ను తుడిచిపెట్టేసిన భారీ వర్షాలు!

**జునాగఢ్, జులై 23:** గుజరాత్‌లోని కొన్ని ప్రాంతాలు భారీ వరద తాకిడికి గురయ్యాయి. అనేక ప్రాంతాల్లో మోకాలిలోతుకుపైగా వరదనీరుపేరుకునిపోయింది. భారీ వరద పరిస్థితిని తలపిస్తోంది. వాతావరణశాఖ తీవ్రస్థాయినుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. 241 మిల్లీమీటర్ల వర్షపాతంతో జునాగఢ్ భారీగా దెబ్బతిన్నది. నగరంలో అనేకప్రాంతాలు వర్షపునీటిలో ఉన్నాయి. నగరంలో కార్లు కూడా ఒకదానిపై ఒకటి చేరుకుని పేరుకుని పోయాయి. వాహనాలు, పశువులు కూడా కొన్ని వరద తాకిడికి కొట్టుకుని పోయాయి. రెండు జాతీయ రహదారులు, పది రాష్ట్ర హైవేలు, 300 గ్రామీణ రోడ్లు మొత్తం మూసివేసారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు యుద్ధప్రాతిపదికన రక్షణ చర్యలుచేపట్టాయి. లోతట్టు వాసులందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇప్పటివరకూ 3వేల మందిని తరలించినట్లు తెలిపారు. వాహనాలను తొలగించేందుకు క్రేన్లను వినియోగిస్తున్నారు. ఇవన్నీ కూడా వరద ముంపునకు గురయి భారీగా దెబ్బతిన్నాయి. కొన్ని వాహనాలయితే ఇతరప్రాంతాలకు కొట్టుకొనిపోయాయి. నివాసిత సముదాయాల్లో పేరుకుపోయిన వర్షపునీటిని తొలగించేందుకు అధికారులు డీవాటరింగ్ పంపులు ఏర్పాటుచేసారు. నగరం పరిశుభ్రతకు ప్రధాన పీటవేస్తున్నట్లు తెలిపారు. జునాగఢ్ నగరంలో 600 మంది పారిశుధ్య సిబ్బందిని ఏర్పాటుచేసామని, మరో 400 మందిని ఇతర జిల్లాలనుంచి రప్పిస్తున్నట్లు తెలిపారు. పారిశుధ్యం మెరుగుపడితే నగరం సాధారణస్థాయికి వస్తుందని జునాగఢ్ కలెక్టర్ అనిల్ రాణావాసియా తెలిపారు.

# మిజోరమ్‌లో తలదాచుకున్న మైతీలకు పూర్తి రక్షణ

### రాష్ట్ర హోంశాఖ కార్యదర్శి లాలెంగ్మియా



**ఇంఫాల్, జులై 23:** మణిపూర్‌నుంచి వలసలు వస్తున్న మైయితీ తెగ ప్రజలకు మిజోరమ్ ప్రభుత్వం పూర్తిభద్రత కల్పిస్తుందని ప్రకటించింది. మాజీ మిలిటెంట్లు రాష్ట్రంలో కల్లోలం సృష్టిస్తుండటంతో మిజో ప్రభుత్వం మైయితీ ప్రజలకు అండగా నిలుస్తుందని తెలిపారు. మణిపూర్, దక్షిణ అస్సాంల నుంచి భారీ ఎత్తున మైయితీ ప్రజలు మిజోరమ్‌కు వలసలు పోతున్నారు. దీనితో ప్రభుత్వం వారి భయాందోళనలను గుర్తించి పూర్తిభరోసా ఇచ్చింది. రాష్ట్ర హోం శాఖ కార్యదర్శి హెచ్ లాలెంగ్మియా మైయితీ తెగకు చెందిన నాయకులతో చర్చలుజరిపారు. వారికిపూర్తిభద్రత కల్పించడంతోపాటు వారికి రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. సుమారుగా 1500 మైయితీ కుటుంబాలు మిజోరమ్ వెంబడి నివసిస్తున్నారు. మైయితీ తెగకు చెందినవారు మిజోరమ్ రాజధాని ఐజ్వాల్‌ను విడిచి వెళ్లిపోతున్నట్లు వార్తలు వచ్చాయని, ఎలాంటి భయాందోళనలు అవసరం లేదని వారికి భరోసా కల్పించారు. సెంట్రల్ యంగ్‌మిజో ఆసోసియేషన్ కూడా మైయిటీలను శాంతియుతంగా జీవించాలని ప్రోత్సహించింది. మిజో స్టూడెంట్స్ యూనియన్ మిజోరమ్‌లో ఉన్న మైయిటీ కులస్తున్న డేటాను సేకరించే కార్యక్రమాన్ని నిలిపివేసింది. ఇద్దరు మహిళలను మణిపూర్‌లో వివస్త్రలనుచేసి ఊరేగించి ఆపై సామూహిక అత్యాచారంచేసిన సంఘటనతో మిజోరమ్ ప్రజానీకం తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తంచేసింది. పరిస్థితి మరింతగా క్షీణిస్తే మైయిటీ తెగ ప్రజలను ఛార్టర్డ్ విమానంలో సురక్షిత రాష్ట్రానికితరలిస్తామని ప్రభుత్వం కూడా హామీ ఇచ్చింది. మిజోరమ్‌కు చెందిన మిజోలకు మణిపూర్‌లోని కుకిజోమిస్‌తో మంచి సంబంధాలున్నాయి. వీరే మిజోరమ్‌లో కుకీ తెగకు చెందిన 12వేల మందికి ఆశ్రయం ఇచ్చారు. వీరంతా మణిపూర్‌నుంచి మిజోరమ్‌కు తరలి వచ్చారు. అయితే కొందరు స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు,మానవహక్కుల సంఘాల ప్రతినిధులు మిజోరమ్‌లో పరిస్థితి కూడా ఉద్రిక్తంగా మారుతోందని, మైయితీతెగ ప్రజలు ఇక్కడ ఉండటం ఎంతమాత్రం శ్రేయస్కరం కాదనిమిజోరమ్‌నుంచి వెళ్లడమేమంచిదని పామ్రాఅనే సంఘం ప్రకటించింది.



## కుంభవృష్టితో 26 మంది మృతి,40 మంది గల్లంతు

### అఫ్ఘానిస్థాన్‌లో వరదలతో జనజీవనం అతలాకుతలం

**కాబూల్, జులై 23:** కుండపోత వర్షంతో మధ్య అఫ్ఘానిస్థాన్‌లో భారీ ఎత్తున వర్ష పునీరు వచ్చిచేరింది. రాత్రికి రాత్రే కురిసిన కుంభవృష్టితో మధ్య ఆఫ్ఘనిస్తాన్‌ప్రాంతం మొత్తం వరదనీట మునిగింది. 26 మంది ఇప్పటివరకూ చనిపోయారని అధికారికంగా వెల్లడించారు. మరో 40 మంది ఆచూకీ గల్లంతయినట్లు ఉపద్రవ నివారణశాఖ ప్రతినిధి షైఫుల్లా రహిమి వెల్లడించారు. మొత్తం 31 మంది దేశవ్యాప్తంగా వరదల కారణంగాచనిపోయారని హోం మంత్రిత్వశాఖప్రతినిధి వెల్లడించారు. అలాగే వ్యవసాయ క్షేత్రాలకు భారీ నష్టం వాటిల్లింది. ప్రభుత్వ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ మాట్లాడుతూ ఎక్కువ నష్టపోయిన ప్రాంతానికి అత్యవసర సాయం అవసరమని మైదాన్ వార్డక్ ప్రాదేశిక ప్రాంతంలోని జాల్‌రెజ్ జిల్లాకు ఎక్కువ నష్టం జరిగింది. ఆఫ్ఘనిస్థాన్‌కు నిరంతరం ఆసియా రుతుపవనాల ప్రభావం ఎక్కువ ఉంటుంది. మొత్తం 604 ఇళ్లు దెబ్బతిన్నాయని, వందలాది ఎకరాల వ్యవసాయ భూమి, పంటక్షేత్రాలు దెబ్బతిన్నాయని ప్రభుత్వ ప్రతినిధి వెల్లడించారు. దేశవ్యాప్తంగా దచిన నాలుగునెలల్లో వరదలు ప్రకృతి వైపరీత్యాలకు 214 మంది చనిపోయారని ఉపద్రవ నివారణశాఖ ప్రతినిధి రహిమి వెల్లడించారు.

# నియంత్రణ లేకుంటే యుఎస్ నుంచి కొవిడ్ తరహా మహమ్మారి



**న్యూఢిల్లీ, జులై 23:** చైనాలో పుట్టినట్లు భావిస్తోన్న కొవిడ్ 19 మహమ్మారి యావత్ ప్రపంచాన్ని అల్లకల్లోలం చేసిన విషయం తెలిసిందే. దీన్నుంచి ప్రపంచదేశాలు ఇప్పుడిప్పుడే బయటపడుతున్నప్పటికీ మరో మహమ్మారిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ వంటి సంస్థలు హెచ్చరిస్తున్నాయి. ఈ క్రమంలో కరోనా తరహా తదుపరి మహమ్మారి అమెరికా మాంసం సరఫరా నుంచే వ్యాపించవచ్చని తాజా అధ్యయం హెచ్చరించింది. అమెరికాలో జంతు మార్కెట్లు, జంతుకారక వ్యాధులు పేరుతో హార్వర్డ్ లా స్కూల్స్, న్యూయార్క్ యూనివర్సిటీలు చేపట్టిన తాజా అధ్యయనం నివేదికలో ఈ విషయాన్ని పేర్కొంది. జంతువుల నుంచి మానవులకు సంక్రమించే వ్యాధులనే జూనోటిక్ వ్యాధులంటారు. గాలి, నీరు, ఆహారం, వస్తువుల ద్వారా కూడా ఇవి సంక్రమిస్తాయి. ఎబోలా, జికాతో పాటు ఇతర ప్రాణాంతక వ్యాధులు ఎక్కువగా ఇలాగే వ్యాపించాయి. ఈ క్రమంలోనే అమెరికాలో జంతువుల నుంచి మానవులకు సంక్రమించే వైరస్‌లు తేలికగా వ్యాప్తి చెందే అవకాశం ఉందని ఇవే మహమ్మారి తరహాలో వ్యాప్తికి దారితీసే ప్రమాదం ఉందని పరిశోధకులు హెచ్చరించారు. జంతువులకు అత్యంత సన్నిహితంగా మెలిగే ఫార్మ్‌లు, వాటి చర్య వాణిజ్యం వంటివి వ్యాధి వ్యాప్తికి ఆస్కారం ఉన్న ప్రాంతాలని తాజా అధ్యయనంలో ఒకరైన యాన్ లిండర్ అనే పరిశోధకురాలు పేర్కొన్నారు. వివిధ అవసరాల కోసం ఏటా 22 కోట్ల జంతువులు అమెరికాలోకి దిగుమతి అవుతున్నాయని వివిధ ఖండాల్లోని జంతువులను, వ్యాధికారకాలను కలుపుతూ అత్యంత వేగంగా వాటిని వ్యాప్తి చేస్తున్నామని అన్నారు. సిడిసి ప్రకారం అమెరికాలో బర్డ్ ఫ్లూ మానవులకు సంక్రమించడమనేది అత్యంత అరుదు అని నేషనల్ చికెన్ కౌన్సిల్‌కు చెందిన ఆష్లే పీటెర్సన్ వెల్లడించారు. అయితే పంది, పౌల్ట్రీ ఫారాల్లో పనిచేసే కార్మికులకు వీటి నుంచి ముప్పు ఎక్కువగా ఉందని మరో నిపుణుడు డెల్సియన్నా విండెర్స్ స్పష్టం చేశారు. ఇటువంటి సమయంలో కోళ్ళు, పంది ఫారాలతో పాటు కబేళాలపై నియంత్రణ పెంచాల్సింది ఉండగా అమెరికా ప్రభుత్వం మాత్రం నియంత్రణను తగ్గిస్తోందని విమర్శించారు.



## ఫిర్యాదుతో వచ్చిన వృద్ధుడికి కొత్త బూట్లు తొడిగిన పోలీసు

**లక్నో, జులై 23:** ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్ కమిషనరేట్‌లో ఫిర్యాదు చేయడానికి వచ్చిన 80 యేళ్ల వృద్ధుడి దీనస్థితిని చూసి ఓ కానిస్టేబుల్ కొత్త బూట్లుకొని ఆయనకు స్వయంగా తొడిగాడు. సాఢ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాజ్‌బహదూర్ తన ఇంటిని కొందరు ఆక్రమించుకోవాలని చూస్తున్నారన్న ఫిర్యాదుతో వెళ్లాడు. కమిషనరేటులో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ నిశాంత్ తోమర్‌జీర్ణావస్థలో ఉన్నవృద్ధుడిచెప్పులను చూసిచలించిపోయాడు. సమీపంలోని దుకాణంలోకొత్తబూట్లు కొనితెచ్చి రాజ్‌బహదూర్‌కు తొడిగాడు. తనతండ్రిగా భావించిఇలాచేశానని నిశాంత్‌చెప్పగా వృద్ధుడు ఆశీర్వదించాడు.


## ఎసి సమస్యతో వెనక్కుమళ్లిన ఎయిరిండియా విమానం

**తిరువనంతపురం, జులై 23:** కేరళ రాజధాని తిరువనంతపురం నుంచి దుబాయికి వెళ్లే ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానం ఎసి సమస్యతో వెనక్కి వచ్చేసింది. టేకాఫ్ అయిన రెండు గంటలకే విమానంలో ఎసి లోపం ఉన్నట్లు గుర్తించిన సిబ్బంది తిరిగి తిరువనంతపురం ఎయిర్‌పోర్టుకే తీసుకువచ్చారు. ఐఎక్స్ 539 విమానం 174 మందితో మధ్యాహ్నం 1.19 గంటలకు టేకాఫ్ అయింది. రెండు గంటలకే అంటే 3.52 గంటలకు వెనక్కి వచ్చి సురక్షితంగా ల్యాండ్ అయిందని అధికారులు తెలిపారు. ప్రయాణీకులు, క్రూసిబ్బంది సురక్షితంగా ఉన్నారని సంస్థ ప్రకటించింది.

## దొంగను పట్టుకుని తెస్తే డబ్బుకోసం వదిలేసారు


### పోలీసుల తీరుపై రోడ్డుమీద పడుకుని హోంగార్డు నిరసన

**చండీగఢ్, జులై 23:** పంజాబ్‌లోని పఠాన్‌కోట్‌ప్రధాన రహదారిపై వింతసం ఘటన చోటుచేసుకుంది. ఒక హోంగార్డు రోడ్డుమధ్యలోపడుకుని నిరసనకు దిగాడు. తాను కష్టపడి దొంగను పట్టుకుని అప్పగిస్తే పోలీసులు డబ్బుతీసుకుని ఆతడిని వదిలేసారంటూ ఆరోపించాడు. నిరసన తెలుపుతున్న హోంగార్డ్‌ను ఆపేప్రయత్నంలో ఓపోలీస్ అధికారి ఆతడిని కాలితో నెట్టాడు. ఈఘటనకు అక్కడున్న ఒక వ్యక్తి కెమేరాలో బంధించి సామాజిక మాధ్యమాల్లో విడుదలచేసాడు. ప్రస్తుతం ఆ విడియో వైరల్ అవుతోంది. తాను ఒక దొంగను పట్టుకుని భోగాపూర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించానని ఆ హోంగార్డు చెప్పాడు. అయితే మరుసటిరోజు స్టేషన్‌కువెళ్లి ఆ దొంగగురించి ప్రశ్నిస్తే అక్కడిపోలీసులు సరైన సమాధానం ఇవ్వలేదన్నాడు. దీనితో ఆ హోంగార్డు ప్రధాన రహదారిపై నిరసనకు దిగాడు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇనుప చువ్వలకు తాళ్లుకట్టాడు. వెంటనే ఓపోలీస్ అధికారి ఆతడిని మందలించి ఆ తాళ్లను విప్పడంతో రోడ్డుపైనే పడుకుని నిరసన తెలిపాడు. దీనితో ఆ రహదారిపై పెద్దఎత్తున ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఈ ఘటనపై పోలీసులు స్పందించారు. గొడవపడుతున్న ఓ వ్యక్తిని హోంగార్డు పోలీస్‌స్టేషన్ తెచ్చాడని, ఆ వ్యక్తి బెయిల్‌పై బయటకు వెళ్లా డని భోగ్‌పూర్ స్టేషన్ ఇన్‌ఛార్జి సుఖ్‌జీత్ సింగ్ తెలిపారు. అయి తే హోంగార్డును ఎవ్వరూ కాలితో నెట్టలేదని సమర్థించు కున్నారు.



## పోలండ్ వైపు వాగ్నర్ దళాల చూపు

### పుతిన్‌తో భేటీ సందర్భంగా లుకషెంకో వ్యాఖ్య!



**మాస్కో, జులై 23:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకోతో భేటీ అయ్యారు. ఇటీవల రష్యాలో వాగ్నర్ గ్రూపు తిరుగుబాటు తర్వాత వీరి భేటీ జరగడం ఇదే తొలిసారి. తిరుగుబాటు సమయంలో రష్యా నాయకత్వానికి, వాగ్నర్ గ్రూప్ మధ్య దౌత్యం నిర్వహించింది. లుకషెంకోనే అన్న విషయం తెలిసిందే. తాజాగా సెయింట్ పీటర్స్ బర్గ్‌లో వీరు భేటీ అయిన వీడియోను బెలారస్ ప్రెస్ సర్వీస్ పోస్టు చేసింది. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ ఉక్రెయిన్ ఎదురుదాడులు పూర్తిగా విఫలమ య్యాయని పేర్కొన్నారు. అసలు ప్రతిఘటనే లేదని బెలారస్ అధ్యక్షుడు లుకషెంకో కూడా వ్యాఖ్యానించగా పుతిన్ స్పందిస్తూ ప్రతిఘటన ఉండేది కానీ ఇప్పుడు పూర్తిగా విఫలమయింది అని పేర్కొన్నారు. గత నెల నుంచి ఉక్రెయిన్ స్వల్పస్థాయిలో ఎదురుదాడులు మొదలుపెట్టింది. ఇప్పటివరకు చిన్న విజయా లు మాత్రమే సాధించింది. దీనిపై అమెరికా సైనికాధికారి మార్క్ మిల్లీ గత వారం స్పందిస్తూ ఉక్రెయిన్ ఎదురు దాడులు విఫలం కాలేదు. కానీ నిదానంగా రక్తపాతంతో కొనసాగుతున్నాయి అని వ్యాఖ్యానించారు. ఈ భేటీలో లుకషెంకో మరికొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. బెలారస్ సైన్యానికి శిక్షణ ఇస్తున్న వాగ్నర్ దళాలు పోలాండ్ సరిహద్దుల్లో నాటో దళాలను వెనక్కు వెళ్లగొట్టేందుకు ఆసక్తిగా ఉన్నాయని పేర్కొన్నారు. పశ్చిమదిశగా దాడులు చేద్దా మని వాగ్నర్ సైనికులుచాలా ఒత్తిడి చేస్తున్నారు. వర్సా, రెజస్జోకు వెళదామని చెబుతున్నారు అని వెల్లడించారు. వాగ్నర్ దళాలు బెలారస్‌లో అడుగుపెట్టా యని తెలియగానే పోలాండ్ తమదళాలను బెలారస్ సరిహద్దులకు తరలించింది.



హైదరాబాద్ నుండి అమరావతికి పాదయాత్ర చేస్తున్న కొలకపూడి శ్రీనివాసరావుకు రాష్ట్ర సరిహద్దులో స్వాగతం పలుకుతున్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, టిడిపి నాయకులు

## ఆర్ 5 జోన్ పేరుతో నాటకాలాడుతున్న సిఎం

### అమరావతి పరిరక్షణ సమితి చైర్మన్ కొలికపూడి శ్రీనివాసరావు

**జగ్గయ్యపేట, జూలై 23, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతినే అభివృద్ధి పర్చాలని ఆర్ 5 జోన్ పేరుతో రాజధాని విషయంలో సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రభుత్వం నాటకాలాడుతోందని అమరావతి పరిరక్షణ సమితి చైర్మన్ కొలికపూడి శ్రీనివాసరావు ఆరోపించారు. రాజధాని నుండి రాజధాని కోసం ఉమ్మడి రాజధాని హైదరాబాద్ ఎన్‌టిఆర్ ఘాట్ నుండి అమరావతిలో ప్రధాని నరేంద్రమోడి శంకుస్థాపన చేసిన స్థలం వరకు నిరసన పాదయా త్ర చేపట్టిన శ్రీనివాసరావు ఆదివారం ఏడవ రోజున ఎన్‌టిఆర్ జిల్లాలోనికి ప్రవేశించారు. ఈసందర్భంగా రాష్ట్ర సరిహద్దులోని గరికపాడు వద్ద మాజీమంత్రి/ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు శ్రీనివాసరావుకు ఘనంగా స్వాగతం పలుకుతూ సంఘీభావం తెలిపారు. తెలుగు మహిళలు హారతులివ్వగా నేతలు పూలమాలలు, శాలువాలతో శ్రీనివాసరావును సత్కరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నెట్టెం శివరామ్, శ్రీరాం ధనుంజయ, ముల్లంగి రామకృష్ణారెడ్డి, ఆచంట సునీత, గట్టిడి దుర్గాప్రసాద్, కట్టా వెంకటనరసింహారావు, కానూరి కిషోర్, వడ్లమూడి రాంబాబు, మైనేని రాధాకృష్ణ, గింజుపల్లి రమేష్, కసుకుర్తి శ్రీనివాసరావు, యానాల గోపి, దుగ్గిరాల మహేష్, గద్దె రాజ్యలక్ష్మి, పేరం సైదేశ్వరరావు, గొట్టే నాగరాజు, ఇర్రి నరసింహారావు, చింత వెంకటేశ్వరరావు, జామ ఆనందరావు, సూర్యదేవర రాంప్రసాద్, ఆచంట సతీష్, అట్లూరి వెంకటేశ్వరరావు, కొల్లి మార్షల్‌స్టాలిన్, ఎస్ శేషగిరిరావు, రాటకొండ శేషగిరి, గెల్లా వైకుంఠరావు, కర్ల జోజి, నంబూరి వెంకటేశ్వరరావు, జి శ్రీనివాసరావు, అస్లాం, శౌరి, ఆర్ శ్రీను, సుభాని, ఎల్ నాగేశ్వరరావు, ఎం రమణ, పి బ్రహ్మం, టి చైతన్యనాగులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక మేరుశిఖరం డాక్టర్ టిఎల్ఎన్ ఆచార్యులు

### ఆచార్యుల పేరుతో ఉత్తమ విద్యార్థులకు ప్రతి యేడాది అవార్డుల బహూకరణ

**జగ్గయ్యపేట, జూలై 23, ప్రభాతవార్త :** ఉభయ తెలుగు రాష్ట్రాలకు వ్యాపార కేంద్రంగా సరిహద్దు పట్టణంగావున్న జగ్గయ్యపేట ప్రాంతంలో వేలాదిమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్ది, అనితర సాధ్యమైన ఆధ్యాత్మిక, సాంఘిక సేవా కార్యక్రమాలను నిర్వహించి స్ఫూర్తిప్రదాతగా నిలిచిన డాక్టర్ తట్టా లక్ష్మీనరసింహాచార్యులు (టిఎల్ఎన్ ఆచార్యులు) ఆధ్యాత్మిక మేరు శిఖరమని, ఆయన లేని లోటు ఎవ్వరూ తీర్చలేనిదని పలువురు వక్తలు శ్లాఘించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని విశాఖ ఉక్కు కళావేదికపై ఆదివారం డాక్టర్ టిఎల్ఎన్ ఆచార్యుల విజయోత్సవ, సంస్మరణ సభ జరిగింది. సభకు విశ్రాంత అధ్యాపకులు షేక్ అబ్బాస్‌అలీ అధ్యక్షత వహించగా విశిష్ట అతిథిగా టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), గౌరవ అతిధులుగా ప్రముఖ ఆధ్యాత్మికవాది, శ్రీగాయత్రి ఆ శ్రమ వ్యవస్థాపకులు చిట్టా లక్ష్మీ నరసింహశాస్త్రి, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పలు విద్యాసంస్థల అధిపతులు, విశ్రాంత అధ్యాపకులు, పలు సామాజిక సంస్థల ప్రతినిధులు పాల్గొని ఆచార్యులకు భాష్పజల నీరాజనాలర్పించారు. తొలుత ఆచార్యులు నిర్వహించిన పలు ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల చిత్ర ప్రదర్శనను మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర ప్రారంభించారు. సభలో వక్తలు మాట్లాడుతూ ఆచార్యులు తెలుగు భాషా పరిశోధకునిగా, వేలాదిమంది విద్యార్థులకు గురువుగా, సాహితీవేత్తగా, ప్రవచనకర్తగా, ఉపాధ్యాయునిగా, అధ్యాపకునిగా, సామాజిక సేవికునిగా, భగవద్రామానుజ గోష్టి వ్యవస్థాపకులుగా, శుభం మాస పత్రిక సంపాదకునిగా, టౌన్ ఇంప్రూవ్‌మెంట్ కమిటి (టిక్) వ్యవస్థాపకునిగా విశేషమైన స్ఫూర్తిదాయక సేవలు అందించిన డాక్టర్ తట్టా లక్ష్మీ నరసింహాచార్యులు జగ్గయ్యపేట చరిత్రలో చిరస్థాయిగా నలిచిపోతారన్నారు. డాక్టర్ అబ్దుల్‌కలాం అంతర్జాతీయ పురస్కార గ్రహీత, ప్రముఖ తాత్వికులు గెంటేల వెంకటరమణ, ప్రభుత్వవిప్-ఎంఎల్ఏ సామినేని ఉదయభాను ఆచార్యులను స్మరిస్తూ, వారి ఘనతను కీర్తిస్తూ సందేశాలను పంపగా వాటిని సభలో శ్రోతలకు వినిపించారు. ఆచార్యుల పేరుతో 1 నుండి 12 తరగతుల వరకు పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు అవార్డులను బహూకరించనున్నట్లు చైర్మన్ రాఘవేంద్ర ప్రకటించారు. తొలుత సభలో విష్ణు సహస్రనామ పారాయణ తిరుప్పావై ప్రవచనపారాయణ కార్యక్రమాలను భక్తిప్రపత్తులతో నిర్వహించారు. సభలో పాల్గొన్న అందరికి మాజీ ఎంఎల్ఏ శ్రీరాం తాతయ్య అన్నప్రసాదాన్ని ఏర్పాటుచేశారు. కార్యక్రమాల్లో భగవద్రామానుజ గోష్టి ప్రతినిధులు ఆకుల స్వాతికుమార్-విజయ దంపతులు, విశ్రాంత అధ్యాపకులు కెఆర్ఎల్ నరసింహారావు, కె సత్యనారాయణరావు (కెఎస్ఆర్), స్వామి, విద్యాసంస్థల ప్రతినిధులు బుస్సా సురేష్, తన్నీరు సుధారాణి, ప్రముఖులు ఎం కేశవరావు, అబ్బాస్‌అలీ, కీసర రాంబాబు, డాక్టర్ బొజ్జా సౌమ్య, కొమరగిరి భరద్వాజ్, మోహన్‌కుమార్, వట్టెం మనోహర్, పూసాల పుల్లారావు, దువ్వల రామకృష్ణ, కాశీ కిషోర్, పి సత్యశ్రీనివాస్, డాక్టర్ వడ్డేపల్లి శ్రీనివాసరావు, కొండూరి నాగేశ్వరరావు, అత్తులూరి వెంకటేశ్వర్లు, అల్లి రవిచంద్, పువ్వాడ పార్థసారధి, అడపా శ్రీనివాస్, నాగరాజు, చిన్నం సీతారామ కృష్ణప్రసాదు, పి నాగభూషణం, మోటమర్రి రామకృష్ణ, మోటమర్రి లక్ష్మి, చెక్క శ్రీనివాసరావు, మహంకాళి జయ ప్రకాష్, బుద్ది గోపాల్, టి రామానుజం, రామా నుజన్, తిరునగరిరామకృష్ణమాచార్యులు తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ టిఎల్ఎన్ ఆచార్యుల సంస్మరణ సభలో ప్రసంగిస్తున్న టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్

# ఆల్తూరుపాడు రిజర్వాయర్‌కు రూ.553 కోట్లు

### వైఎస్సార్సీ, జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

**వెంకటగిరి, జులై 23 ప్రభాతవార్త:** రైతులు, స్థానికుల శ్రేయస్సు కోసమే ఆల్తూరుపాడు రిజర్వాయర్‌కు రూ.553 కోట్ల నిధులను సీఎం జగన్మోహన్‌రెడ్డి మంజ.ఊరు చేసినట్లు వైసీపీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర కమిటీ బోర్డు చైర్మన్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో ఎన్నికల వారం ముందు అనగా 2019 ఫిబ్రవరి నెల 19వ తేదిన ఆల్తూరుపాడు రిజర్వాయర్‌కు అప్పటి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ కాంట్రాక్టర్ కలిసి కొబ్బరికాయ కొట్టి పనులు మొదలుపెట్టారని తెలిపారు. ఎన్నికల ముందు హడావుడిగా ఈ పనులు మొదలుపెట్టారని తెలిపారు. అయితే ఎమ్మెల్యే ఆనం స్వార్థం కోసం రిజర్వాయర్ పనులను మొదలుకానీయకుండా చేసినట్లు తెలిపారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి దృష్టికి సమన్వయకర్త అయిన తర్వాత జనవరి నెలలో ఆల్తూరుపాడు రిజర్వాయర్ ఉన్నాయని తీసుకొనివెళ్లగా అంచనాలు వేయించినట్లు తెలిపారు. రూ.553 కోట్లు మంజూరు చేస్తున్నట్లు సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. 1740 సంవత్సరంలో మొదలైన పోలేరమ్మ జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించేందుకు సీఎం అంగీకరించినట్లు తెలిపారు. దక్షిణ భారతదేశంలో పోలేరమ్మ జాతర వైభవంగా జరుగుతుందన్నారు. పెద్దలు, వెంకటగిరి రాజాల సహకారంతో అభివృద్ధి చేస్తామని చెప్పారు. సీఎం సభకు పిలవలేదని వస్తున్న ప్రచారం అవాస్తవమన్నారు. పట్టణ పరిధిలో సభ జరుగుతున్నందు వలన మున్సిపల్ చైర్‌పర్సన్ నక్క భానుప్రియను వేదికపై కూర్చోబెట్టినట్లు తెలిపారు. నేతల మధ్య విభేదాలు ఉన్నాయన్న నూతన ప్రచారం కూడా అవాస్తవ మన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడిగా, నియోజకవర్గ సమన్వయకర్తగా తాను అన్ని చక్కదిద్దుతానని తెలిపారు. తన తండ్రి నేదురుమల్లి జనా ర్థన్‌రెడ్డి విగ్రహ ఆవిష్కరణకు సీఎం జగన్మోహన్‌రెడ్డి వచ్చి ఆవిష్కరించినందుకు ధన్య వాదాలు తెలుపుతున్నా న్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి సభకు భారీగా ప్రజలు అభిమానులతో వచ్చారని తెలిపారు. ప్రతిపక్షాల వారు ఆ జనాన్ని చూసి ముక్కున వేలేసుకున్నట్లు తెలిపారు. 2024 సంవత్సరంలో వైసీపీ అధికారంలోకి వస్తుందన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి



ఆదివారం సత్తెనపల్లిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు

## ఎన్నికల తర్వాత వారిద్దరూ శాశ్వతంగా ఇంటి వద్దే : మంత్రి అంబటి

**సత్తెనపల్లి (పల్నాడుజిల్లా),జూలై 23, ప్రభాతవార్త :** ఎన్నికల తర్వాత చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఇద్దరూ శాశ్వతంగా ఇంటి వద్దే ఉంటారని రాష్ట్ర జలవనరుల శాఖమంత్రి అంబటి రాంబాబు అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి రాంబాబు మాట్లాడారు. చంద్రబాబు, పవన్‌లు విడివిడిగా జీవిస్తున్నా కలిసే నడుస్తున్నారన్నారు. కేంద్రీయ విద్యాలయం రహదారికి సంబంధించిన విషయంలో స్పందించానో లేదో మీ పార్టీ వారినే అడిగి తెలుసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులకు సూచించారు. పోలీసులను గుమస్తాలుగా ఉపయోగించుకునే దుస్థితి తనకు లేదన్నారు. కేంద్రీయ విద్యాలయం భవనానికి రహదారి కావాలని విద్యార్థుల తల్లిదండ్రులు తనను కలిసిన రోజే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి రూ.40లక్షల నిధుల మంజూరుకు కృషి చేశారన్నారు. బూతులు తిట్టే సంస్కృతి తనకు లేదన్నారు. సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



తిరుమలగిరి శ్రీపద్మావతి అమ్మవారికి శ్రావణమాస సారె సమర్పించేందుకు పాదయాత్రచేస్తున్న దుర్గాపురం శ్రీదుర్గా మల్లీశ్వరసామి ఆలయ భక్తులు, గోవింద నామ భక్తులు.

## తిరుమలగిరి శ్రీపద్మావతి అమ్మవారికి వైభవంగా శ్రావణమాస సారె

**జగ్గయ్యపేట, జూలై 23, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని దుర్గాపురం శ్రీదుర్గా మల్లీశ్వరసామి ఆలయ భక్తులు, గోవింద నామ భక్తులు ఆదివారం నియోజకవర్గ శ్రీగోవింద నామ ప్రచార సేవా సంఘం ఆధ్వర్యంలో పదికిలోమీటర్ల దూరంలోగల తిరుమలగిరి శ్రీపద్మావతి అమ్మవారికి శ్రావణమాస సారె సమర్పించారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు భక్తిప్రపత్తులతో అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. కార్యక్రమంలో ప్రచార సంఘ ధర్మప్రచారకులు రామిశెట్టి వెంకటేశ్వరరావు, గుడారు నాగార్జున, చలమల వెంకట ప్రసన్నరావు, లక్ష్మి, పేరయ్య, శేషకుమారి, ఆదిలక్ష్మి, సావిత్రి తదితరులు పాల్గొన్నారు. తిరుమలగిరి దేవస్థాన అధికారులు భక్తులకు ప్రసాదాలు, భోజనాలను ఏర్పాటుచేశారు.

# కుప్పంలో చంద్రబాబు సొంతింటి నిర్మాణం పనులు ప్రారంభం

### ఆర్నెళ్ల పాటు ఎదురుచూపు.. ఎట్టకేలకు పికెఎం ఉడా నుంచి లభించిన అనుమతులు

**కుప్పం, జూలై 23 ప్రభాతవార్త :** ప్రతిపక్ష నేత, మాజీ సిఎం చంద్రబాబు నాయుడు తన సొంత నియోజకవర్గం కుప్పంలో నిరి ్మంచతలబెట్టిన సొంత ఇంటి నిర్మాణంకు బాలారిష్టాలు తొలగాయి. ఆర్నెల్లపాటు గృహ నిర్మాణం అనుమతుల కోసం ఎదురుచూపులు చేసిన నేపథ్యంలో ఎట్టకేలకు పలమనేరు, కుప్పం, మదనపల్లి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (పికెఎం ఉడా) అనుమతులు మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో ఆదివారం శ్రావణమాసం మంచి ముహూర్తం ఉండడంతో చంద్రబాబు సొంతింటి నిర్మాణం పనులకు అధినేత చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ,సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్, టిడిపి ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, కుప్పం పరిశీలకుడు గాజుల ఖాదర్ బాషా, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, చంద్రబాబు కార్యదర్శి మనోహర్ తదితరులు భూమిపూజ నిర్వహించారు. కాగా ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు కుటుంబసభ్యులు ఎవరూ భూమిపూజ కార్యక్రమంలో పాల్గొనలేదు.తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, ప్రజల కోరిక మేరకు కుప ్పంలో ప్రతిపక్ష నేత చంద్రబాబు సొంత ఇల్లు నిర్మించుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో గతేడాది శాంతిపురం మండలం కడపల్లి పంచాయతీ కదిరి ఓబనపల్లి వద్ద సర్వే నెం.7/6సి2, 7/6బి/2ఎ,7/6బి/1బి1లలో సుమారు రెండు ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. ఈ భూమిలో తొలుత ఇంటి నిర్మాణంకు సంబంధించి ప్రహరీగోడ పనులు మొదలుపెట్టారు. గృహ నిరా ్మణంకు అవసరమైన సామగ్రిని కంటైనర్లలో హైదరాబాదునుంచి తరలించారు. ఇంటి నిర్మాణం అనుమతుల కోసం పలమనేరు, కుప్పం, మదనపల్లి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (పికెఎం ఉడా)కు గతేడాది నవంబర్ నెలలో దరఖాస్తు చేశారు. అయితే సకాలంలో అనుమతులు మంజూరు కాలేదు. దీంతో చంద్రబాబు నాయుడు వ్యక్తిగత కార్యదర్శి మనోహర్ సంబంధిత అధికారులకు కోర్టు నోటీసులు సైతం పంపారు. ఈ వ్యవహారం రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు సైతం తన సొంతింటి నిర్మాణంకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేయడం లేదని బహిరంగసభలో పేర్కొన్నారు.

ఇదిలా ఉండగా గత జూన్ నెలలో కుప్పం పర్యటనకు ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు విచ్చేశారు. ఈ సందర్భంగా జూన్ 15వతేది కుప్పం ఆర్అండ్‌బి అతిథిగృహంలో చంద్రబాబు ఇంటి నిర్మాణం చేపడుతున్న స్థలంలో కొంత భాగం (దాదాపు పదిశాతం)ను పికెఎం ఉడాకు మార్టిగేజ్ (తనఖా) రిజిస్ట్రేషన్‌ను కుప్పం సబ్ రిజిస్ట్రార్ మార్టిగేజ్ రిజిస్ట్రేషన్ చేశారు. ఈపత్రాలను పికెఎం ఉడా అధికారులకు అందించిన నేపథ్యంలో ఎట్టకేలకు పికెఎం ఉడా అధికారులు అనుమతులు మంజూరు చేశారు. అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ఆదివారం ఎలాంటి ఆర్భాటం లేకుండా స్థానిక నేతలు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు.



కదిరి ఓబనపల్లి వద్ద చంద్రబాబు సొంతింటినిర్మాణంకు భూమిపూజ చేస్తున్న టిడిపి నేతలు



జనసేనలో చేరిన వారికి స్వాగతం పలుకుతున్న నాయకులు

## కష్టపడి పనిచేస్తే..జనసేన జెండా ఎగురవేస్తాం!

### ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు డా॥పసుపులేటి హరిప్రసాద్

**తిరుపతి ప్రెస్‌క్లబ్,జూలై 23 ప్రభాతవార్త:** ఇప్పటి వరకు రాష్ట్ర రాజకీయాలు వేరు,పవన్ చేపట్టినే వారాహి' యాత్ర తరువాత నుండి వేరని,కాబట్టి ప్రతి ఒక్కరు క్షేత్రస్థాయిలో పార్టీ కోసం కష్టపడి పనిచేస్తే..రాబోవు 2024 ఎన్నికల్లో విజయం సాధించి,జనసేన జెండా ఎగురవేయడం ఖాయమని ఆ పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు డా॥పసుపులేటి హరిప్రసాద్,తిరుపతి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కిరణ్ రాయల్,పట్టణ అధ్యక్షుడు రాజారెడ్డిలు ఆశాభావం వ్యక్తంచేశారు.ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో పెద్దకాపువీధికి చెందిన అప్పిశెట్టి శంకర్ రాయల్, వెంకటేశ్వరరెడ్డి, కాలేష,సుధాకర్‌రావు,సురేంద్ర,గిరీష్,పవన్,రాజేశ్వరి తదితరులు జనసేనలో చేరారు.వీరని నాయకులు సాదరంగా పార్టీలోకి ఆహ్వానించి,జనసేన కండువాలు వేసి అభినందించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాబోవు రోజుల్లో పవన్‌కళ్యాణ్ రాష్ట్ర ముఖ్యమంత్రి కాబోతున్నారని, రాష్ట్రానికి మంచి రోజులు రాబోతున్నాయన్నారు.జనసేన ఏ ఒక్క అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలకు పాల్పడదని,రాష్ట్రంలో శాంతిభద్రతలు కాఆపడుతూ రాష్ట్రంలోని ప్రజలను ప్రశాంతంగా,సుభిక్షంగా ఉంచుతుందన్నారు.అనంతరం పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో సభ్యత్వాలను నమోదు చేయించిన వారికి సభ్యత్వానికి సంబంధించిన కిట్లను అందచేశారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు,వీర మహిళలు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులపై కేసు నమోదు

### సీఐ గంగాధర్‌రావు, ఏఎస్ఐ, మరోకానిస్టేబుల్ సస్పెన్షన్



**నెల్లూరు క్రైమ్, జూలై 23, ప్రభాతవార్త:** గుంటూరు రేంజ్ ఐజీ పాలరాజు ఆదేశాల మేరకు జిల్లాఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి నేతృత్వంలో నగర డీఎస్పీ శ్రీనివా సరెడ్డి, వేదాయిపాలెం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటనారా యణ ఈనెల 16వ తేదీన అస్సాం రాష్ట్రంలోని కుకీస్ తేగకు చెందిన ఇమ్మానియేలు మృతి చెందిన ఘటనపై దర్యాప్తు చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారం అస్సాం నుండి కేరళ రాష్ట్రానికి ఇమ్మాని యేలు రైలులో ప్రయాణిస్తుండగా వెంకటాచలం రైల్వే స్టేషన్‌లో ఇమ్మానియేల్ కొం తమందిపై దాడి చేసినట్లు ఫిర్యాదు రావడంతో అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారణ నిమిత్తం నెల్లూరుకి తరలిస్తుండగా పడారుపల్లి సమీప ప్రాంతంలో ఇమ్మానియేలు పోలీసు వాహనం నుంచి దూకి పరారు అయ్యే సమయంలో తీవ్ర గాయాలవడంతో అతనిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ నేపథ్యంలోనే చికిత్స పొం దుతూ అతను మృతి చెందడంతో కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. అస్సాం రాష్ట్రానికి చెందిన వ్యక్తి మృతి ఘటనలో పోలీసుల నిర్లక్ష్యం పాత్ర ఉందని ఫిర్యాదు రావడంతో గుంటూరు రేంజ్ ఐజీ ఆదేశాల మేరకు విచారణ చేపట్టిన అధికారులు తమ విచారణలో వెంకటాచలం పోలీసు అధికారులు నిర్లక్ష్య పాత్ర ఉందని తేలడంతో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గంగాధర్‌తో పాటు మరో ఏడుగురు పోలీసులపై కేసు నమోదు చేశారు. పోలీసులపై సస్పెండ్ వేటు వేశారు.



## ఆకాశంలో తొలి పుట్టినరోజు వేడుక

### చిన్నారికి జీవితాంతం గుర్తుండిపోయేలా..

**తిరువనంతపురం, జులై 23:** తన మొదటి పుట్టినరోజు విమానంలో ప్రయాణిస్తున్న చిన్నారికి ఇండిగో విమానయాన సంస్థ సర్‌ప్రైజ్ ఇచ్చింది. విమానంలోనే ఆ చిన్నారి పుట్టినరోజు వేడుకలను నిర్వహించింది. దాంతో ప్రయాణికులంతా చప్పట్లతో బేబికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందుకు సంబంధించిన వీడియోనుచిన్నారి తండ్రి జోయెల్ లాల్ ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకోగా అది వైరల్‌గా మారింది. ఇండిగో విమానంలో ప్రయాణిస్తున్న బ్యూలా లాల్ అనే పాప మొదటి పుట్టినరోజని సిబ్బందికి తెలిసింది. దాంతో కెప్టెన్ వెంటనే మైక్ అందుకున్నాడు. లేడీస్ అండ్ జెంటిల్‌మెన్ దయచేసి వినండి. నేను మీ కెప్టెన్ అగస్టిన్. ఇప్పుడు అది ముఖ్యం కాదు. అంతకంటే ముఖ్యమైన విషయం ఏమిటంటే ఇవాళ మనతోపాటు ఓ పాప ప్రయాణిస్తోంది. ఆమె మొదటి పుట్టినరోజు నేడు. అందుకే కేక్ కట్ చేస్తున్నాం. అందరికి పంచిపెడతాం అంటూ ప్రకటన చేశాడు. దాంతో విమానంలోని ప్రయాణికులంతా పాపకు అభినందనలు తెలిపారు. ఈ వీడియో షేర్ చేసిన అతి స్వల్పకాలంలోనే నెటిజన్ల నుంచి విశేష స్పందన లభించింది. దానికి దాదాపు 10 లక్షల వ్యూస్ వచ్చాయి. చాలా మంచిది. మీరు ఈ వీడియోలో ఆ ఆనంద క్షణాలను పంచుకోవడం చాలా బాగుందని ఓ నెటిజన్ కామెంట్ చేశాడు. అది అద్భుతమైన పని. చిన్నారికి పుట్టినరోజు శుభాకాంక్షలు అంటూ మరో నెటిజన్ పేర్కొన్నాడు. కేరళలోని కొచ్చి విమానంలో దిగగానే పాపతో ఇండిగో సిబ్బంది చాక్లెట్ కేక్ కట్ చేయించారు.

# పాకిస్థాన్ చేతిలో భారత్ ఘోర పరాజయం



**కొలంబో:** ఎమర్జింగ్ ఆసియాకప్ ఫైనల్లో భారత్‌కు ఘోర పరాజయం ఎదురైంది. పాకిస్థాన్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో భారత్ 128 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైంది. పూర్తి ఏకపక్షంగా సాగిన ఈ మ్యాచ్‌లో భారత ఆటగాళ్లు తేలిపోయారు. ఈ టోర్నీలో ఓటమెరుగని జట్టుగా అసాధారణ ప్రదర్శనతో ఫైనల్ చేరిన భారత ఆటగాళ్లు ఫైనల్లో మాత్రం ఒత్తిడికి చిత్తయ్యారు. అనవసర తప్పిదాలతో మ్యాచ్‌ను చేజార్చుకున్నారు. రాజవర్ధన్ హంగార్గేకర్ నోబాల్‌తో మొదలైన భారత్ తప్పిదాలు మ్యాచ్ ముగిసే వరకు కొనసాగాయి. మరోవైపు భారతజట్టు తప్పిదాలను అందిపుచ్చుకున్న పాకిస్థాన్ ఆటగాళ్లు చెలరేగారు. అద్భుత విజయంతో లీగ్ దశలో ఎదురైన ఓటమికి ప్రతీకారం తీర్చుకున్నారు. దాంతో భారత విజయం కోసం ఎదురు చూసిన అభిమానులకు నిరాశే ఎదురైంది. పాకిస్థాన్‌కు కాస్త లక్ కూడా కలిసి రాగా భారత్‌కు పరిస్థితులన్నీ ప్రతికూలంగా మారాయి. బ్యాటింగ్‌తో తాయబ్ తాహిర్ శతక్కొడితే బౌలింగ్‌లో సుఫియన్ ముఖీమ్, మహమ్మద్ వసీమ్, అర్షద్ ఇక్బాల్, మెహ్రాన్ ముంతాజ్ భారత్ పతనాన్ని శాసించారు. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన పాకిస్తాన్ ఎ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 8వికెట్లకు 352 పరుగులు చేసింది. తాయబ్ తాహిర్ సెంచరీతో చెలరేగగా ఓపెనర్లు సైమ్ అయూబ్, సహిబ్జాదా ఫర్హాన్ హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో రాజవర్ధనే హంగార్గేకర్, రియాన్ పరాగ్ రెండేసి వికెట్లు తీయగా హర్షిత్ రాణా, మానవ్ సుతార్, నిశాంత్ సింధు తలో వికెట్ తీశారు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన భారత్ 40 ఓవర్లలో 224 పరుగులకు కుప్పకూలింది. అభిషేక్ శర్మ ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించగా, కెప్టెన్ యశ్‌ధుల్ పర్వాలేదనిపించాడు. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. ఈమ్యాచ్‌కు డీఆర్ఎస్ సౌకర్యం లేకపోవడం భారత్ కొంపముంచింది. ఓపెనర్ సాయిసుదర్శన్, ఫస్ట్‌డౌన్ బ్యాటర్ నికిన్ జోస్ ఔట్ నిర్ణయాలపై సందేహాలు నెలకొన్నాయి. సాయి సుదర్శన్ ఔటైన బంతి నోబాల్‌అని, ఫీల్డ్ అంపైర్లతో పాటు టివి అంపైర్ గమనించలేదని భారత అభిమానులు ఆరోపిస్తున్నారు. ఇక పాకిస్థాన్ ఇన్నింగ్స్ ఆరంభంలోనే భారత పేసర్ రాజవర్ధనే హంగార్గేకర్ చేసిన తప్పిదం టీమిండియా పతనానికి బాటలు వేసింది. నాలుగో ఓవర్ చివరి బంతికి ఓపెనర్ సైమ్ అయుబ్ క్యాచ్ ఔటయ్యాడు. అయితే అది నోబాల్ కావడంతో అతను బచాయించాడు. అప్పటికి అతను చేసింది కేవలం 16పరుగులు మాత్రమే. ఈ అవకాశంతో చెలరేగిన అతను హాఫ్ సెంచరీ బాదడంతో పాటు మరో ఓపెనర్ సహిబ్జాదా ఫర్హాన్‌తో కలిసి తొలి వికెట్‌కు 121 పరుగుల భాగస్వామ్యంతో అదిరిపోయే ఆరంభాన్ని అందించాడు. ఈ భారీ భాగస్వామ్యం ఇతర బ్యాటర్లను స్వేచ్ఛగా ఆడేలా చేయగా భారత బౌలర్లను ఒత్తిడిలోకి నెట్టింది.

## వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో 119 నియోజకవర్గాల్లో టిడిపి పోటీ

### తెలంగాణ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్

**హైదరాబాద్ (సరూర్‌నగర్), జులై 23, ప్రభాతవార్త:** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ వెల్లడించారు. హైదరాబాద్ నగర శివార్లలోని మీర్‌పేట్‌లో ఆదివారం ఆయన మహేశ్వరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. స్థానిక నియోజకవర్గ నాయకుడు ఎడ్ల మల్లేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జిల్లెలగూడ, మీర్‌పేట్‌లలో వంద లాది మంది కార్యకర్తలతో నిర్వ హించిన భారీ ర్యాలీకి హాజరైన ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం నియోజకవర్గ పార్టీ కార్యాలయానికి ప్రారంభో త్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్ర విభజన జరిగినా తెలంగాణలోని అన్ని నియోజకవర్గాల్లో టిడిపికి క్యాడర్ ఉందని తెలిపారు. ఈ సారి జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి సత్తా చాటుతుందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గం నుండి ఎన్నికల బరిలోకి అభ్యర్థులను నిలుపుతామనీ ఔత్సాహికులకు పోటీ చేసే అవకాశం కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గాల వారీగా అభ్యర్థుల పరిశీలన చేస్తున్నామని ఆయన తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో చెరగని ముద్ర వేసిన స్వర్గీయ ఎన్టీఆర్ స్థాపించిన టిడిపిని తెలంగాణ ప్రజలు ఆశీర్వదిస్తారనే నమ్మకం తమకు ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇక ఇతర పార్టీలతో ఎన్నికల పొత్తు విషయానికి వస్తే తమ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు చూసుకుంటారని ఆయన అన్నారు. రాష్ట్రంలో టిడిపిని ప్రజల్లో తీసుకెళ్ళడానికి వచ్చే నెల ఆగస్టు 16 తేదీ నుండి కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు జ్ఞానేశ్వర్ ప్రకటించారు.


## సునీత భర్త సిబిఐకి ఇచ్చిన వాంగ్మూలం అవాస్తవం

### వివేకా పిఎ కృష్ణారెడ్డి వెల్లడి

**హైదరాబాద్, జులై 23, ప్రభాతవార్త:** మాజీమంత్రి వివేకానందరెడ్డి హత్య కేసుకు సంబంధించి సిబిఐ అధికారులకు ఆయన తనయ డాక్టర్ సునీతా రెడ్డి భర్త డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన వాంగ్మూలంలో వాస్తవం లేదని వివేకా పిఎ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ విషయమై ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడుతూ 2019 మార్చి 13వ తేదీన గూగుల్ టేకవుట్ ప్రకారం తనతో శివశంకర్ రెడ్డి వున్నట్లు సునీత భర్త రాజశేఖర్ రెడ్డి చెప్పడం సరికాదని అన్నారు. ఆ రోజున తాను వివేకా ఇంటి వాస్తు చూపించేందుకు సూర్యనారాయణ అనే వాస్తు నిపుణుడిని తీసుకువచ్చినట్లు కృష్ణారెడ్డి తెలిపారు. ఆయన వివేకా ఇంటికి వచ్చి వాస్తు ప్రకారం చిన్నపాటి మార్పులు చేయాలని సూచించారని, ఈ సమయంలో శివశంకర్ రెడ్డి అక్కడ లేదని కృష్ణా రెడ్డి తెలిపారు. అయితే ఆ సమయంలో శివశంకర్ రెడ్డి వివేకా ఇంట్లో తనతో వున్నట్లు, తాను ఫోన్‌లో మాట్లాడినట్లు రాజశేఖర్ రెడ్డి సిబిఐకి వాంగ్మూలం ఇవ్వడం సరైంది కాదని ఆయన వెల్లడించారు. ఆరోజున శివశంకర్ రెడ్డి వివేకా ఇంట్లో లేడని, తాను ఆయనను కలువ లేదని కృష్ణారెడ్డి తెలిపారు. ఆ రోజున వివేకా ఇంట్లో తనతో పాటు వాస్తు నిపుణుడు సూర్యనారాయణ మాత్రమేనని, ఈ సమయంలో తాను రాజశేఖర్ రెడ్డితోపాటు ఎవరికీ ఫోన్ చేయలేదని ఆయన తెలిపారు. కావాలంటే ఈ విషయంలో క్లారిటీకోసం వాస్తు నిపుణుడు సూర్యనారాయణను సంప్రదించవచ్చని కృష్ణారెడ్డి తెలిపారు. అయితే ఈ విషయంలో రాజశేఖర్ రెడ్డి ఎందుకు ఇలాంటి వ్యాఖ్యలు, ఆరోపణలు చేశారో తెలియదని ఆయన వెల్లడించారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
సోమవారం, 24 జూలై, 2023



### పేదరిక నిర్మూలనలో ఎగుమతుల సన్నద్ధతలో

# ఆంధ్రప్రదేశ్ ముందడుగు

## -ఏపీలో రికార్డు స్థాయిలో విదేశీ పెట్టుబడులు : ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, జూలై 23, ప్రభాతవార్త

ఏపీలో బహుముఖీయ పేదరికం నుంచి 30.02 లక్షల మంది బయట పడ్డారని నీతి ఆయోగ తెలిపిందని రాజ్యసభ సభ్యులు వైయస్సార్ సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. ఈమేరకు సోషల్ మీడియా వేదకగా ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఐదేళ్ల కాలంలో (2015-16, 2019-2021 ఆంధ్ర రాష్ట్రంలో దారిద్ర్యం తగ్గిన వివరాలు సోమవారం వెల్లవయ్యాయి. నేషనల్ ఫ్యామిలి హెల్త్ సర్వే (2019-2021) ఆంధ్ర రాష్ట్రంలో దారిద్ర్యం తగ్గిన వివరాలు మిగతా 11లో

### గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో

# ఆగని ముత్తంశెట్టి ప్రచార ప్రయాణం



విశాఖపట్నం, జూలై 23, ప్రభాతవార్త

సాయంకాలం సమయంలో ఉదో ్యగాలు రీత్యా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి అందుబాటులో ఉండలేక పోతున్నాం. ఆదివారం సెలవు దినం కనుక ఆరోజు పెట్టమని స్థానికులు కోరడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో ముత్తంశెట్టి మిగతా 11లో

# సర్వేలన్నీ బూడికే

# ఎదురులేని నేతగా....

- ముత్యాలనాయుడుకు పెరుగుతున్న జనాదరణ
- ప్రజలతో మమేకమవుతున్న తండ్రి కూతుర్లు
- వెన్నంటి నడుస్తున్న అశేష ప్రజానీకం
- కదం తొక్కుతున్న వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు
- సవినంగా సమస్యలు తెలుసుకుంటున్న తండ్రీ కూతుర్లు

: డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



విశాఖపట్నం, జూలై 23, ప్రభాతవార్త

సర్వేలన్నీ బూడికే ఎదురులేని నేతగా డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అని ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల దరికి చేరవేసే నేపథ్యంలో వంద శాతం విజయం సాధించినట్టేనని ఆయనకు ప్రజలలో ప్రజాదరణ పెరుగుతుందన్నారు. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ముత్యాలనాయుడు వెళ్ళిన చోట ప్రజలు మంగళహారతులతో ఘనస్వాగతం పలుకుతున్నారు. ఆయన వెనుక వెన్నంటి నడుస్థున్న ప్రజానీకం అని, ఎక్కడికి వెళ్లిన బూడి ముత్యాలనాయుడుకు బ్రహ్మరథం పడుతున్న జనం. ఆప్యాయతగా అనురాగాలు పంచుతూ ప్రజలు సవినయంగా మిగతా 11లో

# మూడవ విడత క్రియాశీలక సభ్యత్వం కిట్లు జనసైనికులకు పంపిణీ

## అనకాపల్లి నియోజవర్గం ఇన్‌చార్జి పరుచూరి భాస్కరరావు





విశాఖపట్నం, జూలై 23, ప్రభాతవార్త

జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అనకాపల్లి నియోజకవర్గం ఇంచార్జి పరుచూరి భాస్కరరావు మూడవ విడత క్రియాశీలక సభ్యత్వం కిట్లు జన సైనికులకు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం అనకాపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో భాస్కరరావు మాట్లాడుతూ తన కార్యకర్తల భద్రత కోసం 5 లక్షల రూపాయల భద్రత భీమా ప్రారంభించిన ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ అని అన్నారు. ఇప్పటివరకు అనకాపల్లి నియోజకవర్గంలో 21,06,248 రూపాయలు బీమా చెక్కులు పంపిణీ చేశారు. త్వరలో మరో 9 చెక్కులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా క్రియాశీలక వాలంటీర్లుకు తాము నమోదు చేయించిన సభ్యత్వల కిట్లను మిగతా 11లో

### ప్రకృతి అందాలకు

# పర్యాటకుల ఫిదా


10లో

### శ్రీచైతన్య విద్యాసంస్థల

# చైర్మన్‌కు ఘన నివాళి



విశాఖపట్నం, జూలై 23, ప్రభాతవార్త

లక్షలాది విద్యార్థులను విజేతలుగా తీర్చిదిద్ది వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పించి విద్యారంగానికి మార్గదర్శిగా సమాజానికి స్ఫూర్తి ప్రధాతగా నిలిచిన మహానీయులు అందరికీ ఆదర్శప్రాయులు ప్రియతమ డాక్టర్ పౌండర్ చైర్మన్ శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత మిగతా 11లో

# అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేయించుకోవాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున





విశాఖపట్నం, జూలై 23, ప్రభాతవార్త

ఓటు అనేది భారత రాజ్యంగం మనకు కల్పించిన హక్కుని అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటర్గుఆ నమోదు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున పేర్కొన్నారు. ఆదివారం ఉదయం విశాఖ తూర్పు శాసనసభా నియోజకవర్గంలో విశాలాక్షినగర్‌లో గల పోలింగ బూత్ నెంబరు 82, 83 పరిధిలో గల ఇంటింటికి ఓటరు సర్వే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఎల్ఓ డోరు టు డోరు సర్వేపై స్థానికంగా నివాసం ఉంటున్న ఓటర్లను కలిసి వివరాలను అడిగి మిగతా 11లో

### 111వ ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించిన

# బ్రాండెక్స్ ఇండియా అపెరల్ సిటీ



11లో

## బ్రాండెక్స్ రెడ్‌క్రాస్ సహకారంతో స్వచ్ఛంద రక్తదాన శిబిరం

## -12 మంది స్వచ్ఛందంగా రక్తదానం -412 మందికి పైగా కంటి పరీక్షలు



### ఆర్టీసి బస్సు-ఆటో ఢీకొన్న ఘటనలో

# ఏడు నెలలు చిన్నారి దుర్మరణం

## ప్రమాదంలో తల్లికి కాలువిరగగా డ్రైవర్‌కు తీవ్రగాయాలు








11లో

# పాల్మన్‌పేటలో భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం

పాయకరావుపేట రూరల్, జూలై 23 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం పాల్మన్‌పేట గ్రామంలో ఆదివారం టిడిపి రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం ప్రారంభించారు. పాల్మన్‌పేట, కొర్లయ్యపేట, రాజయ్యపేట మత్స్యకార గ్రామాలకు చెందిన మహిళలతో జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి మేనిఫెస్టో భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం విధివిధానాలను తెలియజేశారు. 18ఏళ్ళు నిండిన ప్రతి ఆడపిల్లకు స్త్రీనిధి కింద నెలకు రూ.1500, దీపం పథకం ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, రైతులకు ఏడాదికి రూ20 వేలు, తల్లికివందనం, మహిళలకు ఉచిత బస్సుప్రయాణం వంటి తదితర టిడిపి మేనిఫెస్టోలోని అంశాలను ఇంటింటికీ కరపత్రాలను అందజేసి అవగాహన కలుగజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీఅధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డిశ్రీను, వల్లా వివియంకేరి, వేమూలపూడి అప్పారావు, కంకిపాటి వెంకటేశ్వరరావు, బొంది కాశీవిశ్వనాథం, లెక్కల గోవింద, పద్మ, దిదుకూరి పేరాజు, పెదిరెడ్డిపండు, ఆది, వెంకటనగరం గ్రామసర్పంచ్, వంకాయల, శ్రీరామపురం గ్రామసర్పంచ్ గారాత్తుప్రసాద్, ముంజులూరి దుర్గాప్రసాద్, ఏడిదుబుకేష్, పిర్లకళ్యాణి, కాసులు, సతీష్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు, రమా కుమారి, పేట మండల మహిళా అధ్యక్షురాలు నన్నాపమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సత్యదేవుని సన్నిధిలో సినీహీరో సాయిధరమ్ తేజ



అన్నవరం, జూలై 23 ప్రభాతవార్త

కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీవీరవెంకట సత్యనారాయణ స్వామివారి దర్శనార్థం సినీహీరో సాయిధరమ్‌తేజ శ్రీసత్యదేవుని సన్నిధికి విచ్చేశారు. అనంతరం శ్రీస్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేకపూజలు ఆచరించారు. తదుపరి వేదపండితులు వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీస్వామివారి ప్రసాదం అందజేశారు.

# 'మణిపూర్' మానవ మృగాలను ఉరి తీయాల్సిందే

**ఎపి గిరిజన సంఘం, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన**

కొయ్యూరు, జూలై 23, ప్రభాతవార్త




మణిపూర్ ప్రాంతంలో ఆదివాసీ మహిళలపై దుశ్చర్యకు పాల్పడిన మానవమృగాలను ఉరి తీయాలంటూ ఆదివారం మండలకేంద్రంలో ఏపిగిరిజన సంఘం, ఎస్ఎఫ్ఐ, ఇతర గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. మండల కేంద్రమైన రాజేంద్రపాలెంలో రాస్తారోకో చేసి మణిపూర్ సంఘటనపట్ల తమ నిరసనను తెలియజేశారు. ఈ మానవమృగాలను కఠినంగా శిక్షించకపోతే భవిష్యత్ లో ఇటువంటి మృగాలు పుట్టుకొస్తే ప్రమాదమంటూ వారు అన్నారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నేతలు ఎస్.సూరి బాబు, ఎం.మహేష్, కె.బుల్లిబాబు, జి.రాజు, జి.గంగరాజు, జె.వెంటయ్య, అలాగే ఎస్ఎఫ్ఐవనేతలు జి.శ్రీను, ఎల్.ఉమాశ్రీదేవి, టి.సాయి, కె.సీతమ్మ, పి.నవ్యదుర్గ తదితరులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఐఎఎస్ అధికారి డాక్టర్ తమర్బ బాబురావు రచించిన 'అధికారంతో కాదు.. అభిమానంతో పరిపాలన' పుస్తక ఆవిష్కరణ

పాడేరు, జూలై 23,ప్రభాతవార్త



పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ పనిచేస్తూ ఎంతో మంది విద్యార్థులు ఉన్నత శిఖరాలను క్రమశిక్షణతో అధిరోహించేలా విద్యనందించిన రిటైర్డ్ ప్రిన్స్‌పాల్ ఆర్.సారంగరావు అంటే పాడేరు ఏజెన్సీ మట్టుప్రక్కల నుంచి వచ్చి పాడేరులో విద్యనభ్యసించిన ప్రతీ ఒక్కరికి గుర్తుంటారు. 1978–1980 పూర్వ విద్యార్థులు రిటైర్డ్ ప్రిన్స్‌పాల్ ఆర్.సారంగరావు శేషజీవితం విశాఖపట్నంలో ఉంటూ గడుపుతున్నారని తెలుసుకుని పూర్వ విద్యార్థులు ఆదివారం విశాఖపట్నంలో మద్దిలపాలెం ప్రాంతంలో నివాసం ఉంటున్న రిటైర్డ్ ప్రిన్స్‌పాల్ సారంగరావును పూర్వ విద్యార్థులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థి దశలో ప్రిన్స్‌పాల్‌తో ఉన్న అనుబంధాన్ని జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ కొంత సేపు సరదాగా గడిపారు. పూర్వ విద్యార్థులు తనను కలిసి ఆశీర్వాదం



పొందడానికి రావడంతో సారంగరావు మాస్టర్ ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఐఎఎస్ అధికారి డాక్టర్ తమర్బ నరసింగరావు తన విధి నిర్వాహణలో అనుభవాలను, ఎదుర్కొన్న ..జరిగిన సంఘటనలను, మధుర జ్ఞాపకాలను, తాను చేసిన పలు సేవా కార్యక్రమాలను తన జ్ఞాపకాలతో కూడిన 'అధికారంతో కాదు.. అభిమానంతో పరిపాలన' అనే పుస్తకాన్ని రచించారు. ఈ పుస్తకాన్ని తన గురువు రిటైర్డ్ ప్రిన్సిపల్ ఆర్.సారంగరావు చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. అంతకుముందు రిటైర్డ్ ప్రిన్స్‌పాల్ సారంగరావు దంపతులకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి చిత్రపటాన్ని అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రిటైర్డ్ ఐఎఎస్ అధికారి, డాక్టర్ తమర్బబాబూరావునాయుడు, డాక్టర్ కె.హేమలత, డిఎస్ఓ సిహెచ్ సూర్యనారాయణపడాల్, కిల్లు గంగన్న పడాల్, పలాసి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్‌లో గిరిజన కుటుంబంపై జరిగిన దాడికి నిరసన

రాజవొమ్మంగి, జూలై 23, ప్రభాతవార్త



మణిపూర్‌లో మే 4వ తేదీన మైతేలకు, గిరిజన కుక్కిలకు జరిగిన ఘర్షణల నేపధ్యంలో గిరిజన కుటుంబంలో మహిళలపై దాడి చేసి, తండ్రి కొడుకులను వివక్షత రహితంగా కొట్టి చంపిన ఘటనలో అందుకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ నిరసన ఆదివారం రాజవొమ్మంగి మండలం బోర్నగూడెం గ్రామంలో సిపిఐ ఎం.ఎల్.విమోచన ఆధ్వర్యంలో ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. దీనికి పూర్తి బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలని సోమలు కుశల అన్నారు. తక్షణం బాధితులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాడెం బాబి, బూడిద అమ్మతం, రెడ్డి రాజారెడ్డి, కొచ్చా నాగమణి, పందిరి లక్ష్మి, చింతల బాబూరావు, గుర్రం సూరిబాబు పాల్గొన్నారు.

# మారేడుబాకలో బీజామృతం తయారీపై రైతులకు శిక్షణ



రాజవొమ్మంగి, జూలై 23, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం మారేడుబాక గ్రామంలో ఆదివారం (ఏపి.సి.ఎన్.ఎఫ్) మారేడు బాక యూనిట్‌లో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో బీజామృతం తయారీపై ఐసిఆర్‌పి ఎం.జె.వై.రెడ్డి రైతులకు చేసి చూపారు. 20 లీటర్ల నీరు, 5 కిలోలు నాటు ఆవుపేడ, 5 లీటర్లు నాటు ఆవు మూత్రం, 50 గ్రా.సున్నం, గుప్పెడు పుట్టమట్టి లేదా అడవిమట్టిని సిద్ధం చేయాలన్నారు. 20 లీటర్ల నీటిలో ఆవుపేడమూట కట్టి వ్రేలాడ తీయాలన్నారు. ఇందులో ఆవుమూత్రం సున్నంను కలపాలన్నారు. 12 గంటలు పాటు ఉంచిన పిదప రోజుకు రెండుసార్లు వాటిని కలిపిన పిదప బీజామృతం తయారీ అవుతుందన్నారు. ఈ మిశ్రమంతో విత్తనశుద్ధి, నారుశుద్ధి చేసుకొని వరినాట్లు వేసుకోవచ్చునని శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ తొంటా ఆదిరాజు, పంచాయతీ కార్యదర్శి విష్ణుమూర్తి, ఎంసిఆర్పీ రత్నరాజు, ఎల్‌టు కమల, ఐసిఐర్పీలు యం.హేమలత, వీరబాబు, నర్సయ్య, ఐబిలు శిరోమణి, లక్ష్మీదుర్గ, పెద్ధసత్యవతి, రైతులు సత్యనారాయణ, మంపా కన్నయ్య, గోవిందు లక్ష్మి పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ ప్రత్తి పంటలో మీనామృత పిచికారీతో చీడపీడలు నివారణ

**ఐసిఆర్పీలు లోవరెడ్డి, లక్ష్మణరెడ్డి**

రాజవొమ్మంగి, జూలై 23, ప్రభాతవార్త



ప్రకృతి వ్యవసాయంలో సాగుచేసే ప్రత్తి పంటలో చీడపీడలు నివారణకు మీనా మృతం పిచికారీ చేయడం మంచిదని ఐసిఆర్పీలు లోవరెడ్డి, లక్ష్మణరెడ్డి రైతులకు అవగాహన కల్పించారు. ఆదివారం అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం వాతంగి పంచాయతీ కొమరాపురంలో గ్రామంలో మీనామృతం తయారీ చేయుపద్ధతిపై చెరుకుంపాలెం యూనిట్ ఇన్‌చార్జి రత్నరాజు ఆద్వర్యంలో రైతులకు శిక్షణ ఇచ్చారు. 4 కిలోలు చేపలు, 4 కిలోలు నల్లబెల్లంతో తయారు చేశారు. మీనామృతం వలన చాలా ఉపమోగకరమని లోవరెడ్డి, లక్ష్మణరెడ్డి వివరించారు. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతీ రైతు ప్రకృతి వ్యవసాయం సాగు చేయడం మంచిదని రత్నరాజు రైతులకు తెలిపారు.

# ఉన్నతాధికారులు గురువులను గౌరవించడం నేర్చుకోవాలి

**జనసేన చోడవరం ఇన్‌చార్జి రాజు**



చోడవరం, జూలై 23, ప్రభాతవార్త

ఉపాధ్యాయుల పట్ల జిల్లా విద్యాశాఖాధికారి పట్ల పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని చోడవరం ఇన్‌చార్జి పీవీఎస్ఎన్‌రాజు అన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎంత పెద్ద అధికారి అయినా వారికి చదువు చెప్పేది గురువలేనని గుర్తెరగాలని హితవు పలికారు. విద్యాశాఖాధికారి ఒక స్త్రీ అయిన వున్నప్పటికీ కనీసం గౌరవించకుండా పాఠశాలకు వెళ్లి నోట్ పుస్తకాలు మీరే పట్టుకువెళ్లి అది తమకు వాట్సప్ పెట్టాలని ముఖ్య కార్యదర్శి చెప్పడం సిగ్గు చేటన్నారు. గురువులను గౌరవించడం మన సాంప్రదాయమన్న విషయాన్ని కూడా ఆ అధికారి విస్మరించడం శోచనీయమన్నారు. గురువు లేనిదే జ్ఞానం లేదన్న సూక్తి ఆయనకు వర్తించా అని ప్రశ్నించారు. అటువంటి అధికారిపై వైసీపీ ప్రభుత్వం ఏమాత్రం చర్యలకు ఉపక్రమించకపోడం దారుణమన్నారు. అటువంటి అధికారులకు వైసీపీ కొమ్ము కాస్తుందంటే ఈ ప్రభుత్వానికి కూడా గురువుల పట్ల ఏమాత్రం గౌరవం లేదనే చెప్పక తప్పడం లేదన్నారు. ఇప్పటికైనా గురువులను గౌరవించడం నేర్చుకోవాలని ఇటువంటి సంఘటనలు పునరావృతమైతే జనసేన తీవ్రస్థాయిలో ఉద్యమం చేస్తుందని రాజు హెచ్చరించారు.

# అనాధ మృతునికి ఆఖరి మజిలి

**పుట్టెడు దు:ఖంలోనూ పీవీ సురేష్ మానవత్వం**

**ట్రస్టు ఆధ్వర్యంలో అంత్యక్రియలు**

గాజువాక, జులై 23, ప్రభాతవార్త



తల్లి మరణం మిగిల్చిన వ్యధ తండ్రి మృతి చెందారన్న బాధ ఆయనలోని సేవా భావాన్ని అడ్డుకోలేకపోయాయి. మదినిండిన దుఖాన్ని దిగమింగుతూనే సేవా సంకల్పానికి తొలి ప్రాధాన్యత ఇచ్చారు పీవీఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ ట్రస్టు వ్యవస్థాపకులు, 60వ వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్. నెలరోజుల వ్యవధిలోనే ఇంటి పెద్దలకు కోల్పోయి పుట్టెడు దు:ఖంలోనూ ఎవరో తెలియని ఓ అభాగ్యుడికి ఆఖరి మజిలీ నిర్వహించేందుకు ముందుకువచ్చి మానవత్వాన్ని చాటారు. మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని కళ్యాణి ఆసుపత్రి సమీపంలో ఓ వ్యక్తి మృతి చెందాడన్న సమాచారం అందుకున్న ఆయన వెంటనే అక్కడకు చేరుకొని ట్రస్టు సభ్యుల సహకారంతో సదరు మృతదేహానికి సొంత ఖర్చులతో అంత్యక్రియలు నిర్వహించారు. జోరువానను సైతం లెక్కచేయకుండా మల్కాపురం సబ్ ఇన్స్పెక్టర్ దేవుడమ్మ సమక్షంలో అనాధ మృతదేహాన్ని కోరమండల్ శ్మశాన వాటికకు తరలించి సాంప్రదాయబద్ధంగా ఖననం చేశారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, మల్కాపురం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతీ కళాకారునికి 10 లక్షల బీమా



గాజువాక, జులై 23, ప్రభాతవార్త

గాజువాక విశాఖ డాన్సు మాస్టర్స్, డాన్సర్స్ సంఘం అధ్యక్షులు రాజా, డాన్స్ మాస్టర్ రమేష్ ఆధ్వర్యంలో 3వందల మంది కళాకారులకు ఒక్కొక్కరికి 10లక్షల చొప్పున భీమా బాండ్లను ముఖ్య అతిధిగా పాల్గొన్న గౌరవాధ్యక్షులు, బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ జిల్లాలో 2500 మంది కళాకారులు ఉన్నారని అందులో 3వందల మంది పేద కళాకారులుకు 10లక్షల వరుకు భీమా బాండ్లను అందజేస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆయుష్మాన్ భారత్ కార్డులను ప్రతీ ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. దీని ద్వారా 5లక్షల వరుకు ఉచిత వైద్య సదుపాయం అభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పల్సర్ బైక్ డాన్సర్ ఝాన్సీ, విశాఖ థ్రిల్లర్స్ డాన్స్ మాస్టర్ వెంకట్, బాలు రైడర్స్ మాస్టర్ బాలు, నాయకులు ఎం నర్సింగరావు, అప్పలరాజు, కోసూరు తాతారావు తదితరులు పాల్గొన్నారు.

# గాజువాకలో ఏపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు విస్తృత పర్యటన




గాజువాక, జులై 23, ప్రభాతవార్త

గాజువాకలో ఏపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆదివారం విస్తృత పర్యటన చేశారు. గంగవరం పోర్టు నిర్వాశితుల కార్మిక ఉద్యోగులు, పెదగంట్యాడ జంక్షన్ గాంధీ విగ్రహం వద్ద గత 20రోజులుగా చేస్తున్న ఉద్యమానికి మద్దతుగా సంఘీభావం తెలిపారు. ఉక్కు నిర్వాశితుల కాంట్రాక్టు కార్మికులు ఐక్య సంఘం ముఖ్య నాయకులతో 76వ వార్డు నడుపూరు కళాభారతిలో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. అనంతరం గాజువాక కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, ఏపీ తెలంగాణా స్టేట్ ఇంటక్ వైస్ ప్రెసిడెంట్ జెర్రిపోతుల ముత్యాలు స్వగృహంలో కాసేపు గడిపి వారి కుటుంభ సభ్యులతో మాటామంతీ కలిపారు. ఈ సందర్భంగా రుద్రరాజు మాట్లాడుతూ సేవ్ వైజాగ్ స్టీల్ కాంగ్రేస్ మార్చ్‌ను విజయవంతం చేసినందుకు గాజువాక నియోజకవర్గ ప్రజలుకు, ఉక్కు పోరాట కమిటీ, కార్మిక సంఘాలకు, ఉక్కు నిర్వాశితులకు, ఉక్కు ఉద్యోగులకు, కాంట్రాక్టు కార్మికులకు, ఐక్య సంఘాలకు, వివిద వర్గాలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రాంత అభివృద్ధి, ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఉక్కు కర్మాగారంకు గంగవరం పోర్టుకు నిర్వాశితులు భూములు త్యాగం చేస్తే ఆ త్యాగానికి సరైన ప్రతిఫలం లేక నిర్వాశితులుకు అన్యాయం జరిగిందన్నారు. దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కారణమన్నారు. కార్యక్రమంలో పి.రాకేష్‌రెడ్డి, గొంపా గోవింద్, వేగి వెంకటేశ్, యరభాల భూలోక, కె.అప్పారావు, ఎస్.హరిబాబు, ఆనంద్, చక్రధర్‌రావు, సియాద్రి అప్పారావు, కేశవరెడ్డి, నూకరాజు, షరీఫ్, రమణ, నాయుడు, నిర్వాసిత కార్మికులు నూకరాజు, జి.అమ్మోరు, అప్పారావు, పితాని భాస్కర్, ఉమ్మడి అప్పారావు, కనకయ్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంకె బిల్డర్స్ అండ్ డెవలపర్స్ ఇరవై ఐదు ఏళ్ల వేడుక

విశాఖపట్నం, జూలై 23, ప్రభాతవార్త

ఇద్దరు దార్శనిక పారిశ్రామికవేత్తలు మందాడి రత్నయ్య కాట్రు రామకృష్ణరావులచే 1998లో స్థాపించబడిన ఎంకె బిల్డర్స్ అండ్ డెవలపర్స్ సంస్థ ప్రారంభం నుంచి నాణ్యమైన గృహాలను నిర్మించడానికి సమాజానికి సేవ చేయడానికి కట్టుబడి ఉందని ఆ సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. పశ్చిమ గోదావరి జూనియర్ కళాశాలలో అధ్యాపకులుగా తమ ప్రయాణాన్ని ప్రారంభించిన రత్నయ్య, రామకృష్ణాలు విశాకపట్నం, ప్రజలకు నాణ్యమైన నివాస స్థలాలను అందించడాలనే కొరికతో పాటు నిర్మాణాల పట్ల మక్కువతో నడిచారన్నారు. ఎంకే బిల్డర్స్ అండ్ డెవలపర్స్ 40కి పైగా ఆ ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసి 5వేల కంటే ఎక్కువ కుటుంబాలకు సంతోషాలను కల్పించారన్నారు. నాణ్యమైన విలాసవంతమైన గృహాలను అందించడంలో తమ నిబద్ధతతో పరిశ్రమలో అత్యంత విశ్వసనీయ సంస్థగా ఖ్యాతి గడించిన సంస్థలో పలు భారీ ప్రాజెక్టులు రూపుదిద్దుకున్నాయని చెప్పారు.



షీలానగర్ ఎస్టీబీఎల్ ప్రాంగణంలో తిరుమల బాలాజీ దివ్య క్షేత్రంలో శనివారం రాత్రి శ్రీ వెంకటేశ్వరస్వామికి గులాబీ పూలతో సహస్రనామార్చన కార్యక్రమం కనుల విందుగా చేశారు. (గాజువాక, ప్రభాతవార్త)

# రూ. 389 కోట్లతో నాసిరకంగా ఎన్.హెచ్ 30 నిర్మాణ పనులు

**- వారం రోజుల వర్షానికే మట్టి రోడ్డును తలపిస్తున్న బిటి రోడ్డు - అధికారుల పర్యావేక్షణ లోపం - నిర్మాణ సంస్థ ఇష్టారాజ్యం - నరకానికి నకళ్ళుగా మారిన జాతీయ రహదారి - బురదలో కూరుకొనిపోతున్న వాహనాలు**

చింతూరు జూలై 23 ప్రభాతవార్త



విజయవాడ–జగ్దల్‌పూర్ జాతీయ రహదారిపై రూ. 389 కోట్లతో భద్రాచలం– చింతూరు–కుంట మధ్య ఉన్న కేయం 166 ప్లస్ 700 నుంచి 234 ప్లస్ 767 వరకు మొత్తం 63 కిలోమీటర్ల రహదారి నిర్మాణం గుత్తెదారు సంస్థ ఇష్టారాజ్యాంగా, అధికారుల పర్యావేక్షణ లోపంతో నిర్మిస్తున్న తీరు విస్మయాన్ని కలిగించడంతో పాటు విమర్శలకు దారితీసింది. కొండనాలుకకు మందెస్తె ఉన్న నాలుక ఊడిపోయింది అనే సామెతలా ఉంది రోడ్డు పరిస్దితి. కోట్లు ఖర్చు పెట్టి వేసిన రోడ్డు కేవలం వారం రోజుల వర్షానికే నామరూపాలు లేకుండా పోతె ఆ రోడ్డు ఎన్ని సంవత్సరాలు ఉంటుందో పర్యవేక్షణ చేస్తున్న అధికారులు, నిర్మాణం చేపడుతున్న సంస్దకే తెలియాలి. రహదారి నిర్మాణం చేసేటప్పుడే రోడ్డు దెబ్బతినకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి తప్ప, రోడ్డు వేసిన తరువాత గోతులు పడితె మరమత్తులు చేస్తాం, పంచర్లు వేస్తాం అనడం కూడా కరెక్టు కాదేమో. ఎట్టాగు మరమత్తులు చేస్తారు. అసలు ఆ సమస్య రాకుండా ఎందుకు జాగ్రత్తలు తీసుకోరు అనేది ప్రశ్న. చింతూరు నుంచి భద్రాచలం 65 కిలోమీటర్లు. ఈ రహదారిని సుమారు 10 సంవత్సరాల క్రితం డబుల్ రోడ్డుగా మార్చారు. దాని తరువాత సుమారు 5 సంవత్సరాల క్రితం ఖమ్మంకు చెందిన గుత్తెదారు సంస్ద ఆ రోడ్డుపై బిటి వేసింది. మొత్తం 65 కిలోమీటర్ల రహదారిలో కేవలం రెండు చోట్ల మాత్రమే అంటే నెల్లిపాక సమీపంలోని తారుప్లాంట్ వద్ద చిన్న గొయ్యి, బండిరేవు–కాటుపల్లి మధ్య వర్షం నీళ్ళు రోడ్డుపై ఆగటం వల్ల ఏర్పడ్డ చిన్న చిన్న గోతులు తప్ప రోడ్డు ఎక్కడా దెబ్బతినలేదు. ఇది పాత రోడ్డు ఉన్న తీరు. ఆ రోడ్డుపై చింతూరు నుంచి భద్రాచలం వైపు వెళ్ళే ఏవాహనం కూడా రోడ్డుపై మలుపుల వద్ద స్లోకావాలి తప్ప, రోడ్డు బాగాలేక బ్రేకు వేయాల్సిన పరిస్దితి లేదు. అటువంటి నున్నంగా ఉన్న రోడ్డుకు అసలు మరమత్తులే అవసరం లేవు. మరి డబ్బులు ఖర్చు పెట్టకుంటె ఎలా అనుకున్నారో ఏమో జాతీయ రహదారులను పర్యావేక్షిస్తున్న అధికారులు. మొత్తానికి రూ. 389 కోట్లతో 63 కిలోమీటర్ల రోడ్డు రెండు వైపుల 1.5 మీటర్ల వైడినింగ్ అంటే 7 మీటర్లు ఉన్న రోడ్డును 10 మీటర్లుగా మారుస్తూ ప్రమాదాల నివారణ పేరుతో మలుపులు తగ్గించటం((సివోయస్) చేంజ్ ఆంఫ్ స్కోప్) వంటి అంచనాలతో టెండర్లు పిలిస్తే, ఇప్పుడు నిర్మాణం చేపట్టిన సంస్ద సుమారు 30 శాతం లెస్‌కి అంటె రూ. 220 కోట్లతో రహదారి నిర్మాణాన్ని పూర్తి చేసేలా టెండర్లు దక్కించుకుంది. ఇందులో 10 మీటర్ల వెడల్పుతో రోడ్డు,16 ప్రాంతాల్లో మలుపులు ((సివోయస్) చేంజ్ ఆంఫ్ స్కోప్) తగ్గించడం, 16 కల్వర్టు స్లాబులు,24 కల్వర్టు శ్లాబ్‌ల మరమ్మత్తులు, మైనర్ వంతెనలు, 20 వంతెనల మరమత్తులు, కొత్తగా 8 వంతెనల నిర్మాణం చేసేలా పనులను ప్రారంభించారు. గత ఏడాది క్రితం పనులు ప్రారంభం కావాల్సి ఉండగా కాస్త ఆలస్యంగా పనులను మొదలెట్టినా భారీ స్దాయిలో యంత్రాలు ఉండటంతో ఆసంస్ద పనులను చక చక చేసుకుంటూ వెళ్తుంది. మధ్య మధ్యలో అక్కడ అక్కడ భూసమస్యలు, అటవీశాఖ అభ్యంతరాలు ఉండటంతో ఎక్కడైతె ఎటువంటి అభ్యంతరాలు లేవో అటువంటి చోట్ల పనులను వేగవంతగా పూర్తి చేసి బిటి నిర్మాణాన్ని సైతం 60శాతం పనులు పూర్తి చేసింది నిర్మాణం సంస్థ. వేసవిలో నిర్మాణ సమయంలో సరిగా క్యూరింగ్ లేక వాహనదారుల కళ్ళనిండా, తలల నిండా దుమ్మే, అసలు దారే కనిపించేది కాదు. అయినా ఎవరు పెద్దగా పట్టించుకోలేదు. చేసినకాడికి వేగంగా పనులను పూర్తి చేసి బిటి వేయటంతో వాహనాలు రయ్యి రయ్యిమని దూసుకొనిపోతున్నాయి. వర్షాలు ఆలస్యం కావటంతో అవకాశం ఉన్న మేరకు పనులను పూర్తి చేయడానికి గుత్తెదారు సంస్ద ప్రయత్నం చేసింది. గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం రహదారి నిర్మాణంలో ఉన్న డొల్లతాన్ని బట్టబయలు చేసింది. రోడ్డు ఎంత దారుణంగా తయారైంది అంటె ఒకప్పుడు దాదాపు 2004 ఆ ప్రాంతంలో రోడ్డు పరిస్దితి ఎలా ఉండేదో తాజాగా రోడ్డు పరిస్దితి అలా తయారైంది. ఎక్కడ పడితె అక్కడ గుత్తెదారు సంస్ద బిటి రోడ్డు పూర్తి చేసిన ప్రాంతాల్లో రోడ్డు మొత్తం దిగిపోయి,పెద్ద గోతులు పడి, నీళ్ళు నిల్చోని, వాహనాల రకపోకలతో గోతులు మరింత పెద్ద పెద్దగా మారిపోయి భారీ వాహనాలు, బస్సులు, లారీలు రోడ్డుపై దిగపడిపోయే దుస్దితి ఎర్పడింది. బిటి రోడ్డుపై గోతులు పడితె కప్పి పుచ్చుకోవటానికి గుత్తెదారు సంస్ద ఉద్యోగులు లారీల కొద్ది బిటినో,జియస్‌బినో తెచ్చి గోతుల్లో పోసినా ఉపయోగం లేకుండా పోవటమేగాక రోడ్డు నిర్మాణంలో ఉన్న డొల్లతనం మొత్తం తేటతెల్లమైంది. నెల్లిపాక గ్రామం లోపల నుంచి ఉన్న పాత జాతీయ రహదారిని డైవర్ట్ చేసి సివోఎస్ పేరుతో నెల్లిపాకను టచ్ చేయకుండా అవుట్‌కట్ నుండి కొత్త రోడ్డు నిర్మించారు. ఆ రోడ్డు నిర్మాణ ప్రాంతం మొత్తం గోదావరి వరదలకు మునిగే ప్రదేశం. అలాంటి చోట కేవలం మట్టితో మాత్రమే నింపి కంపర్షన్ రోల్లర్లతో కాంప్యాక్ట్ చేసి బిటి వేశారు. అంతవరకు బాగానే ఉన్న రోడ్డుకు ఇరువైపుల రివిట్‌మెంట్ చేయాలి. మధ్యలో ఒకటి రెండు కల్వర్టు కట్టాలి. అలాంటివి ఏమి లేవు. భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం 50 అడుగులు దాటి ఒక వేళ వరదలు వస్తె ఔటర్ రింగ్ రోడ్డులాంటి ఈ నెల్లిపాక ఔట్‌కట్ రోడ్డు నామరూపాలు లేకుండా పోతుంది. ఇది ఇక్కడివారందరికి తెలిసిన విషయమే. అయినా అధికారులు, నిర్మాణ సంస్ద పెద్దగా పట్టించుకోలేదు. దానికి మాత్రం కాలమే సమాధానం చెప్పాలి. రహదారి నిర్మాణాన్ని ఏప్రిల్ 2022 నుంచి ఏప్రిల్ 2024 వరకు పూర్తి చేయటంతో పాటు 5 సం॥ నిర్వహణ బాధ్యత కూడా గుత్తెదారు సంస్దదే. వందల కోట్లతో నిర్మించే రహదారి గల్లి రోడ్డులా బిటి వేసిన చోట వారం రోజుల వర్షానికికే నామరూపాలు లేకుండా పోతే 5 సంవత్సరాలు గ్యారంటితో వేస్తున్నారు కదా మరి మిగత ఏడాదుల్లో వచ్చే వర్షలతో ఎలా. రోడ్డు నిర్మాణానికి ఖర్చు పెట్టెది వందల కోట్లు. అటువంటి రహదారుల నిర్మాణంలో జాగ్రత్తలు తీసుకోకపోవటం, పర్యవేక్షణ లేకపోవటం దీనికి ప్రధాన కారణాలు. ఇక చింతూరు నుంచి భద్రాచలం మధ్య 65 కిలోమీటర్లు కాగా జాతీయ రహదారి చింతూరు కంటె మూడు కిలోమీటర్లు ముందు ఛత్తీస్‌ఘడ్ (కుంట) వైపు మరలుతుంది. దాంతో కుంట బోర్డర్ నుంచి భద్రాచలం సరిహద్దు వరకు అంటె 166 ప్లస్700 నుండి 234 ప్లస్ 767 రహదారి నిర్మాణాన్ని చేపడుతున్నారు. భద్రాచలం నుండి నెల్లిపాక వరకు 12 కిలోమీటర్లు బిటి పూర్తి చేయడంతో పాటు కల్వర్టుల మరమత్తులు చేపడుతున్నారు. చింతూరు మండలం బోడ్డుగూడెం నుండి సింగన్నగూడెం మలుపు వరకు దాదాపు 12 కిలోమీటర్లు బిటి రోడ్డు పూర్తి కాగా ఒక్క సర్వేల వద్ద మలుపులు తగ్గించడం కోసం సర్వేల గ్రామానికి రెండు వైపుల నిర్మాణం దశలో ఉంది. ఎక్కడైతె హడావిడిగా బిటి పూర్తి చేశారో అక్కడే రోడ్డు మొత్తం ధ్వంసం అయ్యింది. అవి ఎక్కడెక్కడ ఎలా ఉన్నాయో ఆ రహదారిపై అందరికి కనిపిస్తున్నాయి. అయినా మచ్చుకు కొన్ని వివరాలు. బోడ్డుగూడెం సమీపంలో బిటి రోడ్డుపై రెండు పెద్ద పెద్ద గోతులు ఏర్పడి ఇక్కడ తృట్టిలో బస్సు ప్రమాదం తప్పింది. సర్వేల గ్రామములో బిటి రోడ్డుపై అతిపెద్ద గోయ్యి ఏర్పడింది. దానికి కూతవేటు దూరంలో విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో రెండు చోట్ల రోడ్డు లేచిపోయింది. తుమ్మల –సర్వేల గ్రామాల మధ్య గోతులు పడ్డాయి. తుమ్మల రింగల మధ్య అదే పరిస్దితి. తుమ్మల సచివాలయం దగ్గరలో రోడ్డుపై గోతులు పడ్డాయి. చట్టి –తుమ్మల మధ్యలో అదే పరిస్దితి. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టాల్సిన రోడ్డును ఇంత అడ్డగోలుగూ చేపడితె ఎలానో అధికారులకే అర్ధం కావాలి. వందలకోట్లతో చేపట్టె రోడ్డు,పెద్ద గుత్తెదారు సంస్ద కావడంతో అధికారులు పట్టించుకోవటం లేదు అనే అనుమానాలు కలుగుతున్నాయి. ఇంత ధారుణంగా రోడ్డు వేస్తె క్వాలిటి కంట్రోల్ అధికారులు ఎలా సర్టిఫై చేస్తారో మరి? వేసిన రోడ్డు వేసినట్టు ల్యాబులు టెస్టింగులు చేస్తున్నారట మరి రిజల్ట్ అంతా గోప్యమై ఉంటుంది లేదా నిర్మాణ సంస్దకు అనుకూలంగా ఉంటుంది అనేది జగమెరిగిన సత్యం. చింతూరు మండలం సర్వేల –కొత్తూరు గ్రామాల మధ్య వంతెన వద్ద మలుపు కారణంగా నిత్యం ప్రమాదాలు జరుగుతుంటాయి. అక్కడ ప్రమాదాలు నివారించాలంటే రోడ్డును ఒంపులు లేకుండా స్ట్రేట్ చేయాల్సి రావటంతో సుమారు 300 మీటర్లల మేర ఉన్న రోడ్డును తవ్వేసి రోడ్డును ప్రక్కకు మరల్చారు. వర్షాలు ఆలస్యం కావడంతో పనులను గుత్తెదారు సంస్ద వేగవతం చేసి అక్కడ మట్టితో నింపి రోలింగ్ చేసి వెట్‌మిక్స్ వేయటానికి సిద్దం అవుతున్న సమయంలో ఎడతెరిపి లేకుండా వర్షాలు దంచికొడుతున్నాయి. దాంతో పనులు సాగే పరిస్దితి లేదు. రోడ్డుపై భారీ వాహనాలు తిరిగే రోడ్డు దాంతో రోడ్డు మొత్తం బురదమయమై వాహనాలు దిగిపోయి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. పరిస్దితిని చక్క దిద్దె ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోతుంది. దాంతో భారీ వాహనాల సంగతేమోగాని కార్లు, ఆటోలు, ద్విచక్రవాహదానులు మాత్రం నరకం చూస్తున్నారు. ఇది చింతూరు–భద్రాచలం మధ్య ఉన్న జాతీయ రహదారి ఎన్.హెచ్ 30 పై తాజా పరిస్దితి. ఇప్పటికైనా అధికారులు స్పందించి నాణ్యతా ప్రమాణాలతో రహదారి నిర్మాణాన్ని పూర్తి చేసేలా చర్యలు చేపట్టి విమర్శలకు తావులేకుండా చేయాలని వాహనచోదకులు, స్థానికులు కోరుతున్నారు. ఆ దిశగా అధికారులు ఏమేరకు చర్యలు తీసుకుంటారో వేచిచూద్దాం.



## ఎస్.కోటలో శ్రీ దారగంగమ్మ అమ్మవారి ఆలయం ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం

### యలమంచిలి నియోజకవర్గం పరిశీలకులు రొంగలి జగన్నాధం

విశాఖపట్నం, జూలై 23, ప్రభాతవార్త



శృంగవరపుకోటలో శ్రీదార గంగమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణలో వివిధ మొక్కలు నాటిన ఎలమంచిలి నియోజకవర్గం పరిశీలకులు, వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగన్నాధం మాట్లాడుతూ ప్రకృతి దేవుడు మనకు అందించిన గొప్పవరం మొక్కలు పెంచి కాలుష్యాన్ని తగ్గిస్తూ భావితరాలకు



పచ్చని భూమిని పదిలంగా అందించడం మనందరి బాధ్యత అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పుణ్యగిరి చైర్మన్ పి.రామకృష్ణ డైరెక్టర్ సత్యసాయి, దార గంగమ్మ అమ్మవారి ఆలయ పూజారి రాజగోపాలచారి, గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పొన్నాడ శివ అనేవ్యక్తి మీడియాకు చెప్పిన వన్ని అవాస్తములు



విశాఖపట్నం, జూలై 23, ప్రభాతవార్త

విశాఖ నగర విశ్వబ్రాహ్మణ సంఘం, విశాఖ నగర స్వర్ణకార సంఘం అధ్యక్షతన గొడి నరసింహాచారి మీద వచ్చిన పత్రికారూపంలో షోషల్ మీడియాలో వచ్చిన కధనాలు అవాస్తము అని, కుట్ర పూరితమైనదని తీవ్రంగా ఖండించారు. ఆదివారం టౌన్‌కొత్త రోడ్డు దరి పోతులూరి వీరబ్రహ్మాగారి ఆలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. పొన్నాడ శివ అనే వ్యక్తి విలేకరుల సమావేశంలో గొడి నరసింహాచారి, పాటోజు ప్రసాద్, పాటోజు రవిల మీద చేసిన ఆరోపణలను అభూతకల్పనలను నిరాధారమైనవి అని సంఘాల పరంగా ఖండిస్తూ ఏదో కొక కుట్ర పూరితంగా అతని రాజకీయ ఎదుగుదలకు ఓర్వలేక పన్నిన పన్నాగం అని భావిస్తున్నామన్నారు. స్థానిక సంఘాలపై రాష్ట్ర జిల్లా సంఘాలపై నగర విశ్వబ్రాహ్మణ సంఘానికి నగర స్వర్ణకార సంఘానికి పెద్ద దిక్కుగా జాతీయ వత్తు ఖండిస్తూ ఏదో ఒక కుట్రపూరురితంగా అతని రాజకీయ ఎదుగుదలకు ఓర్వలేక పన్ని పన్నాగం అని అన్నారు. ఈ సమావేశంలో విశ్వబ్రాహ్మణ సంఘం గురజావు రవి, కార్యదర్శి పండూరి శేఖర్, కోశాధికారి బక్కపాటి శ్రీనివాస్ సంఘ అధ్యక్షులు ముదపాక రవి, కోశాధికారి ఈర్ని ప్రకాశరావు, కొండబాబు మరిడిమాంబ ఆలయ కార్యదర్శి అప్పలభక్తుల శ్రీకాంత్, స్వర్ణకార సంఘ నాయకులు కుప్పిలి మణిభూషన్‌రావు నాగరాజు, రవి, కోసూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గవర విద్యార్థులకు ఉత్తమ పురస్కారాలు అందజేత

**-ముఖ్యఅతిథులుగా ఎంపి సత్యవతి, ఎమ్మెల్యే గణబాబు**

**-కేంద్ర గౌరీ సేవా సంఘానికి అభినందనలు**



జగదాంబ, జూలై 23, ప్రభాతవార్త

ఏ రంగంలో ఉన్నా విద్య అనేది ఉన్నతస్థాయి, గౌరవాన్ని ఇస్తుందని అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు భీశెట్టి వెంకట సత్యవతి అన్నారు. కేంద్ర గౌరి సేవాసంఘం ఆధ్వర్యంలో తాటిచెట్లపాలెం ఆశీర్వాద కళ్యాణ మండపంలో ఆదివారం ఉత్తమ విద్యార్థినీ, విద్యార్థుల అభినందన సభ-2023 నిర్వహించారు. సంఘం అధ్యక్షులు బుద్దశివాజీ, ప్రధాన కార్యదర్శి ఆడారి లప్ప అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపి సత్యవతితో పాటు, ఎమ్మెల్యే వెలగపూడి గణబాబు హాజరయ్యారు. ముందుగా ఉత్తమ విద్యార్థులకు సర్టిఫికెట్‌తో పాటు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ ప్రతి ఏటా గవర జాతి విద్యార్థులను ప్రోత్సహించేందుకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం అభినందనీయం అన్నారు. ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ ప్రపంచంతో పోటీపడుతున్న నేటి సమాజంలో విద్యకు ప్రధాన ప్రాధాన్యత అవసరమన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరుచదువుకోవాలని ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు మరింత ధ్యాసకు తెచ్చుకునేందుకు దోహదపడతాయన్నారు. గౌరి సేవాసంఘం అధ్యక్షులు బుద్ద శివాజీ మాట్లాడుతూ తమ జాతి విద్య ద్వారా అభివృద్ధి చెంది, ప్రతి చదువుకునే పిల్లల్ని ప్రోత్సహించాలని ప్రతి సంవత్సరం 500 మంది పిల్లలకు ప్రతిభకుకి బహుమతులు ప్రోత్సాహకాలు అందిస్తున్నామన్నారు. అనంతరం డాక్టర్ బిఎం నాయుడు రాసిన పుస్తకాన్ని అతిథుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బుద్ధ చంద్రశేఖర్, డాక్టర్ ముకుళ సంతోష్ బుద్ద, ఆడారి పురుషోత్తమరావు మాస్టర్, కళ్ళ రాధిక, కోశాధికారి కొణతాల వికె శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు వేగి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాయనీ గాయకుల సాంస్కృతిక సంస్థ ఆవిర్భావం

### నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

జగదాంబ, జూలై 23, ప్రభాతవార్త



విశాఖ గాయనీ గాయకుల సాంస్కృతిక సంస్థ ఆవిర్భావ కార్యక్రమం ఆదివారం సాయంత్రం ద్వారకా నగర్ పౌరగ్రంథాలయంలో జరిగింది. ప్రముఖ సంగీత దర్శకుడు దంగేటి వీరభద్రరావు, గాయకుడు నాటక దర్శకుడు కె.వెంకటేశ్వరరావు జ్యోతి వెలిగించి సంస్థను ప్రారంభించారు. విశాఖకు చెందిన సీనియర్ గాయనీ గాయకులతోను, వివిధ సంస్థల ప్రతినిధులతో ఈ నూతన సంస్థ ఏర్పాటయ్యింది. నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారాన్ని ప్రేక్షకులు,అతిథుల సమక్షంలో నిర్వహించారు. సంస్థ నూతన కార్యవర్గం గురించి ముఖ్య సలహాదారు సనమూర్తి, గౌరవ అధ్యక్షుడు ఫణిస్వామి, సలహాదారు వర్రెనాగార్జున వివరించారు. నూతన కార్యవర్గానికి అధ్యక్షుడిగా భయ్యాశ్రీనివాస్, సెక్రటరీ డి.భూపతిరావు, కోశాధికారి ఎం.కృష్ణంరాజు, జాయింట్‌సెక్రటరీ ఎంవిఆర్ నాగేశ్వరరావు, వైస్‌ప్రెసిడెంట్ ఫణిభూషణ్,సి.హెచ్ సత్యనారాయణ గంటి నాగేశ్వరరావు, గౌరవ అధ్యక్షులుగా ఫణిస్వామి, ముఖ్యసలహాదారులుగా సనమూర్తి, గౌరవ సలహాదారులుగా నాంచారయ్య, పి.వెంకటేష్, కార్యవర్గ సభ్యులుగా 9 మంది ప్రమాణ స్వీకారం చేశారు.

## అన్‌సెక్యూర్డ్ వ్యాపార రుణాలను అందిస్తోన్న గోద్రేజ్ క్యాపిటల్

విశాఖపట్నం, జూలై 23, ప్రభాతవార్త

గోద్రేజ్ గ్రూప్ ఆర్థిక సేవల విభాగం గోద్రేజ్ క్యాపిటల్ సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన అన్‌సెక్యూర్డ్ బిజినెస్ లోన్‌లను అందించనున్నట్లు ప్రకటించింది. ఈ వ్యాపారాల ఎదుర్కొంటున్న సవాళ్లను గుర్తిస్తూ గోద్రేజ్ క్యాపిటల్ విస్తృతమైన సౌకర్యవంతమైన రీపేమెంట్ అవకాశాలను అందించడం ద్వారా నగదు ప్రవాహ నిర్వహణ వారి ప్రత్యేక అవసరాలను తీర్చే ఫైనాన్సింగ్ ఎంపికలను అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. పూర్తి డిజిటలైజ్డ్ ప్రాసెస్ వేగవంతంగా మంజూరు చేయడం రుణాలను అందించడం, 60నెలల వరకు పొడిగించిన అవకాశం సహాలతో తిరిగి చెల్లింపులపై పరిశ్రమలో మొట్ట మొదటి రివార్డ్ ప్రోగ్రామ్‌తో సహ అనేక ఇతర ప్రయోజనాలను కూడా అందిస్తుంది. గోద్రేజ్ క్యాపిటల్ ముంబై, బెంగళూరు, ఢిల్లీ ఎన్‌సిఆర్ పుణె అహ్మదాబాద్ సూరత్, ఇండోర్, చెన్నై హైదరాబాద్, జైపూర్ చండీగఢ్, ఆగ్రా, కోయంబత్తూర్ విశాఖ వంటి ధానే అంతటా ఈ వ్యాపార రుణాలను అందిస్తోంది. 31 కీలక మార్కెట్‌లలో వ్యాపార రుణాలను అందిస్తున్నామని గోద్రేజ్ క్యాపిటల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మనీష్ షా అన్నారు.

## 12వ వార్డులో ఓటర్ల వివరాలు తనిఖీ

ఆరిలోవ, జూలై 23, ప్రభాతవార్త



స్థానిక 12వ వార్డు పరిధిలోగల లీలాసుందరయ్య నగర్‌లో ఆదివారం బూత్ నెంబర్ 24లో బిఎల్ఓ శ్రీనివాస్, బిఎల్ఏ ఏడువాక సన్యాసినావుతో కలిసి ఎలక్షన్ సెల్ సుపర్వైజర్ స్వామినాయుడు సమక్షంలో ఇంటింటికి వెళ్ళి ఓటర్ల వివరాలు తనిఖీ చేశారు. అనంతరం ఒకే ఇంటిలో ఉంటున్న భార్యాభర్తల ఓట్లు వేరు వేరు పోలింగ్ కేంద్రాల్లో ఉంటే వాటిని సరిచేయడం, డోర్ నెంబర్లు మార్పు, ఓటర్ల గుర్తింపులో తేడాలు ఉంటే సరిచేయడం, కొత్త ఓటర్ల నమోదు వంటివి మార్పులు చేర్పులు నిర్వహించారు.

## ఆరోగ్యమే మన సంపద-ఆరోగ్యమే మహాభాగ్యం



జగదాంబ, జూలై 23, ప్రభాతవార్త

ఆరోగ్యమే సంపద, ఆరోగ్యమే మహాభాగ్యం, మన ఆరోగ్యం అని గోబడ్డి సంస్థ చైర్మన్ దీపక్ ఒకప్రకటనలో తెలిపారు. ఆదివారం మురళీనగర్‌లో గల వాకర్స్ క్లబ్‌లో సుమారు 150 మంది వాకర్స్‌కు టీ షర్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతిరోజు క్రమం తప్పకుండా వాకింగ్ చేయాలన్నారు. గోబడ్డి ఆన్‌లైన్‌యాప్ సంస్త ద్వారా నైపుణ్యం ఉన్న వారికి మరిన్ని ఉద్యోగావకాశాలు కస్టమర్లకు సులభమైన ఇల్లు, కార్యాలయ నిర్వహణ సమకూరుస్తుందన్నారు. గోబడ్డి ఆన్లైన్ యాప్ సంస్థ ద్వారా హుమ్‌సర్వీసెస్, ఆఫీస్ సర్వీసెస్, తదితర ఉపాధి అవకాశాలను కల్పిస్తున్న ట్లు తెలిపారు. విశాఖలో తొలిసారిగా ప్రారం భించిన గోబడ్డిఆన్‌లైన్ యాప్ సంస్త వైజాగ్, అనకాపల్లిలో సేవలందిస్తున్నారన్నారు. ఇప్పుడు విజయనగరం, కాకినాడలకు కూడా విస్తరించిందన్నారు. ఈ సేవలకు విశేష స్పందన లభిస్తుందన్నారు. అన్ని జిల్లల్లో కూడా వందలాది మంది నిరుద్యోగకులు ఉపాధి అవకాశాలు కల్పించ బడుతున్నాయన్నారు. హోమ్, ఆఫీసు అవసరాలకు సంబంధించి కస్లమర్లందరికినాణ్యమైన సేవలు అతితక్కువ సమయంలో అతి తక్కువ ధరలలో అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పంచాడ నరసింహారావు, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సినిమా తీసేవారికి, చూసేవారికి కోవిడ్ కొత్త పాఠాలు నేర్పింది

### సినీ సంగీత దర్శకుడు ఆర్‌పి పట్నాయక్

జగదాంబ, జూలై 23, ప్రభాతవార్త




వైజాగ్ ఫిల్మ్‌సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం ప్రముఖసంగీత దర్శకుడు ఆర్‌పి పట్నాయక్‌తో 'కోవిడ్ తర్వాత ప్రపంచ సినిమా-ప్రస్తుత స్థితి' అంశంపై ప్రసంగం ముఖాముఖి కార్యక్రమం విశాఖ ద్వారకానగర్ పౌరగ్రంధాలయం కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది. తొలుత కార్యదర్శి నరవప్రకాశరావు స్వాగతం పలికారు. అధ్యక్షులు ఆచార్య ఎన్‌ఎడిపాల్ అధ్యక్షత వహించారు. సంగీత దర్శకుడు ఆర్‌పి పట్నాయక్ మాట్లాడుతూ కోవిడ్ ఇటుసినిమా చేసేవారికి, సినిమా తీసేవారికిఅనేక కొత్తపాఠాలు నేర్పింది. ప్రస్తుతం ఇళ్ళలోనే కూర్చొని తమకు ఇష్టమైన సినిమాను చూసుకునే అవకాశం ఉందని, అలాగే చూసే చిత్రాన్ని ఎన్నుకునే అవకాశం కలిగిందని, ముఖ్యంగా సినిమా హాలుకు వెళ్ళే సంఖ్య తగ్గింది అన్నారు. ప్రపంచ సినిమానుచూసే అవకాశం కలిగిందని, ఆ విధంగా మన సినిమాలు ఇతర భాషా చిత్రాలతో పోల్చుకుని అవకాశం కల్గిందని సినిమాను ఎన్నుకుని చూసుకునే అవకాశం ఉందన్నారు. ప్రేక్షకులు సినిమాలు చూసే విధానం కూడా మారిందనిగతంలో వారు తీసిన సినిమాలే చూడడం మాని మనకు ఏది నచ్చుతుంది అన అవగాహాతో సినిమాలు చూడటం అలవాటు అయ్యిందన్నారు. ఈ సందర్భంగా పలు ప్రశ్నలకు జవాబులు చెప్పారు. ప్రతిన అతిధి ఆచార్య బాలమోహన్‌దాస్ ఆర్‌పి పట్నాయక్‌ను ఘనంగా సత్కరించారు. ఫిల్మ్ సొసైటీ సభ్యులు పిఎన్ మూర్తి పెన్సిల్‌తో గీచిన స్కెచ్‌ను బహుకరించారు. నరవప్రకాశరావు మాట్లాడుతూ పట్నాయక్ చేతిలో రూపొందిన పలు చిత్రలతో త్వరలో ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాశీ విశ్వేశ్వరరావు, బి.చిన్నారావు, డాక్టర్ రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## పూడికతీతకు నోచుకోని ముఠా కాలువ

**- పట్టించుకోని అధికారులు,, ప్రజాప్రతినిధులు - ఆందోళనలో 14 గ్రామాల రైతులు**

**- ముఠాకాలువలో పూడికతీయాలని శ్రీరాంపురం- గ్రామ రైతాంగం డిమాండ్**



పాయకరావుపేట, జూలై 23 ప్రభాతవార్త

ముఠాకాలువ పూడికతీత పనులు చేపట్టకపోవడంతో ఆకాలువ పరిధిలోగత 14 ఎకరాలకు చెందిన రైతాంగం ఆందోళన చెందుతున్నారు. పాయకరావుపేట మండలం శ్రీరామపురం పరిధిలో రైతాంగానికి ముఠా కాలువ ద్వారా పంట పొలాలలకు తాండవానీరు అందుతుంది. ఈ ముఠాకాలువ ద్వారా శ్రీరాంపురం, రాజవరం, కందిపూడి, రాజగోపాలపురం, కుమారపురం తదితర 14 గ్రామాలలో సుమారు 5వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది. వర్షాకాలం ప్రారంభం అయినప్పటికీ ముఠాకాలువ పూడికతీత చేపట్టకపోవడంతో ఈ ఏడాది వరిపంటలు ఎలా పండించాలని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ 5వేల ఎకరాలకు ముఠాకాలువ ద్వారా వచ్చే నీరే ఆధారం, ప్రస్తుతం కాలువ పూర్తిగా పూడిపోవడంతో ఒక్కచుక్క నీరు కూడా వచ్చేపరిస్థితి కనిపించడంలేదు. విశాఖ అనకాపల్లి జిల్లాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు వ్యవసాయ సలహామండలి చైర్మన్ అయినప్పటికీ రైతుల గురించి పట్టించుకోకపోవడంపై ముఠా కాలువ పరిధిలోని శ్రీరాంపురం గ్రామరైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే గొల్ల బాబూరావు రైతుల గోడు పట్టించుకుని తక్షణమే శ్రీరాంపురం పరిధలోగల ముఠా కాలువరైతులు పంటలకు సాగునీరు అందేవిధంగా పూడికతీతపనులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. ముఠా కాలువ తలుపులు, గేట్లు పాడైపోయాయని వీటిని కూడా ఏర్పాటు చేయాలని అన్నారు. శ్రీరాంపురం గ్రామసర్పంచ్ గారా కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ముఠాకాలువ పూడికతీత పనులు అధికారుల నిర్లక్ష్యం వల్లే చేపట్టలేదని రైతులగోడు అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. తక్షణమే ముఠా కాలువ పూడికతీత పనులు చేపట్టి రైతులకు ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో సాగుచేసే వరి పంటలకు ముఠాకాలువ ద్వారా సాగునీరు అందేవిధంగా రైతులకు సహకరించాలని కోరారు. రైతు భరోసా ద్వారా రైతుల పంటలకోసం సొమ్ములు అందిస్తున్న ప్రభుత్వం ఆరైతులు పంటలకు నీరులేకపోతే ఏవిధంగా సాగుచేస్తారన్న ఆలోచన అధికారులలో లేకపోయిందన్నారు. ఆదివారం శ్రీరాంపురం గ్రామంలో జరిగిన రైతు సమావేశంలో మాజీకాలువ డైరెక్టర్ నూకరాజు, తోటవీరబాబు, బళ్లకృష్ణ, గంగిరెడ్డి చంటబ్బాయి, ముప్పిన శ్రీను తదితర రైతులు పాల్గొన్నారు.

## పంచాయితీ నిధులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి

**- వాలంటీర్లను, గ్రామ సచివాలయాలను పంచాయితీల్లో విలీనం చేయాలి**

**- నేడు జిల్లా కలెక్టరేట్ వద్ద సర్పంచుల నిరసన - నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు**

పాడేరు, జూలై 23,ప్రభాతవార్త



రాష్ట్రంలో పంచాయితీ నిధులను దొంగిలించిన నిధులను వెంటనే పంచాయితీ ఖాతాల్లో జమ చేయాలని, అలాగే గ్రామ వాలంటీర్లను, సచివాలయాలను పంచాయితీల్లో విలీనం చేయాలని తదితర డిమాండ్లతో ఈనెల 24వ తేదీ (సోమవారం) అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పార్టీలకు అతీతంగా సర్పంచులతో నిరసన కార్యక్రమం పంచాయితీరాజ్ చాంబర్,సర్పంచులు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్నామని రాష్ట్ర పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు పేర్కొన్నారు. పంచాయితీ రాజ్ చాంబర్-సర్పంచులు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయాలు వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నామని ఇందులో భాగంగా పాడేరు డివిజన్ పరిధిలో ఉన్న పార్టీలకు అతీతంగా సర్పంచులంతా ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని బొర్రా నాగరాజు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఉన్న 12,918 గ్రామ పంచాయితీల సమస్యలను అలాగే ఆయా గ్రామాల్లో నివసిస్తున్న 3 కోట్ల 50 లక్షల ప్రజలు యొక్క ఇబ్బందులను పరిష్కరించాలని కోరుతూ గత రెండు సంవత్సరాలుగా రాష్ట్ర పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర సర్పంచుల సంఘం ఆందోళనలకు ఉద్యమాలు చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా వ్యవవహరించడం చాలా సిగ్గుచేటన్నారు. గ్రామాల సమస్యలను, గ్రామీణ ప్రజల ఇబ్బందులను మా సర్పంచుల హక్కులు, అధికారాలను తక్షణమే పునరుద్దరించి రాష్ట్ర ప్రభుత్వం దోచివేసి దొంగిలించిన 15వేల కోట్ల రూపాయలను తక్షణమే గ్రామ పంచాయితీలకు తిరిగి ప్రభుత్వం చెల్లించాలని రాష్ట్ర పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు డిమాండ్ చేశారు. గ్రామ వాలంటీర్లను, గ్రామ సచివాలయాలను పంచాయతీల్లో విలీనం చేయాలని, సర్పంచులకు, ఎంపిటిసిలకు 15వేల రూపాయలు గైరవ వేతనం ఇవ్వాలని, అలాగే ఎంపిపిలకు, జెడ్పీటిసిలకు 30 వేల రూపాయలు గౌరవ వేతనం రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని నాగరాజు డిమాండ్ చేశారు. జాతీయ ఉపాధి హామీ పథకం నిధులను గతంలో గ్రామ పంచాయితీలకు మాదిరిగానే ఇవ్వాలని డిమాండ్లతో ఈనెల 24వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పార్టీలకు అతీతంగా సర్పంచులతో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నామని కావునా సర్పంచులంతా విధిగా హాజరై విజయవంతం చేయాలని రాష్ట్ర పంచాయితీ రాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు విజ్ఞప్తి చేశారు.

## ఉచిత దంత వైద్యశిబిరం

ఆరిలోవ, జూలై 23, ప్రభాతవార్త



స్థానిక 13వ వార్డు ప్రభుత్వ బాలుర పరిశీలన గృహాంలో ఆదివారం ఉచిత దంత వైద్యశిబిరం నిర్వహించారు. వసతి గృహాం ఉన్న బాలురులకు దంత పరీక్షలు నిర్వహించి వారి సమస్యలను తెలుసుకొని ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్‌కుమార్, మని భూషణ్‌కుమార్, నీరజ, వసతి గృహం పర్యవేక్షణాధికారి కె. వీరయ్య, హోమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్మైల్ ఎక్స్‌ఎల్ దంతవైద్యశాల ప్రారంభోత్సవంలో జగుపిల్ల




ఆరిలోవ, జూలై 23, ప్రభాతవార్త

డాక్టర్ ఈర్ల సంతోష్‌కుమార్, డాక్టర్ బండారు శ్రీసాయి అనురాధ వారు ద్వారకానగర్‌లో ఆదివారం నూతనంగా స్మైల్ ఎక్స్‌ఎల్ దంత వైద్యశాలను ప్రారం భించారు. ఈ ప్రారంభోత్సవానికి 10వ వార్డు ఇంచార్జు, మాజీ కార్పొరేటర్ జగుపిల్ల అప్పలరాజుతో పాటు జిల్లా వీఆర్వో అసోసియేషన్ అధ్యక్షులు పోతిన వెంకట అప్పారావు హాజరయ్యారు. అనంతరం డెంటల్ క్లినిక్ యాజమాన్యం వీరికి సాలువతో సత్కరించి పుష్పగుచ్ఛలు అందజేసి ఘనస్వాగతం పలికారు.

## ఎల్ఐసీ ఏజెంట్ల సమస్యల పరిష్కారానికి కృషి

### రాజ్యసభ సభ్యుడు జివిఎల్ నరసింహారావు

విశాఖపట్నం, జూలై 23, ప్రభాతవార్త



ఎల్ఐసి ఏజెంట్లు ఎదుర్కొంటున్న చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పార్లమెంట్‌లో ప్రస్తావించడం కాకుండా వాటిపరిష్కారానికి కృషి చేస్తానని రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు అన్నారు. ఆదివారం ఉదయం వెంకోజీపాలెం సిఎంఆర్ ఫంక్షన్‌హాలులో లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (లియాఫీ) విశాఖ డివిజన్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం జరిగింది ఈ సమావేశాన్ని జ్యోతిప్రజ్వలన చేసి ఆయన ప్రారంబించిన తర్వాత మాట్లాడుతూ ఏజెంట్ల సేవలను కొనియాడారు ఏజెంట్లకు మేనేజ్‌మెంట్ ద్వారా సహకారం అందించాల్సిన అవసరం ఉందన్నారు. పాలసీదారులకు బోనస్ పెంచటం పట్టాలపై వసూలు చేస్తున్న జిఎస్‌టిని రద్దు చేయటం గ్రాట్యూటీ రూ. 10 లక్షలకు పెంచటం, మెడీక్లయిమ్ వర్తింపచేయటం వృత్తిపరమైన పన్నులు రద్దు చేయటం వంటి సమస్యలన పరిష్కరించేలా సంబంధిత యంత్రాంగంతో చర్చిస్తామన్నారు. విశాఖ డివిజనల్ అధ్యక్షులు బి తిరుమలరావు మాట్లాడుతూ ఏజెంట్లు పాలసీదారులకు బోనస్ పెంచటం పట్టాలపై వసూలు చేస్తున్న జిఎస్‌టిని రద్దు చేయడం గ్రాట్యూటీ పెంచటం మెడీక్లయిమ్ వర్తింపుచేయటం వృత్తిపరమైన పన్నులు రద్దు చేయటం వంటి సమస్యలను పరిష్కరించేలా సంబంధిత యంత్రాంగంలో చర్చిస్తానన్నారు. విశాఖ డివిజనల్ అధ్యక్షులు ఏజెంట్ల సమస్యలపై మేనేజ్‌మెంట్ రాజీ లేకుండా పోరాడుతున్నామని వాటి పరిష్కార దశగా అవిశ్రాంతంగా పోరాడతామని ఏజెంట్లకు అన్ని వేళలా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో లియాఫీ ప్రధాన కార్యదర్శి గణపతిరావు అఖిల భారత ఉపాధ్యక్షులు కెబిఎన్ శాస్త్రి కోశాధికారి నాగేంద్రరావు సభ్యులు కెవి రమణ, జోనల్ అధ్యక్షులు మార్కొండేయులు ప్రతినిధులు శారదప్రసాద్ దాస్ చక్రవర్తి వెంటరావు వివి ఎస్ కామేశ్వరరావు తదితరులు ప్రసంగించారు. అనంతరం విశాఖ డిజినల్ కౌన్సిల్ నూతన కార్యదర్శిగా అప్పారావు ఉపాధ్యక్షులుగా డి శివకుమార్ జేసీగా వరహాలబాబులను మూడు జిల్లాల నుంచి ఎన్నుకున్నారు. ఉత్తరాంధ్ర మూడు జిల్లాల నుంచి ఏజెంట్లు పాల్గొన్నారు.

## మణిపూర్ ఆదివాసీ మహిళల ఘటనపై తీవ్రంగా ఖండించిన జిల్లా అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం

**- ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని సెలవు దినంగా ప్రకటించాలి**

పాడేరు, జూలై 23,ప్రభాతవార్త



మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసీ మహిళలపై అత్యంత హేయమైన పైశాచిక దౌర్జన్యాలు, లైంగిక దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషా ద్రి పేర్కొన్నారు. ఆదివారం పాడేరు జిల్లా కేంద్రం గిరిజన ఉద్యోగుల సంఘ భవన్‌లో అల్లూరి జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి, జిల్లా ప్రధానకార్యదర్శి బోయపల్లి సింహాచలం అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ఇటీవల మృతి చెందిన గిరిజన ఉద్యోగులకు సంతాపం తెలిచజేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసీ మహిళలపై జరిగిన దౌర్జన్యాలు, హేయమైన సంఘటనలను తీవ్రంగా అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం ఖండిస్తుందన్నారు. ఆగస్టు 9వ తేదీన జరగనున్న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని సెలవు దినంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని గిరిజన ఉద్యోగుల సంఘం తరపున డిమాండ్ చేస్తున్నామని ముఖి శేషాద్రి పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా శాఖ ఏర్పడి సంవత్సరం పూర్తయినందున సంఘం చేపట్టిన కార్యకలాపాలపై సమీక్షా, భవిష్యత్ కార్యచరణపై సమీక్షించామన్నారు. గిరిజన ఉద్యోగుల భవన్ పాడేరు, అరకు, చింతపల్లి, పెదబయిలు భవన నిర్వాహణ, సౌకర్యాల కల్పన, మండల శాఖల బలోపేతంపై చేసుకోవాలన్నారు. ప్రభుత్వ జిల్లా పరిషత్, యూపి పాఠశాలలను హైస్కూల్స్‌గా అప్ గ్రేడ్ చేయాలని ప్రభుత్వాన్ని జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి డిమాండ్ చేశారు. జిల్లా, మండల కార్యవర్గాల్లో ఖాళీ స్థానాల్లో కొత్తవారిని నియమించడం జరిగిందని జిల్లా అధ్యక్షులు ముఖిశేషాద్రి తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు లోచలి రామకృష్ణ, మాజీ జిల్లా అధ్యక్షులు కోడా సింహాద్రి, అసోషియేట్ అధ్యక్షులు కిల్లు రామూర్తి నాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.పూర్ణచంద్రరావు, ఎం.ఈశ్వరరావు, ఆర్.అనీల్‌కుమార్, వంతాల రామారావు, రాంప్రసాద్, రాంబాబు, మోయపల్లి నాగేశ్వరరావు, కొండలరావు, రేగం కామరాజు, మర్రిచెట్టు మాలం నాయుడు, కొర్రా మల్లేశ్వరరావు, వివిధ శాఖ మండల అధ్యక్షులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.


**వార్త రిపోర్టర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు**

పెందుర్తి, గాజువాక, సబ్బవరం, అనకాపల్లి రూరల్, దేవరాపల్లి, కోటపాడు, బుచ్చియ్యపేట

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 26-07-2023 బుధవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్ : 8500297996

## మండల వ్యాప్తంగా వైద్య శిబిరాలు ఏర్పాటు
### సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి -డిఎంహెచ్ఓ డాక్టర్ పుల్లయ్య



ఎటపాక, జూలై 23, ప్రభాతవార్త

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఒక ప్రక్క గోదావరి వరదలు మరో ప్రక్క భారీ వర్షాలు రావడంతో జిల్లా కలెక్టరు వారి ఆదేశాలతో సీజనల్ వ్యాధులు అంటు వ్యాధులు ఎక్కువగా ప్రబలే అవకాశాలు ఉన్నందున్న డిఎంహెచ్ఓ డా.పుల్లయ్య ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా అన్ని గ్రామ సచివాలయల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి గ్రామస్తులకు వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరాలను సందర్శించి అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే ప్రతి ఒక్కరు వ్యక్తి గత పరిశుభ్రత పాటించడం చాలా ముఖ్యం అని గ్రామస్తులకు సూచించారు. అలాగే ఆరోగ్యంపై పలు సూచనలు సలహాలు పాటించాలని సూచించారు. ఖాళీ డబ్బాలు, వస్తువులలో నీరు నిల్వ లేకుండా చూడాలని అన్నారు. మురికి నీరు నిల్వ ఉంటే వాటిలో కిరోసిన్ అయిల్ వంటివి పోయాలని తెలిపారు. డెంగు మలేరియా టైఫాయిడ్ వంటి జ్వరాలు బారిన పడకుండా దోమ తెరలు ప్రతి ఒక్కరు వాడాలని అన్నారు. గ్రామాలలో అపరిశుభ్రంగా ఉన్న వీధులలో పర్యటించి గ్రామస్తులకు పరిశుభ్రతపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు గంగరాజు, భాస్కర్ ఏ.ఎన్.ఎం.లు బుద్ద సంధ్య, రమణ, వెంకటమ్మ, ఆశ వర్కరులు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణాలు వేగంగా పూర్తి చేయండి
### గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి కాంతిలాల్ దండే ఆదేశం

చింతపల్లి, జూలై 23, ప్రభాతవార్త



మ్యూజియం భవన్ నిర్మాణాలు నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి కాంతిలాల్ దండే అన్నారు. రూ.35 కోట్లతో లంబసింగి వద్ద నిర్మిస్తున్న స్వాతంత్ర సమరయోధుల మ్యూజియం పనులను ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాంపి థియేటర్ స్లాబ్‌ను ఈ నెలాఖరు నాటికి, రెస్టారెంట్ గ్రౌండ్ ఫ్లోర్ స్లాబులను ఆగస్టు 15 నాటికి, మొదటి అంతస్తు స్లాబులను ఆగస్టు నెలాఖరు నాటికి పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మ్యూజియం బ్లాకు గోడల నిర్మాణం పనులు ఈ నెలాఖరు నాటికి ప్రారంభించాలని సూచించారు. 20 మంది స్కిల్డ్ లేబర్ని, 80 మంది అన్ స్కిల్డ్ లేబర్ని నియమించి పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం గిరిజన సంక్షేమ శాఖ ప్రభుత్వ బాలికల ఆశ్రమం పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల మధ్యాహ్న భోజనాలు మెనూ పరిశీలించారు. రూ 70 లక్షలు ఎస్సీ మార్కెటింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ నిధులు రూ.ఒక కోటి 40 లక్షలతో నిర్మిస్తున్న కాఫీ గిడ్డంగి పనులను పరిశీలించారు. మండల కేంద్రంలో ఉన్న ఉద్యానవన శాఖ కార్యలయములో వ్యవసాయ దారులకు వ్యవసాయ పరికరాలు ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్, అసిస్టెంట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, ట్రైకార్ ఎండి రవీంద్రబాబు, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ చీఫ్, ఎస్.శ్రీనివాస్, ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారులు, వి.ఎస్ ప్రభాకర్ రావు, ఎం.వెంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమ శాఖ ఈఈ డివిఆర్ఎం రాజు, డిఈ చాణిక్య తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ స్ఫూర్తి ప్రధాత భాలగంగాధర్ తిలక్



భీమునిపట్నం, జూలై 23, ప్రభాతవార్త

స్వరాజ్యం నా జన్మ హక్కు దీన్ని నేను సాధించి తీరతాను అని గట్టిగా తీర్మాణం చేసి అలుపెరగని ఉద్యమ స్ఫూర్తికి శ్రీకారం చుట్టిన ఉద్యమ కారుడు భాల గంగాధర్ తిలక్ అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి గౌరవ అధ్యక్షులు గంటా నూకరాజు అన్నారు. ఉద్యమ సంఘ సంస్కర్త బాలగంగాధర్ తిలక్ 168వ జయంతి సందర్భంగా భీమిలి శాఖ ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి అధ్యక్షులు కె.ఎస్.ఆర్. కృష్ణారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి గంటా నూకరాజు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఇరువురు తిలక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం గంటా నూకరాజు మాట్లాడుతూ బ్రిటిష్ వారు భారతదేశాన్ని ఆక్రమించి దేశ సంపదను దోచుకోవడమే కాకుండా, భారతీయుల్ని బానిసలుగా చేసి హింసించే సమయంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఉద్యమానికి శ్రీకారం చుట్టిన గొప్ప ఉద్యమ కారుడు భాల గంగాధర్ తిలక్ అని అన్నారు. ప్రజలను చైతన్య పరుస్తూ బ్రిటిష్ వారిని ఎలా ఎదుర్కోవాలో పూసగుచ్చినట్లు వివరించేవారని అన్నారు. స్వరాజ్యం నా జన్మ హక్కు అనే నినాదం దేశమంతా పాకిందని దీనికి తిలక్ స్ఫూర్తి అమోఘమని అన్నారు. అదేవిధంగా ఉద్యమ స్ఫూర్తి దేశమంతా వ్యాపింప చేయుటకు సొంత ఆంగ్ల పత్రికను నడిపి ఎన్నో కావ్యాలకు నాంది పలికారని అన్నారు. నాడు తిలక్ నాటిన ఉద్యమ స్ఫూర్తి తరువాత ఎందరినో ఉద్యమం వైపు నడిపేలా చేసిందని గంటా నూకరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి విద్యార్థులకు పరిచయ్, ప్రాథమిక, ప్రవేశిక పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు గంటా నూకరాజు చేతులమీదుగా సర్టిఫికెట్‌లను పంపిణీ చేయడమైనది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పిల్లల జీవిత వికాసంలో తల్లిదండ్రుల పాత్ర కీలకం

భీమునిపట్నం, జూలై 23, ప్రభాతవార్త



తల్లిదండ్రులు మనకు ప్రకృతి ఇచ్చిన గొప్ప వరమని పిల్లల జీవిత వికాసంలో తల్లిదండ్రుల పాత్ర చాలా కీలకమని జాతీయ తల్లిదండ్రుల దినో త్సవం సందర్భంగా సాయి సంహిత ఫౌండేషన్ అధ్యక్షులు రెడ్డిపల్లి అప్పలరాజు తెలియజేశారు. తల్లిదండ్రుల దినోత్సవం యొక్క లక్ష్యం బాధ్యతా యుతమైన తల్లిదండ్రులను ప్రోత్సహించడం, పిల్లల కోసం తల్లిదండ్రులచే సానుకూల బలాన్ని ప్రోత్స హించడం, తల్లిదండ్రుల త్యాగాలు, తల్లిదండ్రులు, వారి పిల్లల మధ్య అసమానమైన ప్రేమ బంధాన్ని తెలియజేయడమని వివరించారు. పౌరులు, విద్యా సంస్థలు, సమాఖ్య స్థానిక ప్రభుత్వాలు, శాసన సభలు, సంస్థల భాగస్వామ్యంతో ప్రతి సంవత్సరం జూలై నాలుగవ ఆదివారం జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం జరుపుకుంటామని చెప్పారు. తమ పిల్లలను పెంచడంలో తల్లిదండ్రుల పాత్రను గుర్తించడం, ఉద్ధరించడం, మద్దతు ఇవ్వడం కోసం కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తమ సాయి సంహిత ఫౌండేషన్ ద్వారా విద్యార్థుల కోసం ఒక ప్రత్యేక సంచికను వెలువరించబోతున్నామని తెలియజేశారు. మహిళా అధ్యక్షురాలు సంస్థ మహిళా అధ్యక్షురాలు సంతోషి కుమారి, సభ్యులు సాయి ప్రణీత, జ్ఞాన సంహిత పాల్గొన్నారు.

## క్రీడలు శారీరిక మానసిక ఉల్లాసానికి ఎంతో ఉపయోగం : మాజీ మంత్రి అవంతి



భీమునిపట్నం, జూలై 23, ప్రభాతవార్త

కరాటే అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఆనందపురంలో ఉన్నటువంటి కింగ్స్ ఫంక్షన్ హాలులో నిర్వహించిన మూడవ ఆంధ్రప్రదేశ్ కరాటే చాంపియన్ షిప్‌కి మాజీ మంత్రివర్యులు భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన చేతులు మీదుగా చాంపియన్ షిప్‌ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంను ఉద్దేశించి అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ చాంపియన్ షిప్‌లో రాష్ట్రంలో ఉన్నటువంటి 13 జిల్లాల నుండి నాలుగు వందల మంది బాల బాలికలు పాల్గొనడం జరిగింది వారందరికీ అభినందనలు అన్నారు. అలాగే వీరందరినీ తీర్చిదిద్దిన మాస్టర్ల కృషి వెలకట్టలేనదని కొనియాడారు. రాష్ట్ర స్థాయి నుండి జాతీయ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని చాంపియన్ షిప్ అవ్వాలని రాష్ట్రానికి దేశానికి కీర్తిప్రతిష్టలు తేవాలని ఆశీస్సులు తెలియజేస్తూ క్రీడలను స్ఫూర్తి దాయకంగా తీసుకోవాలని హింసను ప్రేరేపించే విధంగా గాని పగలు ప్రతీకారాలకు తావిచ్చే విధంగా ఉండకూడదని స్నేహం భావం పెంపొందించే విదంగా ఉండాలని గెలుపు ఓటములు లను పక్కన పెట్టి నైపుణ్యతపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో జీవిఎంసీ నాలుగో డివిజన్ కార్పొరేటర్ దొలపల్లి కొండబాబు, కరాటే అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు కోలా ప్రతాప్ కుమార్, జనరల్ సెక్రటరీ జి.ఆనంద్ బాలు, కోశాధికారి ఎమ్వీ రామమూర్తి రాజు, 13 జిల్లాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు స్టైల్ ఇన్స్ట్రక్టర్‌లు, పాల్గొన్నారు.

## వికలాంగులకు ట్రై వీలర్ స్కూటీల పంపిణీ

ఎస్.రాయవరం, జూలై 23, ప్రభాతవార్త



మండలంలోని కొరుప్రోలు క్యాంపు కార్యాలయంలో ఆదివారం పాయకరావు పేట శాసనసభ్యులు గొల్ల బాబురావు చేతుల మీదుగా వికలాంగులకు ట్రై వీలర్ స్కూటీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో రాష్ట్ర ప్రజలకు, బడుగు బలహీన వర్గాలకు, వృద్దులు, వికలాంగులకు అనేక సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూరిస్తున్నారని, వికలాంగులు తమ రోజువారీ కార్యక్రమాలు చేసుకుంటూ ఒకరిపై ఆధారపడకుండా జీవనోపాధి పొందేందుకు, ఎటువంటి ఇబ్బందులు లేకుండా సులభంగా ప్రయాణించేందుకు ఈ ట్రై వీలర్ స్కూటీలు ఉపయోగ పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కాకర దేవి,కొరుప్రోలు ఎంపిటిసి వెంకట లక్ష్మీ, పార్టీ సీనియర్ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వరరావు, కొణతాల శ్రీనివాస్, తిమ్మాపురం సర్పంచ్ కర్రి సత్యన్నారాయణ, మాజీ సర్పంచ్ పుట్టా సుధాకర్, వికలాంగుల అభివృద్ధి సంస్థ ప్రతినిధులు, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సర్వసభ్య సమావేశం

హుకుంపేట, జూలై 23, ప్రభాతవార్త

స్థానిక మండల సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహిస్తున్నామని స్థానిక ఎంపీడీవో వెంకటరావు ఒక ప్రకటనతో పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం మందిరంలో నిర్వహించే సమావేశానికి మండల స్థాయి అధికారులు, దాదాపుగా 28 శాఖల అధికారులు హాజరుకావాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీపీ కూడా రాజబాబు అధ్యక్షతన వివిధ శాఖల అధికారులు మండలంలో వారి పని తీరుపై సమీక్ష ఉంటుందని తెలిపారు. అలాగే మండలంలో నాయకులు తప్పకుండా హాజరుకావాలని పేర్కొన్నారు. సమావేశం ఉదయం 10.30 నిమిషాలకు సమావేశం ప్రారంభిస్తామని అందురు విధిగా హాజరు కావాలని ఆయన కోరారు. మండల స్థాయిలో అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని ఏఅధికారి రాకపోయిన వారిపై జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## వరద బాధితులకు తాగునీరు, కిరోసిన్ అందించాలి : జనసేన



వి.ఆర్.పురం, జూలై 23, ప్రభాతవార్త

మండలంలోని గోదావరి వరద బాధితులకు ప్రభుత్వం బియ్యం ఒక్కటే పంపిణిచేస్తే సరిపోదని, బియ్యంతో పాటు తాగునీరు, కిరోసిన్, ముఖ్యంగా గుడిసెలపై కప్పుకునేందుకు టార్పలిన్ కవర్లను పంపిణీ చేయాలని, జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం ఆ పార్టీ నాయకులు వరద ముంపులోని వడ్డిగూడెం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా జలద్రిగ్బంధనంలోని బాధిత ప్రజలతో వారు మాట్లాడారు. వరద బాధితులు జన సైనికులకు తమ గోడు చెప్పుకున్నారు. వరద బాధితులనుద్దేశించి జనసేన మండల అధ్యక్షులు సాయికృష్ణ మాట్లాడారు. చిన్న మట్టపల్లి, రామవరం, శ్రీరామగిరి గ్రామాలకు గత మూడు రోజులుగా రాకపోకలు లేవని, సంబంధిత గ్రామాల ప్రజలు నిత్యావసర సరుకులు లేక నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు, ఇప్పటికైనా అధికారులు ఆయా గ్రామాలకు కిరోసిన్ సరఫరా చేయటంతోపాటు, వైద్యులను అందుబాటులో ఉంచాలన్నరు. గోదావరి తగ్గుతూ, పెరుగుతూ దోబూచులాడుతుండటంతో, పనులు లేక ప్రజలు ఆర్థికంగా నష్టపోతున్నారని, ప్రతీ కుటుంబానికి ప్రభుత్వం తక్షణ సహాయం క్రింద రూ.10వేల చొప్పున ఆర్థిక చేయుతనందించాలన్నారు. ప్రతి ఏట వరదలతో, ముంపు ప్రాంతవాసులు ఏగలేక పోతున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముంపు వాసుల త్యాగాలను గుర్తించి, పునరావాసం, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లించి, మైదాన ప్రాంతాలకు తరలించాలని సాయికృష్ణ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ నాయకులు గూటాల సమ్మరాజు, పవన్, దుర్గ ప్రసాద్ పాల్గొన్నారు.

## సాయి సేవా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా అధ్యక్షుడు

మాడుగుల, జూలై 23, ప్రభాతవార్త



శ్రీ సత్యసాయి సేవా సంస్థల అన్నకాపల్లి జిల్లా అధ్యక్షులు పి.కృష్ణంరాజు ఆదివారం మాడుగుల సత్యసాయి సేవా కేంద్రాన్ని సందర్శించారు. ఈయనతో పాటు ఆధ్యాత్మిక సేవాదళ్ కన్వీనర్ అప్పలనాయుడు, ఉపాధి అభివృద్ధి కన్వీనర్ రాజశేఖర్ కూడా శ్రీ సత్యసాయి సేవా కేంద్రం సందర్శించి సమితిలో జరుగుతున్న కార్యక్రమాల గురించి సమీక్షించి సభ్యులతో ముచ్చటించి సేవా కార్యక్రమాలు మరింత ముందుకు తీసుకొని వెళ్ళాలని సూచించారు. అలాగే మండల సత్య సాయి సేవ సంస్థల ఇన్‌చార్జిగా పి.బలరాంనీ నియమించారు.

## ఓటర్ నమోదు ప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకోవాలి



మాడుగుల, జూలై 23, ప్రభాతవార్త

ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరుచుకోవాలని మాడుగుల నియోజకవర్గ టిడిపి పైలా ప్రసాదరావు కోరారు. ఆదివారం మాడుగుల మండలం కేజే పురం గ్రామంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కొత్త ఓటర్లు నమోదుతో పాటు జాబితాలో ఉన్న ఓటర్లు తమ చిరునామా, ఇతర వివరాలు సరిదిద్దుకునే అవకాశం ఉందన్నారు. ఓటర్ల తనిఖీ సక్రమంగా జరిగే విధంగా టీడీపీ కార్యకర్తలు, నాయకులు అప్రమత్తంగా ఉండాలన్నారు. బి.ఎల్.ఓ.లు ఇళ్లకు వచ్చినప్పుడు ఏ విధంగా వ్యవహరించాలి తదితర అంశాలను కూలంకషంగా వివరించారు. తెలుగుదేశం గ్రామ పార్టీ ప్రెసిడెంట్ రాపేటి జోగునాయుడు, అనకాపల్లి పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు దాడి రామ లక్ష్మణ్ రావు, గ్రామ తెలుగుదేశం పార్టీ బూత్ ఇన్‌చార్జిలు తనకాల శివ, ఎల్లపు రాము, శరగడం ఆదిబాబు, కాళ్ళ నర్సింగ రాజు, కాళ్ళ గంగునాయుడు, వేగి గాంధీ, ఆడారి నారాయణరావు, మొల్లేటి గంగ అప్పారావు, మద్దాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా వేదికగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు చేర్చాలి
### బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు

పాడేరు, జూలై 23, ప్రభాతవార్త



సోషల్ మీడియా వేదికగా కేంద్ర ప్రభుత్వం గిరిజన ప్రజలకు కల్పిస్తున్న సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు చేర్చాలని బీజేపీ సోషల్ మీడియా ఇన్‌చార్జిలకు బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు పిలుపు నిచ్చారు. ఆదివారం పాడేరులో ఓ ప్రయివేట్ పంక్షన్ హాల్లో నిర్వహించిన అరకు పార్లమెంట్ సోషల్ మీడియా మీట్ సమావేశానికి అయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. 70 ఏళ్ళ కాంగ్రెస్ చెయ్యని అభివృద్ధిని నేడు నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం గిరిజన ప్రాంత అభివృద్ధికి అహర్నిసలు కృషి చేస్తుందన్నారు. ప్రతి మారుమూల గ్రామంలో చిట్ట చివర ఉన్న గిరిజన ప్రజలకు కూడా సంక్షేమం, అభివృద్ధి అందించేందుకు బీజేపీ కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని పేర్కొన్నారు, విద్య, వైద్యం, త్రాగు, సాగునీరు, రహదారుల నిర్మాణం, యువతకు ఉపాధి కల్పన కోసం ప్రత్యేక శిక్షణ, ఉపాధి వంటి అంశాలకు ప్రత్యేక దృష్టి పెట్టిందని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి బూత్ కి ఈ సంక్షేమ పథకాల అంశాలను చేర్చేందు బీజేపీ సోషల్ మీడియా ఇన్‌చార్జిలు ప్రయత్నం చెయ్యాలని కోరారు. అనంతరం హైదరాబాద్ నుంచి విచ్చేసిన పొలిటికల్ ఇంజనీర్ చందు వెంకట సతీష్ బీజేపీ సోషల్ మీడియా ప్రతినిధులకు పలు సూచనలు చేస్తూ, అనేక అంశాలపై సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణ, పాడేరు అసెంబ్లీ కన్వీనర్ కూడా కృష్ణ రావు, కేంద్ర కాపీ బోర్డు సభ్యులు (వాణిజ్య విభాగం) జైతి ప్రభాకర్, జిల్లా సోషల్ మీడియా కన్వినర్ సమరెడ్డి ప్రభుదాస్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు తాంగుల సత్యవతి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గెమ్మెలి కొండబాబు, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండబాబు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు శరబ వేమన, డొంబు నాయుడు, అరకు అసెంబ్లీ సోషల్ మీడియా కన్వినర్ బోయిని సింహ చలం, పాడేరు అసెంబ్లీ కన్వీనర్ పండా ఈశ్వర్ రావు, గిరిజన మోర్చా జిల్లా నాయకులు అరిమెల రాజు, దుక్కెరి ప్రభాకర్, జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జిలు, వివిధ మోర్చాల నాయకులు, వివిధ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.


## సర్పంచులందరు ఏకం కావాలి
### రాష్ట్ర పంచాయితీ రాజ్ ఉపాధ్యక్షులు వినోద్ రాజు



ఎస్.రాయవరం, జూలై 23, ప్రభాతవార్త

గ్రామ పంచాయితీలలో గల నిధులను స్వాహా చేసిన ఈ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ గ్రామ సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా నిలుపుతున్న వైకాపా ప్రభుత్వ చర్యలకు నిరసనగా అనకాపల్లి జిల్లా కలెక్టర్ను కలిసి 15 ప్రధాన డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేసే కార్యక్రమానికి పార్టీలకతీతంగా సర్పంచులు అందరూ ఏకం కావాలని రాష్ట్ర పంచాయితీ రాజ్ ఉపాధ్యక్షులు యేజర్ల వినోద్ రాజు పిలుపునిచ్చారు. ఆదివారం తన స్వగృహంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ నాలుగేళ్ళ వైకాపా ప్రభుత్వ పరిపాలనలో సుమారు రూ.15 వేల కోట్ల పంచాయితీ నిధులను దారి మళ్ళించి పంచాయితీ వ్యవస్థని నిర్వీర్యం చేశారని, గ్రామ సర్పంచుల హక్కులను అధికారాలను కాపాడుకోకుంటే భవిష్యత్తులో పంచాయితీ అనే వ్యవస్తే రూపుమానుతుందని, కాబట్టి సోమవారం అనకాపల్లి జిల్లా కలెక్టర్కు తమ సమస్యలపై వినతిపత్రం అందజేసే కార్యక్రమానికి సర్పంచులు ప్రతీ ఒక్కరు తరలి రావాలని పిలుపునిచ్చారు.

## తగ్గుతూ పెరుగుతున్న గోదావరి
### మొదటి ప్రమాద హెచ్చరిక జారీ -ఎన్‌డిఆర్ఎఫ్ టీం రాక



కూనవరం, జూలై 23, ప్రభాతవార్త

గత ఐదు రోజులుగా గోదావరి వరద పెరుగుతూ తగ్గుతూ వస్తుంది. కూనవరంలో గోదావరి నీటిమట్టం మొదటి ప్రమాద హెచ్చరిక 17.85 మీటర్ల వరకు మొదటి ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహిస్తోంది. శనివారం రెండు అడుగులు తగ్గిన వరద మళ్ళీ రెండు అడుగులు పెర గడం జరిగింది. ఇక ఎగువ ప్రాంతమైన భద్రాచలంలో కూడా మొదటి ప్రమాద హెచ్చరికను ఉపసం హరించి మళ్లీ 43 అడుగులు చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరిక ప్రకటించారు. అనంతరం మళ్లీ తగ్గడం జరుగుతుంది. గత ఐదు రోజులుగా గోదావరి తగ్గుతూ పెరుగుతూ వస్తుంది. మండలంలో కోతులగుట్ట వద్ద 120 కుటుంబాలు పునరావాస కేంద్రంలో ఉన్నారు. ప్రభుత్వపరంగా వారికి నిత్యావ సర వస్తువులు ఇవ్వలేదు. కేవలం వచ్చేనెల అందించే రేషన్ బియ్యం మాత్రం సరఫరా చేయడం జరి గింది. ఇదిలా ఉండగా కూనవరంకు ఎన్‌డిఆర్ఎఫ్ టీం సభ్యులు రావడం జరిగింది. వరదల కారణంగా ఎటువంటి ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యగా ఎన్‌డిఆర్ఎఫ్ టీం రావడం జరిగింది. ఇదిలా ఉండగా భద్రాచలం వరద నీటిమట్టం క్రమక్రమంగా తగ్గుతున్నట్లు సిడబ్ల్యూసి అధికారులు వెల్లడిం చారు. వరదలతో జనజీవనం స్తంభించింది. ముంపుకు గురకానున్న గిరిజన గ్రామాల ప్రజలు ముందస్తు జాగ్రత్తగా ఎత్తైన ప్రదేశాలలో గుడారాలు నిర్మించుకున్నారు. ఇదిలా ఉండగా స్థానికంగా గత ఐదు రోజు లుగా మంచినీటి సరఫరా చేసే మోటార్లు నీట మునగడంతో నీటి సరఫరా నిలిచిపోయింది. సోమవారం నీటిసరఫరా చేసే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. వరదలతో ప్రజలు తీవ్ర కష్టాలను ఎదుర్కొంటున్నారు.

## ప్రకృతి అందాలకు పర్యటకులు ఫీదా

మోతుగూడెం, జూలై 23, ప్రభాతవార్త

గత నెలక్రితం వరకు వేసవి ఎండలు అన్ని వర్గాల వారిని హడలెత్తించేసింది. ఒక ప్రక్క ఉక్కపోతా.. మరో ప్రక్క ఏసిలు సైతం వాతావరణంలోని వేడిని తగ్గించలేక చల్లదనం కోసం వర్షాలు రాక కోసం ఉక్కిరిబిక్కిరై ఎదురు చూశారు. వర్ష ఋతువుకు తోడు అల్పపీడనం తోడై మన్యంలో విస్తారంగా వర్షాలు కురిసాయి. వాగులు వంకలు నిటి సవ్వడులతో పొంగి పొర్లాయి. ఆకులు రాలి వాడిన చెట్లు పచ్చదనాన్ని తొడిగాయి. పక్షుల కిలకిలరావాలతో అడవితల్లి అందాలను విరబూసింది. దాంతో ఎటుచూసిన పచ్చని ప్రకృతి జలపాతాలు సందడి చేస్తున్నాయి. అందులో పొల్లూరు జలపాతం పచ్చని కాంతిలో తెల్లని పాలు పొంగు నురగలతో సెలయేరు సవ్వడుల ధ్వనులతో జాలువారుతున్న దృశ్యం. పర్యాటకుల మదిని దోస్తుంటే ప్రకృతమ్మకు ఒడిలో జలకాలాడుచూ ఫీదా అవుతున్నారు. ఈ సుందర దృశ్యాలను సందర్శించటానికి కాకినాడ రాజమండ్రి తాడేపల్లిగూడెం భీమవరం అటు తెలంగాణ ఇటు ఛత్తీస్‌ఘడ్ తదితర సుదూర ప్రదేశాల నుండి ఆదివారం సుమారు 1000 మంది వరకు పర్యటకులు వచ్చి వెళ్లారు.

## ప్రముఖ వైద్యుని మృతి

భీమునిపట్నం, జూలై 23, ప్రభాతవార్త



భీమునిపట్నం వాస్తవ్యులు, ప్రముఖ వైద్యులు, డా.సుధాకరరెడ్డి (79 సం.) ఆదివారం సాయంకాలం 6గం.కు తోటవీధిలో వారి స్వగృహమందు స్వర్గస్తు లయ్యారు. వారి ఆత్మకు శాంతి కలిగి, వారి కుటుంబసభ్యులకు, వారి కుమారుడు మాజీ మున్సిపల్ చైర్మన్ శైలెందర్ రెడ్డి కుటుంబానికి మనోధైర్యం కలిగించాలని భగవంతుడుని ప్రార్థిస్తున్నామని వై.కా.పా. 3వ వార్డు ఇన్‌చార్జ్ మైలపల్లి షణ్ముఖరావు తెలిపారు. భీమిలిలోని పలువురు నాయకులు సంతాపం తెలిపారు. సుధాకర్ రెడ్డి అంత్యక్రియలు సోమవారం ఉదయం 10గం.కు భీమునిపట్నంలో జరుగును.

## రాయపురాజుపేటలో బెంచీలు ఏర్పాటు



చోడవరం, జూలై 23, ప్రభాతవార్త

రాయపురాజుపేట గ్రామంలో కీర్తిశేషులు శరగడం గంగు నాయుడు జ్ఞాపకార్థం వారి కుమారులు, కుమార్తెలు వారి స్వగ్రామంలో సుమారు రూ.30వేలు విలువ చేసిన సెంటర్లలో వివిధ సెంటర్లలో కూర్చోడానికి బెంచీలు ఏర్పాటు చేశారు. గ్రామస్తులందరూ ఒక దగ్గర కూర్చొనేందుకు వీలుగా ఈ బెంచీలు ఏర్పాటు చేయడం జరిగిందని ఇదేకాకుండా వారి కుమారులు గ్రామ అభివృద్ధికి ఎంతో సహాయ సహకారాలు అందించారని రామాలయం కానీ అమ్మవారి గుడికి టైల్స్ అని వివిధ రూపాల్లో గ్రామ అభివృద్ధికి ఎంతో సహకరిస్తున్నారన్నారు. వీరి కుటుంబం గాజువాకలో నివాస ఉంటున్న ఈ గ్రామ మీద అభిమానం ఉండి గ్రామానికి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. ఆ కుటుంబానికి గ్రామస్తుల నుంచి గ్రామ సర్పంచ్‌గా నేను ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

## చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మత్స్యకారుడు మృతి

ఎస్.రాయవరం, జూలై 23, ప్రభాతవార్త



ఎస్.రాయవరం మండలం తీర ప్రాంతమైన బంగారమ్మపాలెం గ్రామానికి చెందిన మత్స్యకారుడు మైలపల్లి సోమేష్ చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం చేపల వేట ప్రధాన వృత్తిగల మైలపల్లి సోమేష్ ఆదివారం తెల్లవారుజామున తన సహచరులు నలుగురితో కలిసి చేపల వేటకు వెళ్లగా సముద్రంలో చేపలకై వల వేస్తున్న సమయంలో అలల ఉధృతి పెరగడంతో బోటు ముందుభాగంలో తూలి పడడంతో బోటు ముందు ఉన్న కర్ర అతని చాతీకి బలంగా తగిలి ముందుకు పడిపోవడంతో ఎడమ పక్క కనురెప్ప వద్ద గాయం అయ్యింది. ఇది గమనించిన సహచర మత్స్యకారులు దగ్గరికి వెళ్లి తట్టి లేపగా స్పృహలో లేని సోమేష్‌ను అదే బోటులో ఒడ్డుకు చేర్చి కారులో హుటాహుటిన ఉదయం 6గం. సమయంలో నక్కపల్లి ప్రభుత్వా సుపత్రికి తీసుకురాగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మణిపూర్ ఘటనపై మానవ మృగాలను కఠినంగా శిక్షించాలి



అరకులోయ, జూలై 23, ప్రభాతవార్త

మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసులపై హింసకాండకు పాల్పడిన మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర హ్యూమన్ రైట్స్ సభ్యురాలు, అల్లూరి సీతారామరాజు జిల్లా, దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ చైర్మన్ సమర్ధి గులాబీ డిమాండ్ చేశారు. ఆదివారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో చోటుచేసుకున్న ఘటనలకు పాల్పడిన వారిపై కఠినాతి కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. మణిపూర్ ఘటన సభ్య సమాజం తల దించుకునేలా ఉందన్నారు. మణిపూర్ రాష్ట్రంలో హింస, మహిళలపై నగ్నంగా ఊరేగించి వారిపై అత్యాచారాలు జరుగుతూ రెండు నెలలు గడుస్తున్నా అక్కడి రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కఠిన చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమన్నారు. గిరిజన ప్రజా ప్రతినిధులు మణిపూర్ హింస మీద నోరువిప్పాలని, మానవ మృగాలకు కఠినంగా శిక్ష పడేలా చేయాలన్నారు.

## మణిపూర్‌లో ఆదివాసి మహిళలపై అఘాయిత్యం అమానవీయం
### పంట పొలాలలో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేసిన రింతాడ ప్రాంత గిరిజనులు

గూడెంకొత్తవీధి, జూలై 23 ప్రభాతవార్త



మండలంలో మణిపూర్‌లో ఆదివాసి మహిళలపై జరుగుతున్న అమానవీయ ఘటనలను ఉద్దేశిస్తూ మన్యపుత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో రింతాడ పంట పొలాలలో వరినాట్లు వేస్తున్న మహిళలతో మణిపూర్ మహిళలపై దాడులను నిరసిస్తూ బాధితులకు సంఘీభావంగా పంట పొలాలలో దోషులను తక్షణమే శిక్షించి ఉరికంభం ఎక్కించాలని ప్లకార్డులతో నిరసన చేపట్టారు. అనంతరం సాయంకాల సమయంలో బాధితులకు సంఘీభావంగా రింతాడ ఉపసర్పంచ్ సోమేశ్ కుమార్, ఆధ్వర్యంలో, మన్యపుత్ర యువజన సంఘ సభ్యులు, మహిళలు కొవ్వొతులతో నిరసన వ్యక్తం చేశారు.భవిష్యత్తులో ఇటువంటి అమానవీయ ఘటనలు జరగకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. 76 సంవత్సరాల స్వాతంత్ర భారత దేశంలో స్వయాన మన భారతీయులే భారతీయ మహిళలపై దాడులు చేస్తూ నగ్నంగా వీధులలో ఊరేగించడం ఏనాటి సాంప్రదాయమొ అర్థం కావడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో భారతదేశ ప్రజలకెవ్వరికీ ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని పలువురు కోరారు.

## మణిపూర్‌లో జరుగుతున్న దారుణాలు అరికట్టాలి

నక్కపల్లి, జూలై 23, ప్రభాతవార్త



మణిపూర్ రాష్ట్రంలో గత 3 నెలలుగా జరుగుతున్న దారుణాలు, హత్యాచారాలు, మారణహోమాన్ని అరికట్టాలని కోరుతూ నక్కపల్లి మండలం, రాజయ్యపేటలో జరిగిన సీపీఎం కార్యకర్తలు, సానుభూతి పరుల సమావేశంలో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సిటు జిల్లా అధ్యక్షులు ఆర్.శంకరావు మాట్లాడుతూ గత 3 నెలలుగా మణిపూర్ రాష్ట్రంలో మణిపూర్ రాష్ట్రంలో ఆధిపత్యం కలిగిన మైతేలీ తెగ వారు, అణగారిన కుకీ, నాగాలు గిరిజన తెగపై తెగబడి వారి ఆస్తులు, పంటలు ధ్వంసం చేసి, మహిళలను నాగరిక, సభ్యసమాజం తలదించుకునేలా వివస్త్రను చేసి బహిరంగంగా ఊరేగించి సామూహిక అత్యాచారం చేసి హత్యచేశారు. ఈ సంఘటన ఏవత్తు భారతదేశం ప్రజలు దిగ్భ్రాంతికి గురిచేసిందని, రోజురోజుకూ ఇప్పటికీ అనేక దారుణమైన సంఘటనలు బయటపడుతున్నాయని తెలిపారు. కానీ కేంద్ర బీజేపీ, రాష్ట్ర బీజేపీ డబులింజన్ ప్రభుత్వాలు ఈ మారణ కాండ 3 నెలలుగా జరుగుతున్న అరికట్టకుండా, బాధితుల కు రక్షణ కల్పించకుండా చోద్యం చూస్తున్నారని తెలిపారు. ఇదంతా మతోన్మాదలు పథకం ప్రకారం దాడి చేసి మణిపూర్ రాష్ట్రంలో పర్వత ప్రాంతాల్లో ఉన్న కుకీ, నాగాలైన గిరిజనలను వెళ్ళగొట్టి ఆప్రాంతంలో ఉన్న గనులు పైన, భూముల పైన ఆధిపత్యం సంపాదించడానికి ఈ కుట్ర పన్ని అమాయకులను బలి చేస్తున్నారని తెలిపారు. ఇటీవల సంఘటనలను దేశ ప్రజలందరూ ఖండించాలని, బాధితులకు అండగా ఉండాలని, నిందితులను కఠినంగా శిక్షించే విధంగా ప్రభుత్వంపై వత్తిడి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, ఎం.రాజేష్, నాయకులు ఎం.మహేష్ బాబు, పి.రమణ, ఎం.భయ్యన్న, జీ.సోమేశ్వరరావు, సి.హెచ్.సోమేష్, కె.కాశీ, కె.భూలోక, ఎం.జాన్, ఎం.ధార్రాజు, ఎం.బాపూజీ, కె.కాశీరావు, కె.అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేయించుకోవాలి : తహశీల్దార్ అంబేద్కర్

నక్కపల్లి, జూలై 23 ప్రభాతవార్త

ఓటు అనేది భారత రాజ్యాంగం మనకు కల్పించిన హక్కని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేయించుకోవాలని తహశీల్దార్ అంబేద్కర్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం పాయకరావుపేట నియోజకవర్గంలో నక్కపల్లి మండలంలో గల పోలింగ్ బూత్ పరిధిలో గల పలుచోట్ల ఇంటింటికి ఓటరు సర్వే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి.ఎల్.ఓ డోరు టు డోరు సర్వేపై స్థానికంగా నివాసం ఉంటున్న ఓటర్లను కలిసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా పాత వారి వివరాలు, కొత్తగా చేరిన వారి నమోదు వివరాలు అడిగి తెలుసుకున్నారు. 18సం.లు నిండిన ప్రతి ఒక్కరూ భాధ్యతగా తమ ఓటు నమోదు చేయించుకోవాలన్నారు. ఓటరు కార్డులో మార్పులు చేర్పులు చేయుట, కొత్త ఓటర్లను నమోదు చేయుట తదితర విషయాలపై బూత్ లెవెల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీటీ నీరజ, ఎన్నికల డిటి తాతాచార్యులు, సీనియర్ అసిస్టెంట్ బంగారు పాప, ఆర్ఐ శివలతోపాటు రెవెన్యూ కార్యదర్శిలు కొప్పిశెట్టి చిట్టిబాబు, కామరాజు, రాంబాబు, దేవుళ్ళు, ఆచంట రాజు, అనిల్, రాజబాబులతోపాటు బూత్ లెవెల్ అధికారులు, బూత్ లెవెల్ ఏజెంట్లు ఉన్నారు.

# పేదరిక నిర్మూలనలో ఎగుమతుల సన్నద్ధతలో...

7వ పేజీ తరువాయి

సోమవారం వెల్లడయ్యాయని చెప్పారు. నేషనల్ ఫ్యామిలి హెల్త్ సర్వే -4 ఐదు సంవత్సరాలు క్రితం (2015-2016) ఆంధ్రప్రదేశ్‌లో పేదల సంఖ్య కాలంలో జరిగిన పేదరిక నిర్మూలన కృషి వల్ల 2019-2021 నాటికి రాష్ట్రంలో దారిద్ర్యరేఖ దిగువున ఉన్నవారి సంఖ్య 6.06 శాతానికి తగ్గిందని జాతీయ కుటుంబ సర్వే-5లో తేలింది అంటే ఆంధ్రలో ఈ ఐదేళ్ల కాలంలో 5.71 శాతం మంది పేదరికం నుంచి విముక్తి పొందారని ఈ సర్వేలో తెలిందన్నారు. దేశంలో పేదల సంఖ్య తగ్గించిన రాష్ట్రాల జాబితాలో నిష్పత్తిపరంగా ఏపీ 17వ స్థానంలో ఉందని చెప్పారు. విద్య వైద్యం వంటి 12 అంశాలు ఆధారంగా ఈ కుటుంబ సర్వేలను నిర్వహించారు తెలిపారు. జాతీయ బహుముఖీయ పేదరిక సూచీ- ప్రగతి సమీక్ష-2023 పేరుతో రూపొందించిన దారిద్ర్య నిర్మూలన కార్యక్రమాల ఫలితాలను నీతి ఆయోగ్ సభ్యులు వీకే పాల్ అరవింద్ నిర్మాణీ, సీఈఓ బీవీఆర్ సుబ్రహ్మణ్యం ఉపధ్యక్షుడు సుమన్ భేరీ నిన్న విడుదల చేశారని తెలిపారు. అధికంగా తగ్గిన పేదల సంఖ్య విషయంలో ఆంధ్రప్రదేశ్ 13వ స్థానంలో ఉంది.

### ఎగుమతుల విషయంలోనూ ఏపీ స్థితి మెరుగవుతోంది. ..

దేశంలోని అన్ని రాష్ట్రాలకు సంబంధించిన ఎగుమతుల విషయమై జరిపిన సర్వేలో కూడా ఆంధ్రప్రదేశ్ 2021తో పోల్చితే 2022 (ఎగుమతుల సన్నద్ధత సూచీ) ప్రకారం ఏపీ దేశంలో 8వ స్థానంలో ఉంది మొత్తంమీద ఎగుమతుల విషయంలో ఆంధ్రరాష్ట్రానికి 59.27 శాతం స్కోరు లభించిందన్నారు. నీతి ఆయెగ అధ్యయనం ప్రకారం తీర ప్రాంత రాష్ట్రాలో ఎగుమతుల విషయంలో ఆం ధ్రప్రదేశ్ తన స్థానాన్ని (ఐదో స్థానం) ఈ ఏడాది కూడా నిలుపుకుంది. వివిధ రాష్ట్రల్లో ప్రభుత్వాలు ఎగుమతుల వృద్ధికి అమలుచేసే పాలసీలు వా ్యపార వాణిజ్యాలకు దోహదం చేసే పరిస్థితులు ఎగుమతులకు అనువైన వాతావరణం ఎగుమతులు చేసే తీరు వంటి అంశాల ఆధారంగా నీతి ఆయోగ్ ఈ అంచనాలు రూపొందించిందని ఆయన తెలిపారు.

### ఏపీలోకి రికార్డు స్థాయిలో విదేశీ పెట్టుబడులు

ఆంధ్రప్రదేశ్‌లో గత ఆర్థిక సంవత్సరం 2022-23 ఏడాదిలో రికార్డు స్థాయిలో 284.22 మిలియన్ల యూఎస్ డాలర్ల విదేశి పెట్టుబడులు (ఎఫ్‌డిఐ) వచ్చినట్టు కేంద్ర వాణిజ్య శాఖ సహాయ మంత్రి సొంప్రకాష్ తెలిపారని విజయసాయిరెడ్డి చెప్పారు. విదేశీ పెట్టుబడుల విషయంలో రాజ్యసభ ద్వారా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రభుత్వంపై చేయాలనుకున్న దుష్ప్రచారాన్ని కేంద్రం ఇచ్చిన ఈ సమాదానం తిప్పికొట్టిందన్నారు. రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులను రాష్ట్ర ప్రజలకు తెలియజేసే ధైర్యం టీడీపీ అనుకూల మీడియాకు ఉందా అని విజయసాయిరెడ్డి ప్రశ్నించారు.

# గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో...

7వ పేజీ తరువాయి

శ్రీనివాసరావు 50వ సచివాలయం పరిధిలో హౌసింగ్ బోర్డ కాలనీ ఏసన్న నగర్ లే అవుట్‌లలో రెండవ రోజులో (6క్లస్టర్) 600 ఇళ్ళు గడప గడపకు వెళ్ళి ప్రజలు కు ఈ నాలుగు ఏళ్ళలో వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అమలుపాలనపై ప్రజలకు వివరించి ప్రచారం చేయడం జరిగింది. పర్యటన కు విచ్చేసిన ముత్తంశెట్టి శ్రీనివాసరావుకి స్థానికులు అడుగడుగునా సాదర స్వాగతం పలికడం జరిగింది. జగన్మోహన్‌రెడ్డి పరిపాలనపై ప్రజలు అభిప్రాయం అడుగగా వాలంటీర్లు సచివాలయం సిబ్బంది ద్వారా లంచం లేకుండా నేరుగా పథకాలు అందించడం ప్రభుత్వ అధికారులు మావద్దకే రావడం చాలా బాగుందని మరల ముఖ్యమంత్రిగా జగన్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా మీరే రావాలని సంతోషంతో వారి అభిప్రాయం చెప్పడం జరిగింది. 50వ సచివాలయం పరిధిలో గల ఏసన్ననగర్ లేఅవుట్ హౌసింగ్ బోర్డు కాలనీలలో దీర్ఘకాలిక సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడుగగా ముత్తంశెట్టి దృష్టిలో పెట్టిన దీర్ఘకాలిక సమస్యలు ఏసన్న నగర్‌లేఅవుట్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేపట్టాలని అన్నారు. బీటి రోడ్డు వేయాలని పార్కులో పిల్లలు ఆటలకు సంబందించిన పరికరాలు నిరా ్మణాలు చేపట్టాలని కోరారు. అడమ్స్ హాస్పిటల్‌కి ఎదురుగా బిటి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని, ఓవరాల్‌గా పలు కారణాలు చేత సంక్షేమ పథకాలు అమలు కాలేదు వాటిని మరల పరిశీలన చేసి అందేలా చేయాలని సమస్యలు విన్న త్వరితగతిన పూర్తి చేయాలని సంబందిత అధికారులుకు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ వైసీపీ శ్రేణులు, సచివాలయం కన్వినర్‌లు గృహసారధులు ప్రభుత్వ అధికారులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేలన్నీ బూడికే ఎదురులేని నేతగా....

7వ పేజీ తరువాయి

సమస్యలు తెలుసుకుంటు తనయ ఈర్ల అనురాధ కూడా తండ్రి అడుగుజాడలలో నడుస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలను అనుసరిస్తు గ్రామాలలో మంచి పేరును తెచ్చుకున్నారు. అన్ని సమస్యలు పరిష్కరించేందుకు నేనున్నానంటూ ప్రజలకు భరోసా కల్పించడం తండ్రి కూతురు సక్సెస్ అయ్యారని చెప్పవచ్చని అన్నారు. ఈ నేపథ్యంలో ఆయన టీడీపీ నాయకులు మాయమాటలు ఎండకడుతూ తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని ప్రజల మధ్యకు గట్టిగా తీసుకువెళ్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు బూడి వ్యాఖ్యలతో పరివర్తన చెందుతున్నారని తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమాలలో ఆయన ప్రసంగిస్తున్న తీరు ఎమోషనల్ స్పీచ్‌లు ఆకర్షిస్తున్నాయి. మండలంలో మారుతున్న రాజకీయ సమీకరణలు ఎదురులేని నేతగా ఎదుగుతున్న బూడి గ్రామ గ్రామాన పెరుగుతున్న భారీ ఓట్ బ్యాంక్ అని మాడుగుల నియోజకవర్గంలో వన్ సైడ్ వార్‌కు దిక్సూచిగా మారుతున్న గడప గడప కార్యక్రమాలు.

# మూడవ విడత క్రియాశీలక సభ్యత్వం కిట్లు జనసైనికులకు పంపిణీ

7వ పేజీ తరువాయి

అందజేశారు. వారం రోజులోల ప్రతీ సభ్యుడికీ కిట్ అందించాలని వాలంటీర్లకు సూచించారు. అనంతరం మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రపీ బూత్ స్థాయిలో ఇద్దరు చొప్పున జనసైనికులను ప్రత్యేకటీంగా ఏర్పాటు చేసి ఓటర్ లిస్ట తనిఖీ చేసి సవరనలను చేయించేందుకు కార్యక్రమం రూపొందించారు. రేపటి నుంచి నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో ప్రతీ గ్రామ కమిటీ అధ్యక్షుడికి తమ గ్రామ ఓటర్ లిస్టలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

# శ్రీచైతన్య విద్యాసంస్థల....

7వ పేజీ తరువాయి

డాక్టర్ బిఎస్ రావు ఈనెల 13వ తారీఖున స్వర్గస్తులై నారు.శ్రీ చైతన్య కాలేజీలు స్కూల్స్ బ్రాంచ్‌లు భగీరథ భవన్ కొమ్మాదిలలో సంతాప సభను నిర్వహించి ఆయన వ్యక్తిత్వం మానవత్వం వారి సేవలను కొనియాడడం జరిగింది. అనంతరం బాధాతృప్త హృదయంతో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమానికి మంత్రి గుడివాడ అమర్నాథ్, ఎంపి ఎంవివి సత్యనారాయణ, రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, మేయర్ హరివెంకటకుమారి ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు సీతం రాజు సుధాకర్, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే రెహామాన్ దంపతులు, జివిఎంసీ కమిషనర్ వై. శ్రీనివాసరావు, ఆర్ఐఓ సత్యనారాయణ ఫైడర్ ఆర్ఎఫ్ఓ నిరంజన్‌రెడ్డి, వివిధ విద్యాసంస్థల ప్రతినిధులు విద్యార్ధి సంఘ నాయకులు భోదన బోధనేతర సిబ్బంది విద్యార్థులు హాజరై మౌనం పాటించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రారంభించారు. ఈకార్యక్రమాన్ని ఉత్తరాంధ్రా శ్రీ చైన్య కాలేజీ స్కూల్స్ ఎజిఎమ్‌లు కెవి రమణ, ఎమ్ వి సురేష్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు.

# బాలుడు నడవాల్సిన తోవలో తల్లిదండ్రులు తీర్చిదిద్దాలి

## విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి, మంత్రి అమర్నాథ్ తదితరులు



జగదాంబ, జూలై 23, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా.బొల్లవరపు జాన్‌వెస్లీ మనుమరాలు బొల్లవరపు అహరోనిక జన్మదినవేడుకలు రైల్వే కాలనీలో గల సింకాగ్రాండ్‌లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, పరిశ్రమలు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రివర్యులు గుడివాడ అమర్‌నాథ్ పాల్గొన్నారు. ముందుగా పాస్టర్ జాన్‌పీటర్ ప్రార్థన, దైవ సందేశంతో ప్రార్థనా కూటం ప్రారంభమయ్యింది. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తు బాలుడు నడువవలసిన తోవలో నడిపించాలని తల్లిదండ్రులకు సూచించారు. చిన్ననాటి నుంచే క్రమశిక్షణ, దైవభక్తి భోధించాలన్నారు. అనంతరం బొల్లవరపు ప్రభు, ఆశాలతల కుమార్తె బొల్లవరపు అరోణికతో ముఖ్యఅతిధులు కేక్ కట్‌చేయించారు. అనంతరం ఈ బంధువులు, అతిధులు, స్నేహితులు అహరోనికాను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఎంపి ఎంవివి సత్యనారాయణ, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, వాసుపల్లి గణేష్‌కుమార్, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, ఉత్తర సమన్వయకర్త కెకె రాజు, మాజీ మంత్రివర్యులు పసుపులేటి బాలరాజు, మాజీ ఎమ్మెల్యేలు తైనాల విజయ్‌కుమార్ వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు కాయల వెంకటరెడ్డి, చొక్కాకుల వెంకటరావు, మధుసైధన్, సీతంరాజు సుధాకర్, అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేటిప్రసాద్, డిప్యూటీ మేయర్ శ్రీధర్, ద్రోణంరాజు శ్రీవత్సవ్, కొయ్య ప్రసాదరెడ్డి, కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, కార్పొరేషన్ డైరెక్టర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 111వ ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించిన..

విశాఖపట్నం, జూలై 23, ప్రభాతవార్త

బ్రాండెక్స్ ఇండియా అపెరల్ సిటీ (బీఐఏసీ) తన ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ద్వారా నేడిక్కడ నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి 450 మంది హాజరు కాగా 412 మందికి కంటిచూపు పరీక్షించారు. ఉచిత కంటి వైద్యశిబిరంతో పాటు రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో 12 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఉచిత కంటి వైద్య శిబిరంలో 264కి ఉచిత అద్దాలను అందించి మిగతా 144 మందికి మందులు ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా 34 మందికి కేటారాక్ట్ సర్జరీ చేయించుకోవాల్సిందిగా వైద్యులు సూచించారు. మిగిలినవారికి 112వ శిబిరానికి టోకెన్లు ఇవ్వడం జరిగింది. ఈ ఉచిత కంటి వైద్యశిబిరం శంకర్ ఫౌండేషన్ విశాఖపట్నం వారితో కలిసి నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వచ్చినవారికి మజ్జిక, పలహారాలు భోజనం సదుపాయం కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ ఇండియా పార్ట్‌నర్ దొరస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాండిక్స్ ఉచిత కంటి వైద్యశిబిరాలు ద్వారా స్థానిక ప్రజల ఆరోగ్య సంరక్షణకు అండగా నిలవాలన్నదే ఈ కార్యక్రమం లక్ష్యం. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ విశాఖపట్నం డిస్ట్రిక్ట్ బ్రాంచ్ శివనాగేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

# ఆర్టీసి బస్సు-ఆటో ఢీకొన్న ఘటనలో...

పాడేరు, జూలై 23, ప్రభాతవార్త

ఎదురెదురుగా వస్తున్న ఆర్టీసి బస్సు-ఆటో ఢీకొన్న ప్రమాద సంఘటనలో ఏడు నెలలు చిన్నారు దుర్మరణం చెందగా, తల్లి కాళ్లు విరిగిపోగా డ్రైవర్‌కు తీవ్రగాయాలు పాలయ్యారు. వివరాల్లోకి వెళితే.. ఆదివారం సాయంత్రం పెదబయిలు మండలం గంపరాయిబొడ్డాపుట్టు గ్రామానికి చెందిన కిల్లో సంజు ఆటోలో షాపింగ్ నిమిత్తం అదే గ్రామానికి చెందిన కిల్లో అన్విత(7) తల్లి కిల్లో పుష్పవతి పాడేరు పట్టణానికి వచ్చారు. షాపింగ్ అనంతరం సాయంత్రం ఆటోలో తిరుగు ప్రయాణం చేస్తుండగా పాడేరు ప్రభుత్వ పాలిటెక్నికల్ ప్రధాన రహదారి వద్ద ఎదురెదుగా వస్తున్న ఆర్టీసి బస్సు, ఆటో ఢీకొన్నాయి. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న బొడ్డాపుట్టు గ్రామానికి చెందిన కిల్లో అన్విత ఏడు నెలలు చిన్నారి అక్కడిక్కడే దుర్మరణం చెందగా చిన్నారి తల్లి పుష్పవతి కాళ్లు విరిగిపోయాయి. అలాగే డ్రైవర్ కిల్లో సంజుకు తీవ్రగాయాలు తగలగా ఆటోలో ప్రయాణిస్తున్న మరికొంత మందికి గాయాలు తగిలాయి. తీవ్రంగా గాయపడిన ఆటో డ్రైవర్‌ను, కూతురును పోగొట్టుకొని గాయాలు పాలైన తల్లి పుష్పలతను హుటాహుటిన పాడేరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తరలించి అత్యవసర వైద్య చికిత్సలు వైద్యసిబ్బంది అందజేశారు. అరకువేలీ నుంచి అనకాపల్లి వెళుతున్న ఆర్టీసి బస్సు- ఆటో ఢీ సమయంలో పాడేరులో వర్షం కురుస్తుండటంతో ఆ ప్రధాన రహదారి అంతా బురదమయంగా ఉండటంతో బ్రేకులు వేసినా వాహనాలకు బురద కారణంగా జారిపోయి ఈ ప్రమాదం జరిగి ఉంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రమాదంపై పాడేరు పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ జి.లక్ష్మణరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేయించుకోవాలి

7వ పేజీ తరువాయి

తెలుసుకున్నారు. అదేవిధంగా పాత వారి వివరాలు కొత్తగా చేరిన వారి నమోదు వివరాలు అడిగి తెలుసుకున్నారు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటు నమోదు చేయించుకోవాలన్నారు. ఓటరు కార్డుల మార్పులు చేర్పులు చేయుట కొత్త ఓటర్లను నమోదు చేయుట తదితర విషయాలపై బూత్ లెవెల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బూత్ లెవెల్ అధికారులతో పాటు బూత్ లెవెల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

# కోతులు.. బాబోయ్ కోతులు

## పెరిగిపోతోన్న 'వానరులు'., హడలెత్తిపోతోన్న 'నరులు'

కొయ్యూరు, ప్రభాతవార్త

మండల కేంద్రంలో రోజు రోజుకూ కోతులబెడద ఎక్కువైపోతోంది. గణనీయంగా పెరిగిపోతోన్న కోతులను నియంత్రించే కోణంకానరాక మండలకేంద్రంతోపాటు చుట్టుప్రక్కల గ్రామాలప్రజలు నిస్సహాయతతో నిట్టూర్చుతున్నారు. ఆదమర్చితేచాలు ఇళ్లలోనికి, వ్యాపారదుకాణాల్లోనికి ఈ కోతులు ప్రవేశించి ఇళ్లలోని గృహోపకరణాలతో పాటు ఆహారపదార్థాలను ధ్వంసంచేస్తున్నాయి. అంతేగాక చిన్నపిల్లలపై దాడిచేసి గాయాలు చేస్తుండటంతో ఇప్పటికే పలువురు చిన్నారులలు ఆసుపత్రులపాలైన సంఘటనలున్నాయి. కొత్తగా మండలకేంద్రానికి వచ్చేవ్యక్తులు ఈ కోతులను చూసి హడలిపోతున్నారు. కోతులబారి నుండి రక్షణపొందేందుకు గృహాలకు, వ్యాపారసముదాయాలకు అదనంగా డబ్బులువెచ్చించి రక్షణవలయాలను ఏర్పాటుచేసుకోవాల్సి వస్తోంది. ప్రజలుపడుతున్న ఈ ఇబ్బందులను గుర్తించిన వివిధ పార్టీల నేతలు ఎన్నికల సమయంలో కోతులను నియంత్రించే చర్యలు చేపడతామంటూ ఎన్నికలహామీలో ఒకటిగా చేర్చుతూ లబ్ధిపొందుతున్నారు తప్పా, ఎన్నికలు ముగిసాక ఈ కోతుల నియంత్రణకు ఎటువంటి చర్యలు చేపట్టకపోతుండటం ప్రజలను ఆగ్రహానికి గురిచేస్తోంది. ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కోతుల సమస్యను తీవ్రంగా పరిగణించి నియంత్రణాచర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆ.. విద్యార్థుల తల్లిదండ్రుల్లో సంతోషం...



నక్కపల్లి, జూలై 23, ప్రభాతవార్త

ఆయన ఒక విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి కానీ ఆ పాఠశాలలో చిన్న పిల్లడు వలె పిల్లలతో మమేకమై వారితో సరదాగా గడిపి బాగా చదువుకోమని ఆశీర్వదించిన సంఘటన పలువురునీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఆయన ఎవరో కాదు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్... పాఠశాలల తనిఖీల్లో భాగంగా ఒక చిన్నారిని ఎత్తుకొని ఆ చిన్నారి చదువు ఏ విధంగా చదువుతుంది అడిగి తెలుసుకున్న దృశ్యం ఆ తల్లిదండ్రుల్లో ఎనలేని సంతోషం నింపింది. మండలంలోని అమలాపురం ఎలిమెంటరీ పాఠశాలను శనివారం తనిఖీకొచ్చిన విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ ఆ పాఠశాలలో ఉన్న చిన్నారులతో కొంతసేపు గడపడమే కాకుండా ఆ చిన్నారులు ముఖంలో ఆనందం చూసి సంతోషించినాయన వారందరిని దగ్గరికి తీసుకొని కొంతసేపు ముచ్చటించారు. అదే కాకుండా వారి బ్యాగుల్లో పుస్తకాలు పెట్టడం అందులో పిల్లల్ని ఎత్తుకొని బాగా చదవమని ఆశీర్వదించడం, ఈ విషయం తెలుసుకున్న ఆ చిన్నారులు తల్లిదండ్రులు మీతో మాట్లాడిన ఆయన ఎవరు అంటూ ఆరా తీసి ఆయన ఒక రాష్ట్ర స్థాయి అధికారి అంటూ చెప్పటం. ఆ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులతోపాటు గ్రామంలో ప్రతి ఒక్కరు చర్చనీయాంసమైంది. ఒక రాష్ట్ర స్థాయి అధికారి పిల్లలను అంత సంతోషంగా దగ్గరికి తీసుకోవడం తనతోపాటు అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి కూడా ఉండడం ఆయన కూడా చిన్నారులతో ముచ్చటించటం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఇంత ఆనందం ఉంటుందా మా పిల్లలు చాలా అదృష్టవంతులంటూ వారు ఆనందం వ్యక్తం చేశారు.

# ఈ శ్రమ్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం



భీమునిపట్నం, జూలై 23, ప్రభాతవార్త

చిట్టివలస వెల్ఫేర్ సెంటర్ నందు వాస్తవ సేవా సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు పిట్టా సురేష్ సారధ్యంలో ఈ శ్రమ్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా బార్ కౌన్సిల్ అధ్యక్షులు లాయర్ జనార్ధన్ రావు, లేబర్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ రావు, ఆత్మీయ అతిథులుగా దుర్గా శేఖర్, ఆదిమూలం నాగరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఉదయం 9గం.ల నుండి సాయంత్రం 8గం.ల వరకు కొనసాగగా సుమారు 250 మందికి రిజిస్ట్రేషన్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వక్తలు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం ఉపయోగాలు వివరించారు. ఈ కార్యక్రమంలో వాస్తవ సేవ సంఘం వాలంటీర్లు అధికంగా పాల్గొని రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన అసంఘటిత కార్మికులకు ఇబ్బందులు కలగకుండా చూశారు.

## మణిపూర్లో ఆదివాసి మహిళలపై జరిగిన అవమానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం : ఆదివాసి వికాస్ పరిషత్



పాడేరు, జూలై 23, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో ఆదివారం జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు చిట్టిబాబు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు అడప బొంజునాయుడు విశిష్ట అతిథిగా ఆదివాసి జేఏసీ సలహాదారులు కోడా సింహాద్రి హాజరయ్యారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ ప్రతినిధులతో పాటు వివిధ మండలాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు అడప బొంజునాయుడు మాట్లాడుతూ వచ్చేనెల జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవం రోజున ఆగస్టు 9న ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఐక్యరాజ్యసమితిలో ప్రపంచ దేశాల తీర్మానం మేరకు 1994లో 2/3 మెజార్టీతో ఆమోదం పొందిందని గుర్తు చేశారు. భారత రాజ్యాంగం ఆదివాసీలకు కల్పించిన హక్కులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తుంగలో తొక్కుతున్నాయని విమర్శించారు. ఆదివాసీలకు చిన్న చూపు చూడడం ఏమాత్రం తగదు అన్నారు. విశిష్ట అతిథి కోడా సింహాద్రి మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలోని గత మూడు నెలల నుంచి ఆదివాసులపై హింసను ప్రేరేపిస్తూ ఆదివాసీలపై అఘాయిత్య ఘటనలు జరుగుతున్న కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం స్పందించకపోవడం శోచనీయమన్నారు. ఆదివాసీ మహిళలను వివస్త్రణ చేసి ఊరేగించడం యావత్ భారతదేశం తలదించుకునేలా జరిగిన సంఘటనకు కేంద్ర ప్రభుత్వం సరైన రీతిలో స్పందించకపోవడం ముమ్మాటికీ ఆదివాసులపై దౌర్జన్యం ప్రోత్స హించడం కిందకి వస్తుందని ఆరోపించారు. ఆదివాసి మహిళలపై జరిగిన అమానుషమైన ఘటన గురించి జాతీయ మహిళా కమిషన్ ఇప్పటివరకు స్పందించకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. సాక్షాత్తు భారత ప్రథమ పౌరురాలు ఆదివాసి అయి ఉండి ఆదివాసీ మహిళలపై జరిగిన అఘాయిత్యాల గురించి ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. తక్షణమే కేంద్ర హోంశాఖ కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ కేంద్ర న్యాయశాఖ జరిగిన ఘటనపై స్పందించి జుడిషియల్ ఎంక్వైరీ చేసి అగ్రైత్యానికి పాల్పడిన వారినీ బహిరంగంగా ఉరితీయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. జిల్లా అధ్యక్షులు చిట్టిబాబు రాష్ట్ర ఉపాధ్యక్షులు విలియం. రాష్ట్ర ఉపాధ్యక్షులు అడప నాగమనాయుడు జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రకళ జిల్లా మహిళా అధ్యక్షురాలు ముత్యాలమ్మ మాట్లాడుతూ మణిపూర్ ఘటనను తీవ్రంగా ఖండించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారు గల్లంగి లక్ష్మి కాంతమ్మ జిల్లా ట్రెజరర్లురండి చిన్నయ్య కోడా విశ్వనాథం మఠం రాజయ్య శ్రీను రవికుమార్ మహిళా ప్రతినిధులు రమణమ్మ వివిధ మండలాల నుంచి మండల ప్రతినిధులు పాల్గొన్నారు.

# శబ్ధకాలుష్యంతో అనారోగ్య సమస్యలు

## అవగాహనా లోపం - అధికారుల అలసత్వం

విశాఖపట్నం, ప్రభాతవార్త

పల్లెలతోపాటు నగరాలలో కూడా శబ్దకాలుష్యం రోజు రోజుకీ నరకాలను చూపిస్తున్నాయని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి అధికారుల అలసత్వం, పార్టీలపేరిట కొన్నివర్గాలవారే కారణమని వీరు అరోపిస్తున్నారు. ప్రభుత్వం కాలుష్యనియంత్రణకు ప్రత్యేకంగా ఒక మండలిని ఏర్పాటుచేసినా, సదరు మండలి అధికారులుగాని, సభ్యులుగాని ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదని వీరు అగ్రహం వ్యక్తంచేస్తూన్నారు. శబ్దకాలుష్యాలబారిన పడి చాలామంది వినికిడి శక్తిని కోల్పోవడంతోపాటు పలు అరోగ్యసమస్యలకు గురవుతున్నారని వెల్లడవుతుందని వీరు ఉదహరిస్తున్నారు. శబ్దకాలుష్యంవల్ల ఏర్పడే వివిధ అంశాలను గురించి తెలుసుకుందాం దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ఈ సమస్య గురించి, దీనివలప ఏర్పడుతున్న అరోగ్యసమస్యలను గురించి ఒక్కసారి పరిశీలిద్దాం. మన నిత్యజీవితంలో శబ్దం అనేది ఒక సాధారణాంశం. శబ్దం లేకుండా జీవించడమనేది కష్టం. ఈ అంశం మనకు సమాచార చేరవేతకు, వినోదానికి ఉపకరిస్తుంది.ఇది మనకు పలు సందర్భాలలో తట్టిలేపేందుకు కూడా ఉపకరిస్తుంది. అయితే అది శృతిమించకూడదుకదా? గత మూడు దశాబ్దాల క్రితంవరకు పరిశ్రమల వలన,రవాణావాహనాల వలన, బహిరంగసభలవలన, వ్యవసాయ మోటార్లవలన, చిన్న చిన్న చిన్నతరహా పరిశ్రమల వలన, అటోమోబైల్ షాపులవలన ఈ శబ్బకాలుష్యం ఉండేది. ఈ నేపథ్యంలో ప్రభుత్వాలుకూడా అయా రంగాలనుబట్టి వారికి నివాసప్రాంతాలకు దూరంగా ఏర్పాటు చేసుకునేందుకు అనుమతులు జారీచేసేవారు. ప్రస్తుతం రోడ్డుమీదకు వెళితే బస్సుల మోత కన్నా అటోలలో ఏర్పాటు చేస్తున్న స్పీకర్ల వలనే ఎక్కువుగా శబ్దకాలుష్యం ఏర్పడుతుంది. ముగ్గురితో ప్రయాణించాల్సిన అటోలు పది నుంచి పదిహేనుమందితో ప్రయాణించడమే ఒక తప్పిదమయితే, దానిలో చిన్నపాటి మైకు సెట్‌ల స్థాయిలో శబ్దాలతో పాటలు వేస్తుండడంతో అందులో ప్రయాణించే వారితో పాటు, వాటివెనుక వెళ్తున్న వారికి కూడా దాని ప్రభావం పడుతుంది. కొన్ని సమయాలలో వెనక వెళ్తున్న భారీ వాహనాల డ్రయివర్లు హరన్ కొట్టినా వినిపించక వాటికి అడ్డంగా రావడంతో ప్రమాదాలకు గురై వారితోపాటు ప్రయాణికులనుకూడా మృత్యువాతన పడేలా చేస్తున్నారు. అదేవిధంగా ప్రస్తుతం మనం సమాజంలో మన వినికిడికి కావాల్సిన శబ్దంకన్నా వందరెట్లు ఎక్కువుగా వినవల్సివస్తుంది. పెళ్ళి ఉన్నా, గృహప్రవేశం ఉన్నా, పుట్టినరోజు ఉన్నా చివరకు ప్రార్థనలపేరిట కూడా రోజులుతరబడి అధిక శబ్దాలతో మైకులుమోతతో అదరగొడుతున్నారు. ఎవరైనా శబ్దం తగ్గించమని అడిగితే వారితో తగాదాలకు దిగుతున్నారు.



వీటికి తోడు రానున్నవి ఎన్నికల సీజన్ కావడంతో వీటి గోల మరింతపెరిగి ఎక్కడ తమకు ప్రాణసంకటంగా మారుతాయోనన్న అందోళనను పలువురు వ్యక్తం చేస్తున్నారు. వీటన్నిటికి పోలీసు, కాలుష్యమండలి అధికారుల, ప్రజాప్రతినిధుల అలసత్వమే కారణమని వీరు అరోపిస్తున్నారు. ఒక మైకుసెట్ ఏర్పాటు చేయాలంటే పోలీసు అధికారుల అనుమతి తీసుకోవాలని, రాత్రి 10గంటలకల్లా అపివేయాలని, పాఠశాలలకు, అసుపత్రులకు, చిన్న పిల్లలతో కూడిన గృహాలకు సమీపంలో మైకు సెట్‌లు ఏర్పాటు చేయకూడదనే నిబంధనలు ఉన్నా అధికారులు వాటి అమలుకు, అధిగమించేవారిపై చర్యలు తీసుకున్న దాఖలాలు కానరావడంలేదని వీరు అవేదన వ్యక్తం చేస్తున్నారు. సంతోషంకోసం మ్యూజిక్ ఏర్పాటు చేసుకోవడానికి ఎవరూ అభ్యంతరం చెప్పరని, కాని ఎదుటవారు మానసిక,శారీరక రుగ్మతలకు గురికాకుండా అవి ఉండాలని వీరు గుర్తు చేస్తున్నారు.కనుక ఇప్పటికైనా పోలీసు అధాకారులు అటోల యజమానులతోను, మైక్‌సెట్ల యజమానులుతోను సమావేశం ఏర్పాటు చేసి, వారికి చైతన్య పరచాలని, అతిక్రమిస్తే కఠినచర్యలు తీసుకోవడం, వారి మైక్ సెట్లను, స్పీకర్‌బాక్స్‌లను సీజ్ చేసి కోర్టులో హాజరుపరచాలని కోరుతున్నారు.



### శబ్దకాలుష్యం వలన కలిగే అరోగ్యపరమైన అనర్దాలు

శబ్దకాలుష్యం వలన పలు అరోగ్య సమస్యలు ఏర్పడతాయని వైద్యనిపుణులు చెబుతున్నారు. వాటిని గురించి తెలుసుకోవడం ఎంతైనా అవసరమని వీరు చెబుతున్నారు. వాటి గురించి ఒక్కసారి పరిశీలిద్దాం. శబ్దకాలుష్యం వలన మెదడులోని సున్నితమైన నరాలు ఒత్తిడిగి గురై తలనొప్పి ప్రారంభమవుతుంది. ఈ శబ్దాల ఒత్తిడి మరింతగా పెరిగితే తలలోని నరాలు చిట్లి రక్తస్రావంతోపాటు, మరణానికి కూడా దారి తీయవచ్చని వైద్యులు చెబుతున్నారు. అదేవిధంగా శబ్దాల తీవ్రత పెరిగేకొలది గుండె స్పంన పెరిగి గుండెపోటుకు, మరణానికి దారితీమవచ్చని అభిప్రాయపడుతున్నారు. అదేవిధంగా శబ్దాల ఒత్తిడివలన రక్తంలోని కొలస్ట్రాల్ శాతం ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. రక్తప్రసరణ వేగం తగ్గిపోయే అవకాశం ఉంటుందని సూచిస్తున్నారు. అదేవిధంగా గుండెలో నొప్పి ప్రారంభమై, గుండెపోటుకు దారితీసే ప్రమాదంకూడా ఉందంటున్నారు.ఈ రక్తప్రసరణలో మార్పు రావడంతో కళ్ళకు అందాల్సిన రక్తం అందక కంటిచూపుపై రాత్రి సమయాలలో ప్రభావం చూపే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. అదేవిధంగా జ్ఞాపకశక్తిపై ప్రభావం చూపే అవకాశం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. కండరాలపై కూడా ప్రభావం చూపే అవకాశంకూడా లేకపోలేదని హెచ్చరిస్తున్నారు. నిద్రలేమికి కూడా దారి తీసే అవకాశముందంటున్నారు. ఈ నేపథ్యంలో అందరూ ఈ విషయాలపై అవగాహన పెంపొందించుకొని, వారి గృహాలలో గోడగడియారాలు, టెలిఫోను, కాలింగ్ బెల్‌ల శబ్ద తరంగాలపై కూడా శ్రద్ధ తీసుకుని, వాటి శబ్దాల పరిమితి తగ్గించుకోవాలని సూచిస్తున్నారు.

# రుమటాయిడ్ ఆర్థ్రైటిస్‌తో జాగ్రత్త

విశాఖపట్నం, ప్రభాతవార్త

కీలెరిగి వాతపెట్టమన్నారు. ఎందుకంటే మన ప్రతికదలికకూ కీలే కీలకం. జాయింట్లు మృధువుగా, సజావుగా, సున్నితంగా కదులుతుంటేనే మనిషి జీవితం హాయిగా, సుఖంగా, సౌకర్యవంతంగా సాగుతుంటుంది. అవి చేతి వేళ్ళ జాయింట్లుకావచ్చు, మణికట్టు జాయింట్లు కావచ్చు, భుజం జాయింట్లుకవచ్చు, చివరికి పాదాల వేళ్ళ జాయింట్లు కవచ్చు.దేనికైనా, ఏకదలికకైనా ఈకీళ్ళే కీలకం. మరి మన శరీరంలో ఈకీళ్ళు ఉగ్రరూపందాల్చి సమస్యలను సృష్టించడం మొదలుపెడితే? కాలు, కదపాలన్నా కష్టం, చేయి మెదపాలన్నా కష్టం, సంకెళ్ళు వేసినట్లు, జీవితం అడుగడుగునా సమస్యల్లా తయారవుతుంది. అందుకే జాయింట్లకు అంతప్రాధాన్యం. అటువంటి ఈకీళ్ళకు వచ్చే అతిపెద్ద సమస్యే అర్థ్రైటిస్! అంటే కీలు లోపలంతి వాచిపోయి, కదపాలంటే తీవ్రమైన నొప్పి, బాధతో, జాయింటులో ఓ విపత్తు తలెత్తటమన్నమాట. ఇది కీలు అరిగి పోయి రావచ్చు, దాన్ని అస్టియో అర్థ్రైటిస్ అంటారు. ఇపుడు ఎక్కువమంది అనుభవిస్తున్న మోకాళ్ళ నొప్పులబాధ ఇదే. ఇక ఒంట్లో ఏదైనా ఇన్ఫెక్షన్ తలెత్తి అది కీలుకు చేరటం వల్ల కీళ్ళనొప్పిరావచ్చు. దీనిని ఇన్ఫెక్టివ్‌అర్థ్రైటిస్ అంటారు. సొరియాసిస్ వంటి చర్మవ్యాధుల్లో కూడా కీళ్ళనొప్పి పలకరించవచ్చు. దానిని సొరియాటిక్ అర్థ్రైటిస్ అంటారు. అలాగే మూత్రనాళ ఇన్ఫెక్షన్‌లు, నీళ్ళ విరేచనాలు వంటి ఇన్ఫెక్షన్ల తర్వాత కీళ్ళ వాపురావచ్చు. దానిని రియాక్టివ్ అర్థ్రైటిస్ అంటారు. చికెన్‌గున్యా వంటి వైరస్‌వ్యాధుల్లో కూడా కీళ్ళ వాపులు రావచ్చు.

## సహా చట్టం అమలులో నిర్లక్ష్యం చూపిస్తున్న అధికారులు



లక్కవరపుకోట, జూలై 23 ప్రభాతవార

జిల్లాలో సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు కావడం లేదని కొన్ని చోట్ల సహ చట్టం అమలులో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని దీనివల్ల ప్రజలకు ఎంతో ఉపయోగపడాల్సిన సహచట్టం విలువ తగ్గిపోతుందని సమాచార హక్కు పరిరక్షణ కమిటీ సభ్యులు జనజాగృతి సంస్థ ఉత్తరాంధ్ర కన్వీనర్ సీరాపు శ్రీనివాసరావు అన్నారు. ఎల్.కోటలో విలేకర్లతో మాట్లాడుతూ 2005 సహ చట్టం ప్రభుత్వ శాఖల ద్వారా ప్రజలకు అందాల్సిన సేవలు అధికారుల విధుల సమాచారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచార బోర్డుల ద్వారా ప్రదర్శించాలని అలాగే పౌరులకు అవసరమైన సమాచారం ఇవ్వాలని సహచట్టం చెబుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని పౌరులు అడిగిన సమాచారం ఇవ్వడంలేదని పౌర సమాచార అధికారుల స్పందన సరిగ్గాలేక 30 రోజులలో ఇవ్వాల్సిన సమాచారం ఇవ్వకుండా సెకండ్ అప్పిలేటు అధికారికి చాలా మంది దరఖాస్తు చేసుకుంటున్నారని ఒక వేళ సమాచారాన్ని ఇచ్చినా తప్పుడు సమాచారం ఇస్తూ దరఖాస్తుదారుల్ని ఇబ్బంది పెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సహ చట్టం రక్షించాల్సిన ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదని ఇక నుంచి అయినా సమాచార హక్కు చట్టాన్ని చట్టంలోని విషయాల్ని రూరల్స్‌ని అధికారులు విధిగా పాటించేలా చూడాలని శ్రీనివాసు విజ్ఞప్తి చేశారు.

## వాలంటీర్ల నెల జీతం ఎందుకు కట్ చేశారు

### దర్యాప్తునకు ఆదేశించిన ఎమ్మెల్యే కడుబండి

శృంగవరపుకోట, జూలై 23 ప్రభాతవార్త



బొడ్డవర వాలంటీర్ల ఒక నెల జీతం కట్ సంబంధిత అధికారులకు తెలియదట అనే శీర్షికను శనివారం వార్తలో ప్రచురితమైన విషయం పాఠకులకు విదితమే. ఈ శీర్షకకు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు నేరుగా స్పందించారు. వాలంటీర్ల ఒక నెల జీతం ఎందుకు నిలిపిశారు. దీనికి కరాణం ఏంటి, వాలంటీర్ల జీతం నిలిపివేయడం సమంజసం కాదు వెంటనే దీనిపై దర్యాప్తు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించామని శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఈ విషయం నేరుగా ఎమ్మెల్యే కడుబండి ఫోన్ ద్వారా 'ప్రభాతవార్త' కు తెలిపారు. వాలంటీర్లకు న్యాయం చేస్తామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేశారని వాలంటీర్ వ్యవస్థపై ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారని ఎమ్మెల్యే కడుబండి తెలిపారు.మొత్తం మీద వార్తకు మంచి స్పందన వచ్చింది.

## రాష్ట్రాన్ని గాడిలో పెట్టే సత్తా చంద్రబాబుకి ఉంది : టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప

శృంగవరపుకోట, జూలై 23 ప్రభాతవార్త



ప్రస్తుతం రాష్ట్రాన్ని గాడిలో పెట్టే సత్తా ఒక్క చంద్రబాబుకే ఉందని వచ్చే ఎన్నికల్లో టీడీపీ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చే బాధ్యత మనందరిపై ఉందని టీడీపీ పార్టీ రాష్ట్రకార్యదర్శి గొంప కృష్ణ తెలిపారు. ఆదివారం మంలంలోని చామలాపల్లి గ్రామంలో నిర్వహించిన భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో గొంపకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీనాయకులు, కార్యకర్తలు ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ చంద్రబాబు విడుదల చేసిన మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్ళి వివరించాలని తెలిపారు. నాలుగేళ్ళ వైసీపీ ప్రభుత్వ పరిపాలనలో జరుగుతున్న అవినీతి, అరాచకాలు, ప్రభుత్వ వైఫల్యాలు ప్రజలకు బలంగా వినిపించాలని నాయకులు, కార్యకర్తలు ఆయన దిశా నిర్దేశం చేశారు. అనంతరం గ్రామంలో అభివృద్ధికి నోచుకోని రోడ్ల పరిస్థితిని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విశాఖ టీడీపీ పార్టీ పార్లమెంటు ఉపాధ్యఓడు రాయవరపు చంద్రశేఖర్, మండల టీడీపీ చీఫ్ సెక్రటరీ జుత్తాడ రామ సత్యం, మండల పార్టీ సెక్రటరీ ఆడారి ఉమామహేశ్వరరావు, గోపాలపల్లి సర్పంచ్ జి.సన్యాసినాయుడు, పలువురు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు గడపగడప కార్యక్రమం

రామభద్రపురం, జూలై 23 ప్రభాతవార్త

మండలంలోని ఈ నెల 24న మద్యాహ్నం రెండు గంటలకు రావివలస గ్రామంలో బొబ్బిలి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గడపగడప కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని ఎమ్మెల్యే కోరారు.

## అమ్మఒడి ర్యాలిని విజయవంతం చేయండి

బలిజిపేట, జూలై 23 ప్రభాతవార్త

పార్వతీపురంలో ఈ నెల 25న జరిగే అమ్మఒడి ర్యాలీని విజయవంతం చేయాని బలిజిపేట మండల విద్యాశాఖాధికారి సామల సింహాచలం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్వతీపురం నియోజకవర్గస్థాయిలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే అమ్మఒడి ర్యాలీ కార్యక్రమం పార్వతీపురంలో జరుగుతుందని ర్యాలీ ఉదయం 9 గంటలకు పాతబస్టాండ్‌లో పార్వతీపురం ఎమ్మెల్యే అలజంగి జోగారావు ప్రారంబిస్తారని తెలిపారు. కాబట్టి బలిజిపేట మండలం నుంచి అమ్మఒడి లబ్దిదారులు 9,10 తరగతుల హై స్కూల్ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా మండలంలోని హై స్కూల్ హెచ ఎంలు అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని అమ్మఒడి లబ్దిదారులు, విద్యార్థులు హాజరయ్యేలా తగిన చర్యలు తీసుకోవానలి ఎంఇఒ కోరారు.

## టీడీపీ ఆధ్వర్యంలో మహాశక్తి కార్యక్రమం

మక్కువ, జూలై 23 ప్రభాతవార్త



కన్నంపేట పంచాయతీ ఆదివారం టీడీపీ మహాశక్తి కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ బలగ రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. రానున్న ఎన్నికలలో టీడీపీ పార్టీ గెలిపించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఓటర్ జాబితా తనిఖీ కార్యక్రమంలో ప్రతీ కార్యకర్త పాల్గొని సరి చూసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ మాజీ మండల అద్యక్షుడు పెంట తిరుపతిరావు ఇటీవల బీజెపీని వీడి టీడీపీలోకి చేరిన ఎస్.టి మోర్చ నాయకులు హిమాకర ప్రసాద్ వెంకట బైరిపురం మాజీ సర్పంచ్ పరమహంస చప్ప బుచ్చంపేట మాజీ సర్పంచ్ చప్ప తిరుపతిరావు కోన పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి బి.కన్నంనాయుడు, గ్రామ నాయకులు మండల టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.


## జిల్లా వ్యాప్తంగా పోలీసు తనిఖీలు

విజయనగరం రూరల్, జూలై 23 ప్రభాతవార్త



పోలీసుశాఖ జిల్లావ్యాప్తంగా విస్తృత తనిఖీలు చేపట్టింది. అన్ని రహదారులు ప్రదాన కూడళ్లలో పోలీసు అధికారులు, సిబ్బంది తనిఖీలు, దాడులు నిర్వహించారు. మద్యం, ఇసుక గంజాయి, పశువులు అక్రమ రవాణా, కోడి పందాలు, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలపై దాడులు చేశారు. ఎల్.కోట పీఎస్ పరిధిలో పేకాటాడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకుని, రూ.8,350 నగదు స్వాదీనం చేసుకున్నారు. ఎస్.కోట పిఎస్ పరిధిలో గంజాయి అక్రమంగా కలిగి ఉన్న ఒకరిని అరెస్టు చేసి నాలుగు కిలోల గంజాయి స్వాదీనం చేసుకున్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన వారిపై 33 కేసులు నమోదు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై 36 కేసులు నమోదు చేశారు. జిల్లావ్యాప్తంగా పోలీసు అధికారులు, సిబ్బంది వాహన తనిఖీలు చేపట్టి ప్రజలు, వాహనదారులకు రహదారి భద్రత పట్ల ప్రజలకు అవగాహన కల్పించి, నిబంధనలు అతిక్రమించిన 436 మంది వాహనదారులకు రూ.1,27,610లను ఈ చలానాలను విధించారు. ప్రజలకు దిశాయాప్ పట్ల అవగాహన కల్పించేందుకు జిల్లాలో డ్రైవ్ చేపట్టి, దిశయాప్‌ను డౌన్‌లోడ్ చేయించారు. ఇప్పటివరకు 7,96,812 మంది యాప్ డౌన్‌లోడ్ చేయించగా, 4,68,241 మందితో రిజిస్ట్రేషన్ చేయించారు.

## ఓటర్ల నమోదు కార్యక్రమం పగడ్బందీగా చేయాలి



### నగరపంచాయితీ వైస్ చైర్మన్ రామారావు

నెల్లిమర్ల,జూలై 23 ప్రభాతవార్త

ఓటర్ల నమోదు, ఓటర్ల జాబితా విచారణ కార్యక్రమాన్ని బిఎల్ఓలు పగడ్బందీగా చేయాలని నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు అన్నారు. జరజాపుపేటలోని రెండో సచివాలయ పరిధిలోని 17,18 వార్డుల్లో బిఎల్ఓలు అన్ని రాజకీయ పార్టీల నాయకులతో కలిసి ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి వ్యక్తిఇ ఓటరు గా చేరే అవకాశాన్ని శత శాతం అమలు చేయాలని అన్నారు. బిఎల్ఓలు ఇంటింటికి తిరగడం ద్వారా కుటుంబంలోని సభ్యల వివరాలను ఫార్మేట్‌లో నమోదు చేయాలని అన్నారు. అలాగే మృతుల వివరాలను జాబితాల నుంచి తొలగించాలని అన్నారు. వచ్చే 21వరకు జరుగునున్న ఈ కార్యక్రమంపై అన్ని రాజకీయ పక్షాల ప్రతినిధులకు సమాచారం ఇచ్చి వారిని భాగస్వాములుగా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి ప్రతినిధులు మద్దిల వాసు, నల్లి శ్రీను, నల్లి శివ, పోలుబోతు నారాయణమూర్తి, తుమ్ము నారాయణమూర్తి, పాండ్రంకి సత్యనారాయణ, అవనాపు విజయభాస్కర్, టిడిపి ప్రతినిధులు అవనాపు సత్యనారాయణ, కాళ్ల రాజశేఖర్, సిపిఐ నాయకుడు తాలాడ సన్నిబాబు,బిఎల్ఓలు వెంకటలక్ష్మి, శాంభవి, రేవతి, సంతోషి కుమారి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## కురుపాంలో టీడీపీ విజయం తథ్యం

పార్వతీపురం, జూలై 23 ప్రభాతవార్త



రానున్న ఎన్నికల్లో కురుపాం నియోజకవర్గ నుంచి స్వచమైన గిరిజనుడికి రాజ్యాధికారం తథ్యమని టీడీపీ సీనియర్ నాయకురాలు బిడ్డిక పద్మావతి అన్నారు. ఆమె ప్రభాతవార్త తో మాట్లాడుతూ ఈ సారి ఎన్నికల్లో గిరిజన సమాఖ్య ఐక్యతే నియోజకవర్గ ఆర్థిని గెలిపి స్తుందని అన్నారు. తమ గిరిజనులలో ఎవరికి టిక్కెట్ ఇచ్చిన తామందరూ కలిసికట్టుగా ఉం డాలని నిర్ణయించుకున్నామన్నారు. స్థానికంగా ఉంటు,తమ మధ్య ఉన్న గిరిజనులకే తమ బాధలు అర్థమవుతాయని, తమ బాధలు తీరే మార్గం అదొక్కటేనని అన్నారు. కురుపాం నియోజకవర్గంలో దాదాపు 1.90 వేల ఓటర్ల ఉండగా అందులో 70 శాతం వరకు గిరిజన సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు అక్కడి నాయకత్వాన్ని నిర్ధారిస్తారని అయినప్పటికీ అసెంబ్లీ ఆవిర్భావం నుంచి చూస్తే అప్పటి నాగూరు, ప్రస్తుత కురుపాం నియోజకవర్గం ఎన్నికల్లో ఆ సామాజిక వర్గానికి, స్థానిక ఐక్యత, పార్టీ అదిష్టానంలో చోటు చేసుకుంటున్న పరిణామాల కారణంగా రాజ్యాధికారం సిద్ధంచక ఒకటి, రెండుసార్లు తప్ప మిగిలిన అన్నిసార్లు ఇతరులు మాత్రమే ఎమ్మెల్యేగా చలామని అవుతూ వస్తున్నారని ఆపరిస్థితి రానున్న ఎన్నికల్లో తలెత్తకుండా టీడీపీ పార్టీ కార్యాచరణ సిద్ధం చేసినట్లు ఆమె స్పష్టం చేశారు.ఆదివారం తన స్వగ్రామం ఐరిడి పంచాయతీ ఓట్ల నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. టీడీపీలో టిక్కెట్టు ఆశిస్తున్న వారు చాలా మంది ఉన్నప్పటికీ తనకు అదిష్టానం ప్రాధాన్యత ఇస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తనకు ఇప్పటికి సర్పంచ్‌గా ప్రజలకు సేవలు అందించిన అనుభవంతో పాటు పార్టీలో చాలా కాలంగా క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నట్లు గుర్తు చేశారు. నియోజకవర్గంలో గిరిజనులు, గిరిజనేతలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై పోరాట పటిమ కనబరచడంతో పాటు పరిష్కారం కోసం ఇటు అధికారులు, అటు ప్రజాప్రతినిధులతో కలవటం జరిగిందన్నారు. అందులో భాగంగానే గిరిజనుల ఐక్యత వేదిక ద్వారా స్థానిక ఎన్నికల్లో జడ్పీటీసీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఎనిమిది వేల పైచిలుక ఓట్లను సాధించినట్లు తెలిపారు. పార్టీలో మైదాన ప్రాంతం నుంచి సీనియర్ నాయకులు దత్తి లక్ష్మణరావు, ద్వారపురెడ్డి సత్యనారాయణ, తదితరులతో సన్నిహిత సంబంధాలు ఉండటం మూలంగా టిక్కెట్టు ఆశిస్తున్నట్లు తెలిపారు. ప్రజల ఆశీస్సులు, పార్టీ పెద్దల అభీష్టం మేరకు తనకు రానున్న ఎన్నికల్లో టీడీపీ తరపు టిక్కెట్టు కేటాయిస్తే అన్ని వర్గాల ప్రజలను సమన్వయ పరుచుకుని గెలుపు దిశగా ముందుకు పోతామని అన్నారు. అలాగే మా సామాజిక వర్గం తరపున టీడీపీ ఎవరికి టిక్కెట్ ఇచ్చినా అభ్యర్థి విజయం కోసం అందరం సమిష్టిగా కృషి చేస్తామని అన్నారు. మొన్న జరిగిన బస్సుయాత్రను అందరం కలిసి సక్సెస్ చేశామని గుర్తు చేశారు. తాము ఏ ఒక్క వ్యక్తికి వ్యతిరేకం కాదని తమ గిరిజన ఐక్యతను కాపాడే ఏ వ్యక్తిని అయినా గౌరవిస్తామని అన్నారు.

## అక్రమాలకు అడ్డుకట్టే వేసేది ఎవరు!

మెంటాడ, జూలై 23 ప్రభాతవార్త

మండలంఓలని ఆంధ్ర రెవెన్యూలో నక్కాన తిరుపతి భూమిని చనిపోయిన కారణంగా భార్య నక్కాన కొండమ్మ పేరు ముటిషన్ చేసి రెవెన్యూ ఆఫీసుకు ఇచ్చామన్నారు.ఏం ఇచ్చుకోలేని స్థితిలో ఉండటం గమనించి, అడిగేవ ఆరు లేక తనపలుకుబడి ఉపయోగించి ఆంధ్ర సర్వే నెంర్ 174.3లో 00.44 సెంటులను వేరే వారి పేరిట రికార్డు మార్చారు. యాభై సంవత్సరాల నుంచి మీసాల పాపయ్య సాగుబడిలో ఉండి ఆంధ్ర రెవెన్యూలో 31 సెంట్లు భూమి రికార్డును విజయనగరం వాసుకి తారుమారు చేసినట్లు గుర్తించడమైంది. ఇలా చూసుకుంటూ పోతే నరవగుడి, సుధాకర్ ల్యాండ్, లక్ష్మిపురం గ్రామానికి అనుకున్న వంక అప్పయ్య పేరున నిరూపించుకుంటున్నారు. చాలా అక్రమాలకు భారీ ఎత్తున మార్పులు జరగాయని పలువురు రైతులు ఆరోపనలు చేస్తున్నాయి.

## గ్రామాలకు దత్తత తీసుకుని సమస్యలు పరిష్కరించాలి : సి.ఐ తిరుమలరావు

రామభద్రపురం, జూలై 23 ప్రభాతవార్త



మండలం పరిధిలో గల అన్ని గ్రామాలను ప్రతీ ఒక్క పోలీసు కానిస్టేబుల్ దత్తత తీసుకుని గ్రామాలలో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కారం చేయాలని ఇది మీ బాద్యత అని సి.ఐ తిరుమలరావు, ఎస్.ఐ సురేంద్రనాయుడు తెలిపారు. ఇది జిల్లా ఎస్పీ ఆదశం గ్రామాలలో అంతర్గత కలహాలు ప్రభుత్వ అనుమతి లేని మత్తు పదార్థాల విక్రయాలు గంజాయి రవాణా నిరోదించాలని మంచి వాతావరణం ఏర్పరుచుకోవాలని ఇది మీ బాధ్యతని సి.ఐ, ఎస్.ఐలు ఉద్ఘాటించారు.

## దారగంగమ్మ అమ్మవారి ఆలయంలో మొక్కలు నాటిన వైఎస్సార్‌సిపి రాష్ట్ర కార్యదర్శి రొంగలి

శృంగవరపుకోట, జూలై 23 ప్రభాతవార్త



ఎస్.కోటలో శ్రీశ్రీశ్రీ దారగంగమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో వివిధ మొక్కలు నాటిన యల మంచిలి నియోజకవర్గం పరిశీలకులు, వైఎస్సార్‌సిపి రాష్ట్రకార్యదర్శి రొంగలి జగన్నాథం పాల్గొన్నారు. ఈ సందర ంగా జగన్నాథం మాట్లాడుతూ ప్రకృతి దేవుడు మనకు అందించిన గొప్పవరమన్నారు. మొక్కలు పెంచి కాలుష్యాన్ని నియంత్రిస్తూ,ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తూ భావితరాలకు పచ్చని భూమిని పదిలంగా అందించటం మనందరి బాధ్యత అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పుణ్యగిరి చైర్మన పి.రామకృష్ణ, డైరెక్టర్ సత్యసాయి, దారగంగమ్మ అమ్మవారి ఆలయ పూజారి రాజగోపాలచారి,గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

## భాగవతా సప్తాహం కార్యక్రమం

గరుగుబిల్లి, జూలై 23 ప్రభాతవార్త

మండలంలోని పవిత్రి నాగావళి నదీపై ఉన్న తోటపల్లి బ్యారేజ్ వద్ద వేంచేసి ఉన్న ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రం శ్రీ వెంకటేశ్వరస్వామి (పూర్వకాలంలో శృంగార వల్లభస్వామి) దేవస్థానంలో బాగవతా సప్తాహం కార్యక్రమం సాంప్రదాయ సిద్దంగా ప్రారంభం చేశారు. లోకంలో అందరూ బాగుండాలని సంకల్పంతో జరుగుతున్న ఈ కార్యక్రమంలో భాగంగా భక్తులందరూ పాల్గొనాలని దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బుద్ద మహాలక్ష్మి నగేస్ కోరారు. ఈ కార్యక్రమంకు స్థానిక పెద్దలు ద్వారపురెడ్డి ధనుంజయరావు, జట్టుట్రస్టు అధినేత డొల్లు పారినాయుడు, గ్రామ సర్పంచ్ కె.ఆవాల కన్నయ్య, పారవ్వతఈపురానికి చెందిన శ్రీరామచంద్రమూర్తి ఇంకా పలువురు భక్తులు, గ్రామ పెద్దలు సహకారం అందిస్తున్నారని ఈవో బుద్ద మహాలక్ష్మి నగేష్ తెలిపారు.

## సభ్యత్వ కిట్లను అందజేస్తున్న రిషివర్ధన్

మక్కువ, జూలై 23 ప్రభాతవార్త



మండల కేంద్రంలో ఆదివారం జనసైనికులు అంతా కలిసి ఆత్మీయసమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ ఆత్మీయసమావేశ ముఖ్య ఉద్దేశం క్రియాశీలక సభ్యత్వ నమోదు చేసుకున్న వారికి కిట్లను పంపిణీ చేసే క్రమంలో పలు గ్రామాల నుంచి వచ్చిన జనసైనికులు తమ తమగ్రామాలలో ఉన్నటువంటి సమస్యలను సమావేశంలో చర్చించుకున్నారు. మండల జనసేన పార్టీ నాయకులు గేదెల రిషవర్ధన్ మాట్లాడుతూ మొత్తం మండలంలో 250 మంది జనసేన పార్టీ సభ్యత్వ నమోదు చేసుకున్నారని ఇంకా రాబోయే రోజులలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు బారీగా ఉంటాయని ఆయన అన్నారు. జనసేన పార్టీ కార్యకర్తలు చప్ప రమేష్, అల్లు శంకరరావు, గొట్టాపు వెంకటేష్, వెంపడాపు సుగుణేశ్వరరావు, సింగనాపురి బంగారయ్య, మండల జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమావేశంనకు హాజరైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు



కురుపాం, జూలై 23 ప్రభాతవార్త

టీడీపీ పార్టీ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి నా ధన్యవాదాలు కురుపాం నియోజకవర్గటీడీపీ పార్టీ యువనేత వైరిచర్ల వీరేష్‌చంద్రదేవ్ అన్నారు. ఆదివారం కురుపాం తన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం నకు భారీ హాజరైన తెలుగుదేశం పార్టీ శ్రేణులకు కురుపాంలో ఏకతాటి పైకి తెలుగుదేశం నాయకుల ఉండి విజయంనకు కషి చేయాని కోరారు.కార్యక్రమానికి తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తోయక జగదీశ్వరి హాజరయ్యారు. ప్రతి మండలం నుంచి టీడీపీ పార్టీ శ్రేణులు , కార్యకర్తలు ఈ కార్యక్రమంలో బారీగా హాజరయ్యారు. కురుపాంలో ఈ సమావేశంలో టీడీపీ పార్టీ గెలుపునకు పునాదని హాజరైన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం తానూ అహర్నిశలు కృషి చేస్తానని, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.నియోజకవర్గంలో ఉన్న సమస్యలపై రానున్న రోజుల్లో బలంగా పోరాడుదామని ఈ సందర్భంగా ఆయన తెలుగుదేశం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంనకు మాజీ ఎంపి వైరిచర్ల ప్రదీప్‌దేవ్ పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## మజ్జి నరసింగరావుకు ఘన నివాళి

విజయనగరం, జూలై 23 ప్రభాతవార్త

జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు తండ్రి, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు మామ స్వర్గీయ మజ్జి నరసింగరావు మృతి నేటికి 11 రోజులు కావస్తున్న సందర్భంగా 11వ రోజు పెద్దకర్మ కార్యక్రమం సందర్భంగా మెట్రో కన్వెన్షన్ హాల్లో నరసింగరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన వారిలో ఉప ముఖ్యమంత్రి పీడక రాజన్నదొర, ఐటిశాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి, మాజీ వ్యవసాయశాఖ మంత్రి కురసాల కన్నబాబు, ఎం.పిలు బెల్లాన చంద్రశేఖర్, ఎంవివి సత్యనారాయణ, విశాఖపట్నం మేయర్ గొలగాని హరి వెంకటరకుమారి, ఎమ్మెల్యేలు శంబంగి వెంకట చినప్పలనాయుడు, అలజంగి జోగారావు, కడుబండి శ్రీనివాసరావు, కంబాల జోగులు, అన్నంరెడ్డి ఆదీప్‌రాజ్, రెడ్డి శాంతి, విశ్వసరాయి కళావతి, ఎమ్మెల్సీలు డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు, ఇందుకూరి రఘురాజు, పాలవలస విక్రాంత్, పాకలపాటి రఘువర్మ, ఎన్ఆర్ఇడిసిఎపి చైర్మన్ కేకే రాజు, డిసిసిబి చైర్మన్ వేచలాపు చినరామునాయుడు, డీసిఎంఎస్ చైర్మన్ అవనాపు భావన, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, వివిధ హోదాల్లో ఉన్నప్రజాప్రతినిధులు,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కృష్ణమాస్టర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎం.పి

తెర్లాం, జూలై 23 ప్రభాతవార్త



ఇటీవల హత్యకాబడిన యెగిరెడ్డి కృష్ణమాస్టర్ కుటుంబాన్ని విజయనగరం పార్లమెంటు సభ్యుడు బెల్లాన చంద్రశేఖర్ ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబాన్ని ఓదార్చారు.కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట వైస్‌ఎంపిపి చెపేన సత్యనారాయణ, వైఎస్సార్ సిపి నాయకులు ఉన్నారు.

## నేడు నిరసన ధర్నా కార్యక్రమం

జామి, జూలై 23 ప్రభాతవార్త

మండలంలోని కుమరాం గ్రామం మెయిన్ రోడ్డు వద్ద సుగర్ ఫ్యాక్టరీ ఆవరణలో ఫ్యాక్టరీ తెరవమని లోక్‌సత్తా పార్టీ ఆధ్వర్యంలో లోక్‌సత్తా, జనసేన, టీడీపీ, సిపిఐ, సిపిఎం పార్టీలు వాళ్ల దర్నా,నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కాబట్టి ప్రతీ ఒక్క జనసేన నాయకులు, జనసేన కార్యకర్తలు వచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆగ్రహారం గ్రామ నాయకులు పి.ఆర్ వర్మ,వారిది స్వామినాయులు పేర్కొన్నారు.

## 1278 సవరణ దరఖాస్తులు అందాయి

పార్వతీపురం, జూలై 23 ప్రభాతవార్త

పార్వతీపురం నియోజకవర్గస్థాయి ఇంటింట ఓటరు సర్వేలో భాగంగా ఇప్పటి వరకు 1278 సవరణ దరఖాస్తులు అందాయని పార్వతీపురం నియోజకవ్గ ఎన్నికల నమోదు అధికారి, ఆర్డీఒ కె.హేమలత తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటరు సమ్మరీ రివిజన్‌లో హౌస్‌టు హౌస్ సర్వే ద్వారా ఓటరు జాబితాలో ఉన్న తప్పిదాలను డోర్ నెంబర్ ఓ ఉన్నవి, జంక్ క్యారెక్టర్స్ ఉన్నవి, ఒకే ఇంటిలో పది మంది కనాన ఎక్కువ మంది ఓటర్లు ఉన్నట్లుగా గాని, వాస్తవంగా వేరే కుటుంబాలుగా ఉన్నట్టువంటి ఓటర్లను గుర్తించి సరిచేయడానికి, రెండు శాతం కన్నా ఎక్కువగా తొలగింపులు జరిగిన పోలింగ్ కేంద్రాల వద్ద తప్పిదాలు ఏమైనా ఉన్నాయా లేవా అని చూడటానికి, ఇప్పటివరకు ఓటరుగా నమోదు కాని యువతను గుర్తించి వారికి ఓటు హక్కు కల్పించడానికి ఆదివారం బూత్‌స్థాయి అధికారుల ద్వారా సర్వే చేయడం జరిగిందని ఆమె వివరించారు. ఈ సర్వే ప్ర క్రియ పరిశీలించడానికి తహశీల్దార్లు ఆకస్మిక తనిఖీలు చేపట్టారని చెప్పారు. బిఎల్ఒల పనితీరు మెరుగుపడేలా ఇదివరకే శిక్షణ తరగతులను నియోజకవర్గ, మండలస్థాయిలో జరిగాయన్నారు. ప్రతిరోజు బిఎల్ఒలు సర్వేను పురస్కరించుకుని పురోగతిపై ప్రతి రోజు సమీక్ష నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

## మిత్రుడి వర్ధంతిని పురస్కరించుకుని...

### స్వచ్ఛంద రక్తదానం చేసి.. ఆదర్శంగా నిలిచిన యువకులు


నెల్లిమర్ల, జూలై 23 ప్రభాతవార్త



మరణించిన మిత్రుడు, ఉపాధ్యాయుడు కాకర్ల గుణశేఖర్ పేరిట వారంతా సామాజిక సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మిత్రుడి స్మాంకంగా పది మందికి సహాయ పడాలని వారంతా సంకల్పించారు. ఆదివారం జరిగిన మిత్రుడి 9వ వర్ధంతిని పురస్కరించుకుని వారంతా స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని నిర్వహించి పలువురి నుంచి ప్రశంసలు పొందారు. ఈ కార్య క్రమానికి నగర పంచాయతీలోని జరజాపుపేటకు చెందిన మిత్రమా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మద్దిల త్రినాథ శ్రీకృష్ణ ,సంఘం ప్రతినిధులు, ప్రధాన పాత్ర పోషించగా, అదే గ్రామానికి చెందిన సాధన యువజన సంఘం ప్రతినిధులు సహకరించారు.ఈ కార్యక్రమం ఆదివారం విజయనగరంలోని ఎన్‌విఎన్ బ్లడ్ బ్యాంకు లో నిర్వహించి స్వర్గీయ గుణశేఖర్‌కు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్వర్గీయ గుణశేఖర్ మిత్రులుతో పాటు ఉపాధ్యాయులు, యువకులు మొత్తం 20 మంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం విశేషం.ఈ కార్యక్రమంలో 49వ సారి రక్తదానం చేసిన ఉపాధ్యాయుడు కొత్తల శంకరరావు ఎన్‌విఎన్ బ్లడ్ బ్యాంకు సిబ్బంది, సహచర ఉపాధ్యాయులు, మిత్రులు ఘనంగా సత్కరించారు. ఈ కార్య క్రమంలో మాతృభూమి సేవా సంఘం అధ్యక్షుడు గోపాలరావు శిబిరం నిర్వాహకులు మిత్రమా వెల్ఫేర్ అసోసియేషన్ సేవలను కొనియాడారు. మిత్రుని వర్ధంతిని పురస్కరించుకుని రక్తదానం తరహా సామాజిక సేవా కార్యక్రమం చేయడం గొప్పవిషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మిత్రమా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మద్దిల త్రినాథ శ్రీకృష్ణ, సభ్యులు కంటుబోతు గౌరి, కళ్యాణ్ చక్రవర్తి, జగ్గిన్ని తిరుపతిరావు,ఉపాధ్యాయులు హరి మోహన్, ఎ.సురేష్, ఎం.శ్రీను,పి.హరి, వి.శంకరరావు ,కె.బాలకృష్ణ, పి.శ్రీను, ఎస్.శ్రీను బృందం సాధన యువజన సంఘం అధ్యక్షుడు పోలుబోతు దుర్గాప్రసాద్, సంఘం సభ్యులు పసుమర్తి వెంకటరమణ, అప్పలరాజు, ఎం.రాంబాబు,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య శ్రీరామ పాదుకలకు రామతీర్థంలో ప్రత్యేక పూజలు


నెల్లిమర్ల, జూలై 23 ప్రభాతవార్త



అయోధ్యలో నిర్మాణం జరుగుతున్న దివ్య రామమందిరంలో ప్రతిష్టించనున్న స్వామి వారి వెండి పాదుకలకు ప్రసిద్ద పుణ్యక్షేత్రం రామతీర్థంలో ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ పాదుకలను అయోధ్యకు చెందిన చల్ల శ్రీనివాసశాస్త్రి పది కిలోల వెండితో కోయంబత్తూరులో చేయించి దేశంలోని అన్ని ప్రధాన ఆలయాల్లోనూ అర్చనలు జరిపిస్తున్నారు. ఇందులో భాగంగా రామతీర్థం తీసుకుని వచ్చి రామస్వామి వారి దేవస్థానం ప్రధాన ఆలయంలోనూ, బోడికొండపై ఉన్న కోదండరామాలయంలోనూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అర్చనలు చేయించారు. అనంతరం కొత్తపేటలోని రమాసహిత సత్యనారాయణస్వామి ఆలయంలో కూడా ఈ పాదుకలకు ఆలయ ధర్మకర్త సురేష్ కొండేటి ఆధ్వర్యంలోనూ, నెల్లిమర్లలో నూతనంగా నిర్మించిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధర్మకర్త బ్రహ్మదేవ కేశవరావు ఆధ్వర్యంలోనూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పాదుకలను తెచ్చిన చల్లా శ్రీనివాసశాస్త్రితో పాటు సుదర్శనం విజయ్‌కుమార్, కేశవరావు,సురేష్, రేగాన గోవిందరావు,ముంతా ప్రసాదరావు,భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలగంగాధర్ తిలక్ 166వ జయంతి

విజయనగరం టౌన్, జూలై 23 ప్రభాతవార్త



తమన్నా పౌండేషన ఆధ్వర్యంలో ఆదివారం నవజీవన్ వృదాశ్రమం, పేదవిద్యార్థుల వసతి గృహంలో నేడు బాల గంగాధర్ తిలక్ 166వ జయంతి పూలతో నివాళులు అర్పించి నిర్వ హించడమైంది. ముఖ్య అతిథిగా జిల్లా సైనిక సంక్షేమ అధికారి మజ్జి కృష్ణారావు మాట్లాడుతూ నేటి యువతకు జాతీయ నాయకుల జీవిత చరిత్రల మార్గదర్శకాలు ఉనానయి. వాటిని అనుసరించి వారి జీవితాలను దేశాభివృద్ధికి సమర్పించాలన్నారు. పౌండేషన్ అధ్యక్షుడు బొడ్డేపల్లి రామకృష్ణరావు, పౌండేషన్ సభ్యులు బాలరాజురావు, రమణ, హాస్టల్ మేనేజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లాసంగా....ఉత్సాహంగా

## అపురూపంగా సాగిన శ్రీరాం పూర్వవిద్యార్థుల ఆత్మీయ కలయిక

గరివిడి, జూలై 23 ప్రభాతవార్త



గత మధుర స్మృతుల సమాగమ సౌరభం పేరిట నిర్వహించిన శ్రీరాం ఉన్నత పాఠశాల 1985 బ్యాచ్ పూర్వవిద్యార్థుల ఆత్మీయ కలయిక అపురూపంగా సాగింది. ఎక్కడెక్కడో స్థిరపడి అందరూ తాము చదువుకున్న ఊరు, విద్యాభ్యాసం చేసిన పాఠశాల ప్రాంగణాన్ని చూసి పులకించి పోయారు తమకు విద్యాబుద్ధులు నేర్పిన చదువుల తల్లి సరస్వతి ఒడిలో కాసేపు సేదతీరిన పూర్వ శ్రీరాం విద్యార్థులు పరవశించి పోయారు. 38 ఏళ్ల గత మధుర స్మృతులను వారు నెమరు వేసుకుని ఆనందపరవశులయ్యారు. 110 మంది పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై ఆదివారం కలిసి ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకుని సంతోషంతో ఉబ్బితబ్బిబ్బయ్యారు. తాము విద్యాభ్యాసం చేసిన ఐ.బి.గరివిడి (శ్రీరాంనగర్) గడ్డను చూసిన వారంతా ఒకింత ఉద్వేగానికి లోనయ్యారు. మరింత ఆనందబాష్పాలను రాల్చారు. అప్పటి సొగసులు లేని గరివిడిని చూసి బాధపడ్డారు. మా బడి లేదని దిగులు చెందారు. అయినా ఆత్మీయ పలకరింపులు, ప్రేమాభిమానాలు, కరచాలనాలతో వారు ఒరేయ్....ఒసేయ్.. ఎలా ఉన్నావ్?,ఏమి చేస్తున్నావ్? అంటూ 38 ఏళ్ల గతాన్ని గుర్తుచేసుకుని పులకరించిపోయారు. శ్రీరాం ఉన్నత పాఠశాల 1985 పూర్వ విద్యార్థులు ఫేకర్ వ్యవస్థాపకులు దుర్గా ప్రసాద్ షరాఫ్, ఆర్.కె.షరాఫ్ లను స్మరించుకుని వారి చిత్ర పటాలకు పూలమాలలు వేశారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను తలచుకుని ,జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.గురువులకు వందనాలు అర్పించిన విద్యార్థులు గత సంఘటనలను గుర్తుచేసుకున్నారు పూర్వ విద్యార్థుల సంఘ ప్రతినిధులు ఉప్పు శ్రీనివాసరావు, జెడ్పిటిసి వాకాడ శ్రీనివాసరావు, వప్పల శ్రీనివాసరావు,కనకేశ్వరరావు,కబాల ఉమామహేశ్వరరావు, బురిడి ఆనంద్, రమేష్, రాంభట్ల జ్యోతి తదితరుల సారధ్యంలో కార్యక్రమం దిగ్విజయంగా జరిగింది.

# కురుపాంలో మహాశక్తి చైతన్యయాత్ర

కురుపాం, జూలై 23 ప్రభాతవార్త



తెలుగుదేశంపార్టీ మహిళల కోసం ఏర్పాటు చేసిన మహాశక్తి చైతన్యయాత్ర కురుపాం నియోజకవర్గం కేంద్రంలో ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని మహాశక్తి చైతన్య రథం నియోజకవర్గకేంద్రమైన కురుపాంలో పూజాదికార్యక్రమాలు నిర్వహించి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ తోయక జగదీశ్వరి ప్రారంభించారు. నియోజకవర్గ కేంద్రంలో స్థానిక గాంధీనగర్ వీధిలో నియోజకవర్గ మహిళా నాయకులతో కలిసి ఇంటింటికి తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోలో గల మహాశక్తి సంక్షేమ పథకాలపై ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కురుపాం నియోజకవర్గంలో గల అందరూ మహిళా నాయకులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు, మండల పార్టీఅధ్యక్షులు, రాష్ట్రకమిటీ, అనుబంధ కమిటీ సభ్యులు, పార్లమెంటుకమిటీ, అనుబంధ కమిటీ సభ్యులు, నియోజకవర్గ అనుబంధ కమిటీ సభ్యులు, మండల కమిటీ, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, యూనిట్ ఇన్‌ఛార్జిలు,బూత్ ఇన్‌ఛార్జిలు, టీడీపీ పార్టీ అభిమానులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పంటల్లో పోషక లోపాల నివారణకు మీనామృతం దోహదం

గుర్ల, జూలై 23 ప్రభాతవార్త



పంటల్లో పోషక లోపాలు నివారణకు మీనామృతం దోమం పడుతుందదని ప్రకృతి వ్యవసాయ ప్రతినిది సూర్యకుమారి తెలిపారు. ఆదివారం వల్లాపురం గ్రామంలో ఉన్న రైతులకు చేప వ్యర్థాలతో మీనామృతం ద్రావణం తయారీ విధానం వివరించారు. గ్రామంలో ప్రకతి వ్యవసాయ పద్దతుల్లో తయారు చేసిన కషాయాలు ద్రావణాలు కూరగాయల విత్తనాలు, సంబంధిత ఉత్పత్తులు షాపు ప్రారంభించారు. రైతులందరికీ అందుబాటులో అన్ని రకాల కషాయాలు రైతులకు విక్రయిస్తారని రైతులు సది ్వనియోగం చేసుకోవాలని సూచించారు. మీనామృతం ద్రావణం తయారీకి కావాల్సి న పదార్థాలు నాలుగు కేజిల బెల్లం నాలుగు కేజీల చేపల వ్యర్థాల 1:1 నిష్పత్తిలో తయారు చేసుకోవాలి. నాలుగు కేజి చేపల వ్యర్థాలలో నాలుగు కేజిల బెల్లంను పొరలుగా కలిపి ప్రతిరోజూ కలపాలి. పైన పలుచని గుడ్డ కట్టాలి పదిహేను రోజులకు తయారవుతుంది. వాడే విధానం రెండు లీటర్ల మీనామృతం ప్లస్ ఐదు లీటర్లు ఆవు మాత్ర కలిపి వంద లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి, ద్రావణం ఉపయోగాలు 1 పోషకలోపాలు వల్ల ఎదుగుదల లేనప్పుడు వాడితే ఎదుగుదల బాగుంటుంది. పంటలో వ్యాధి నిరోధకశక్తి పెరుగి పంట ఆరోగ్యంగా ఉంటుంది. గింజ నాణ్యత, బరువు పెరుగుతుంది. పంట దిగుబడి పెరుగుతుందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

# సమాజ అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు తోడ్పాటు అందించాలి

విజయనగరం టౌన్, జూలై 23 ప్రభాతవార్త



సమాజ అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు తోడ్పాటును అందించాలని సీనియర్ న్యాయవాది పల్లంట్ల వెంకట రామారావు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని కనపాక యూత్ హాస్టల్లో పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విశ్వకళాపరిషత్, నా ఊరు విజయనగరం, వనితి వాకర్స్క్లబ్,గురజాడ బ్రాహ్మణ సమాఖ్య,తిలక ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఈ వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, సాగునీటి చెరువుల ప్రాముఖ్యత, సమాజంపై అవినీతి ప్రభావం అనే అంశాలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి వారిని సమాజం పట్ల జాగృతి గావించడం హర్షణీయమన్నారు. కరోనా కష్టకాలంలో స్వచ్ఛంద సంస్థలు అందించిన సేవలు వెలకట్టలేనివని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పార్వతీపురానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తి, రచయిత్రి కుసుమంచి శ్రీదేవి, మ్యూజికల్ డైరెక్టర్ వి.వి.ఆర్.రాజా, లిఫ్టింగ్ హ్యాండ్స్ సంస్థ అధ్యఓఉడు కంది గౌరీశంకర్‌లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్‌క్లబ్ డిప్యుటీ గవర్నర్ మూళ్ళపూడి సుభద్రాదేవి, గురుస్వామి కందాల సాయిబాబా, చింతలపూడి త్రినాదరావు, కొత్ల ఎర్రినాయుడు, మమ్ముల తిరుపతిరావు, తదతరులు పాల్గొన్నారు.

# ఐటిడిఎలో స్పందన

సీతంపేట, జూలై 23 ప్రభాతవార్త

స్థానిక ఐటిడిఎ కార్యాలయంలో ప్రతీ సోమవారం మాదిరిగానే నేడు కూడ స్పందన కార క్రమం యథావిధిగా నిర్వహించనున్నట్లు ఐటిడిఎ వర్గాలు తెలిపాయి.వివిధ సమస్యల పరిష్కారం కోసం గిరిజనులు స్పందన కార్యక్రమాన్ని వినియోగించుకోవొచ్చునని తెలిపారు.నేటి స్పందన కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాల అధికారులందరు అందుబాటులో ఉంటారని,గిరిజనులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# పర్యాటక ప్రాంతాల్లో సందడి

సీతంపేట, జూలై 23 ప్రభాతవార్త

మన్యంలోని పర్యాటక ప్రాంతాల్లో వీకెండు ఆదివారం సందడి వాతావరణం నెలకొంది.పర్యాటక ప్రాంతాలైన సున్నపుగెడ్డ,ఎన్‌టిఆర్ అడ్వంచర్ పార్క్,మెట్టుగూడ జలపాతం వద్ద పర్యాటకులు రద్దీ నెలకొంది. వర్షాలు విస్తారంగా కురుస్తుండడంతో జలపాతాల అందాలను తిలకించేందుకు అధికసంఖ్యలో పర్యాటకులు ఉత్సా హం చూపిస్తున్నారు.అలాగే ఆడలీ వ్యూపాయింట్ అందాలు కూడ పర్యాటకులను ఆకట్టుకుంటున్నాయి.

# క్రీడాకారులకు తగిన ప్రోత్సహం : కోలగట్ల

విజయనగరం టౌన్, జూలై 23 ప్రభాతవార్త



క్రీడలకు, క్రీడాకారులకు తగిన ప్రోత్స హం అందిస్తున్నామని ఏపీ శానన ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు.బాక్సి ంగ్ పోటీలలో ప్రతిభ చూపి రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులను ఆదివారం తన నివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన అభినందించారు. ఈ సందర్భంగా పతకాలు, ప్రశంసా పత్రాలు సాధించిన క్రీడాకారులతో మాట్లాడి వారు సాధించిన విజయాలను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించి జిల్లాకు, మన రాష్ట్రానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. సెట్విజ్ సీఈఒ రాంగోపాల్ మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ అండర్ -13,17,19 విఆగాలతో పాటు 75-80 కేజీల విభాగం యూత్ చాంపియనిషప్ పోటీల్లో జిల్లా క్రీడాకారుల ప్రతిభ చూపారని తెలిపారు. అరుణాచల్ ప్రదేశ్, రాజమండ్రి విజయవాడ, సిక్కిం తదితర ప్రాంతాల్లో జరిగిన పోటీల్లో గోల్డ్, బ్రాంజ్, సిల్వర్ పతకాలు సాధించారని వివరించారు. కార్యక్రమంలో నాయకులు కంటుభుక్త తవిటిరాజు, క్రీడా అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మన్యంలో మత్తుపదార్థాల దందా



## పట్టించుకోని ఎస్ఇబి .. చోద్యం చూస్తున్న పోలీసులు

సీతంపేట, జూలై 23 ప్రభాతవార్త

ప్రశాంతతకు మారుపేరుగా ఉన్న సీతంపేట మన్యం ప్రాంతంలో నిషేదిత మత్తు పదార్దాలు అలజడి సృష్టిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మత్తు పదార్థాలను నిషేదించినప్పటికి విచ్చలవిడిగా మత్తుపదార్థాలు మన్యం ప్రాంతంలో దొరకడంతో యువత పెదదోవపడతున్నారు.మండల కేంద్రం సీతంపేటతో పాటు చుట్టుప్రక్కల ప్రాంతాలైన దోనుబాయి,పొల్ల,కుసిమి,పూతికవలస తదితర గ్రామాల్లోని దుకాణాల్లో నిషేదిత పదార్థాలైన ఖైనీ,గుట్కా,ఫైవ్ థౌంజండ్,పొడియా వంటి ప్రాణాంతకమైన మత్తు పదార్థాలు ఇష్టారాజ్యంగా అమ్ముతున్నారు.దీంతో గ్రామాల్లోని యువత ఈ మత్తు పదార్థాలకు బానిసలై వారి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు.గిరిజన ప్రాంతాల్లో ఎక్కువ శాతం యువత ఇటువంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి నోటి క్యాన్సర్,గుండె సంబంధిత వ్యాధుల బారినపడి మరణిస్తున్నారు.గత ఏడాది అప్పటి ఐటిడిఎ పీవో చేమకూరి శ్రీధర్ ఈ మత్తుపదార్థాల పై పెద్దఎత్తున ఉద్యమం చేపట్టారు. మత్తు పదార్థాలను విక్రయించే వ్యాపారులపై ఉక్కుపాదం మోపారు.మండల కేంద్రం సీతంపేటలోని దుకాణాల్లో దాడులు చేయించి మత్తుపదార్థాలను విక్రయించే వ్యాపారుల నుండి ఫైన్‌లతో పాటు వారి లైసెన్స్‌లను రద్దుచేయించారు.అలాగే ఒక్కసారి దాడుల్లో పట్టుబడిన వ్యాపారులు మళ్లీ మత్తు పదార్థాలను విక్రయిస్తు పట్టుబడితే వారి దుకాణ లైసెన్స్‌లను రద్దుచేయడంతో పాటు రూ.1లక్ష వరకు ఫైన్‌లను వేయించారు. దీంతో అప్పట్లో వ్యాపారస్తులు ఈ మత్తుపదార్థాలను విక్రయించడానికి సాహసించేవారు కాదు. ఆయన బదిలీ అనంతరం మరల మన్యంలో ఈ మత్తుపదార్దాల అమ్మకాలు ఊపందుకున్నాయి. రహస్యంగానే కాకుండా పబ్లిక్‌గా దుకాణాల్లో ఈ మత్తు పదార్థాలను విక్రయించడం మొదలుపెట్టేసారు.

### పట్టించుకోని ఎస్ఇబి అధికారులు...

మత్తుపదార్థాల విక్రయాలు,రవాణాను అరికట్టాల్సి న ఎస్ఇబి అధికారులు ఏమి పట్టనట్లు వ్యవహరించడంతో వ్యాపారులు వారి ఇష్టారాజ్యంగా ఈ మత్తుపదార్థాల విక్రయాలు జరుపుతున్నారు. మన్యం ప్రాంతానికి సమీపంలో ఉన్న ఒరిస్సా నుండి ఈ ప్రాణాంతకమైన మత్తు పదార్థాలను వ్యాపారులు వారి స్వలాభం కోసం తీసుకువచ్చి పబ్లిక్‌గానే విక్రయాలు జరుపుతున్నారు.ఇంత జరుగుతున్న సంబంధింత ఎస్ఇబి శాఖ ఈ మత్తుపదార్థాలను అరికట్టడంలో ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు ఏజెన్సీలో వినిపిస్తున్నాయి.అంతేకాకుండా నాటుసారా వంటకాలు సైతం గిరిజన గ్రామాల్లో విస్తారంగా జరుగుతున్నాయి.దీని పై కూడ ఎస్ఇబి అధికారులు ఏమి పట్టనట్టు వ్యవహరించడంతో నాటుసార వంటకాలు,విక్రయాలు,రవాణా వంటివి పబ్లిక్‌గానే జరుగుతున్నాయి.

### పోలీస్‌శాఖది అదే తీరు..

సీతంపేట ఏజెన్సీలో మత్తుపదార్థాలు విక్రయాలు ఇష్టారాజ్యంగా జరుగుతున్న అటు ఎస్ఇబి ఇటు పోలీస్‌శాఖ ఏమి పట్టనట్లు వ్యవహరించడం పై పలు సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.గడచిన ఏడాదిన్నర కాలంగా ఎస్ఇబి,పోలీస్‌శాఖల రికార్డుల్లో మత్తుపదార్థాలు పట్టుబడినట్లు ఒక్కకేసు నమోదు కాలేదంటే ఈ రెండు శాఖల పర్యవేక్షన ఏవిధంగా ఉందో ఇట్టే అర్థమౌతోంది.ఏజెన్సీ ప్రాంతంలో ఏ దుకాణాల్లో చూసిన ఈ నిషేధిత మత్తు పదార్థాలు గుట్టలు,గుట్టలుగా కనిపిస్తున్నాయి.వారు యదేచ్ఛగా విక్రయాలు చేస్తున్నప్పటికి పట్టించుకునే నాధుడే కరువయ్యాడనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఇకనైనా ఎస్ఇబి,పోలీస్‌శాఖల సిబ్బంది ఈ మత్తుపదార్థాలను నివారించడంలో ప్రత్యేక చర్యలు తీసుకోకుంటే యువత భవిష్యత్తు మరింత నాశనం అయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

### ఎస్ఇబి సిఐ వివరణ..

సీతంపేట ఏజెన్సీలో మత్తుపదార్థాల విక్రయాలకు సంబంధించి ఎస్ఇబి సిఐ గోపాలక్రిష్ణ వద్ద ప్రభాతవార్త వివరణ కోరగా ఆయన ఈవిధంగా సమాధానమిచ్చారు.నిషేధిత మత్తు పదార్థాలను విక్రయించడం చట్ట వ్యతిరేక చర్య అని దీని పై ప్రత్యేక నిఘాపెట్టి మత్తు పదార్థాల విక్రయాలను నిషేదించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.అయితే ఈ మత్తుపదార్థాల నిషేదానికి సంబంధించి కోర్టు నుండి కొన్ని స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని వాటిని పరిశీలించిన పిదప వీటి నిషేధానికి చర్యలు తీసుకుంటామని ఎస్ఇబి సిఐ గోపాలక్రిష్ణతో పాటు సీతంపేట ఎస్సై నీలకంఠరావు వివరణ ఇచ్చారు.

# క్రీడల్లో సత్తా చాటిన కెవీ విద్యార్థిని

విజయనగరం టౌన్, జూలై 23 ప్రభాతవార్త



ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఏపి, తెలంగాణ కేంద్రీయ విద్యాలయ సంఘటన రీజనల్ క్రీడా పోటీల్లో విజయనగరానికి చెందిన కేంద్రీయ విద్యాలయ విద్యార్థినీ సత్తాచాటింది. అండర్ -17 విభాగంలో 9వ తరగతి చదువుతున్న పి.విశ్వకృప డిస్కస్ త్రోలో బంగారు, రిలేలో కాంస్య పతకాలు సాధించింది. ఈ సందర్భంగా ఆదివారం ఏపి శాసనసభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి ఆయన నివాసం వద్ద మర్యాద పూర్వకంగా కలిశారు. ఆమె సాధించిన విజయాలను అడిగితెలుసుకున్న కోలగట్ల ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్‌లో ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ మరిన్ని పతకాలు సాధించాలని, తద్వారా ఈ ప్రాంతానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఎప్పుడు ఈ అవసరం వచ్చినా తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

# ఈ నెల 24న రైతు ఉత్పత్తిదారుల కేంద్రం ప్రారంభం

వీరఘట్టం, జూలై 23 ప్రభాతవార్త

మండలం పరిధిలోని యు.వెంకంపేట పంచాయతీ పరిధి వెంకమ్మ సాగరం వద్ద గల రూ.15లక్షలతో నిర్మించిన రైతు ఉత్పత్తిదారుల సంస్థ కేంద్రాన్ని ఈ నెల 24వ తేదీన ప్రారంభించనున్నట్లు రైతు ఉత్పత్తిదారుల సంఘం మండల అధ్యక్షులు గొర్రెల బలరాం నాయుడు, ఎఫ్‌పిఓ సిసి వై.ఆనంద్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. ప్రారంభ ఉత్స వానికి పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్, పాలకొండ సబ్‌కలెక్టర్ నూరళ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే వి.కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

# 25న తూడిలో జగనన్న సురక్ష

వీరఘట్టం, జూలై 23 ప్రభాతవార్త

మండలంలోని తూడి, బిటివాడ గ్రామాల్లో ఈ నెల 25వ తేదీన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ జి.జయంతిప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు సమయం పాటించి ఉదయం 10 గం.కు హాజరు కావాలని ఆయన కోరారు.

# 24న ఉచిత కంటి వైద్యశిబిరం

వీరఘట్టం, జూలై 23 ప్రభాతవార్త

మండలంలోని చిటిపూడివలస గ్రామ జంక్షన్ వద్ద గల శ్రీసత్యసాయి నిత్య అన్నపూర్ణ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించినట్లు నిర్వాహకులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖపట్నంకు చెందిన శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించనున్నామని దీర్ఘకాలిక కంటి రోగులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని నిర్వాహకులు కోరారు.

# విద్యార్థులు దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలి

రేగిడి, జూలై 23 ప్రభాతవార్త



విద్యార్థులు దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని సత్యసాయి ప్రతినిధి ఎన్.వి.రమణ అన్నారు. ఈ మేరకు ఆయన రేగిడి మండల స్థానిక అధికారులతో మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతి పాఠశాలలో ప్రతి కాలేజీలలో విద్యార్థులకు సమావేశాలు ఏర్పాటు చేసి వారిలో స్ఫూర్తిని తీసుకు వస్తూ విద్యార్థులు చైతన్యపరిచే విధంగా సమావేశాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యతో పాటు ఆధ్యాత్మిక విద్యను కూడా విద్యార్థులు నేర్చుకోవాలని, విద్యార్థులు మార్కులతో పాటు రిమార్కులు రాకుండా చూసుకోవాలని దేశానికి పేరుప్రఖ్యాతలు తీసుకు వచ్చే విధంగా విద్యార్థులు అడుగులు వేయాలని ఈ విషయాలను విద్యార్థులు గ్రహించాలని తెలిపారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వాగ్దేవి పూజలు

రాజాం, జూలై 23 ప్రభాతవార్త



వాసవి క్లబ్ మన రాజాం సారధి మరియు వనిత క్రాంతి కిట్టు ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి కళ్యాణ మండపంలో ఒకటో తరగతి చిన్నారుల నుండి పదో తరగతి సుమారుగా 500 మంది విద్యార్థుల చేత కోటి కుంకుమార్చన, శ్రీసరస్వతి దేవి చక్ర సహిత కుంకుమార్చన పూజలు ఆలయ పురోహితులు గజకాక్ష నరసింగరావు చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆర్యవైశ్య సేవా సంఘం గౌరవ అధ్యక్షులు గ్రంధి హరిబాబు పంతులు, వాసవి మహిళా మండలి అధ్యక్షులు కొత్త రత్నకుమారి చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన జరిగింది. ఇందులో భాగంగా కోలాటం, వేషధారణ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వాహకులు ఘనంగా జరిపించారు. మన రాజాం సారధి కమిటీ సభ్యులు క్రాంతి కిట్టు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీవాసవి కలింగ వైశ్య సంఘం, బొబ్బిలి కమిటీ ఎన్నికలు

బొబ్బిలి, జూలై 23 ప్రభాతవార్త

శ్రీవాసవి కలింగ వైశ్య సంఘం, బొబ్బిలి కమిటీ ఎన్నికలు జరగాయి. ఒకటవ అధ్యక్షుడుగా గెంబలి హరి రామ శంకరరావు, రెండవ అధ్యక్షుడిగా గెంబలి శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెట్ నారంశెట్టి శ్రీనివాసగుప్తా, సెక్రటరీగా వారణాసి రామ గణేష్, జాయింట్ సెక్రటరీ కెంగు శ్రీనివాసరావు, ట్రెజరర్ గుడ్ల సూర్యనారాయణ గుప్తా, అధ్యక్షులుగా సుంకరి సాయి రమేష్, బోగి రత్న మానిక్యాలరావు, తంగుడుగురునాత్‌రావు నియమితులయ్యారు.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

## రౌండ్ టేబుల్ సమావేశంలో గిరిజన సంఘాల తీర్మానం

గుమ్మలక్ష్మీపురం, జూలై 23 ప్రభాతవార్త



వచ్చేనెల ఆగస్టు 9వతేదీన ఎల్విన్‌పేట క్రికెట్ క్రీడా మైదానంలో జరగబోవు ప్రపంచ ఆదివాసీ దినోత్స వం వేడుకలను జయప్రదం చేయాలని పలు గిరిజన సంఘాల నేతలు పిలుపునిచ్చారు. ఆదివారం ఎల్విన్‌పేటలోని గిరిజన సంఘ భవనంలో ఆదివాసీ ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏడు గిరిజన సంఘాలకు చెందిన ప్రతినిధులు పాల్గొని గిరిజన సమస్యలపైన, హక్కులపై దాడులపై పలు తీర్మానాలను చేశారు. ఈసమావేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే జుతాపు జాగృతి సంస్థ ప్రతినిధి కోలక లక్ష్మణమూర్తి మాట్లాడుతూ రాజకీయ, పార్టలకు అతీతంగా గిరిజనులంతా ఏకమైరేపు జరగబోయే ప్రపంచ ఆదివాసీ దినోత్స వ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ వేడుకల్లో గిరిజన హక్కులను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్రప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ఆదివాసీ ఐక్య కార్యాచరణ సమితి జనరల్ సెక్రటరీ మండంగి రమణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన హక్కులను కాలరాస్తున్నాయని ఆరోపించారు. అలాగే గిరిజనులపై దాడులు హింసాత్మక సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన సమస్యలపై హక్కులపై జరుగుతున్న దాడులపై ప్రపంచ ఆదివాసీ గిరిజన మహిళలపై జరిగిన ఘాతకంపై గిరిజన సంఘాల ప్రతినిధులు నిరసన తెలిపారు.ఈ నిరసనలో గిరిజన మహిళలపై అత్యాచారానికి పాల్పడ్డ నిందితులను ప్రదాని మోడీ వెంటనే కలుగుజేసుకుని వారికి సరైన శిక్ష విధించాలని వారంతా డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో గిరిజన ప్రతినిధి నందివాడ కృష్ణబాబు, ఆదివాసీ వికాస్ పరిషత్ ప్రతినిధి పి.లక్ష్మయ్య, ఇరిడి ఎంపిటిసి మల్లేష, దుమ్మంగి సర్పంచ్ క్రాంతికుమార్, ఏపి గిరిజన సంఘం ప్రతినిధులు కె.అవినాష్, సన్యాసిరావు, యుటిఎఫ్ సంఘం నేతలు పత్తిక ప్రసాద్, కూర్మారావు, రమేష్ తదితర గిరిజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మాచరణలో శ్రీ సూర్యపీఠం

పార్వతీపురం, జూలై 23, ప్రభాతవార్త



పార్వతీపురం పట్టణ శివారులో ద్వాదశాదిత్య పంచాయతన శ్రీమత్స వితృ సూర్య పీఠానికి బ్రహ్మశ్రీ వేమకోటి కృష్ణయాజీ చేతుల మీదుగా 1992లో ప్రతిష్ట చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు సూర్యపీఠంలో యజుర్యాగాది క్రతువులు దార్మిక కార్యక్రమాలతో పాటు విశేష రీతిలో జరిగే సూర్య నమస్కారాలకు పట్టణం నుంచే కాక విజయనగరం, శ్రీకాకుళం,విశాఖపట్నం జిల్లాల నుంచి భక్తులు తరలివస్తారు. సూర్యపీఠంలో ఉషాపద్మిని సహిత సూర్యదేవుడికి నిత్య పూజలు జరుగుతాయి. ఇక్కడ నాగదేవత దత్తాత్రేయ, షిర్డీసాయి, నవగ్రహ, అయ్యప్పస్వామి ఆలయాలు ఉండటంతో నిత్యం భక్తుల కళ కనిపిస్తుంటుంది.

# వీర చరిత్రకు దర్పణం : బొబ్బిలి

బొబ్బిలి, జూలై 23, ప్రభాతవార్త



బొబ్బిలి యుద్దం మనరాష్ట్ర చరిత్రలో ఒక ప్రముఖ ఘట్టం. ఇది 1757 జనవరి 24న జరిగిన చారిత్రాత్మక సంఘటన. వంచనకు, వీరత్వానికి మధ్య జరిగిన యుద్ధమది. సువిశాల భారతదేశంలో ఎన్నో పెద్దరాజ్యాలు, వాటి కింద సామంత దేశాలు, సంస్థానాల మధ్య వైరుధ్యాలున్న నేపథ్యంలో ఇరుగుపొరుగు రాజ్యాల మధ్య అసూయ ద్వేషాల ఫలితంగా రక్తపుటేరులు పారిన విషాద యుద్ద సంఘటనే బొబ్బిలి. యుద్ధం పౌరషానికి ప్రతీకగా నిలిచిన బొబ్బిలి వీరగాధలు హరికథ, నాటకం, బుర్రకథ రూపాల్లో తెలుగు ప్రజలను ఉత్తేజ పరుస్తూనే ఉన్నాయి. పరస్పర విద్దేషాఉల ఆత్మహత్యా సదృశ్యమైన సర్వనాశనానికి దారితీస్తాయని, విదేశీ పాలనను హతమార్చడంలో బొబ్బిలి వీరులు చిందించిన ఒక్కొక్క రక్తపుబొట్టు గొడ్డలి పెట్టుగా మారాలని అబిలషించిన తా ంద్ర పాపారాయుడి శౌర్యానికి గుర్తుగా దర్శక నిర్మాత సి. సీతారాం రిపబ్లిక్ ప్రొడక్షన్స్ పతాకంపై మలిచిన చారిత్రాత్మక చిత్రం బొబ్బిలి యుద్ధం. 1964 డిసెంబర్ 4న విడుదలైన ఆ చిత్ర విశేషాలు మీ కోసం.

### వీరోచిత కథ వీర బొబ్బిలి...

బొబ్బిలి, విజయనగరం ఇరుగు పొరుగు సంస్థానాలు డెబ్బై రెండు మాన్యాలకు మన్నే సుల్తానుగా, నాటి హైదరాబాదు నిజాం సలాబత్ జంగ్, విజయనగర ప్రభువు రాజా పూసపాటి విజయరామరాజు (రాజనాల)ను నియమించాడు. బొబ్బిలి సంస్థానానికి అధిపతి రాజా దామెర్ల గోపాలకృష్ణ రంగారావునాయుడు (ఎన్టీఆర్) రంగరావు భార్యమణి మల్లమదేవి (భానుమతి) రాజాం సంస్థానాదీశుడు తాంద్రపాపారాయుడు (ఎస్.వి.రంగారావు) బొబ్బిలి రాజ్యానికి అండగా ఉన్నాడు. విజయరామరాజు తన భార్య రాణి చంద్రాయమ్మ (జయంతి)తో కలిసి బొబ్బిలి రాజకుమారుడు వెంకట రాయల జన్మదిన వేడుకలకు బొబ్బిలికి వస్తాడు. వేడుకల సందర్భంగా జరిగిన మల్లయుద్ధం, కోడిపందాలు పోటీల్లో బొబ్బిలి వీరులు విజయం సాధిస్తారు. విజయరామరాజు ఆసూయతో బొబ్బిలి రాజవంశాన్ని అణగదొక్కాలని అదును కోసం ఎదురుచూస్తుంటాడు. పాపారాయుడు చెల్లెలు సుభద్ర (జమున)కు రంగారావు నాయుని తమ్ముడి వెంగళరాయుడు (సీతారాం)తో వివాహం నిరశ్చయిస్తారు. ఈలోగా ఫ్రెంచ్ జనరల్ బుస్సీ దొర (ముక్కామల) రాజమహేంద్రవరంలో మకాం వేసి బొబ్బిలి రాజుకు కప్పం కట్టాల్సిందిగా తాఖీదులు పంపుతాడు. బొబ్బిలి రాజు తాము సామంతులం కామని, కప్పం కట్టమని కబురు పంపుతాడు. ఈ అవకాశాన్ని అనుకూలంగా మలచుకుని విజయరామరాజు బుస్సీ అనుచరుడు హైదర్ జంగ్ సాయంతో బుస్సీకి బొబ్బిలిపై చాడీలు చెప్పి బొబ్బిలి కోటను జయించి తనకు అప్పగిస్తే మొత్తం పరగణాల మాన్యం తాను చెల్లిస్తానని యుద్ధాని పుసి గొల్పుతాడు. బుస్సీతో రంరాయుడు సంది కోసం చేసిన ప్రయత్నాలు బెడిసికొట్టగా పదుకొండు వేల సైన్యంతో మర ఫిరంగులతో బుస్సీ సేవలు బొబ్బిలి కోటను ముట్టడిస్తాయి. రాజాం మీదుగా సైనికుల్ని అడ్డగించే వ్యూహంతో పాపా రాయుడు రాజంలోనే ఉండిపోతాడు. కానీ బుస్సీ సేవలు అడవి మార్గం గుండా వచ్చి బొబ్బిలి కోటపై దండెత్తుతాయి. బొబ్బిలి వీరులు గట్టిగా ప్రతిఘటించినా ఓటమి ఎదురవుతుంది. కోట లోపలికి ప్రవేశించడంతో బొబ్బిలి కోటలోని వీరులు భార్యలు, తల్లులు, గర్భిణీస్త్రీలు, పిల్లలు, వృద్ధులు తమని తాము కత్తులతో పొడుచుకుని ప్రాణతాత్యం చేస్తారు. ఇది బొబ్బిలి వీరు గాధ వినడంలో అతిశయోక్తి లేదు.



# చిన్న తిరుపతిగా తోటపల్లి


గరుగుబిల్లి, జూలై 23, ప్రభాతవార్త

ఉత్తరాంధ్రలోచిన తిరుపతిగా పేరు గాంచిన తోటపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం భక్తుల కొంగు బంగారంగా సేవలు అందుకుంటోంది. పవిత్రి నాగావళి నది తీరంలో వెలిసిన నాలుగున్నర దశాబ్దాల చరిత్ర కలిగిన ఈ ఆలయంలో వెంకటేశ్వరస్వామి పద్మావతి అమ్మవార్లను దర్శించుకునేందుకు విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం తదతర జిల్లాలతో పాటు ఒడిశా నుంచి వేలాది మంది భక్తులు నిత్యం వచ్చి తమ మొక్కలను తీర్చుకుంటారు. ఆలయ నిర్మాణానికి తోటపల్లి గ్రామానికి చెందిన మార్కొండ కుటుంబీఉలు స్థలాన్ని ఉచితంగా ఇచ్చారు. పలువురు దాతలు ముందుకు వచ్చి విరాశాలులు ఇవ్వడంతో ఆగమ శాస్త్రం ప్రకారం తోటపల్లిలోని నాగావళి నది ఒడ్డున శ్రీ వెంకటేశ్వరస్వామి, పద్మావతి అమ్మవార్ల ఆలయాలను నిర్మించారు. రోడ్డు ప్రమాదంలో లభించిన శ్రీ చెన్నకేశవ స్వామి విగ్రహాన్ని పలు చోట్ల గాట్లు ఏర్పడటంతో ఆ విగ్రహమే నేడు పుట్టుదేవునిగా భక్తుల నుంచి పూజలు అందుకుంటోంది. గాట్లు పడిన విగ్రహం ఆలయాల్లో ప్రతిష్టించేందుకు అవకాశం లేకపోవడంతో విజయవాడలోని శిల్పశాల నుంచి పద్మావతి వెంకటేశ్వర విగ్రహాలను తెప్పించి 1972లో ప్రతిష్టా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

# కూరగా'యా'లు ...?!

## పెరుగుతున్న కూరగాయల ధరలతో సామాన్యుడి విలవిల

విజయనగరం కలెక్టరేట్,జూలై 23 ప్రభాతవార్త



కూరగాయల ధరలు కొండెక్కి కూర్చున్నాయి. టమాటాలు ఠారెత్తిస్తున్నాయి.. మిర్చి ఘాటెక్కిస్తోంది. ఉల్లి కన్నీళ్లు తెప్పిస్తోంది..రోజురోజుకీ పెరుగుతున్న కూరగాయల ధరలతోసామాన్యుడు విలవిల్లాడుతున్నాడు. ఒక్కసారిగా పెరిగిన కూరగాయల ధరలతో సామాన్యులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. కూరల్లో ప్రధానంగా వినియోగించే టమాటా, ఉల్లి, మిర్చి ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. దీంతో కిలో చొప్పున కొందామని బజారు కెళ్లిన వాళ్లు అరకిలోకే పరిమితమవుతున్నారు. మిర్చి,టమాటాల ధరలు ఎప్పుడో సెంచరీ దాటేసాయి. దొండ, బెండ, క్యారెట్ వంటి కూరగాయల ధరలు హాఫ్ సెంచరీకి దగ్గరగా ఉన్నాయి. ఫిబ్రవరి,మార్చి నెలల్లో పడిన అకాల వర్షాలకు పంట తీవ్రంగా నష్టపోయి మార్కెట్‌లో డిమాండ్‌కు తగ్గ సప్లై లేక ధరలు విపరీతంగా పెరిగినట్లు అర్దమవుతోంది. అయితే రాష్టంలో పండుతున్న కూరగాయలను ఇతర రాష్ట్రాలకు సరఫరా చేయడం కూడా కూరగాయల ధరలు పెరగడానికి ఒక కారణం అన్న వాదనలు కూడా వినిపిస్తున్నాయి. వేసవిలో కాసిన విపరీత ఎండలకు కూడా పంటకు నష్టం వాటిల్లి ప్రస్తుతం దరలకు రెక్కలొచ్చాయని చెబుతున్నారు. రైతు బజార్లలో సైతం స్వల్ప తేడాతో దాదాపు బహిరంగ మార్కెట్‌లో ఉన్న ధరలు ఉండడంతో ఏం చేయాలో తెలియక వినియోగదారులు తలలు పట్టుకుంటున్నారు. మాంసాహారులైతే కూరగాయల కంటే చికెన్,మటన్,చేపల వైపు మొగ్గు చూపుతున్నారు. అయితే ఇబ్బడిముబ్బడిగా పెరిగిన ధరలతో ఏం తినాలో తెలీక పేద,మధ్యతరగతి వర్గాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితి జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉండడంతో ప్రభుత్వమే దళారీలను నియంత్రించి ధరల అదుపునకు కృషి చేయాల్సి ఉంది.

# చిన్న వయసులో మధుమేహం



చిన్న వయసులోనే మధుమేహమా ?
ఆహార మార్పుల వల్లనో, వాతావరణం వల్లనో చిన్న వయసులోనే చాలామంది మహిళలు మధుమేహం పాలవుతున్నారు. దాంతో పాటు ఎన్నో ఇతర అనారోగ్య సమస్యలు కూడా వేధిస్తున్నాయి. వీటన్నిటినీ అదుపులో ఉంచేందుకు కొన్ని ఆహార పద్ధతులను పాటించాలంటున్నారు నిపుణులు అవేంటో తెలుసుకుందాం.

**బీన్స్..** మధుమేహం ఉన్నవారికి ఎక్కువగా ఆకలి వేస్తుంటుంది. రిఫైన్డ్ పదార్థాలతో చేసిన ఏ వంటకాలు తిన్నా షుగర్ పెరుగుతుంది. భోజనంలో భాగంగా బీన్స్ తీసుకుంటే దీనిలో ఉన్న పీచువల్ల కడుపునిండినట్టుగా అనిపిస్తుంది. తొందరగా ఆకలి వేయదు.

**బచ్చలి కూర..** ఏ కాలంలోనైనా దొరుకుతుంది. డైటరీ ఫైబర్స్, విటమిన్లు, క్లోరోఫిల్, క్యాల్షియం, జింక్ వంటి పోషకాలు ఇందులో ఉంటాయి. బచ్చలికూర రక్తంలో గ్లూకోజ్ స్థాయులను నియంత్రిస్తుంది.

**గోధుమలు..** చపాతీలు తినమని వైద్యులు సలహా ఇస్తుంటారు. దాంట్లో కూడా ప్రాసెస్ చేసిన మైదా పదార్థాలు తినకూడదు. ఇవీ రక్తంలో చక్కెర స్థాయులను పెంచుతాయి. కాబట్టి పూర్తి పొట్టుతో ఉన్న గోధుమ పిండితో చేసిన చపాతీలు, పుల్కాలు, రొట్టెలు తినొచ్చు.

**వెల్లుల్లి..** దాల్చినచెక్కను రోజూ ఉదయాన్నే టీలో వేసుకొని తాగడం వల్ల చాలా ప్రయోజనాలున్నాయి. శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ని పెంచుతుంది. నెలసరి సమయంలో వచ్చే సమస్యలను దూరం చేస్తుంది. అంతే కాక మధుమేహాన్ని అదుపులో ఉంచుతుంది. వెల్లుల్లి ఉపయోగించడం వల్ల రక్తంలో ఇన్సులిన్ స్థాయి పెరుగుతుంది. అది రక్తంలో చెక్కర స్థాయులను తగ్గిస్తుంది. ❑

# ఉత్తమ మహిళా వ్యాపారవేత్తగా ప్రశంసలు ..



**పరాయి దేశంలో నిరూపించుకోవడం అంత సులభం కాదు.. అలాగని అసాధ్యమూ కాదని నమ్మిన యర్రంశెట్టి పద్మజా నాయుడు టెక్స్‌టైల్ నిపుణురాలిగా ఎదిగారు. మూడు సంస్థలను స్థాపించారు. సింగపూర్‌లని టాప్-50 మహిళా వ్యాపారవేత్తల్లో ఒకరిగా ప్రెసిడెంట్ ప్రశంసలు అందుకున్నారు. ఈ విజయానికి తన తల్లి ఇచ్చిన స్ఫూర్తే కారణం అంటారామె..**

మా అమ్మ సౌభాగ్య ప్రొఫెసర్, నాన్న డాక్టర్. మేం ముగ్గురం. అమ్మానాన్నలది అనంతపురం అయినా వాళ్లిద్దరి ఉద్యోగాలరీత్యా కాకినాడ, విశాఖపట్నం, శ్రీకాకుళం, తిరుపతి రాజమండ్రి, కర్నూలు ఇలా చాలా ప్రాంతాలు తిరిగాం. చివరికి అమ్మ కర్నూలు సిల్వర్ జూబ్లీ కాలేజీలో జువాలజీ హెడ్‌గా పనిచేసి అక్కడే స్థిరపడ్డారు. నేను పద్మావతి డిగ్రీ కాలేజీలో చదువుకున్నా ఆ రోజుల్లోనే అమ్మ పిహెచ్‌డి చేసింది. నేనూ బాగా చదువుకోవాలన్న పట్టుదలతో గుజరాత్‌లోనిఎమ్ఎస్ యూనివర్సిటీలో క్లోతింగ్, అండ్ టెక్స్‌టైల్స్‌లో మాస్టర్స్ చేశా. అక్కడే మంచి ఉద్యోగం వచ్చింది. అదే సమయంలో ఉమ్మడి ఎపిలో జ్యూట్ సర్వీస్ సెంటర్ పెడుతున్నారని తెలిసి దరఖాస్తు చేసుకున్నా. ఎగుమతుల విభాగంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా ఉద్యోగం జనపనారని ఆధునిక అవసరాలకుతగినట్టుగా మార్చి ఉత్పత్తులు అందించడం, వాటి నాణ్యత, ఎగుమతులు నా పని. అక్కడ చేరిన ఏడాదికి నా వివాహమైంది. మావారు తోలేటి శంకర్ ఇంజినీర్. నా ఉద్యోగానికి రాజీనామా చేసి ఆయనతో సింగపూర్ వెళ్లిపోయా. అక్కడ అన్నిదేశాల వాళ్లూ ఉంటారు. మొదట్లో అన్ని భాషలు, సంస్కృతుల మధ్య గెలువగలనా అని భయపడ్డా. నా నైపుణ్యాలు మెరుగుపరుచుకోవడానికి రిటైల్ మేనేజ్‌మెంట్‌లో పిజి డిప్లొమా చేశాను కొన్ని రోజులకే ఓ బ్రిటన్ సంస్థలో డిజైనర్‌గా ఉద్యోగం వచ్చింది. అక్కడ ఏదో తెలియని విషయం అడిగితే విదేశీయురాలొకామె 'మాస్టర్స్ చేశానన్నావ్ ఆ మాత్రం తెలియదా' అంది. అప్పట్నుంచీ ప్రతి పనీ నేనే స్వయంగా నేర్చు కోవడం మొదలుపెట్టాను. ఆ పట్టుదల వల్లనేమో ఓ నగల దుకాణం మార్కెటింగ్ వ్యవహారాలు చూసే అవకాశం వచ్చింది. అలా డిజైనర్ నగల సంస్థ 'ఇష్టారా'లో చేరా. కొద్దికాలానికే మేనేజ్‌మెంట్ హోదాకి చేరుకున్నా. ఇండియా నుంచొచ్చే సినీ, సంగీత ప్రముఖుల కార్యక్రమాలు నిర్వహించడం వంటివీ చూసుకునేదాన్ని.

**చేనేతకు అందంగా..** జ్యూట్‌బోర్డ్‌లో నాతో కలిసి పనిచేసిన ఐఎఎస్ అధికారి ఒకరు 'చేనేత కార్మికుల కోసం సింగపూర్‌లో ఏమైనా చేయగలరా? అని అడిగారు. మనదేశంలో రాష్ట్రానికో ప్రత్యేకమైన నేత కళ ఉంటుంది. కదా వాటిని సింగపూర్‌లో పరిచయం చేయాలనుకున్నా. స్నేహితురాలు జెసికాతో కలిసి 'అక్ష వీవ్స్' ప్రారంభించా. దేశం మొత్తం తిరిగి వివిధ రాష్ట్రాల నేత కార్మికులతో మాట్లాడి ఆ చీరలను సింగపూర్ ప్రదర్శనకు ఉంచేవాళ్లం. ఆ క్రమంలోనే కొవిడ్ వచ్చింది. ఆ సమయంలో చాలా మంది చేతి పనివాళ్లు, కుటీర పరిశ్రమల వాళ్లు పనిలేక ఇబ్బంది పడ్డారు. గ్రాఫికర్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ జ్యోతితో కలిసి చిరువ్యాపారుల కోసం ఓ సంస్థను మొదలుపెట్టా. పేరు శిల్ప్, యూపి, ఉత్తరాఖండ్, హిమాచల్‌కు చెందిన మహిళలు స్థానికంగా లభించే తేనె, మైనం వంటి ఉత్పత్తులు ఇక్కడ ఉచితంగా అమ్ముకోవచ్చు. తగిన సదుపాయాలు కల్పిస్తాం. ప్రస్తుతం శిల్ప్ స్టాళ్లని జిమ్‌కార్బెట్, రాణీకేతీ, ముక్తేశ్వర్, అల్మోరా, ముస్సోరీల్లో ఉంచాం. 'టోయర్స్' పూర్తిగా నా ఆధ్వర్యంలో నడుస్తున్న సంస్థ. వ్యాపార ప్రకటనలని స్థానిక భాషల్లో అందించడం 'టోయర్స్' పని. ప్రస్తుతం సింగపూర్ లోని పదిహేను ఛానల్స్‌తో టైఅప్ అయ్యి వారికి ప్రకటనలు చేస్తున్నాం. రియాద్, బెంగళూరు సంస్థలతోనూ ఒప్పందాలు జరిగాయి. గత ఏడాది సింగపూర్ ప్రభుత్వం నుంచి ఉత్తమ మహిళా వ్యాపారవేత్తగా ప్రశంసలు అందుకున్నా.

**శారీ కనెక్షన్ సాయంతో...** లిటిల్ ఇండియా బిజినెస్ ఓనర్స్ అసోసియేషన్‌లో మహిళా విభాగంలో చురుగ్గాఉంటూ.. ఇక్కడ జరిగే దీపావళి వేడుకల లైటింగ్ బాధ్యతను చాలాసార్లు తీసుకున్నాను. ప్రభుత్వ అధ్వర్యంలోని బ్రెస్ట్ కేర్ ఫౌండేషన్‌కోసం.. శారీకనెక్షన్ పేరుతో ఒక గ్రూప్‌ని మొదలుపెట్టా. 3 వేలమంది సభ్యులం. మేమంతా కలిసి..చీరల్లో వాకథాన్ నిర్వహించి ఫండ్ రైజ్ చేసి ఆ మొత్తాన్ని ఈ ఫౌండేషన్‌కోసం ఇస్తున్నాం. నేను చిత్రకారణిని కూడా. చిత్రాల ద్వారా వచ్చిన ఆదాయాన్నీ ఈ సంస్థకే ఇస్తున్నా.

**పదేళ్లు పోరాడి....** అమ్మ సౌభాగ్య.. ఓ స్ఫూర్తిదాత. కర్నూలులో కోట్లాది రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూమిని కబ్జాకాకుండా పదేళ్లపాటు పోరాడారు. 83 ఏళ్ల వయసులో ఆర్థరైటిస్‌తో బాధపడుతూ కూడా స్థానిక మహిళలని కూడగట్టి సంఘాన్ని స్థాపించి.. ఈ స్థలాన్ని అందమైన పార్క్‌గా మార్చారు. తన శిష్యుల్లో ఐఎఎస్‌లూ, ఐపిఎస్‌లూ ఎంతోమంది ఉన్నారు. వాళ్లందరినీ ఒక మొక్కనాటి గురుదక్షిణగా ఇమ్మంటారు. తన జీతంలో అధిక భాగాన్ని ఈ పార్క్ కోసమే కేటాయించారామె. ప్రభుత్వం నుంచి హరితమిత్ర అవార్డునీ అందుకున్నారు. ❑

# పనీర్ పరోటా



**కావలసినవి :** గోధుమ పిండి - మూడు కప్పులు, నెయ్యి-రెండు టేబుల్‌స్పూన్లు, బాదం పలుకులు - అరకప్పు, జీడి పప్పు-అరకప్పు, పనీర్-అరకప్పు, ఎండుద్రాక్ష- పావుకప్పు, బెల్లం-పావు కప్పు వాము-ఒక టీస్పూన్, యాల కుల పొడి - ఒక టీస్పూన్, దాల్చిన చెక్కపొడి - ఒక టీస్పూన్, ఉప్పు-తగినంత.

**తయారీ విధానం :** బాదం, జీడిపప్పు పలుకులను పొడి చేసుకోవాలి. పనీర్‌ను చిన్నచిన్న ముక్కలుగా చేసుకోవాలి. ఒక బౌల్‌లోకి వాటిని తీసుకుని అందులో ఎండుద్రాక్ష, బెల్లం వాము, యాలకుల పొడి, దాల్చిన చెక్కపొడి వేసి కలుపుకోవాలి. మరొక బౌల్‌లో రెండు కప్పుల గోధుమపిండి తీసుకుని కొద్దిగా ఉప్పువేసి, కొద్దిగా నీళ్లుపోసి మెత్తటి మిశ్రమంల కలుపుకోవాలి. ఇప్పుడుపరోటాలు చేసుకోవడానికి మిశ్రమాన్ని చిన్న చిన్న భాగాలుగా చేసుకోవాలి. ఒక్కో భాగాన్ని పొడి పిండిలో అద్దుతూ పరోటా చేసుకోవాలి. దాని మధ్యలో ఒక చెంచా డ్రై ఫ్రూట్ పనీర్ మిశ్రమాన్ని పెట్టాలి. తరువాత పరోటా చివరలు దగ్గరకు ఒత్తాలి. చపాతీ కర్రతో మళ్లీ పరోటా తయారు చేసుకోవాలి. వీటిని పాన్‌పై నెయ్యి వేసుకుంటూ రెండు వైపులా కాల్చుకోవాలి. వేడి వేడిగా తింటే ఇవి చాలా రుచిగా ఉంటాయి. ❑

# వారిని ఆడుకోనివ్వండి..



బడులు ఉన్నాయి. 'ఇక ఆటలన్నీ బంద్' అనేయకండి. రోజూ కొంత సమయమైనా వారిని ఆడుకోనివ్వండి. అప్పుడే, వారిలో సృజనాత్మకత, సామాజిక చొరవ, మోటార్‌స్కిల్స్ వంటివి అలవడతాయంటారు మానసిక నిపుణులు.


**సామాజిక చొరవ:** ఈ రోజుల్లో ఎక్కువమంది పిల్లలకు ఆటవిడుపు టివినే అవుతోంది. అపార్ట్‌మెంట్లు సంస్కృతి, స్కూళ్ల పనితీరు, మారిన జీవనశైలి వంటివన్నీ ఇందుకు కారణాలే. ఒంటరిగా గడిపే అలవాటు గ్యాడ్జెట్లతోనే కాలక్షేపం చేసే విధానం మనిషి, ఎదుగుదలపైనా, వ్యక్తిత్వ వ్యవహారాలపైనా తీవ్ర ప్రభావం చూపిస్తాయి. అందుకే రోజూ కుదరకపోయినా వారాంతాల్లోనైనా సరే. పిల్లలు తోటివారితో కలిసే ఏర్పాటు చేయండి. ఇలా ఇతర చిన్నారులతో కలిసి ఎగరడం, దూకడం, పరుగెత్తడం వంటివన్నీ వారికి సహజంగానే మోటార్ స్కిల్స్‌ని నేర్పిస్తాయి. మిగతా చిన్నారులతో సమన్వయాన్ని అలవాటుచేస్తాయి.

**విటమిన్ 'డి' :** నేటి పిల్లల్లో ఈ విటమిన్ లోపం ఎక్కువగానే కనిపిస్తోంది. సెలవు రోజుల్లో కనీసం అర్ధగంటైనా సరే వాళ్లని ఆరుబయట ఎండకి ఆడుకోనివ్వడమే దీనికి పరిష్కారమంటున్నారు దీనివల్ల ఎముకలు, చర్మ ఆరోగ్యానికి ఢోకా ఉండదని చెబుతున్నారు.

**రోగ నిరోధక శక్తికి ...** మీ పిల్లలకి తరచూఏ జలుబు, జ్వరాలు వస్తున్నాయా? దానికీ ఆటలే విరుగుడు. మట్టిలో ఆడుకోవడం వల్ల అందులోని హాని చేయని సూక్ష్మక్రిములు వారిలో రోగ నిరోధకశక్తిని పెంచుతాయట. పైగా ఆరుబయట ఆటలవల్ల ఆకలీ పెరుగుతుంది. అప్పుడు సరైన సమయానికి తిండి, నిద్రా చేరువవుతాయి. అంతేకాదు ఈ క్రీడలన్నీ వారి చిట్టి బుర్రల్లో కొత్త ఆలోచనలు పుట్టించేందుకు సాయపడతాయి కూడా. కాకపోతే ఆటనుంచి వచ్చాక స్నానం చేయడం అలవాటు చేయాలి. ❑

# చినుకుల్లో మెరిసే గొడుగులు





గొడుగులంటే ఎప్పుడూ నలుపు.. అమ్మాయిలంటే మరికొన్ని రంగులు.. అంతేనా? అసలే ఎప్పు పిక్చర్ పర్‌ఫెక్ట్‌గా ఉండానలుకుంటారు. ఈ తరం అమ్మాయిలు. అలాంటివారిని సాదా గొడుగులేం మెప్పిస్తాయి చెప్పండి. అందుకోసమే వచ్చాయివి. పైకి సాదా వాటిలానే ఉంటాయి. తెరిస్తే పూలు, నక్షత్రాలు, పెయింటింగ్‌లతో కనువిందు చేస్తాయిలా. డబుల్ లేయర్‌తో తయారైన ఇవి ఎండ, వాన రెండి నుంచీ రక్షణ కల్పిస్తాయట. కావానలిపిస్తే మీరూ













## ధృతరాష్ట్ర కౌగిలి

**ప్రశాంతత అనేది** కొరుకంటే వచ్చేదీ కాదు. సాధన ద్వారా పొందాలి. ముందు అహంకారం పోవాలి. అప్పుడే ప్రశాంతత అలవడుతుంది. వ్యక్తికి ఎన్ని సమస్యలున్న ప్రశాంతంగా జీవించడం నేర్చుకోవాలి. మాటలు బాగా తగ్గించుకోవాలి. అనవసరమైన వాటి జోలికి వెళ్లకపోవడమే ఉత్తమం. ఏ సమస్య వచ్చినా తొనకకూడదు ధైర్యంతో అడుగువేయాలి. విగ్రహ శక్తి లేకనే రావణుడు అబాసుపాలయినాడు. ప్రశాంతతతో ఉన్నాడు కనుకనే ధర్మరాజుకు విజయం దక్కింది యుద్ధంలో అందరిని పోగొట్టుకున్నా ధృతరాష్ట్రుడు ప్రశాంతత అలవర్చుకోలేదు. పైగా పగతో రగిలిపోయాడు పాండవులు సజీవులుగా ఉండటంతో వాళ్లల్లో ఒకరినైనా అంతం చేయాలనే చెడు ఆలోచన కలిగింది. మహాభారత యుద్ధంలో భీముడే చాలా వరకు కౌరవ సమూహాన్ని సంహారించాడు. యుద్ధం అంతా అతని చుట్టే తిరిగింది. అది తెలిసే ధృతరాష్టుడు భీముడి నే లక్ష్యం చేసుకున్నాడు. విజయం సిద్ధించిన తర్వాత పిన తండ్రి ఆశీస్సులు తీసుకోవడానికి పాండవులు తమ సమక్షానికి వస్తున్నారని తెలిసి ధృతరాష్ట్రుడు భీముడినే లక్ష్యం చేసుకున్నాడు విజయం సిద్ధించిన తర్వాత పిన తండ్రి ఆశీస్సులు తీసుకోవడానికి పాండవులు తమ సమక్షానికి వస్తున్నారని తెలిసి ధృతరాష్ట్రుడు భీముడిని ఆలింగనం చేసుకుని చంపాలని లోలోపల రగిలిపోతున్నాడు. పాండవులు వచ్చినారాని తెలియగానే 'నాయనా భీమా యుద్ధంలో నీదే పై చేయి అంట కదా, రా నాయనా నిన్ను మనస్ఫూర్తిగా అలింగనం చేసుకోవాలని ఉంది అనగానే, భీముడు విజయ గర్వంతో ముందుకు పోతుండగా, వెంటనే శ్రీ కృష్ణుడు ప్రత్యక్షమై సైగలతో భీముని వారించి కాంస్య భీముని విగ్రహం ధృతరాష్ట్రుని ముందు ఉంచాడు. ఎందుకంటే ధృత రాష్టునికి వేయి ఏనుగుల బలం ఉంది. తన కౌగిలిలో ఎవరైనా చిక్కుకుంటే అంతం అయిపోవాల్సిందే అందుకే ధృతరాష్ట్ర కౌగిలి అనే పేరు వచ్చింది. తన ముందు భీముడు ఉన్నాడు అని తెలియగానే దృతరాష్టుడు భీమునిని (కాంస్య) విగ్రహాన్ని భీమా భీమా అంటూ గట్టిగా కౌగిలిలో బంధించాడు ఆశర్యపోయాడు. తను కౌగిలించుకున్నది విగ్రం అని తెలిసి బోరున విలపించాడు. అది చూసి శ్రీకృష్ణుడు 'మామా అందరిని పోగొట్టుకున్నా నీకు ప్రశాంతత లేదు పగతోనే ఉన్నావు. ముందు ప్రశాంతత అలవర్చుకో, తీర్థ యాత్రల ద్వారా హృదయ శుద్ధి చేసుకో ప్రశాంతత వస్తుంది. అని హితబోధ చేశాడు. కనుక ఆశతో, పగతో ఉండకు సాధ్యమైనంత వరకు మనం ప్రశాంతతంగా జీవించాలి.

**- కనుమ ఎల్లారెడ్డి**

ఆధ్యాత్మికం

# శుభ్రతకో పద్ధతి. .



వాటికీ పిల్లలకు వేసవి సెలవులు ముగి శాయి. తిరిగి అందరూ ఇళ్లకు చేరారు. తెచ్చిన దుస్తులు, వస్తువులన్నీ జాగ్రత్తగా ఆలమరలో సర్దేసుంటారు. మరి లగేజీ బ్యాగులు? మూసేసి పైన పడేశారా! అవి త్వరగా పాడవడమే కాదు వాటి మీద దుమ్ముతో మనకి ప్రమాదం కాబట్టి. సన్నటి బ్రష్‌తో పైన ఉన్న దుమ్మంతా దులిపేయాలి. ప్లాస్టిక్ లేదా మెటల్‌వి అయితే తడి స్పాంజితో తుడిచేయాలి. లోపలా శుభ్రత తప్పనిసరి. పిన్నీసులు, చిల్లర డబ్బులు సహా అన్నింటినీ తీసేసి, జిపిఉ్పలన్నీ తెరచి, గాలికి పూర్తిలా ఆరన్వివండి. ఆ తర్వాతే లోపల పెట్టండి.

◆. దాచేప్పుడు వాటికి పాత వస్త్రమో, కవర్లో చుడితే ఇంకా మంచిది. ఎక్కువ కాలం వాడకుండా ఉండే ఒక్కోసారి వాసన వస్తుంటాయి. వాటిలో తర్వాత దుస్తులు పెట్టినా వాటికీ దుర్వాసన పట్టేస్తుంది. అలా కాకూడదంటే సిలికా ప్యాకెట్లో ఖాళీ సబ్బు కవర్లో.. నాప్తలీన్ గోళీలో ఉండడం మేలు.

◆. ఖాళీవే కదాని లోపల కుక్కేయొద్దు. లోపల వాడని, శుభ్రంగా ఉన్న వస్తువులతో నింపేయండి. ఒకదానిపై మరొకటి పెట్టినప్పుడు లోపలికి నొక్కుకొని పోవడం, చినగడం లాంటి సమస్యలుండవు. దీర్ఘకాలం మన్నుతాయి కూడా.

◆ భద్రపరిచే స్థలం తేమ లేకుండా ఉండాలి. అటక, దుమ్ము ఉండే ప్రదేశాల్లో కాకుండా అల మరలోనో, గదిలో అడ్డురాని ప్రదేశాల్లోనో ఉంచడం మేలు బ్యాగులను మడిచి పెట్టి సూట్‌కేసుల్లో దాయొచ్చు. జిప్‌లు పెట్టి ఉంచడం మాత్రం మర్చిపోవద్దు. ❑

## చెలి చిట్కా

ఇడ్లీలకి మినప్పప్పు రుబ్బుతున్నప్పుడు పావుకిలో పప్పుకి అరచెంచా మెంతులు వేసి రుబ్బితే ఇడ్లీలు మృదువుగా వస్తాయి.❑



# సమయం మీ చేతిలోనే..

ఉద్యోగం చేసే మహిళాలు లేచినప్పటి నుంచి ఎంత పరుగులు పెట్టినా పని ఆలస్యమవుతుంది. విధుల్లోనూ క్షణం కూడా వృథా చేయకపోయినా



సమయానికి బాధ్యతలను పూర్తి చేయలేదు. దీనికి పరిష్కారం సరైన స్వీయ నిర్వహణే అంటున్నారు నిపుణులు.

సమయపాలన కొరవడితే ఇంటిపనులు, వ్యక్తిగతమైనవి కూడా వెనకబడతాయి. ముందుగా పని ఆధారంగా దానికెంత సమయం పడుతుందో అంచాన వేయగలగాలి. ఆఫీస్‌కు తొమ్మిది గంటలకు బయలుదేరాలంటే ఎన్ని గంటలకు మీరు నిద్రలేవాలి అనేది ప్రణాళిక మేసుకోవాలి. దానికి తగినట్లుగా అడుగులేయాలి. నాలుగైదు పనులను ఒకేసారి కాకుండా చిన్నచిన్న లక్ష్యాలుగా చేసుకొని విడివిడిగా పూర్తిచేయడానికి ప్రయత్నించాలి. లేదంటే అంతా అవకతవకలుగా మారుతుంది. స్వీయ నిర్వహణను పాటిస్తూ, సమయాన్ని వృథా చేయకుండా ఉంటే చాలు. అనుకున్నట్లుగా బాధ్యతలన్నీ పూర్తిచేయొచ్చు.

**సమస్య ...** ఎంత వేగంగా పనిచేస్తున్నా.. ప్రయోజనం లేదనిపించినప్పుడు సమస్య ఎక్కడ ఉందో గుర్తించాలి. ఎక్కడ మీ వేగం తగ్గుతుందో లేదా ఏ పని సమయాన్ని వృథా చేస్తుందో తెలుసుకోవాలి. ఆ పనిని అవసరం లేకపోతే సాయంత్రానికి బదిలీ చేసుకోవాలి. ప్రతి నిమిషమూ విలువైనదే అని తెలుసుకుంటే దాన్ని ఎలా వినియెగించాలో అర్థమవుతుంది. మొత్తం బాధ్యతలన్నీ మీరే పూర్తిచేయకుండా ఇంట్లో మరొకరికి కూడా కొన్నింటిని పంచితే ఆ సమయం మీకు మరొక పనికి ఉపయోగపడి పని సులువు అవుతుంది.

**ఉద్యోగ బాధ్యతల్లో...** ఇంట్లో మిగిలిన పనిని తర్వాత చేయొచ్చు. మరొకరికి అందించొచ్చు. ఆఫీస్‌లో ఇలా బదిలీ చేయడం వీలుకాదు. ఇటువంటి చోట్ల స్వీయ నిర్వణ పాటించాలి. ఇందుకోసం మీ నైపుణ్యాలను పెంచుకోవాలి. అలాగే చేసే పనిలో నాణ్యత లోపించకూడదంటే ఒత్తిడి, ఆందోళనవంటివి దరికి చేరనివ్వకూడదు. వీటి కారణంగా పనిలో వేగం తగ్గడమే కాదు, నాణ్యత లోపిస్తుంది. సమయాన్ని ప్రణాళికాబద్ధంగా వినియోగించడంపై సాధన చేయాలి. అయితే దీనికి ఆరోగ్యం కూడా సహకరించాలి. నిండైన ఆరోగ్యం తోడైతేనే బాధ్యతన్నింటినీ సక్రమంగా పూర్తి చేయొచ్చు. అదీ.. అనుకున్న సమయంలోపే. ❑



## జీడి రైతు ఆత్మహత్య

మందస, జూలై 22 ప్రభాతవార్త

మండలంలో మాకన్నపల్లి గ్రామానికి చెందిన జీడి రైతు సైని సింహాచలం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ రైతు ఆత్మహత్య వెనుక ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి స్పష్టమవుతుందని ప్రముఖ సామాజిక, విద్యావేత్త, విశ్రాంత గ్రూప్ వన్ అధికారి, మత్స్యకార నాయకుడు జుత్తు తాతారావు ప్రభుత్వంపై విమర్శలు చేశారు. సింహాచలం కుటుంబాన్ని పరామర్శించిన తాతారావు మరియు జెటిఆర్ యువసేన సభ్యులు రైతు కుటుంబానికి మనోధైర్యాన్ని చెప్పారు. తాతారావు మాట్లాడుతూ దశాబ్దాలుగా జీడిపంటకు గిట్టుబాటు ధర లేక ఎంతో మంది రైతులు ఆర్థికంగా కృంగిపోతూ నేటికి కోలుకోలేని పరిస్థితులు ఉద్దాన ప్రాంతంలో కనిపిస్తున్నా ప్రభుత్వాలు స్పందించకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జీడి రైతు కుటుంబానికి 20లక్షల రూపాయల ఆర్థికసాయం చేయాలని తాతారావు ప్రజల తరపున డిమాండ్ చేశారు. నిత్యం ప్రజా సమస్యలతో పోరాడుతున్న తాతారావుతో పాటు ఈ కార్యక్రమంలో జెటిఆర్ యువసేన సభ్యులు, మత్స్యకార నాయకులు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీకు 'గాంధమ్మ దేవత'గా మొక్కులు

పలాస, జూలై 23 ప్రభాతవార్త



ఇక్కడ మనం ఈ సందడి, కోలాహలం చూస్తుంటే ఇదేదో ఊర్లో జరిగే పండగో, పెళ్లి సందడో అనుకుంటే పొరపాటే. ఆ గ్రామంలో వర్షాలు ప్రారంభం అయ్యాక వ్యవసాయ పనులు ప్రారంభానికి ముందు గ్రామస్తులంతా కలిసి ఇలా జాతిపిత గాంధీజీని గాంధమ్మ అని భావిస్తూ పంటలు బాగా పండాలని మొక్కులు చెల్లిస్తారు. ఈ సందర్భంగా ఆ గ్రామస్తులు చేసే సందడి అంతా ఇంతా కాదు. ఇది ఎక్కడ? ఏమిటి అనుకుంటున్నారా? పలాస మండలం కేదారిపురం గ్రామంలో ప్రతి ఏటా వర్షాలు పడి వరినాట్లు వేసే ముందు గ్రామస్తులు అందరూ కలిసి ఎంతో భక్తిశ్రద్ధలతో గాంధీజీని గాంధమ్మగా కొలుస్తారు. స్వాతంత్ర్య పోరాటం నుంచి ఆ గ్రామంలో గాంధమ్మకు మొక్కులు చెల్లించి పొలం పనులు ప్రారంభించడం ఆ గ్రామంలో ఆనవాయితీ. ప్రతి ఏటా ఖరీఫ్ పనులు ఆరంభించడానికి ముందు ఊరు ఊరంతా కలిసి గాంధమ్మకు పూజించి సేద్యం చేస్తారు. దీంతో ఊరంతా సందడి నెలకొంటుంది. ఆ గ్రామానికి నడిబొడ్డులో గాంధీజీని గాంధమ్మ దేవతగా భావించి మొక్కులు చెల్లించారు. సాధారణంగా ప్రతి గ్రామంలో అమ్మవారికి, గ్రామదేవతలకు మొక్కులు చెల్లించి వ్యవసాయపనులు ప్రారంభిస్తారు. కానీ కేదారిపురంలో మాత్రం విచిత్రంగా జాతిపిత మహాత్మాగాంధీని గాంధమ్మగా భావించి మొక్కులు చెల్లించాకనే దమ్ము పనులు ఆరంభిస్తారు. అలా అని మేక, కోడి వంటి వాటిని బలివ్వరు. మహాత్మాగాంధీ సిద్ధాంతాలను అనుసరించి నెయ్యిముద్దలు, పండ్లు ఫలహారాలుగా ఉంచి పూజిస్తారు. జీవహింసకు దూరంగా ఉంటారు. అలాగే వివిధ రకాల పండ్ల రసాలతో పానకం చేసి నైవేద్యంగా చెల్లిస్తారు. ఈ సందర్భంగా వారు ఆటపాటలతో ఎంతో సందడి చేస్తారు. భాజాభజంత్రీలతో ఊరంతా సందడి వాతావరణం నెలకొంటుంది. స్త్రీలు, పురుషులు, పిల్లలు వృద్ధులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా పాల్గొంటారు.

## రామారావు కుటుంబానికి పరామర్శ

పాతపట్నం, జూలై 23 ప్రభాతవార్త



పాతపట్నం మండలం దువ్వారివీధికి చెందిన తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు పైలా బాబ్జీ చిన్నాన్న పైలా రామారావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పాతపట్నం నియోజకవర్గ సీనియర్ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయనతో పాటు ఇసై రమేష్, పడాల రాజారావు, పడాల తిరుపతిరావు, సిరిపురం మిత్ర బృంద సభ్యులు ఉన్నారు.

## రైతులకు మీనామృతం తయారీ విధానంపై అవగాహన

కొత్తూరు, జూలై 23 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని గిరిజన ప్రాంతాల్లో మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ ఆధ్వర్యంలో గిరిజన రైతులకు సామూహిక మీనామృతం తయారీ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం ఏపి సిఎన్ఎఫ్‌పై అధికారుల ఆదేశాల మేరకు ఎన్‌పిఎం దుకాణం వద్ద చేపబెల్లం ద్రావణాలు రైతులతో తయారీ చేయించడం జరిగింది. కొత్తూరు మండలంలో 25 గ్రామైక్య సంఘాల పరిధిలో ఈ మీనామృతం తయారీ విధానంపై రైతులకు అవగాహన కల్పించినట్లు ఎం.టి. సూర్యనారాయణ స్థానిక విలేకర్లకు ప్రకటన ద్వారా తెలియజేశారు. ఎన్‌పిఎం షాపుల వద్ద రైతులకు, రైతు కూలీలకు మరియు మహిళా రైతులకు శిక్షణలు ఇవ్వడానికి అలాగే రైతులకు కావల్సిన ఇన్‌పుట్స్ అందుబాటులో ఉంటాయని రైతులకు తెలియజేశారు. ప్రతి పంటలో వచ్చే చీడపీడలను వాటి నివారణకు కావల్సిన కషాయాలు, ద్రావణాలు ఈఎన్‌పిఎం షాపుల్లో మరియు రైతు భరోసా కేంద్రాల్లో నిల్వలు ఉంచినట్లు రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఏపిసిఎన్ఎఫ్ ప్రాజెక్ట్ మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ, సిబ్బంది, రైతులు మరియు మహిళా రైతులు పాల్గొన్నారు.

## సాయి ఆరోగ్యంతో నిండు నూరేళ్ళ సంతోషంగా ఉండాలి

పలాస, జూలై 23 ప్రభాతవార్త



పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 10వ వార్డుకు చెందిన యువకుడు ఎం.సాయి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతున్నారు. మెరుగైన వైద్యం అందించేందుకు ఆర్థిక స్తోమత లేదని, తన బిడ్డకు మెరుగైన వైద్యం అందించాలని అతని తల్లి రమణమ్మ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి ఎస్.రవికి కోరడంతో వైద్యులు సూచనలు మేరకు సిటీస్కాన్ చేయించాలని చెప్పడంతో శివరావు స్కానింగ్ తీసుకుని వెళ్లడం జరిగింది. అక్కడ సాంకేతిక లోపం వలన స్కానింగ్ అవ్వలేదు. మరల ఆదివారం తీసుకుని రావాలని వైద్యులు చెప్పడంతో సాయిని రెండు రోజులుగా తన సొంత కారులో తీసుకుని వెళ్లి స్కానింగ్ చేయించడం జరిగింది. సాయి ఆరోగ్యంతో నిండు నూరేళ్ళ సంతోషంగా ఉండాలని, వేగరం కోలుకోవాలని ఆ భగవంతుడుని కోరుకుంటూ గీతారవి 10వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి అంతా తానై యువకునికి మెరుగైన వైద్యం కోసం పడిన తాపత్రయం చూసి పలువురు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## పురుషోత్తమ మాస ప్రాధాన్యం గూర్చి ప్రవచనం

ఆమదాలవలస, జూలై 23 ప్రభాతవార్త



శ్రీకాకుళం ఇస్కాన్ ఆధ్వర్యంలో పొన్నాడ బ్రిడ్జి దగ్గర గల ఇస్కాన్ మందిరంలో ప్రతి ఆదివారం జరిగే కార్యక్రమాల్లో భాగంగా శ్రీమాన్ మురళీధర్ మాధవదాస్‌చే పురుషోత్తమ మాస ప్రాధాన్యం గూర్చి ప్రవచనం ఇవ్వడం జరిగింది. హరినామ ప్రాముఖ్యత గురించి వివరించారు. ముఖ్యంగా హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే హరే రామ హరేరామ రామరామ హరేహరే అనే సంకీర్తన ద్వారా మాత్రమే ఈ కలియుగంలో జనులు దుఃఖాల నుంచి విముక్తి కాగలరని వివరించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ జరిగింది.

## యువతకు ఉద్యోగవకాశాలు చంద్రబాబు వల్లే సాధ్యం : గౌతు శిరీష

పలాస, జూలై 23 ప్రభాతవార్త

పలాస మండలం బొడ్డపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పలాస నియోజకవర్గం ఇన్‌చార్జ్ గౌతు శిరీష ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ పాలనలో వ్యవస్థలన్నీ నాశనం అయ్యాయని మళ్లీ రాష్ట్రం బాగుపడాలన్నా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు రావాలన్నా చంద్రబాబునాయుడు లాంటి సమర్థుడైన నాయకుడిని ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. అలాగే మహానాడు వేదికగా చంద్రబాబునాయుడు విడుదల చేసిన మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పీరుకట్ల విఠల్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి దువ్వాడ సంతోష్‌కుమార్, కిక్కర ఢిల్లీరావు, మురిపిండి కుమార్‌రాజు, ఖగేష్, శ్రీహరినాయుడు, నప్ప నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ గెలుపునకు మహిళలు కదిలి రావాలి : రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష

పలాస, జూలై 23 ప్రభాతవార్త

వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలంటే టీడీపీ అధినేత చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకు మహిళలు కదిలి రావాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష పిలుపునిచ్చారు. పలాస టీడీపీ కార్యాలయం ఆవరణలో ఆదివారం మహాశక్తి వాహనాన్ని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాశక్తి వాహనం 50 రోజుల పాటు పలాస నియోజకవర్గంలో ఉన్న ప్రతి గ్రామానికి వెళ్తుందని, గతంలో చంద్రబాబునాయుడు మహిళలకిచ్చిన పథకాలు, చంద్రబాబు చేపట్టిన అనంతరం మహిళల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామస్థాయిలో మహిళలకు వివరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వజ్జ గంగాభవాని, పలాస నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు శోభారాణి టీడీపీ మహిళా రాష్ట్ర కార్యదర్శి యూర్సి రాణి, ఎ.సత్యవతి, హనుమంతు చిలకమ్మ, పలాస నియోజకవర్గ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తెగిపోయిన విద్యుత్ తీగ తగిలి జనసేన నాయకుడు మృతి దారుణం

ఆమదాలవలస, జూలై 23 ప్రభాతవార్త



ఆదివారం ఉదయం 9.30 గంటలకు విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో విద్యుత్ తీగ తగిలి పొందూరు మండల జనసేన నాయకుడు గొర్లె వసంతకుమార్ అక్కడికక్కడే చనిపోయారు. తన ప్రజాసేవే తనను కాటేసింది. విద్యుత్ తీగలు తెగిపోయే ప్రమాదం ఉందని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడంతో వీడియో తీసి ఫిర్యాదు చేద్దాం అని వీడియో తీస్తుండగా అదే తీగ తగిలి చనిపోవడంతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్‌రావు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని తమ్ముడిలా భావించే వసంత్‌కుమార్ మృతదేహాన్ని చూసి భావోద్వేగానికి గురయ్యారు. ఈ విషయంలో నిర్లక్ష్యం చేసిన ఏఈ మరియు లైన్‌మెన్ మీద తీవ్ర కోపాన్నివ్యక్తం చేశారు. లైన్‌మెన్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. రామ్మోహన్‌రావు సంఘటనా స్థలానికి రావడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. తోటి జనసైనికుడు మరణవార్త విని భారీగా జనసైనికులు, నాయకులు ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు.

## ప్రకృతి వ్యవసాయ విస్తీర్ణ శిక్షణ కేంద్రంలో మీనామృతం తయారీ

సోంపేట, జూలై 23 ప్రభాతవార్త



మండలం పలాసపురం యూనిట్ బారువ గ్రామంలోని గ్రామ సంఘాల పరిధిలో ఉన్న ప్రకృతి వ్యవసాయ విస్తీర్ణము, శిక్షణ కేంద్రంలో ఆదివారం మీనామృతం దినోత్సవం సందర్భంగా ఎపిసిఎన్ఎఫ్ సిబ్బంది చేపల వ్యర్థాలతో మీనామృతం తయారు చేశారు. ఈకార్యక్రమంలో ఎస్.కుమారి మాట్లాడుతూ 10కేజీల చేపల వ్యర్థాలు, 10కేజీల బెల్లంను తీసుకుని తగినన్ని నీటితో ఒక కుండలో పొరలు పొరలుగా వేసి మూతపెట్టి రెండు పూటలా కలుపుతూ ఉండాలి. ఈ విధంగా ఈ ద్రావణం 15 రోజులకు తయారవుతుందని ఈ మిశ్రమాన్ని పంటలకు పిచికారి చేయడం వలన నాణ్యత పరిమాణం పెరిగి అధిక దిగుబడులు వస్తాయన్నారు. ఖరీఫ్ సీజన్‌లో ప్రతి రైతు ప్రకృతి సేద్యంలో పంటలు పండించాలని చెప్పారు. బారువ ఎంపీటీసీ తామాడ పద్మ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు మీనామృతం వల్ల పంటలకు ఎన్నో రకాల పోషకాలను అందిస్తూ చీడపీడలను తట్టుకుని వరిపైరు ఆరోగ్యవంతంగా పెరుగుతుందన్నారు. ప్రకృతి ప్రసాదించిన వనరులతో ఎరువులని తయారు చేసుకుని అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఈ.స్వాతి, ఆర్.జయలక్ష్మి, కె.మహేష్, మహిళా సంఘ రైతులు పాల్గొన్నారు.

## పొన్నాడ నర్సింహులు అధ్యక్షతన విశ్వసాహితీ సమావేశం

ఆమదాలవలస, జూలై 23 ప్రభాతవార్త



ఆదివారం ఆమదాలవలసలో విశ్వసాహితీ సమావేశం పొన్నాడ నర్సింహులు అధ్యక్షతన కవితా ఇష్టాగోష్టి జరిగింది. ఇటీవల ఎన్‌టిఆర్ శతకం రచించి అవార్డు పొందిన విశ్వసాహితీ అధ్యక్షుడు పి.వి.ఎన్ రచించిన పద్యాలు హృద్యంగా ఉన్నాయని ముఖ్యవక్త తమ్మినేని సీతారామాచార్యులు, చంద్రశేఖరం మాస్టారు, బగాది వెంకటరావు, చంద్రమౌళి, సూర్యనారాయణ, వాసుదేవరావు తదితరులు పేర్కొన్నారు. అలాగే కర్నేన జనార్ధనరావు రాసిన భళిరా! తారకరామా! శతకంలోని పద్యాలను చదవగా శ్రోతలను ఆకట్టుకున్నాయి. అనంతరం బగాది బాసలు పుస్తకం రచించిన వెంకటరావు పద్యాలను చదివగా పలువురు ప్రశంసించారు. అలాగే పలువురు రచయితలు, కవులు రచనలను కోరుతూ ఒక కవిత్వ సంకలనం తీసుకు రావాలని ఈ సమావేశంలో తీర్మానం చేశారు. అలాగే నవంబర్ నెలలో విశ్వసాహితీ వార్షికోత్సవం జరుపుటకు నిర్ణయించారు. ఈ సమావేశంలో కృష్ణారావు వందన సమర్పణ చేశారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### కౌన్సిలర్ గీతారవి సూచన

పలాస, జూలై 23 ప్రభాతవార్త



ప్రస్తుతం విస్తారంగా కురుస్తున్న వర్షాలకు వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటున్నాయని, సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని 10వ వార్డు కౌన్సిలర్ సర్వాన గీతారవి అన్నారు. ఆదివారం వార్డు పరిధిలో సెగిడివీధి, పొందరవీధి, డెంకివీధి, శివాలయంవీధి, కొండివీధిలలో వాలంటీర్లుతో కలిసి గుడ్‌మార్నింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. వార్డు పరిధిలో నున్న మంచి నీటి బావుల్లో క్లోరినేషన్ చేపట్టాలని సచివాలయం శానిటేషన్, ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ వార్డు పరిధిలోని పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. ఎక్కడ చెత్తా చెదారం నిల్వ లేకుండా చూడాలని శానిటేషన్ సిబ్బందికి ఆదేశించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని తీసుకోవాలని ప్రజలకు సూచించారు. ఎటువంటి ఆరోగ్య సమస్య ఎదురైనా దగ్గరలో నున్న సచివాలయంలో ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉంటారని వారి సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో స్కూల్ కమిటీ అధ్యక్షులు చిత్తరెడ్డి, వాలంటీర్ శంకర్, శ్రీకాంత్, దివ్య, ప్రియాంక, నమిత, పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

## చేప వ్యర్థాలతో వరిపైరులకు రక్షణ

కొత్తూరు, జూలై 23 ప్రభాతవార్త

కొత్తూరు మండలం గూనభద్ర గ్రామంలో వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు అంపిలి బుచ్చిబాబు ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది చేప వ్యర్థాలు మరియు బెల్లంతో ద్రావణం తయారీ మరియు వాటి ఉపయోగం గురించి మండల ప్రకృతి వ్యవసాయ కార్యకర్త జగన్ ఆదివారం రైతులకు వివరించారు. ఒక ఎకరానికి 3 కేజీల చేపల వ్యర్థాలు మరియు నల్లబెల్లం 3 కేజీలు తీసుకుని ఈ రెండింటిని ఒకపాత్రలో 17 రోజులు పాటు మురగనివ్వాలని రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం తయారైన ద్రావణాన్ని అన్ని పంటలపైన పిచికారి చేసుకున్నట్లయితే మంచి దిగుబడితో పాటు పంటల ఆరోగ్యం మెరుగుపడుతుందని జగన్ తెలిపారు. కార్యక్రమంలో అంపిలి బుచ్చిబాబు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ముఖలింగం, గోవింద్, భూదేవి, బాలకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

## కోర్కెల మీద అదుపు ఉజ్వల భవిష్యత్తుకు మలుపు

నరసన్నపేట, జూలై 23 ప్రభాతవార్త



స్థానిక పెద్ద మందిరంలో నవ విధ ప్రవర్తనావళి అనే అంశంపై సమావేశం జరిగింది. దీనిలో కోర్కెల మీద అదుపు అనే అంశంపై జిల్లా అధ్యక్షులు ఎన్ని లింగరాజు ప్రసంగించారు. సేవ చేస్తే స్వామి రక్షిస్తారని వక్తలు చెప్పారు. కోర్కెల మీద అదుపు అనేది భవిష్యత్తును బంగారుమయం చేయగలదని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట జోనల్ కన్వీనర్ వివిఎస్ఎన్‌మూర్తి, కన్వీనర్లు ఎంఎల్.నాయుడు, నాగేశ్వరరావు, రధీరామ్, అనాది గుప్తా, జగ్గునాయుడు, ముద్దాడ గోపాలరావు, జామి రామకృష్ణ, కోరాడ గోవిందరావు, వి.వెంకటరాజు మరియు ఇతర సత్యసాయి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు, అంగన్వాడీ వర్కర్లందరికీ వర్తింపజేయాలి

### ఎపిఎడబ్ల్యుయు అధ్యక్షురాలు బేబీరాణి డిమాండ్

పలాస, జూలై 23 ప్రభాతవార్త

అంగన్వాడీలకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని ఎపి అంగన్వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జి.బేబిరాణి డిమాండ్ చేశారు. ఎపి అంగన్వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ జిల్లా 8వ మహాసభలు పలాసలో శ్రీమల్లేశ్వర కన్వెన్షన్ హాల్‌లో జరిగాయి. ఈ మహాసభల్లో బేబిరాణి ప్రారంభ ఉపన్యాసం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ పరిధిలో తల్లీబిడ్డల సంక్షేమానికి అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు అనేక సేవలందిస్తున్నారని అన్నారు. ఐసిడిఎస్ ప్రారంభం అయిన తర్వాత సమాజంలో మాతృమరణాలు, శిశు మరణాలు తగ్గించడంలో, పిల్లలను బడికి అలవాటు చేయడానికి అంగన్వాడీలు విశేష కృషి చేస్తున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్‌ను నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ఐసిడిఎస్‌కు తగిన నిధులు కేటాయించలేదని అన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ కుటుంబ సభ్యులకి ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన అమ్మఒడి, ఇళ్లస్థలాలు, సంక్షేమపథకాలు, వైఎస్సార్ బీమా పథకాన్ని అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. నూతన విద్యావిధానం తెచ్చి అంగన్వాడీ వ్యవస్థను, ప్రభుత్వ విద్యను నాశనం చేస్తున్నారని విమర్శించారు. ఎపి అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ మాట్లాడుతూ ఉద్యమాలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధం ప్రయోగిస్తుందని, అక్రమ అరెస్టులు చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు ఇస్తామన్న రాష్ట్ర ప్రభుత్వ హామీని నిలబెట్టుకోవాలని అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, మహిళలపై లైంగిక వేధింపులు అపాలని, మినీ అంగన్వాడీలకు మెయిన్ వర్కర్లతో సమానంగా వేతనాలు ఇవ్వాలని తీర్మానాలు చేశారు. ఈ మహాసభ ప్రారంభం సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు కె.సుజాత జెండా ఆవిష్కరణ చేశారు. యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమామహేశ్వరి, సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు, జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ కె.నాగమణి, మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు అల్లు మహాలక్ష్మి, అంగన్వాడీ యూనియన్ నాయకులు డి.సుధ, కె.కళ్యాణి, ఆదిలక్ష్మి, పి.లతాదేవి, ఎన్.హైమావతి, పి.హేమావతి, శాంతామణి, జయలక్ష్మి, పాల్గొన్నారు. ప్రజానాట్య మండలి కళాకారులు పాటలు ఆలపించారు.

# శ్రీకాకుళం వార్త

25 Glorious years



## ఆదర్శప్రాయుడు 'బొడ్డేపల్లి'

కోటబొమ్మాళి, జూలై 23 ప్రభాతవార్త



మనందరి ఆదర్శప్రాయుడు స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాలరావు అని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. ఆదివారం మండలం శ్రీజగన్నాథపురం పంచాయతీ పొడుగుపాడు జంక్షన్‌లో ఏర్పాటు చేసిన బొడ్డేపల్లి విగ్రహాన్ని పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుసార్లు పార్లమెంట్ సభ్యునిగా ఎన్నిక కావడం ఆయన చేసిన గొప్ప పనులకు నిదర్శనమన్నారు. వంశధార మొదటి దశ నిర్మాణం తీసుకు వచ్చిజిల్లా అంతా సస్యశ్యామలం చేసిన ఘనత ఆయనదేనని అన్నారు. ఒక్క కాళింగ సామాజిక వర్గానికే కాదు అన్ని సామాజిక వర్గాల సంక్షేమానికి పాటుపడ్డ వ్యక్తి ఆయన అన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో వంశధార ప్రాజెక్ట్‌కు బొడ్డేపల్లి రాజగోపాలరావు పేరు పెట్టడం జరిగిందన్నారు. కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ బొడ్డేపల్లి శతజయంతి ఉత్సవాలు ప్రభుత్వపరంగా చేపట్టాలని ముఖ్యమంత్రి దృష్టికి, నా దృష్టికి తీసుకు రాగావాటికి స్పందించిన ముఖ్యమంత్రి జీవోలను విడుదల చేసి ప్రభుత్వ పరంగా శతజయంతి వేడుకలు ఘనంగా చేపట్టడం జరిగిందన్నారు. ఒకప్పుడు కాళింగ కులానికి నాగరికత లేదని బిసిఎ గా గుర్తించిన అనంతరం కళింగకులం గణనీయమైన అభివృద్ధి చెందిందని దీనికి కారకుడు బొడ్డేపల్లి అని ఆయన అన్నారు. మొట్టమొదటిసారిగా పిఎల్ఎన్‌రాజుపై ఇండిపెండెంట్ ఎంపీగా పోటీ చేసి గెలుపొందడంతో అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు బొడ్డేపల్లి సత్యవతి, మాజీ కేంద్రమంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, మాజీ టీడీపీ ఎమ్మెల్యే, విప్ కూన రవికుమార్, టెక్కలి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త దువ్వాడ వాణి, డాక్టర్ బలగ మురళి, సీనియర్ నాయకులు సంపతిరావు రాఘవరావు, కోటబొమ్మాళి, నందిగాం ఎంపీపీలు రోణంకి ఉమా మల్లేశ్వరరావు, ఎం.శ్రీరామ్మూర్తి, స్థానిక సర్పంచ్ నూక శైలజ సత్యరాజ్, ఎంపీటీసీ సింగురు వాసు, కళ్యాణి, ఎఫ్ఎలు గుంట సోమేష్, భాను, వివిధ పంచాయతీల నుంచి హాజరైన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## మురుగునీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి

కోటబొమ్మాళి, జూలై 23 ప్రభాతవార్త



మురుగునీటి సమస్యను దశల వారీగా అన్ని గ్రామాల్లో పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామని ఎంపీపీ రోణంకి ఉమా మల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావులు అన్నారు. మండలం కొత్తపేట గ్రామంలో సుమారు 8 లక్షల రూపాయల మండల పరిషత్ నిధులతో 180 అడుగుల మురికి కాలువ నిర్మాణానికి భూమిపూజ చేశారు. కొండ వాలు నుంచి ప్రధాన రహదారి వరకు ఈ నిర్మాణం జరుగుతుందన్నారు. సీసీ మురికి కాలువల నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆర్.సావిత్రమ్మ, మండల ఉపాధ్యక్షులు దుక్క రోజా రామకృష్ణారెడ్డి, కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, సీనియర్ నాయకులు పేడాడ వెంకటరావు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## ఐదు మండలాల వైఎస్సార్ పార్టీ శ్రేణులతో ఆత్మీయ అపురూప కలయిక

కొత్తూరు, జూలై 23 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు, ఎల్.ఎన్.పేట, మెళియాపుట్టి, హిరమండలం, పాతపట్నం మండలాలకు చెందిన వైఎస్సార్ సీపీ ముఖ్యనేతలు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులతో ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని చేపట్టినట్లు హిరమండలం ఎఎంసి మాజీ అధ్యక్షులు గోగుల మాధవి వరప్రసాదరావు నాయుడు, కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావులు స్థానిక విలేకర్లకు ప్రకటన ద్వారా తెలిపారు. ఈ నేపథ్యంలో మామిడి శ్రీకాంత్ ఐదు మండలాలకు చెందిన పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తల నుంచి అభిప్రాయ సేకరణ జరిపినట్లు తెలిపారు. అలాగే రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో పార్టీ గెలుపునకు అవసరమైన ప్రణాళికలపై చర్చించినట్లు తెలిసింది. ప్రధానంగా పార్టీ అధిష్టానం తీసుకున్న నిర్ణయాలను ప్రతి కార్యకర్త కట్టుబడి ఉండాలని మామిడి సూచించారు. అనంతరం పార్టీ శ్రేణులకు విజయవాడ వారి రుచులతో తేనేటి విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఐదు మండలాల వైఎస్సార్ పార్టీ సీనియర్ నాయకులు, ఎఎంసి మాజీ చైర్మన్ గోగుల మాధవీ వరప్రసాద్‌నాయుడు, జెడ్పీటీసీ కిల్లారి త్రినాధరావు, కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణరావు, వైకాపా నేతలు జడ్డు రామకృష్ణ, పిన్నింటి రామారావునాయుడు, ఎడ్ల గోవిందరావు, కోడూరు జగదీష్, వివిధ హోదాల్లో ఉన్న ఐదు మండలాల నాయకులు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, పార్టీ మరియు మామిడి అభిమానులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాలకు మహర్దశ

### -రోడ్ల అభివృద్ధికి రూ.6.24 కోట్లు నిధులు విడుదల

పాతపట్నం, జూలై 23 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గంలో మెళియాపుట్టి, పాతపట్నం, కొత్తూరు మండలాల్లో ఉన్న గిరిజన గ్రామాలకు మహర్దశ కలిగినట్లు ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ మెళియా పుట్టి మండలం గిరిజన గ్రామాల్లోని నాలుగు రహ దారుల నిర్మాణానికి రూ.5.42 కోట్లు, ఎంజిఎన్ఆర్ ఈజిఎస్ నిదులు మంజూరైనట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని పలు గిరిజన గ్రామాల్లో ఫ్లడ్ ప్రొటెక్షన్ వాల్స్ నిర్మాణానికి రూ.67 లక్షల రూపాయలు ట్రైకార్ నిధులు విడుదలైనట్లు తెలిపారు. నల్లబొంతు గిరిజన గ్రామంలో మల్టీ పర్పజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.15లక్షలు ట్రైకార్ నిధులు, మెళియాపుట్టి మండలం పరిధిలోని గిరిజన గ్రామాల రహదారుల నిర్మాణానికి జగనన్న ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ద్వారా రూ.5.42 కోట్లు ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధులు మంజూరయ్యా యని ఎమ్మెల్యే రెడ్డి శాంతి తెలిపారు. మొత్తంగా పలు అభివృద్ధి పనులకు గాను రూ.6.24 కోట్లు మంజూరు చేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి, రాష్ట్ర గిరిజన శాఖమంత్రి పీడిక రాజన్నదొరకి, శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠ్కర్‌కు ఎమ్మెల్యే రెడ్డి శాంతి కృతజ్ఞతలు తెలిపారు.

## గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకున్న గేదెల చైతన్య

మెళియాపుట్టి, జూలై 23 ప్రభాతవార్త



మెళియాపుట్టిలోని గొట్టిపల్లి పంచాయతీలో గిరి జనసేన కార్య నియోజకవర్గ ఇన్‌చార్జ్ గేదెల చైతన్య గిరిజనుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గిరిజన గ్రామాలకు రోడ్డు వేయకపోవడం మరియు నెట్‌వర్క్ లేకపోవడం వంటి సమస్యల వల్ల పింఛనుదారులు కూడా చాలా కష్టాలు పడుతున్నారు. కొండలు, గుట్టలు ఎక్కాల్సి వస్తోంది. గర్భిణీలు సైతం ప్రసవ వేదన పడవల్సి వస్తుంది. సరైన రోడ్డు మార్గం లేకపోవడం వల్ల అలాగే గిరిజనులు మాకు వర్తించవల్సిన హక్కుల్ని కాలరాస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. అలాగే ఇతర కులస్తులను కూడా ఎస్టీల్లో కలిపేస్తున్నారని తీవ్ర ఆందోళన చెందుతున్నారు. గిరిజనులకు అన్ని విధాలుగా జనసేన పార్టీ అండగా ఉంటుందని, గిరిజనులకు అన్ని విధాలుగా న్యాయం సమకూర్చే పార్టీ ఒక జనసేన పార్టీ అని గేదెల చైతన్య తెలిపారు. జనసేన నాయకులు దుక్క బాలరాజు, సవర రామమూర్తి, లక్ష్మీపురం కిరణ్‌కుమార్, సవర వెంకటేష్, చింతల ప్రశాంత్, సలాన షన్ముఖరావు, సవలాపురం చంటి, పిట్ట హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్ రామారావుకు కారు యూనియన్ చేయూత

హిరమండలం, జూలై 23 ప్రభాతవార్త

హిరమండలంలోని పెద్ద కోరాడవీధికి చెందిన రామారావు ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవల ఓ భవనంపై నుంచి ప్రమాదవశాత్తు కింద పడిపోయాడు. దీంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఆయనకు కుటుంబ సభ్యులు ఎవరూ లేకపోవడంతో స్థానికులు స్పందించి రామారావును శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం కేజీహెచ్‌కు తీసుకు వెళ్లారు. ప్రస్తుతం ఆయన అక్కడ చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న హిరమండలం చెవిటమ్మ తల్లి కారు డ్రైవర్స్ యూనియన్ సభ్యులు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.3400 లు ఆర్థికసహాయం చేశారు. సాయాన్ని ఆదివారం హిరమండలం పెద్దకోరాడ వీధికి చెందిన సురేష్ మాస్టారుకు అందించారు. సాయం చేయాలంటే దాతలు 9491383098, 9010402442, 9440252527 నెంబర్లకు సంప్రదించాలని అన్నారు.

### తయ్యబ్ తాహిర్ సెంచరీతో

# పాక్ జట్టుకు ధీమా

**కొలంబో:** ఎమర్జింగ్ ఆసియాకప్ ఫైనల్‌లో పాకిస్థాన్ ఏజట్టు ఎనిమిది వికెట్లనష్టానికి 352 పరుగులుచేసింది. ఓపెనర్ల శతక భాగస్వామ్యానికి తయ్యబ్ తాహిర్ మెరుపుసెంచరీ తోడు కావడంతో భారత్‌కు 353 పరుగుల భారీ లక్ష్యం విధించింది. టాస్ గెలిచిన టీమిండియా ఫీల్డింగ్ ఎంచుకోగా ఓపెనర్లు సైమ్ ఆయూబ్ 59, సాహిబ్జాదా ఫర్హాన్ 65



పరుగులతో పాక్‌కు బోణీచేసారు. ఇద్దరూ తొలివికెట్‌కు 121పరుగులుజోడించారు. సైమ్‌ను ఔట్‌చేయడంతో మానవ్‌సుధాకర్ ఎట్టకేలకు జోడీని విడదీశాడు. పాక్ ఒకప్పుడు 183/2తో పటిష్టంగా ఉంద.ఇ కానీ రియాన్‌పరాగ్ వరుసగా ఓమైర్ యూసుఫ్, ఖాసి అక్రమ్‌ను పెవిలియన్‌కు పంపించాడు. ఆ తర్వాత ఓవర్‌లోనే కెప్టెన్ మహ్మద్ హారిస్‌ను నిశాంత్ సంధూఔట్ చేసాడు. దీనితో పాక్ 187/5తో కష్టాల్లో పడింది. మరో వికెట్‌పడితే భారత్ మ్యాచ్‌పై పట్టు బిగించేదే. కానీ 30 ఏళ్ల తయ్యబ్ తాహిర్ భారత బౌలర్లపై ఎదురుదాడిచేసాడు. 66 బంతుల్లోనే సెంచరీపూర్తిచేసాడు. 12 ఫోర్లు, నాలుగు సిక్స్‌లు బాదిన తయ్యబ్ 108 పరుగులుచేసాడు. ఆరో వికెట్‌కు ముబసిర్‌ఖాన్ 35తో కలిసి ఆరోవికెట్‌కు 126 పరుగులు జోడించాడు. హంగర్గేకర్ బౌలింగ్‌లో తయ్యబ్ ఔట్ అయ్యే సమయానికి 44.5 ఓవర్లలో 313 పరుగులుచేసి ఆతర్వాత స్వల్ప వ్యవధిలోనే రెండు వికెట్లునష్టపోయింది. చివరిలో మహ్మద్ వసీం జూనియర్ పది బంతుల్లో 17 పరుగులుచేయడంతో 50 ఓవర్లలో ఎనిమిది వికెట్లనష్టానికి 352పరుగులు చేసింది. పాకిస్థాన్‌లోని పంజాబ్‌ప్రావిన్స్‌లో ఉన్న గుజరాత్ పట్టణవాసి అయిన తాహిర్ ఈ ఏడాది మార్చిలోనే టి20ద్వారా అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రంచేసాడు.



# విండీస్‌తో మిస్‌వరల్డ్ ఫోటోలు

### రెండోటెస్ట్ మూడోరోజు విండీస్ 225 పరుగులు

**ట్రినిడాడ్:** వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండో టెస్ట్ మూడోరోజు ఆట ప్రారంభానికి ముందు మిస్‌వరల్డ్ ఆఫ్‌ట్రినిడాడ్ అండ్ టొబాగో ఆచె అబ్రహాంమ్స్ టీమిండియా యంగ్‌స్టార్‌ప్లేయర్స్ శుభ్‌మన్‌గిల్; ఇషాన్‌కిషన్, యశస్వి జైస్వాల్‌లను కలిసింది.


ఈసందర్భంగా ఆమె వారితో మాటామంతి జరిపి అనంతరం ఫోటోలు దిగేందుకు ఆసక్తిచూపించింది. అంతటితో ఆగని మిస్‌వరల్డ్ టీమిండియా యంగ్‌గన్స్‌తో దిగిన ఫోటోలను తన సోషల్‌మీడియా అకౌంట్స్‌కు స్టేటస్‌గా పెట్టుకుంది. ఈఫోటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. టీమిండియా యువస్టార్ల క్రేజ్ అలా ఉంటుందంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. కాగా మిస్‌వరల్డ్‌ట్రినిడాడ్ అండ్ టోబాగో అచె అబ్రహామ్స్ వెస్టిండియన్ లెజెండరీ బ్యాటర్‌బ్రియాన్ లారా ఆహ్వానం మేరకు భారత్ విండీస్ మ్యాచ్‌చేసేందుకు క్వీన్‌పార్క్ ఓవల్ మైదానానికి వచ్చింది.

**మూడోరోజు విండీస్ 255 పరుగులు**

రెండోటెస్ట్‌లో మూడోరోజు ఆటముగిసే సమయానికి విండీస్‌జట్టు తొలి ఇన్నింగ్స్‌లో తొమ్మిది వికెట్ల నష్టానికి 255 పరుగులుచేసింది. దీనితో 183 పరుగులు భారత్ పైచేయిగా ఉంది. మ్యాచ్‌లో కెప్టెన్‌క్రెయిగ్ బాత్‌వైట్ 75,తేజ్‌నరైన్‌చంద్రపాల్ 33, కిర్క్ మెకెంజీ 32, జెర్మైన్ బ్లాక్‌వుడ్ 20, జాషువా డిసిల్వా పది పరుగులతో ఔట్ కాగా ఆలిక్ అథనేజ్ 37, జేసన్ హోల్డర్ 11 క్రీజులో ఉన్నారు. భారత బౌలర్లలో జడేజా రెండు,ముఖేస్‌ఖుమార్, పిరాజ్, ఆశ్విన్ తలో వికెట్ తీసారు. అంతకుముందు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 438 పరుగులకు ఔట్ అయింద.ఇ 500వ అంతర్జాతీయ మ్యాచ్ ఆడుతున్న కోహ్లీ 121 సెంచరీతో కదం తొక్కగా యశస్వి 57, రోహిత్ 80, జడేజా 61, అశ్విన్ 56 అర్ధసెంచరీలతో రాణించారు. విండీస్ బౌలర్లలో కీమర్‌రోచ్, వార్రికన్ చెరో మూడు వికెట్లు, హోల్డర్ రెండు, గాబ్రియేల్ ఒక వికెట్‌తీసారు.

# అంకుల్స్ క్లబ్‌లోచేరిన మార్క్‌క్రమ్

### చిరకాల ప్రేయసి నికోల్‌తో పెళ్లి



**సెంచూరియన్:** దక్షిణాఫ్రికా స్టార్‌ప్లేయర్ సన్‌రైజర్స్ కెప్టెన్ ఎయిడెన్ మార్‌క్రమ్ ఓ ఇంటివాడయ్యాడు. తన చిరకాల స్నేహితురాలు నికోల్ మార్క్‌రమ్‌ను వివాహంచేసుకున్నాడు. వీరి వివాహం సెంచూరియన్‌లోఘనంగా జరిగింది. ఈ వేడుకకు స్నేహితులు బంధువులు భారీ సంఖ్యలో వచ్చారు. పెళ్లి ఫోటోలను నికోల్ ఇన్‌స్టాలో పోస్టుచేసింది. గత పదేళ్లుగా సహజీవనంచేస్తున్న ఈ ఇద్దరూ గత ఏడాదే నిశ్చితార్థంచేసుకున్నారు. తాజాగా ఆటకు బ్రేకన ఇచ్చిన మార్క్‌రమ్ వివాహంచేసుకుని అంకుల్స్ క్లబ్‌లోచేరాడు. ఇక ఆతని సతీమణి నికోల్ చాలా అందంగా ఉందని, మామతోపాటు అత్తకూడా సూపర్ అంటూనెటిజన్లు జోకులు పేలుస్తున్నారు. ఆన్‌లైన్‌లో నికోల్ ఒక ఆభరణాలస్టోర్ నడుపుతోంది. టి20 లీగ్‌లోసన్‌రైజర్స్ కేప్‌టౌన్ జట్టుకు మార్‌క్రమ్ కెప్టెన్‌గా ఉన్నాడు.

# స్మృతి బర్త్‌డేలో మెరిసిన బాయ్‌ఫ్రెండ్



**న్యూఢిల్లీ:** భారత మహిళాక్రికెటర్ స్మృతి మంధాన కు సోషల్‌మీడియాలో మెగా ఫాలోయింగ్ ఉంది. మంచి ఆటతోపాటు కుర్రకారును కట్టిపడేసే అందం ఆమెసొంతం. ఆమె ఆటకు అందానికి ఫ్యాన్స్ ఫిదా అయిపోతారు. ఈనెల 18వ తేదీ స్మృతి తన 27వ బర్త్‌డే జరుపుకుంది. బంగ్లాదేశ్‌పర్యటనలో ఉండటంతో అక్కడే ఆమె పుట్టినరోజు వేడుకలు జరిగాయి. అయితే ఆమె బర్త్‌డే సందర్భంగా బాయ్‌ఫ్రెండ్ అని ప్రచారం జరుగుతున్న 28 ఏళ్ల పలాష్ ముచ్చల్‌కూడా ఢాకాలో ఉన్నాడు. ఇండోర్‌కు చెందిన మ్యూజిక్ కంపోజర్ అయిన పలాష్ ప్రముఖ సింగర్ పాలక్‌ముచ్చల్‌కు చిన్నతమ్ముడు. పలాష్‌కు ఇన్‌స్టాలో 1.3 మిలియన్లకు పైగా ఫాలోవ ర్లు ఉన్నారు. ఢాకా వెళ్లి స్మ1తిని సర్‌ప్రైజ్‌చేసిన పలాష్ ఆమెతోకలిసిన ఫోటోలను ఇన్‌స్టాలో పోస్టుచేసి క్రికెటర్‌కు బర్త్‌డే విషెస్ చెప్పాడు. కొంతకాలంగా ఒకరికొకరు తెలుసట. పలాష్ బర్త్‌డే సందర్భంగా ఆతడితో దిగిన ఫోటోలను స్మృతి సోషల్‌మీడియాలోపోస్ట్‌చేసింద.ఇ పలాష్‌చేతిపై ఎస్ఎం18 అనే అక్షరాలు టాటూవేయించుకోడంతో ఇద్దరూ ప్రేమలోపడినట్లు గుసగుసలు వచ్చాయి. మంధాన పుట్టినరోజున పలాష్ తన ఇన్‌స్టాలో తనకు తెలిసిన స్ట్రాంగెస్ట్ గర్ల్ అంటూ స్మృతిని ఆకాశానికెత్తేసాడు.

# కొరియా ఓపెన్ టోర్నీలో సాత్విక్ చిరాగ్‌దే టైటిల్




**యోసు(కొరియా):** దక్షిణకొరియాలోని యోసు నగరంలో జరుగుతున్న కొరియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ ఫైనల్‌లోసాత్విక్‌సాయిరాజ్ చిరాగ డ్‌శెట్టి జోడీ గెలిచారు. ఫైనల్‌లో ప్రపంచ నంబర్‌వన్ ఇండోనేసియా జోడీ ఆర్ఫిఇయాన్ అర్దినాంటోపై 17-21, 21-13, 21-14తో విజయం సాధించారు. తొలిసెట్‌లో ఓటమి పాలయినప్పటికీ రెండోసెట్‌నుంచి మంచి దూకుడు ప్రదర్శించారు. ప్రత్యర్థిని వరుస సెట్లలో మట్టికరిపించి టైటిల్ కైవసంచేసుకున్నారు. సుమారు 60 నిమిషాలపాటు సాగిన ఫైనల్‌పోరులో రెండుజోడీలు హోరాహోరీగా తలపడ్డాయి. తొలి గేమ్‌లో ఇండోనేషియా షట్లర్లు ఆధిపత్యం చెలాయించడంతో భారత జోడీ కాస్త వెనకబడింది.

దాంతో తొలిగేమ్‌ను ఇండోనేసియా జంట సొంతంచేసుకుంది.ఆ స్థితిలో సాత్విక్‌సాయిరాజ్ జంట టైటిల్‌నెగ్గాలంటే తర్వాత రెండుగేమ్స్ సొంతంచేసుకోవాలి. ఈ స్థితిలోనే భారత ప్లేయర్లు అద్భుతంచేసారు. బలమైన స్మాష్ షాట్లతో ఇండోనేసియా జంటను బెంబేలెత్తించారు. ఈక్రమంలో 15-10తో లీడ్‌ను డబుల్‌చేసుకున్న భారత్ ద్వయం వరుసగా ఆరుపాయింట్లుసాధించి 21-11తేడాతోగేమ్ సొంతంచేసుకుంది. తుదిగేమ్‌ను కూడా సాత్విక్ చిరాగ్‌లు అద్భుతంగా ఆరంభించారు. ఈ ఏడాది ఇండోనేసియా 1000 సూపర్‌సిరీస్ టోర్నీతోపాటు స్విస్ ఓపెన్ 500టైటిల్‌ను కూడా సాత్విక్‌ద్వయం ఖాతాలో వేసుకున్నారు.

# హర్మన్‌ప్రీత్‌కు ఐసిసి ఝలక్



**మీర్పూర్:** టీమిండియా మహిళల జట్టుకెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్‌పై ఐసిసి కఠిన చర్యలు తీసుకుంది. మ్యాచ్‌ఫీజులో 75శాతం కోత విధించడంతో పాటు మూడు డీమెరిట్‌పాయింట్లను భారత కెప్టెన్ ఖాతాకు క్రెడిట్‌చేసింది. హర్మన్‌ప్రీత్ ఖాతాలో మూడు పాయింట్లుచేరడంద్వారా ఆమెపై సస్పెన్షన్ కత్తి వేలాడుతోంది. రాబోయే 24 నెలల్లో మరో డీమెరిట్ పాయింట్ హర్మన్ ఖాతాలోచేరితో ఒక టెస్టుమ్యాచ్ లేదా రెండు పరిమిత ఓవర్ల మ్యాచ్‌లు ఆడకుండా ఆమెపై నిషేధం వేటుపడే ఛాన్స్ ఉంది. మూడో వన్డేలో హర్మన్ ఔట్ అయినట్లు అంపైర్‌ప్రకటించాడు. దీనితో కోపం పట్టలేకపోయిన ఆమె వికెట్లను బ్యాట్‌తో కూల్చేసింది. మ్యాచ్ అనంతరం అంపైరింగ్ తీరుపై బాహాటంగానే విమర్శలుచేసింది. వచ్చేసారి బంగ్లా పర్యటనకు వచ్చేటపుడు ఇలాంటి అంపైరింగ్ డీల్ చేసేందుకు సిద్ధం అవుతామని ప్రకటిం చింది. అంపైర్లనిర్ణయాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేస్తూ ఈగేమ్‌నుంచి తామెంతో నేర్చుకున్నామని చెప్పింది. మ్యాచ్‌ముగిసాక కూడా బంగ్లా కెప్టెన్ నిగర్ సుల్తానాతోకూడా హర్మన్ తప్పుగా వ్యవహరించింది. ఫోటోలు దిగడానికి అం పైర్లను పిలవాలంటూ బంగ్లా కెప్టెన్‌కు హర్మన్ చెపిపంది. దీంతో ట్రోఫీని షేర్‌చేసుకున్న ఇరుజట్లసభ్యులుకలిసి ఫోటో దిగాల్సి ఉండగా బంగ్లా ఆటగాళ్లు డ్రెస్సింగ్‌రూమ్‌లోకి వెళ్లిపోయారు.

# ఆర్థిక మాంద్యం దిశగా యుఎస్ పయనం



**వాషింగ్టన్, జులై 23:** ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా దిగజారిన ఆర్థిక పరిస్థితులు, అధిక ద్రవ్యోల్బ ణం, ఉద్యోగాల కోత వంటి సమస్యలె ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కరోనాతో చిన్నాభిన్న మైన జీవితాలు కుదుటపడక ముందే మరో బాంబు లాంటి వార్త అందరికీ కునుకులేకుండా చేస్తోంది. మళ్లీ మాంద్యం దిశగా యుఎస్ పయనిస్తోందనే చేదు నిజం బయటపడింది. యుఎస్ బిజినెస్ సైకిల్స్ ట్రాక్ చేయడానికి రూపొందించబడిన సూచిక జూన్‌లో వరుసగా 15వ నెలలో కూడా పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. బలహీనపడుతున్న వినియోగదారుల దృక్పథం, పెరిగిన నిరుద్యోగ క్లెయిమ్‌ల కారణంగా 2007-2009 వరకు తగ్గుదల మాంద్యాన్ని సూచిస్తోందని ఆర్థిక నిపుణులు వెల్లడించారు. భవిష్యత్తు ఆర్థిక కార్యకలాపాలను అంచనా వేసే కొలత జూన్‌లో 0.7శాతం క్షీణించి 106.1కి పడిపోయింది. జూన్ డేటా ప్రకారం రానున్న నెలల్లో ఆర్థిక కార్యకలాపాలు మందగించడం కొనసాగుతుందని సూచిస్తున్నాయని కాన్ఫరెన్స్ బోర్డ్‌లోని సీనియర్ మేనేజర్ జస్టినా జబిన్స్కా-లా మోనికా తెలి పారు. ప్రస్తుత మూడవ త్రైమాసికం నుంచి 2024 మొదటి త్రైమాసికం వరకు యుఎస్ ఆర్థిక వ్యవస్థ మాం ద్యంలో ఉండవచ్చని కాన్ఫరెన్స్ బోర్డు పునరాద్ఘాటించింది. ఇదే జరిగితే ఇప్పటికే అధ్వాన్నంగా తయారైన పరిస్థి తులు మరింతగా దిగజారుతాయని ఆందోళనలు వెల్లు వెత్తుతున్నాయి. విపరీతంగా పెరిగిన ధరలు, కఠినమైన ద్రవ్య విధానం, కష్టతర మైన క్రెడిట్, ప్రభు త్వ వ్యయం తగ్గుదల వంటివి ఆర్థిక వృద్ధిని మరింత తగ్గించడానికి సిద్ధంగా ఉన్నాయని జబిన్స్కా-లా మోనికా పేర్కొన్నారు.

అలాగే జూన్-డిసెంబర్ 2022 మధ్యకాలంలోని 3.8శాతంతో పోలిస్తే ఎల్ఇఐలో సంక్షోభం గత ఆరు నెలల్లో 4.2 శాతం పడి పోయిందని కాన్ఫరెన్స్ బోర్డు తెలి పింది. మొత్తానికి అమెరికా మాంద్యంలోకి జారుకుంటుందనే భయాలు ఆసియా అంతటా వ్యాపించాయి. పరిస్థితులు చక్కబడతాయని రోజులు గడుపుతున్న సామా న్యులకు మరో సుదీర్ఘ ప్రయాణం తప్పదని తెలుస్తోంది. అంటే వడ్డీరేట్లు కూడా ఇప్పట్లో తగ్గే అవకాశమే లేదని నిపు ణులు నొక్కి చెబు తున్నారు.

### చైనాకు చెందిన 'బై' సంస్థ

# పెట్టుబడులకు కేంద్రం నో..

**చైనా, జులై 23:** చైనాకు చెందిన ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ బివైడి,ఇండియాలో భారీ పెట్టుబడుల ప్రణాళికలను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించింది. బివైడి సంస్థ దేశీయంగా ఎల క్ట్రిక్ వాహనాలతో పాటు, బ్యాటరీల తయారీ కోసం హైదరాబాద్‌కు చెందిన మేఘా ఇంజినీ రింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్‌తో కలిసి దాదా పు 8,212 కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టేందుకు ప్రతిపాదనలను ప్రభుత్వం ముందు ఉంచింది. బివైడి సంస్థ డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ (డిపిఐఐటి)కి చేసిన ప్రతిపాదనలో, సంవత్సరానికి 15వేల వరకు ఎలక్ట్రిక్ కార్లను తయారు చేయడానికి ప్రణాళికలను కలిగి ఉంది. అయితే చైనాతో జరుగుతున్న సరిహద్దు ఉద్రిక్తతలు, భద్రతాపరమైన ఆందోళనల కారణం గా కేంద్ర ప్రభుత్వం బివైడిని ఇండియాలోకి అనుమతించడానికి పెద్దగా ఆసక్తి చూపడం లేదు. ఇప్పటికే చైనాకు చెందిన కంపెనీలకు కేంద్రం ఎఫ్‌డిఐ నిబంధనలను కఠినతరం చేసిం ది. చైనా కంపెనీలు భారత్‌లో కొత్త కంపెనీలను ఏర్పాటు చేయడం, లేదా దేశీయ కంపెనీల భాగస్వామ్యంతో పెట్టుబడులు పెట్టడం లాంటివి చేసినప్పటికీ, వాటి నియంత్రణ మాత్రం చైనా నుంచి ఉంటుందని, దేశీయంగా భద్రతాపరమైన ఆందోళనల కారణంగా కేంద్రం చైనా కంపెనీల పట్ల కఠినంగా ఉంది. 'బై' ఇప్పటికే భారతదేశంలో ఉనికిని కలిగి ఉంది.




# ఎల్ఐసి నుంచి ధన్ వృద్ధి పాలసీ..

**ముంబై, జులై 23:** ఎల్ఐసి ధన్ వృద్ధి పథకం ఒకే ప్రీమియంతో ఇన్వెస్టర్లకు అనేక ప్రయోజనా లను అందచేస్తున్నందున ఈ సమయంలో ఆకర్షణగానిలిచింది. ఇది పదేళ్ల పాలసీ కాల పరిమితి కలిగిన సింగిల్ ప్రీమియం పాలసీ. ఈ కొత్త ప్లాన్‌ను ఎల్ఐటి ప్రారం భించింది. ఇది క్లోజ్ ఎండెడ్ ప్లాన్, మీరు ఈ ప్లాన్‌లో 10 నుంచి 18 సంవత్సరాల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. ఈ ప్లాన్‌ను జూన్ 23 నుంచి సెప్టెంబరు 30 వరకు పొందవచ్చు. ఇది నాన్ లింక్డ్, నాన్ పార్టిసిపేటింగ్ వ్యక్తిగత పొదుపు ప్లాన్. ఇది జీవిత బీమా సింగిల్- ప్రీమియం పాలసీ. ఇది పాలసీ వ్యవధిలో పొదుపులు, రక్షణ కలయికను అందిస్తుంది. లైఫ్ ఇన్సూరెన్స్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ ప్రకారం, ఈ పాలసీ రూ.1000 హామీ మొత్తంపై రూ.75 వరకు అదనపు హామీని ఇస్తుంది. పాలసీదారు సెక్షన్ 80-సి కింద పన్ను మినహాయింపు పొందవచ్చు. అంటే పాలసీని కొనుగోలు చేసిన బీమాదారుడు రూ.1.5 లక్షల వరకు తగ్గింపు పొంద వచ్చు. ఎల్ఐసి ధన్ వృద్ధి పాలసీకి కనీసం హామీ మొత్తం రూ.1.25 లక్షలు. దీని తర్వాత రూ.5వేల వరకు పెంచుకునే వెసులుబాటు ఉంది. అయితేఇది సింగిల్ ప్రీమియం పాలసీ. పాలసీకి డెత్ బెనిఫిట్‌తో పాటు మెచ్యూరిటీ సమ యానికి గ్యారంటీతో కూడిన రాబడి అందుకోవచ్చు. వ్యక్తి మరణిస్తే, ఎల్ఐసి రెండు ఆప్షన్‌లను ఇస్తుంది. ఇందులో మొదటి ఎంపికలో పాలసీదారులు హామీ మొత్తం కంటే 1.25 రెట్లు లేదా రెండవ ఎంపికకు 10రెట్లు పొందుతారు. కనీసం 90రోజుల నుంచి ఎనిమిదేళ్ల వయస్సు గల వ్యక్తులు ధన్‌వృద్ధి పథకం తీసుకోవ డానికి అర్హులు. 32 యేళ్ల నుంచి 60 యేళ్ల వయస్సు గలవారు ఈపాలసీని తీసు కోవచ్చు. ఈపాలసీ పెట్టుబడి దారులు పాలసీ తీసుకున్న 3నెలలతర్వాత కూడా లోన్ సదుపాయాన్ని పొందవచ్చు.

# ట్విట్టర్‌లో డైరెక్ట్ మెసేజ్‌లపై పరిమితి!

**శాన్‌ఫ్రాన్సిస్కో, జులై 23:** సోషల్ మీడియా దిగ్గజం ట్విట్టర్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ట్విట్టర్ బ్లూటిక్ సబ్‌స్క్రిప్షన్ తీసుకోని వారికి డైరెక్ట్ మెసేజ్ (డిఎం)ల విషయంలో పరిమితి విధించనున్నట్లు కంపెనీ ట్విట్టర్‌లో పేర్కొంది. బ్లూటిక్ కలిగిన యూజర్లకు మాత్రం ఎలాంటి పరిమితి లేదు. కానీ బ్లూటిక్ తీసుకోని వారు పరిమిత సంఖ్యలో డైరెక్ట్ మెసేజ్‌లను పంపే అవకాశాన్ని పరిశీలిస్తున్నారు. స్పామ్ మెసేజ్‌లను తగ్గించే చర్యలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. రోజు వారి మెసేజ్ లిమిట్‌లు ఎంత వరకు ఉంటాయో కంపెనీ ఇంకా పేర్కొనలేదు. బ్లూటిక్ తీసుకోని వారికి డైరెక్ట్ మెసేజ్‌లలో పరిమితి విధించడం వల్ల వారు కూడా డబ్బులు చెల్లించి బ్లూటిక్ తీసుకుంటారని, దీని వల్ల కంపెనీకి ఆదాయం వస్తుందని భావిస్తుంది. గతంలో వినియోగదారులు ఖాతాకు లాగిన్ అయితే తప్ప వెబ్‌లో ట్వీట్‌లు లేదా కామెంట్స్‌ను చూసే అవకాశం ఇవ్వలేదు. అయితే జులై 5న ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.